# THE
# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri G. Narayana Rao |
| Deputy Speaker | : | Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairmen | : | 1. Smt. Y. Sita Devi<br>2. Sri M. Rajaiah<br>3. Sri H.B. Narso Goud<br>4. Sri K. Yerram Naidu<br>5. Sri D. Sripada Rao<br>6. Sri C. Narsi Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Reddy |
| Deputy Secretaries | : | 1. Sri A.V.G. Krishna Murthy<br>2. Sri C. Venkatesan |
| Assistant Secretaries | : | 1. Sri P. Bashaiah<br>2. Sri N. Pattabhi Rama Rao<br>3. Sri P. Satyanarayana Sastry<br>4. Sri P.V.K.L.N.V. Raghava Sarma<br>5. Sri V.V. Subrahmanyam<br>6. Sri K.R. Gopal<br>7. Sri T. Muralidhara Rao<br>8. Sri V.V. Bhaskara Rao<br>9. Sri S. Suryanarayana Murthy |
| Chief Reporter | | Smt. M.V.S. Jayalakshmi |

శ్రీ యం. పద్మనాభం :- అఫీషియల్స్, ఎక్సైజు డిపార్టుమెంటు రోజు కూడా చెప్పడం జరిగింది. యీ రేడ్స్ చేసేటట్టు అంటే కాంట్రాక్టర్స్ తాలూకు మనుష్యులు కేసు తీసుకోవడానికి వీలులేదని మా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని చెప్పడం జరిగింది. యికముందు రేడ్ చేసేటప్పుడు పక్కా బిల్లాలనుంచి తీసుకొచ్చి రేడ్ చేయాలితప్ప కాంట్రాక్టు తాలూకు మనుష్యులు ఎట్టి రేడ్ చేయడానికి వీలులేదు. ఆదేశాలు యివ్వడం జరిగింది.

శ్రీ వి. రామ్మోహన్ పాల్ వారిగారు :- స్పీకర్‌సార్, మినిష్టరుగారు కొంతవరకు సత్యదూరంగా చెపుతున్నారు. ఇట్ యీజ్ ఓపెన్ ఫ్యాక్టు. ఎనీ మూమెంట్ ఎనీబడి కెన్ చెక్ యిట్. ప్రైవేటు కాంట్రాక్టరు జీపులో ఎప్పుడైనా చెక్ చేయవచ్చు. కర్నూలులో బంగారుపేట వున్నది. అక్కడ ఇల్లిసిట్ లిక్కర్ ఎక్కువగా చేస్తారు. ఒక అమాయకుడు అయిన 25 సంవత్సరాల కుర్రాడు. వెంకటస్వామిని కొట్టి, చితకకొట్టి, టౌన్‌లోవున్న కెనాల్‌లో పడి చనిపోయాడు. యిది 10 రోజుల క్రితం జరిగిన ఇన్సిడెంటు, యిలాంటి సంఘటనలు జరిగితే మంత్రిగారు లేదని చెప్పడం సమంజసం కాదు. యిలాంటివి జరగకుండా చేస్తారా ? యీ చనిపోయిన వెంకటస్వామి గారికి ఏమైనా ఎక్స్ గ్రేషియా యిప్పించి, దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ యమ్. పద్మనాభం :- వెంకటస్వామిగారు కేసు నేను దర్యాప్తు చేస్తాను. రెండవది, యిక ముందు ఎప్పుడుకూడా రేడ్స్ విషయంలో మా సిబ్బంది చేస్తారని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :- ఇపుడు మంత్రిగారు ఒప్పుకున్నారండి. యీవిధంగా నేరాలు జరుగుతున్నాయి. ఎక్సైజు కాంట్రాక్టర్సు గూండాలు, రౌడీలు పెట్టి తమ జీపులో వుంటారని తమరు చెపుతున్నారు. అటువంటి వారిమీద ఎంతమంది కాంట్రాక్టర్సు మీద కేసులు బుక్ చేశారు ? ఒకవేళ అవిధంగా అరాచకత్వం చేసిన మంత్రిగారు ఒప్పుకున్న తరువాత ఎంతమందిపై కేసులు బుక్ చేశారు ? దారుణంగా హింస చేసి ఇండ్లమీద రేడ్ చేసి ఆడవారిని విచక్షణాజ్ఞానం లేకుండా అందరిని కొట్టి గోళ్ళను పీకేస్తున్నారు. కాళ్ళను, చేతులను, కీళ్ళను ఒక్కొక్కసారి పూర్తిగా విరిచే పరిస్థితి వుంది. వారిమీద కేసులు బుక్ చేసేటట్టువంటిది ఏమైనా ఆలోచన చేశారా ?

మిస్టర్ స్పీకర్ :- వీరు నేరాలు చేస్తున్నారని తెలిస్తే మీరుకూడా కంప్లయింట్ చేయడానికి అధికారం వుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, అఫిషియల్స్ కాదు. ఎక్సైజు కాంట్రాక్టర్సు గూండాలతో రేడ్ చేయించి, గూండాలచేత నేరాలు చేయిస్తున్నారు. ఎక్సైజువారులేరు. జీపులో ఎక్సైజువారు వుండడంలేదు. ఆ కాంట్రాక్టు గూండాలు వున్నారు. అయితే, ఆ గూండాలు, నేరాలు చేసినవారు వున్నారో, వారిపై కేసులు ఏమైనా బుక్ చేశారా ? ప్రభుత్వం గమ్మున ఊరుకుందా ?

శ్రీ ఎమ్. పద్మనాభం :- అధ్యక్షా, యీ కంప్లయింటు విషయంలో యీ కాంట్రాక్టర్సు మీద ప్రత్యేకంగా కూడా కేసు బుక్ చేసి యీ వివరాలు గౌరవ సభ్యులకు

తెలియచేస్తాను. పోతే, కాంట్రాక్టర్స్ మనుష్యులు వెళ్లుతున్నమాట వాస్తవమే. గతంలో కూడా చెప్పడం జరిగింది. యిక ముందు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసు కుంటాము.

శ్రీ యు. సాంబశివరాజు (నేరెళ్ళ) :- అధ్యక్షా, ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ యీ సారా కొనుక్కొని త్రాగడం చాలా కష్టమనే ఉద్దేశంతో విప్పసారా త్రాగు తున్నారు. వారికి మొదటినుంచీ అలవాటు ఉంది. వారిని వీరు హెరేస్ చేసి పోలీసు స్టేషన్‌లో పెట్టి బాధించటం జరుగుతున్నది. ట్రైబల్ ఏరియాలో వారికి విప్పసారా తయారుచేసే అ కాశం కల్పించడానికి గవర్నమెంటు ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ యమ్. పద్మనాభం :- పరిశీలిస్తాను అధ్యక్షా.

గౌరవ సభ్యుడు :- అధ్యక్షా, యిపుడు గౌరవ సభ్యులు చేసిన ఫిర్యాదులు రాకుండా అబ్కారీ కాంట్రాక్టర్సు ఇల్లిసిట్ లిక్కర్ చేస్తారనే అనుమానంలో వారిని వేధిస్తూ వారిపై గంజాయి, నల్లమందు కూడా నిషేధించిన వస్తువులు పెట్టి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మా దృష్టికి వచ్చింది. దాంట్లో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :- ఒక చట్టం వుంది, దాన్ని అమలు పరచడంలేదు.

మిస్టర్ స్పీకర్ :- ఆల్‌రెడీ ఆన్సర్డ్.

రుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :- అధ్యక్షా, మజిల్‌మెన్‌గా మా కోస్తా జిల్లాలలో తోకపోలీసులు అంటారు. ఆల్‌మోస్ట్ టుది పారెలెల్ టుది పోలీసుఫోర్సు లాగా లా అండ్ ఆర్డరు వారు చేతిలో తీసుకుంటున్నారు. యిప్పుడే స్పీకరుగారు మనవిచేశారు, లెజిస్లేటరుగా కంప్లయింటు చేయవచ్చునన్నారు. ఫిజికల్‌గా హర్టు చేసేవిధంగా వుంటే కన్‌సరన్డ్ లెజిస్లేటరు యిటువంటి అన్యాయాలు జరుగుతున్నపుడు చెప్పినపుడు దానిపై తప్పకుండా స్పెసిఫిక్‌గా ఏక్షన్ తీసుకుంటారా అని అడుగుతున్నాను. మన అబ్కారీ శాఖ మంత్రిగారు వాగ్దానం యిస్తారా ?

శ్రీ ఎమ్. పద్మనాభం :- తీసుకుంటాము అధ్యక్షా.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :- అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో సత్యవేడు (పాత తాలూకా) నగరి తాలూకాలో యీ విధంగా యీ ఫైల్‌వాన్లతో కాంట్రాక్టర్సు గ్రామాల మీదకెళ్ళి స్త్రీలనుకూడా టార్చరు చేయడం జరిగింది. యిల్లిసిట్ అరక్ తయారు చేస్తున్నారనే నెపంతో గ్రామాలపై పోయి రేడ్స్ చేసి టార్చర్ చేయడం జరుగుతుంది. అటువంటిది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? వస్తే, ఏక్షన్ తీసుకున్నారా, యికమీదట జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేస్తుందా ?

మిస్టర్ స్పీకర్ :- అన్సర్డ్ ఇన్ ది లాస్టు మీటింగు.

శ్రీ ఎమ్. పద్మనాభం :- అధ్యక్షా, యీ సారా కాంట్రాక్టర్సు జులుము తగ్గిం చడం కోసం యిటువంటిది మున్ముందు జరగకుండా వుండడంకోసం టుది గ్రామాల లీగా పెట్టడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :- ఈ సారా కాంట్రాక్టర్ల వ్యవహారం గురించి మొత్తం రాష్ట్రంలో ఏఏ జిల్లానుంచి ఎన్ని ఫిర్యాదులు అందాయి ఫిగర్స్ మీరు చెప్పగలుగుతారా? రెండవది కొన్ని నెలల క్రితం ఫూల్‌పేటలో అమర్ సింగ్ హత్యగావించబడిన సందర్భంగా కొంతమంది ఎక్సైజు అఫిషియల్స్‌ని సస్పెండు చేస్తామన్నారు, సస్పెండు చేశారా? యిదే యిల్లిసిట్ లిక్కర్ తయారుచేసే సందర్భంలో ఆతనిని కొట్టడం జరిగింది. దానిలో మీరు చర్య తీసుకున్నారా?

శ్రీ ఎమ్. పద్మనాభం :- అధ్యక్షా, ఎక్సైజు అఫిషియల్స్ కొట్టడంవల్ల చనిపోయింది కాదని పోస్టుమార్టం రిపోర్టులో వచ్చింది. అందువల్ల ఏమీ యాక్షన్ తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :- పోస్టుమార్టం రిపోర్టులో ఎవరు కొట్టింది, ఎవరు చంపింది వుండదు.

శ్రీ ఎమ్. పద్మనాభం :- హార్టు ఎటాక్‌వల్ల చనిపోయినట్లు వచ్చింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, యిద్దరు ఎక్సైజు కానిస్టేబుల్స్ జాత్యతారహితంగా చేశారు. నాకు దీనికి ఆన్సర్ రావాలి. అన్ని పేపర్లలో రిపోర్ట్సు అయినవి. మీరు ఎస్యూరెన్సు కూడా యిచ్చారు. ఉస్మానియా ఆసుపత్రిలో ఎడ్మిట్ చేసి వారియొక్క ఐడెంటిటీ కూడా చెప్పకుండా పోయారని తెలిసింది. దానిమీద మీరు ఏమి చర్య తీసుకున్నారు. తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు?

మిస్టర్ స్పీకర్ :- ఎనీ ఆన్సర్ టు దట్?

శ్రీ ఎమ్. పద్మనాభం :- హార్టు ఎటాక్‌వల్ల చనిపోయిందని వచ్చింది.

Mr. Speaker :- During the last Session, this matter has come up. Whether it was referred to the C. B., C. I. D. and if so, what is the result of the C. B., C. I. D. ?

శ్రీ ఎమ్. పద్మనాభం :- యింకా రాలేదు అధ్యక్షా, రాగానే అందచేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- ఇచ్చిన జవాబుకు మీకు శాటిస్‌ఫై అయితే నేను కూర్చుంటాను.

Mr. Speaker :- It is a very bad habit. Unless I ask, you are not supposed to speak. It is not the way and there cannot be any argument on that.

(Interruptions)

Sri P. Janardhana Reddy (Khairatabad) :- Sir, one point......

(Interruptions)

Mr. Speaker :- Unless I ask you to speak, you cannot stand and speak. You please sit down.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సరియగు జవాబు మంత్రిగారి నుండి రాలేదు. మొత్తం స్టేట్‌లో ప్రతి జిల్లా నుంచి ఎన్ని కేసులు రిపోర్టు అయినవి ? ఫిగర్ రావాలి.

శ్రీ యం. పద్మనాభం :- అధ్యక్షా, 1983 లో వరంగల్‌లో ఎక్సైజ్ కాంట్రాక్టర్లు జులుం ఎక్కువయి, బాధిస్తున్నట్లు చెప్పడం జరిగింది. దాని మీద మేము ప్రతి జిల్లాకు 17-3-1983 న, 8-4-1983 న, 7-4-1984 న జిల్లా అధికారులకు ఈ విషయంలో ఎక్సైజ్ కాంట్రాక్టర్ల తాలూకు మనుషులలో ఎప్పుడూ రైడ్ చేయ కూడని గట్టిగా ఆదేశాలను జారీచేశాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, దయచేసి ఈ సమాచారం చెప్పాలి స్టేట్‌లో మొత్తం మీ డిపార్ట్‌మెంట్‌కు ఎన్ని కంప్లయింట్స్ వచ్చాయి. 50యా 100నా ? ఒక ఫిగర్ చెప్పమనండి. కరెక్టు స్టాటిస్టిక్స్ రావాలి.

మిస్టర్ స్పీకర్ :- స్టాటిస్టిక్స్ వున్నాయా ?

శ్రీ యం. పద్మనాభం :- లేవండి. వివరాలు కూడా లేవు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, ఎక్సైజ్ సబ్ స్టేషన్ గురించి ఇదివరలో అసెంబ్లీలో ఇచ్చినప్పుడు అస్యూరెన్స్ కూడా యిచ్చారు. సి.బి.సి.ఐ.డి. రిపోర్టు అన్నారు. అది ఎప్పుడు యిస్తారు ? ఈ సమావేశాలు ముగిసేలోపల, అంటే ఈ నెల 25 లోపల యిస్తారా ? లేదా రెండు, మూడు రోజుల్లో సభముందు పెడతారా ? సి.బి.సి.ఐ.డి. రిపోర్టు రానివ్వండి, ఎంక్వయిరి రిపోర్టు రానివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- (మినిస్టర్‌ను ఉద్దేశించి) వచ్చిన తరువాత సభముందు పెట్టండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- ఇదివరకే రెండుసార్లు సమావేశం అయింది అధ్యక్షా.

Mr. Speaker :- Uuless he gets the information, how can he answer ?

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- సస్పెండ్ చేశారా లేదా అనేది......... ఎక్సైజ్ కంట్రాక్టర్లు కూడా బాధ్యతారహితంగా వచ్చినారు.

Mr. Speaker :- You have to put that question to the Home Minister.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- నేను అప్పుడుకూడా చాలా పట్టుపట్టేను. బాధ్యతారహితంగా అడ్మిట్ చేసి ఐడెంటిటీ డిస్క్లోజ్ చేయకుండా పారి పోయారని చెప్పారు. చర్యలు ఏమైనా తీసుకున్నారా ? లేక తీసుకుంటారా ? అన్ని పేపర్స్‌లో వచ్చిన వార్తలు తప్పు అంటారా ?

మిస్టర్ స్పీకర్ :- సి.బి.సి.ఐ.డి. రిపోర్టు రాగానే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది, అని చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- రిజాపు పెంప్లయింట్ ... స్తే దాని ... పిటీషన్‌గా స్వీకరించి దానిమీద చర్చ తీసుకుంటున్నారు. ఇప్పుడు పేపర్స్‌లో వచ్చిన వార్తను మీరు ఆధారంగా తీసుకొని ఎందుకని సస్పెండు చేయలేదు, అట్లాగే సస్పెండు చేయడానికి ఎందుకు ఆలోచిస్తున్నారు ?

Mr. Speaker :- Before the end of the Assembly, whatever report, you will get, please lay the same on the Table of the House.

M. Padmanabham :- Yes Sir.

## Coffee Corporation for Tribals

232 —

* 1346-G-Q-Sarvasri Ch. Joga Rao, (Yellavaram), K. Chitti Naidu, (Paderu) and N. Kasi Reddy, (Kanigiri)—Will the Minister for Tribal Welfare be pleased to State :

a) Whether a Separate Coffee Corporation is established for Tribals;

b) If so, what is the amount released for this scheme from 1985—86 and

c) What is the procedure adopted in selection of Scheduled Tribes beneficiaries ?

Minister for Tribal Welfare (Sri G. Rama Rao)

(a), (b) & (c) : The establishment of a separate Coffee Corporation for Tribals is under active consideration.

శ్రీ సిహెచ్. జోగారావు :- 1985—86 సంవత్సరానికి గిరిజన కాఫీ కార్పొరేషన్ నిమిత్తం కొంత ఎమౌంట్ ఐ.సి.డి.ఐ. లకు కేటాయించినట్టు తెలిసింది. అక్కడి ట్రైబల్ ఏరియాలో బెనిఫిషరీస్ కూడా వర్క్ ప్రోగ్రెస్ సక్రమంగా లేదని రిపోర్ట్సు యిస్తున్నారు. ఇంతవరకు ప్లాంటేషన్ పూర్తికాలేదు. నారుకూడా యింకా చిన్నగా వుందని గిరిజనులు ఆందోళన పడుతున్నారు. ఆ డబ్బు ఎంత, ఎంత ఒక్కొక్క జిల్లా ఐ.సి.డి.ఐ. లకు కాఫీ తోటలకు శాంక్షన్ చేశారు ? దయచేసి మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. రామారావు :- అధ్యక్షా, 1984—85 లో రూ. 149.49 లక్షలు ఖర్చు చేశాము.

శ్రీ సిహెచ్. జోగారావు :- ఇంతవరకు ప్లాంటేషన్ కాలేదు. ఏమి చర్య తీసుకుంటారు ? వర్షాలు లేవు. సీజన్‌కూడా అయిపోయింది. ఇప్పుడు కాఫీ ప్లాంటేషన్ వేస్తే అంతా ఫెయిల్ అయ్యే పరిస్థితులు వున్నాయి. 10 సంవత్సరాల క్రితం గిరిజనులు మారేడుమిల్లి, చింతపల్లి ఏరియాలలో చాలా తోటలు పెంచడం జరిగింది. ఇంతవరకు ఇల్లి

వాపలు ఎవరు, ఎవరో తెలియదు. ఎవరు ఎవరికి ఎంత యివ్వాలి, ఎన్ని యకరాలు, వివాసం ఎంత తెలియదు. డబ్బు దుర్వినియోగం అయింది, ఈ సంవత్సరం ఐ.టి.డి.ఏ. ద్వారా తీసుకుంది. ఇది కూడా ఫెయిల్ అయ్యే అవకాశం వుంది కనుక ప్లాంటేషన్ యింకా కాలేదు కనుక తక్షణం వుత్తర్వులు జారీచేసే వుద్దేశం వుందా? లేదా ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం ప్లాంటేషన్ చేసే ఏర్పాటు చేస్తారా?

శ్రీ డి. రామారావు :- అధ్యక్షా, ఈ విషయం కలెక్టర్‌కు అప్పగించాము. తప్పకుండా పరిశీలిస్తామని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ యం. కాశిరెడ్డి :- అధ్యక్షా, ఎదీ ఏమయినప్పటికి కాఫీ ప్లాంటేషన్ సెట్లర్స్ గురించి 1985—86 సంవత్సరానికి కార్పొరేషన్ పెడతాము అంటున్నారు. అది యింతవరకు పెట్టలేదు. లోగడ గిరిజన్ కార్పొరేషన్ ద్వారాకానీ, ఐ.టి.డి.ఏ. ద్వారాకానీ వేలాది ఎకరాలలో కాఫీ ప్లాంటేషన్ వేయడం జరిగింది. అది గిరిజనులకోసం పెట్టాము అన్నారు. ఎంతమంది గిరిజనులకు ఆ కాఫీ ప్లాంటేషన్‌లో ఎన్ని ఎకరాల చొప్పున పంచిపెట్టారు? ఎందుకు యింతవరకు పంచలేదు? ఆ గిరిజన కార్పొరేషన్ ఐ.టి.డి.ఎ. కలిపి కాఫీ కార్పొరేషన్ పెట్టారు. ఈ కార్పొరేషన్ పెట్టిన తరువాత ఐ.టి.డి.ఏ. ద్వారా ప్లాంటేషన్స్ పెంచి, మొక్కలు యివ్వడం జరుగుతుంది. ఎంతమంది గిరిజనులకు ఈ ప్లాంటేషన్స్ నుంచి ఎన్ని ఎకరాల చొప్పున యిచ్చారు? పాడేరు, చింతపల్లి, మారేడుమిల్లి ప్రాంతాలలో వేశారు. దీనిగురించి మంత్రిగారు ఏదయినా చెప్పగలరా? తరువాత ఐ.టి.డి.ఏ. ప్రాంతంలో స్థానిక అధికారులు, స్థానిక యం.యల్.ఏ. లు లెక్ గిట్టరుండా చేస్తున్నారు.

శ్రీ డి. రామారావు :- అధ్యక్షా, ఈ కాఫీ కార్పొరేషన్ విషయం అతి త్వరలోనే క్యాబినెట్ ముందు పెట్టి, గిరిజనుల కొరకు ప్రత్యేకంగా కాఫీతోటలు పెట్టడానికి సిద్ధం అవుతామని మీద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :- ఖమ్మం జిల్లాలో భద్రాచలం తాలూకా బూర్గంపాడు మొదలగు ప్రాంతాలలో మొత్తం ఐ.టి.డి.ఏ. ద్వారా ఈ గిరిజనులను అభివృద్ధి పరచడం కోసం, ప్రభుత్వంవారు కొన్ని కోట్ల రూపాయలు శాంక్షన్‌చేసి, వాళ్ళను అభివృద్ధి పరచడానికి, గవర్నమెంట్ ముందుకు వచ్చింది. అయితే అక్కడ జరుగుతున్న విషయం ఏమిటంటే ముఖ్యంగా పండ్ల మొక్కలకోసం కంట్రాక్ట్ యిచ్చి, ఆ కంట్రాక్టర్ అక్కడికి వెళ్ళి కొనుక్కొని వచ్చేసరికి మొక్కలకు అయిన ఖర్చు రూ. 5 అయితే రూ. 25 దానిమీద వేయడం, కంట్రాక్టర్స్, ఆఫీసర్స్ బాగుపడడమే కానీ గిరిజనులుమాత్రం బాగుపడడం లేదు. గిరిజనులు త్రాగడానికి మంచినీరుకూడా లేక అవస్థపడుతున్నారు. అటువంటి సమయంలో ఈ మొక్కలు వేయాలంటే, అవకాశం ఎలా వుంటుంది? ఈ విషయము ప్రభుత్వం దృష్టికి మీద్వారా తీసుకువస్తున్నాను.

శ్రీ డి. రామారావు :- అధ్యక్షా, మేము పరిశీలించి త్వరగానే చర్యలు తీసుకుంటామని మీద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- అధ్యక్షా, తమ అనుమతిలో చిన్న క్లారిఫికేషన్. మన సభ్యుల సమయం చాలా విలువ అయినది. సభ శ్రేయస్సుదృష్ట్యా తమ ద్వారా

మనవిచేసేది ఏమంటే మంత్రిగారు సమాధానం చెప్పలేక పోతున్నారు. అప్పటికి ప్రతి ప్రతిభా భారతిగారు కష్టపడి ఫైల్ చూసి సమాధానాలు చెప్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎలాఅయితే మిగతా మంత్రుల ప్రశ్నలకు రాస్తున్నారో సమాధానం చెబుతున్నారో అలాగే ఈ పోర్టుఫోలియో కూడా వారికి యిచ్చి సమాధానం ఇప్పిస్తే మంచిది. మంత్రి గారి నుండి సప్లిమెంటరీలు అడిగిన ఒప్పు ప్రశ్నలకు సమాధానం రావడంలేదు. చూస్తాము, పరిశీలిస్తాము, చేస్తాము అనే సమాధానం చెప్పడం మంచిది కాదు.

## Assessment of House Rent by Corporations

233 —

* 747-Q. Sri R. Chenga Reddy :- Will the Minister for Minicipal Administration be pleased to state :

(a) what are the guide-lines prescribed by the Government in assessing the house rents by the Municipal Corporations ;

(b) whether it is a fact the Government have assessed the house rent on the basis of the facilities provided in the houses ;

(c) whether the High Court has given Judgement to exempt the facilities provided in the houses from the house rent; and

(d) if so, the action taken by the Government in the matter ?

Minister for Municipal Administration (Sri K. Kala Venkata Rao)

(a) The Government have not prescribed any guide-lines to Municipal Corporations for assessing the house rents for purpose of lavying property tax. Determination of the ratable value of buildings in Hyderabad Municipal Corporation is governed by Section 212 of the Hyderabad Municipal Corporation Act.

(b) No Sir;

(c) Yes Sir;

(d) The Matter is under examination of the Municipal Corporation of Hyderabad.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు "అవునండి" "లేదండి" అని సమాధానం చెప్పారు. కాని ఇంటి అద్దెను నిర్ణయించేటప్పుడు పురపాలక సంస్థలవారు వసతిని, సదుపాయాలను, కలుపుతుని ఎసెస్‌మెంటు చేస్తున్నారు. దానిమీద హైకోర్టు జడ్జి కూడా ఇంటి వసతిని, సదుపాయాలను రెండూ కలిపి ఎసెస్‌మెంట్ చేయడం మంచిదికాదు. సదుపాయాలు వారి వీలుకోసం కల్పించుకునేవి కనుక వసతినే లెక్కలోకి తీసుకోవాలని డైరెక్షన్ ఇచ్చినమాట వాస్తవమా ?

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది వాస్తవమే. హైకోర్టు డైరెక్షన్ ఇచ్చిన విషయం జవాబు చెప్పాను. మునిసిపల్ కార్పొరేషన్‌వారు పరిశీలిస్తున్నారు. దానిపైన తగుచర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- ఎప్పటిలోగా తీసుకుంటారు ? వసతివేరు, సదుపాయాలు వేరు. గ్రామాలనుంచి పట్టణాలకు వచ్చినప్పుడు సదుపాయాలు కోరేవారు చాలామంది ఉన్నారు. సదుపాయాలకు, వసతికి కలిపి ఎసెస్‌మెంటు చేయడంవల్ల ఎక్కువ అవుతుంది. రెంట్ కంటే ఎక్కువ అవుతుంది. దానివల్ల యజమానులకు కూడా ఇబ్బంది కలుగుతుంది. కనుక హైకోర్టుతీర్పు ఎప్పటిలోగా అమలు చేస్తారు ?

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, త్వరలో ఇంప్లిమెంట్ చేస్తాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు ఆస్తి పన్ను నిర్ణయించేప్పుడు ఎట్టి మార్గదర్శక సూత్రాలు ఇవ్వలేదని అన్నారు. ఎట్టిసూత్రాలు అమలు చేయకుండా పన్నుల మదింపుచేస్తారా ? ప్రస్తుతం ఉన్న నిబంధనలేమిటి? అసలునిబంధనలే లేవా ? రెంటల్ ఆక్టుక్రింద ప్రజలు మునిసిపల్‌వారి దోపిడీకి గురి అవుతున్నారనే ఫిర్యాదులు పత్రికలద్వారా టాక్స్ పేయర్స్ అసోసియేషన్స్ ద్వారా అందలేదా ? రివాల్యుయేషన్‌కు స్పెషల్‌గ్రేడ్ మునిసిపాలిటీ వేసిన నలుగురు ఆఫీసర్ల కాల పరిమితిని నిర్ణయించారా? పని ఎప్పటికి పూర్తి అవుతుంది ? కృష్ణారావుగారి కమిషన్ నిర్ణయించినట్లు శాస్త్రీయ దృక్పథంతో ఇంటి పన్నులు వేయడానికి నిర్ణయించారా ? వివరాలేమిటి ?

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, ప్రభుత్వంనుండి ప్రత్యేకమైన గైడ్‌లైన్స్ ఉన్నాయా అంటే లేవని చెప్పాను. 1955 హైదరాబాద్ కార్పొరేషన్ ఆక్టు సెక్షన్ 212 ప్రకారం గైడ్‌లైన్స్ ఉన్నాయి. దాని ప్రకారం పన్నులు వసూలు చేస్తున్నారు. గౌరవ సభ్యులు కృష్ణారావు కమిషన్ రిపోర్టు అడిగారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వారి రిపోర్టుపైన చర్యలు తీసుకోవడానికి ప్రొఫెసర్ ముత్తాలన్ కమిటి వేయడం జరిగింది. పాతవే కంటిన్యూ చేయడం మంచిదనే నోట్‌ను ప్రభుత్వానికి పంపించారు. వారు చెప్పి నట్లుగా స్థానికంగా టాక్స్ పేయర్స్ అసోసియేషన్స్, మిగతా వారినుంచి అనేక రిప్రజంటేషన్లు వచ్చినందువల్ల ప్రభుత్వం ఒక స్పెషల్ సెల్ వేసి పరిశీలనచేసి ప్రాపర్టీటాక్స్ ఏవిధంగా వేస్తే బాగుంటుందనే విషయం పరిశీలన చేయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. గోపాలకృష్ణ (కాకినాడ) :- అధ్యక్షా, ఈ చట్టంలో చాలా లోపాలున్నాయి. అందువలన ఒకరకంగా మునిసిపాలిటీ ప్రజలను దోచుకోవడమూ, పెద్దపెద్ద బిల్డింగ్స్ ఓనర్స్ మునిసిపాలిటీని దోచుకోవడమూ జరుగుతోంది. కొన్ని మునిసిపాలిటీల్లో హవుస్ ఓనర్స్ రు. 5 వేల నుండి రు. 10 వేల వరకూ ఆదాయం వస్తున్నా రు. 200 నుంచి రు. 300 వరకూ మాత్రమే పన్ను కడుతున్నారు. కోర్టులో స్టే తెచ్చుకుని గెలవడం కూడా జరుగుతోంది. చట్టాన్ని సవరించి మునిసిపాలిటీకి సరైన ఆదాయం రావడానికి ఆలోచన చేస్తున్నారా ? తగిన విధంగా సూపర్‌వైజ్ చేయిస్తారా ?

శ్రీ కె. కళావెంకటరావు :- అటువంటి అవకతవకల దర్యాప్తు కోసమే స్పెషల్ సెల్ వేసి త్వరితంగా రిపోర్టు పంపాలని కోరడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- చట్టాన్ని సవరించే ప్రతిపాదన ఉందా ?

శ్రీ కె. కళావెంకటరావు :- స్పెషల్ సెల్ సూచిస్తే ఆ ప్రకారంగా చేయడం జరుగుతుంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో ఉన్న హవుసింగ్‌బోర్డు కాలనీలలో ఒక అంగుళం కూడా తేడా లేకుండా కట్టిన రెండు ఇండ్లకు డిఫరెంట్ టాక్సు కలెక్టు చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఓనర్స్ రెంటల్ వారి విషయంలోకూడా తేడా ఉంది. కలెక్టు చేస్తున్న రెంట్ కంటే టాక్సు ఎక్కువగా ఉన్న సందర్భం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? రెంట్ కంట్రోల్ ఆక్టు, మునిసిపల్ టాక్సు కలెక్షన్ ఆక్టు రెంటిని సమన్వయంచేసి కమిటీ వేస్తారా ? ఢిల్లీని ఉదాహరణగా తెచ్చారు. అక్కడ చేసినట్లుగా రెంట్ కంట్రోల్ ఆక్టు, టాక్సు వసూలు ఆక్టు మార్పు చేస్తారా ? అవసరమైన కమిటీ వేస్తారా ?

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, ప్రత్యేకంగా హవుసింగ్ బోర్డుకి సంబంధించిన కాలనీలనుంచి ఏమీలేవు. మిగతా వాటినుంచి కంప్లయింట్స్ వచ్చాయి. ఆ విషయము దే చెప్పాము. రెంట్ కంట్రోల్ ఆక్టు గురించి అడిగారు. దాని గురించి స్పెషల్‌సెల్ వేశారు. రెంట్ కంట్రోల్ ఆక్టు క్రింద గౌరవ ముఖ్యమంత్రిగారు ఆధ్వర్యాన సబ్ కమిటీ వేసామన్నారు. పరిశీలనలో ఉంది.

శ్రీ వడ్డి రంగారావు (బందరు) :- అధ్యక్షా, ...

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, కంప్లయింట్స్ రాలేదన్నారు. రాకపోతే ఎట్లా ? రెండు ఇళ్ళు ఒకే రకంగా ఉన్నా రెండు రకాలుగా పన్ను ఎట్లా వసూలు చేస్తారు ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- ఆ విషయం కోర్టు ఆఫ్ లా కి వదలండి.

శ్రీ వడ్డి రంగారావు :- అధ్యక్షా, ఈ మునిసిపాలిటీల వ్యవస్థ లోపభూయిష్టంగా ఉంది. ఇళ్ళ పన్నులను ఒకేఆఫీసర్ నిర్ణయించడంవల్ల పద్ధతి లేకుండా హెచ్చు తగ్గులుగా వేయడం జరుగుతోంది. పన్నులు ఒకచోట ఎక్కువగానూ, మరొకచోట తక్కువగానూ ఉంటున్నాయి. దీనిని సమగ్రంగా పరిశీలించి రిపోర్టు తయారుచేసి, సరైన ఆక్టు తీసుకు వస్తారా ? అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, ప్రశ్న పురపాలక సంస్థల గురించి ఉంది. సభ్యుడు పురపాలక సంఘాల గురించి అడిగారు. వారు అడిగింది పరిశీలనలోకి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- బిల్డింగులు వున్నవారిపైన టాక్సులు వేస్తే వేయండి. చిన్న కప్పుగా వేసుకొన్న వారిపైనకూడా టాక్సు వేస్తున్నారు. వీటిని ఎలా ఆపుతారు ? పూరి గుడిసెలమీద టాక్సు వేస్తున్న విషయం వుంది. గుడిసెలమీద టాక్సు లేకుండా చేస్తారా ?

శ్రీ కె. కళావెంకటరావు :- రు. 800 ల విలువ లోపల వున్నవారికి టాక్సు నుంచి మినహాయింపు ఇవ్వడం జరిగింది. దానికి కాంపెన్‌సేషన్‌గా కార్పొరేషనుకు 18, 40, 790 రూపాయలు ప్రభుత్వంనుంచి చెల్లిస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పినట్లు

ఎక్కడైనా కంప్లయింట్స్ వుంటే ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్య తీసుకొంటాం.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- ఈక్వల్ ప్రెమిసిస్ వుండి పన్ను విధింపులో తేడా వుంటే ఏమి చేస్తారు ?

శ్రీ కె. కళావెంకటరావు :- గౌరవ సభ్యులు మా దృష్టికి తెస్తే పరిశీలనలోకి తీసుకొంటాం.

Mr. Speaker :- Qn. No. 234 was postponed.

Increase of Vehicle Tax

235 —

* 846-Q. — Sri G. Mallesh (Asifabad) :- Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) whether the Government increased the Vehicle tax on Motors and Lorries etc ;

(b) if so, the rates of enhancement on different vehicles; and

(c) the estimated additional income to be derived by this measure ?

రవాణా, రోడ్లు, భవనాలశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :-

ఎ) అవునండి.

బి) అన్ని తరగతులకు చెందిన వాహనాలమీద వసూలు చేస్తున్న పన్నును 1-7-85 తేదీ నుండి 15 శాతం పెంచడం జరిగింది.

సి) ఏడాదికి షుమారు 10 కోట్ల రూపాయల రాబడి వుండవచ్చునని అంచనా.

శ్రీ జి. మల్లేష్ :- వివిధ వాహనాలపైన పెంచిన టాక్స్ వివరాలు ఏమిటి ?

శ్రీ కె. జానారెడ్డి : వివిధ వాహనాలమీద పెంచిన టాక్స్ వివరాలు సభ్యులకు అందచేస్తాను. ప్రత్యేకంగా ఏమైనా కావాలంటే ఈ పట్టికనుంచి చదివి వినిపిస్తాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- వాహనాలమీద వచ్చే పన్నులనుంచి రోడ్స్ మెయిన్‌టెనెన్స్‌కోసం ఎంత కేటాయిస్తున్నారు ? ఆర్. అండ్ బి. కి నిధులు చాల తక్కువగా వున్నాయి, ఇక్కడ వసూలు చేస్తున్నదానినుంచి కొంత మొత్తం రోడ్స్ మరమ్మత్తులకు డైవర్ట్ చేయకపోతే రోడ్స్ మంచిగా వుండవు. కాబట్టి కొంతడబ్బు కేటాయిస్తారా ? ఇన్‌వాలిడ్ క్యారేజి అన్నారు. క్యారేజి ఇన్‌వాలిడ్ అనా లేక ఇన్‌వాలిడ్ పీపుల్ ఉపయోగించే క్యారేజీలా ? అయితే వికలాంగులకు ఏవిధమైన టాక్స్ తీసుకొనకుండా మినహాయింపు యిస్తారా ? పేదవారు ఉపయోగించే ట్రై సైకిల్‌కి మినహాయింపు యిస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :- వాహనాలమీద వచ్చే పన్నునుంచి రోడ్స్‌కి యింత అని వుండదు. మొత్తం రాష్ట్ర వనరులను సమీకరించుకొని దానినుంచి వివిధ శాఖలకు బడ్జెటు

కేటాయింపులు జరుగుతాయి. ఆర్. అండ్ బి.కి ఎంతకేటాయించినది నా డిమాండ్ప్టెంలో చెప్పాను. సుమారు 150 నుంచి 175 కోట్ల రూపాయల వరకు వాహనాలమీద వసూలు కావచ్చునని అంచనా. దానినుంచి రోడ్స్ మెయింటెనెన్స్కి రు. 56 కోట్ల పైన, రు. 13 కోట్ల పైన ప్లానింగ్కి ఖర్చు పెడుతున్నాము. ఇన్వాలిడ్ పీపుల్కి సంబంధించి వారు చేసిన దరఖాస్తునుబట్టి మినహాయింపు చేయవచ్చునా లేదా పరిశీలిస్తాం.

శ్రీ బద్దం బాలిరెడ్డి (కారవాన్) :- రాష్ట్రప్రభుత్వ వాహనాలమీద టాక్స్ పెంచి, ప్రైవేటు క్యారేజెస్మీద తగ్గించినమాట వాస్తవమా? ఆర్.టి.సి. వెహికిల్స్పైన రు. 300 లకు పెంచి, ప్రైవేటు వెహికిల్స్మీద రు. 230 లే పెంచడానికి కారణం ఏమిటి?

శ్రీ కె. జానారెడ్డి :- ఈ విషయం అనేకసార్లు సభలో చెప్పాను. నా చర్చ సందర్భంలో కూడా వివరించాను. బాల్రెడ్డిగారు 3, 4 సార్లు అడిగితే సమాధానం చెప్పాను. కాంట్రాక్ట్ క్యారేజెస్కి తగ్గించే సమస్య లేదు. ఆర్.టి.సి. వెహికిల్స్కి పెంచామనేది కాదు. ప్రభుత్వానికి వున్న వాహనాలపైన పెంచడం జరుగుతుంది. అన్ని వాహనాల పైన 15 శాతం పెరుగుదల వుంది. కాంట్రాక్ట్ క్యారేజెస్కు గతంలో రు. 150 లు పెర్ సీట్ వుంది. ఇప్పుడు రు. 200 లకు పెంచడం జరిగింది. ఆ తరువాత రు. 300 లకు పెంచాలనే ఆలోచన వచ్చింది. రు. 300 లు సమంజసముగా వుండదని 150 నుంచి 200 రూపాయలకు పెంచడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- ఈమధ్య లారీలమీద టాక్స్ ఎక్కువ చేయడంవల్ల రాష్ట్రమంతటా లారీఓనర్స్ సమ్మె చేయడం జరిగింది. దీనిపైన మంత్రిగారి దగ్గర ఒక అగ్రిమెంటుకు వచ్చారు. ఆ అగ్రిమెంటును అమలుచేస్తున్నారా? టాక్స్ని తగ్గించడానికి అంగీకరించారా?

శ్రీ కె. జానారెడ్డి :- ప్రత్యేక ప్రశ్న వేయాలి. టాక్స్ తగ్గించే సమస్య లేదని పత్రికాముఖంగా ప్రకటన చేసిన సంగతి అందరకు తెలుసు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- లారీలమీద వేసిన టాక్స్ విషయంకూడా ప్రశ్నలోవుంది. వారు సమ్మె చేశారు. తరువాత మంత్రిగారు వారిని పిలిచి, మాట్లాడి, అగ్రిమెంటుకు వచ్చారు. టాక్స్ తగ్గించే విషయంలో అగ్రిమెంటు అయిందా?

శ్రీ సి హెచ్. జయరాంబాబు (గుంటూరు-II) :- దీనినుంచి మునిసిపాలిటీలకు ఏమైనా ఇస్తున్నారా లేదా?

శ్రీ కె. జానారెడ్డి :- అసలు ప్రశ్నకు సంబంధం లేదు. లారి ఓనర్స్తో జరిగిన చర్చలలో టాక్స్ తగ్గిస్తామనే అగ్రిమెంటు లేదు. పోలీసు వేధింపు చర్యలపైన చర్చ జరిగింది. ఆ చర్చలలో వచ్చిన విషయాలు కొన్నింటిపైన చర్య తీసుకొనబడింది. కొన్నిటి మీద పరిశీలన జరుగుతోంది.

శ్రీ సి హెచ్. జయరాంబాబు :- ఈ టాక్స్నుంచి వచ్చే ఆదాయంలో ఎంతభాగం మునిసిపల్ కమిటీలకు యిస్తున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :- వాహనాలమీద టాక్స్ వసూలు చేయడమే ఈ శాఖ విధి. దీనినుంచి మునిసిపాలిటీలకు, ఇతర శాఖలకు కేటాయించేది వివిధ శాఖలు పరిశీలిస్తాయి.

శ్రీ జి. మల్లేష్ :- పన్నులు ఎగవేసే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్స్‌మీద ఏమిచర్యలు తీసుకొంటున్నారు ? చట్ట విరుద్ధముగా వాహనాలను నడిపేవారిపైన ఏమి చర్య తీసుకొంటు న్నారు ?

శ్రీ కె. జానారెడ్డి :- చట్ట విరుద్ధముగా నడిపేవారిపైన ఇన్‌స్పెక్టర్స్, పోలీసులు రోజూ తనిఖీచేయడం జరుగుతూనే వుంటుంది. పెనాల్టీలు వేయడం, ప్రాసిక్యూట్ చేయడం జరుగుతుంది. ప్రతిరోజూ ఈ రకమైన చర్యలు తీసుకొనడం జరుగుతూనే వుంటుంది.

## Loss in A. P. S. R. T. C.

236 —

1061 — Q. Sri C. Narsi Reddy (Makthal) :- Will the Minister for Transport, Roads and Buildings be pleased to state.

a) Whether it is a fact that the Andhra Pradesh State Road Transport Corporation has incurred heavy losses during the last two years.

b) If so, the total loss year-wise; and

c) The reasons therefor ?

రవాణా, రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :-

ఎ-బి) :- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు గత రెండు సంవత్స రాలుగా భారీ నష్టాలు వస్తున్నాయనడం నిజంకాదు. అయితే ఆ సంస్థకు 1980—81, 1981—82 సంవత్సరాలలో భారీనష్టాలు వచ్చినమాట నిజమే. సంవత్సరంవారీ వచ్చిన నష్టాలు యీ విధంగా ఉన్నాయి.

| | | | | |
|---|---|---|---|---|
| 1) | 1977—78 | — | రు. 1.30 | కోట్ల నష్టం |
| 2) | 1978—79 | — | 7.05 | ,, |
| 3) | 1979—80 | — | 11.43 | ,, |
| 4) | 1980—81 | — | 26.21 | ,, |
| 5) | 1981—82 | — | 23.96 | ,, |
| 6) | 1982—83 | — | 8.85 | ,, |
| 7) | 1983—84 | — | 3.09 | ,, |
| 8) | 1984—85 | — | 2.72 | కోట్ల లాభం |

సి) హైస్పీడ్ డీసెల్ ఆయిల్, టైర్లు తదితర విడిభాగాల ధరలు విపరీతంగా పెర గడం, సంస్థ నిర్వహణ వ్యయం పెరగడం నష్టాలు రావడానికి కారణాలు.

గౌరవ సభ్యుడు :- ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణీకులు తక్కువగా వెళ్ళ టానికి సౌకర్యాలు తక్కువగా వుండటం, అద్దాలు విపరీతంగా చప్పుడు అవుతున్నాయి. అటువంటివాటిని రెక్టిఫై చేయించి సౌకర్యాలు కలుగచేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :- సౌకర్యాలు అభివృద్ధి చేయటానికి చర్యలు తీసుకోబడు తున్నాయి.

డా. ఎన్. చంద్రమౌళి (చీరాల) :- స్టాపేజ్ రిపోర్ట్సు ఇచ్చిన తరువాత కూడా వెహికిల్స్ రన్ అవుతున్నాయి. అటువంటివాటిని పట్టుకొంటున్నప్పుడు డబ్బు వసూలు చేస్తున్నారు. 1984-85 వ సంవత్సరంలో ఆ రకంగా ఎంత డబ్బు వసూలు అయింది? ఎక్కువ సీట్స్ పెంచినందువల్ల ఎంత లాభం వచ్చింది?

శ్రీ కె. జానారెడ్డి :- ఆ వివరాలు నావద్ద లేవు.

శ్రీ ఎ. చిత్తరంజన్ (ఆచంట) :- ఆర్.టి.సి. బస్సులు నడిచే రోడ్లపై లైసెన్సు లేకపోయినా ప్రైవేటు బస్సులు నడుస్తూ వుండటంవల్ల ఆర్.టి.సి. బస్సులు ఖాళీగా పోతున్నాయి. అటువంటి వాటిని ఆపటానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె. జానారెడ్డి :- వాటిపై తనిఖీ జరుగుతున్నది. కేసులుపెట్టి పెనాల్టీలు విధించబడుతున్నాయి. ఎక్కడైనా తిరుగుతుంటే మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :- ఆర్.టి.సి. కి రెండు సంవత్సరాలనుంచి లాభం వచ్చిందని మంత్రిగారు చెప్పారు. ఏ చర్యలు తీసుకోవడంవల్ల లాభం వచ్చింది?

శ్రీ కె. జానారెడ్డి :- ఆయిల్ పొదుపుచేయడం, టైర్ల అరుగుదలపై శ్రద్ధ వహించడం, స్పేర్‌పార్ట్సుకు ఇదివరకు రోజుకు 90 రూపాయలు అయితే ఇప్పుడు దానిని 33 రూపాయలకు తగ్గించడం, ఇలా అనేకరకాల సేవ్‌చేసి లాభాలుతేవడం జరుగుతున్నది.

గౌరవ సభ్యుడు :- ఆర్.టి.సి. కి కావలసిన స్పేర్‌పార్ట్సు కాని, టైర్స్‌కాని ప్రైవేటు సంస్థలనుండి కొనవలసి వస్తున్నది. అలాగాక ఆర్.టి.సి. యే ఒక ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే బాగుంటుందేమో, అటువంటి ప్రతిపాదన గురించి ఆలోచిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :- టైర్ల ఫ్యాక్టరీ పెట్టాలనే ప్రయత్నంలో ప్రభుత్వం వుంది. దానిలో కార్పొరేషన్ షేర్స్ పెట్టడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ మహమద్ జాని (గుంటూరు-I) :- ప్రైవేటు బస్సులు కాంపిటీషన్‌లో నడుస్తూ వుండటంవల్ల నష్టాలు వస్తున్నాయి. నిన్న ఒక్కరోజు విజయవాడనుండి, గుంటూరునుండి ఒక్క ప్రైవేటు బస్సుకూడా నడవలేదు. ఆర్.టి.సి. వారు 10,15 స్పెషల్ బస్సులు నడపవలసి వచ్చింది. నేను అధికారులను అడిగితే ఈవిధంగా ప్రైవేటు బస్సులు నడపక పోతే ఆర్.టి.సి. కి లాభాలు రావడానికి అవకాశం వుంది అని చెప్పారు. అందువల్ల ప్రైవేటు బస్సులు నడవకుండా బ్యాన్ చేస్తుందా?

శ్రీ కె. జానారెడ్డి :- 1984-85 నుండి ఆర్.టి.సి. కి లాభాలు వస్తున్నాయి. ప్రైవేటు బస్సుల వల్లనే నష్టం వస్తున్నదనేది వాస్తవం కాదు. ఇల్లీగల్‌గా తిరిగే ప్రైవేటు బస్సులను కంట్రోల్ చేయటానికి చర్యలు తీసుకుంటాము.

## Falaknuma Palace as Five Star Hotel

237 —

* 619-Q. Sri Baddam Bal Reddy :- Will the Minister for Social Welfare and tourism be pleased to state.

a) Whether there is any proposal before the Government to convert the Falaknuma Palace at Hyderabad as a Five Star Hotel: and

b) If so, when it is likely to be started ?

పర్యటనశాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :-

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- గత కాంగ్రెసు ప్రభుత్వం పాత బస్తీలోవున్న ఫలక్ నూమాను ఫైవ్‌స్టార్ హోటల్ చేస్తామని హామీ ఇచ్చింది. అలా చేస్తే అక్కడకు వెళ్ళే ఇరుకురోడ్లు వెడల్పు చేయటానికి అవకాశం వుంటుంది. పాతపట్టణం అభివృద్ధి అవుతుంది కనుక గత ప్రభుత్వం ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- ఫలక్‌నుమా ప్యాలెస్ హైదరాబాదు నిజాం నవాబు స్వంత భవనము. అది నిజాముగారి ఆధీనములోనే వుంది. ఫైవ్‌స్టార్ హోటల్‌కు సెంట్రల్ గవర్నమెంటు టూరిజం డిపార్టుమెంటువారు పర్మిషను యివ్వడం జరుగుతుంది. 1974 వ సంవత్సరములో నైజాం నవాబు సోదరులు శ్రీ ముఖాపర్‌జా హైదరాబాదునందు గల ఫలక్‌నుమా భవనము ఇండియన్ హోటల్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి వారితో కలిసి ఫైవ్‌స్టార్ హోటల్‌గా మార్చాలనే ఆలోచనతో భారతప్రభుత్వ పర్యటనశాఖ ఆమోదం కోరడం జరిగి ది. అప్పుడు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను యివ్వడం జరిగింది. పర్మిషను యిచ్చిన తరువాత యీ హోటల్ నిర్మాణం విషయములో ఎటువంటి పురోగతి లేనందువల్ల భారతప్రభుత్వ పర్యటనశాఖ 21-7-1976 నాడు ఆ ఆమోదాన్ని రద్దు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- ఆ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో నైజాం రోజుల్లోని విలువైనటువంటి సామగ్రి వుంది. కోట్ల రూపాయల చోరీ జరుగుతున్నది. కనీసం యిప్పటికైనా ప్రభుత్వము దానిని స్వాధీనం చేసుకొని కాపాడగలుగుతుందా ?

మిస్టరు స్పీకరు :- అది నిజాం పర్సనల్ ప్రాపర్టీ.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- ఒకసారి ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని చెప్పిన తరువాత యీ ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడంలేదు.

Dr. Md. Vizarat Rasool Khan (Asifnagar) :- This is the property given by the Government of India to Nizam. This is the personal property of the Nizam. This was given exemption by the Government of India.

Mr. Speaker :- No property is given to the Nizam by the Government of India.

Dr. Md. Vizarat Rasool Khan :- I am sorry. It is the exemption given by the Government of India to Nizam's property.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- నిజాం ప్రాపర్టీ కావచ్చు, అయినా మనం తీసుకోరాదని ఏమీలేదు. పబ్లిక్ పర్పస్ కొరకు ఎక్వైయిర్ చేసుకోవచ్చు. ఇంతవరకు ఒకసారి ఆలోచన చేశామన్నారు. ఇకముందు పాత నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలనే కార్యక్రమం వుంది. ఆ కార్యక్రమములో భాగంగా దీనిని ఎక్వైయిర్ చేసి ప్రజలకు కన్వీనియంట్‌గా వుండే విధంగా చేయాలనే ఆలోచన వుందా? కనీసం ఆలోచన చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- అసలు హోటల్ కొరకు అప్లయి చేసింది నిజాం బ్రదర్ ముఖాఫర్‌జాగారు. ఈ ప్రాపర్టీ యింతవరకు నిజాంగారి ఆధీనములోనే వుంది. గౌరవసభ్యులు చేసిన సూచనను సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెప్పడం జరుగుతుంది.

## Sanskrit University at Tirupathi

238 —

1. Sarvasri R. Ravindranadh Reddy (Alampur), N. Indrasena Reddy, Baddam Bal Reddy, Srinivasa Reddy (Ramayanpet) and V. Sreeramulu (Wardhannapet) :- Will the Minister for Education be pleased to state.

a) Whether it is a fact that the Central Government have agreed to start a Sanskrit University at Tirupathi; and

b) if so, when it is likely to be started ?

విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :-

ఎ) తిరుపతిలోని కేంద్రీయ సంస్కృత విద్యాపీఠానికి ఉద్దేశిత విశ్వవిద్యాలయ హోదాని కల్పించాలనే ప్రతిపాదన కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉంది.

బి) కేంద్రప్రభుత్వ నిర్ణయం అందగానే ఆ సంస్కృత విశ్వవిద్యాలయం పని చేయడం ప్రారంభిస్తుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- ఇప్పటివరకు దాని యిన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు అయింది. ఆ యూనివర్సిటీకి సంబంధించినంతవరకు ప్రభుత్వం ఏమైనా గ్రాంటు రిలీజు చేసిందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అక్కడ కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం వుంది. బిల్డింగ్సు వున్నవి. కేంద్ర ప్రభుత్వం వారే దానిని మెయింటేన్ చేస్తున్నారు. దానిని యూనివర్శిటీగా చేస్తామని కె.సి. పంత్‌గారు 14-7-1985 నాడు తిరుపతికి వచ్చినప్పుడు పత్రికా ప్రకటన చేయడం జరిగింది. దాని తరువాత మేముకూడ ఉత్తరం వ్రాశాము. అది కేంద్రప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ పి. సాంబశివరావు (బూర్గంపహాడ్) :- గత రెండు సంవత్సరాల క్రితం వి. వి. జి. రాజుగారు మాజీ యం, పి. మూడువేల ఎకరాల భూమిని ఉచితంగా యిస్తామని, పాడేరులో సంస్కృత విశ్వవిద్యాలయం స్థాపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో వుందా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- అటువంటి ఉద్దేశం ఏమీలేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- సంస్కృత విశ్వ విద్యాలయములో చదువుకునే విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియల్ క్రియేట్ చేసే అవకాశం ఉండడంలేదు. కారణం ఏమంటే, యిప్పటికే సంస్కృతం చదువుకొని వేదపఠనం చేసే వారికి ఏవిధమైనటువంటి ప్రోత్సాహం లేకుండా గర్భదరిద్రులుగా వుంటున్నారు. వారిని పోషించేవారు లేరు. కాబట్టి ఆ యూనివర్శిటీలో చదువుకునేవారికి ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- డిగ్రీ హోల్డర్సుతో సమానంగా వారిని ట్రీట్ చేస్తున్నారు. ప్రత్యేకత ఏమీ లేదు. ఏపైనా పోస్టు వచ్చినప్పుడు వారినికూడ బి. ఎ., యం. ఎ. చదువుకున్న వారితో సమానంగా చూస్తున్నారు.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :- మంత్రిగారి సమాధానం బాగా లేదు. సాంబశివరావుగారు మొదట యం. ఎల్. ఏ. అయినప్పుడు మంత్రిగారు బహుశ ఉద్యోగం చేస్తూ ఉంటారు. పి వి జి. రాజుగారుకూడ యం.పి., వారి అబ్బాయి మీ కేబినెటులో మంత్రిగా వున్నారు. వారు మూడువేల ఎకరాల భూమిని యిస్తామన్నారు. ఈ రోజుల్లో రెండు ఎకరాల భూమినికూడ ఎవరూ యివ్వలేరు మూడువేల ఎకరాలు యిస్తామన్నా కూడ మంత్రిగారు తేలిగ్గా లేదు అంటున్నారు.

Whether any representation has been received from Sri P. V. G. Raju, ex-Minister and former M P. in this regard and whether any consideration is there or not ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఇప్పుడు ప్రత్యేకంగా సంస్కృత విశ్వ విద్యాలయం పెట్టే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఎందుకంటే, వుద్దేశం లేదు. కాట్టి చేస్తాము, చూస్తాం అని చెప్పవలసిన అవసరం లేదు. ఉంటే వుందని చెబుతున్నాము లేకపోతే లేదని చెబుతున్నాము, అందులో తప్పు ఏమి వుంది? ఇప్పటికే పి.వి జి. రాజు గారు యిచ్చి వుండవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి సంస్కృత విశ్వ విద్యాలయం పెట్టే ప్రతిపాదన లేదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- Whether anybody can have 3,000 acres of land in these days ?

I am going to the next question.

Revamping of Educational System

239 —

* 67 Q. Sri K. Nageswara rao (Kothagudem) :- Will the Minister for Education be pleased to state :

a) Whether it is a fact that the State Government are contemplating to revamp the present education system completely in the state; and

b) if so, the details of the same ?

విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :-

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :- ఈ ప్రశ్నకు లేదు అంటున్నారు. కాని రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించి ఏ విద్యా విధానంలో మౌలికమైనటువంటి మార్పులు తీసుకువచ్చి వృత్తివిద్యను చేపట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. కాని యీ ప్రశ్నకు లేదు, తావులేదు అంటున్నారు. పునరాలోచించి రిప్లయి యిస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఇప్పుడు ఉండే సిలబస్ 1979–80 లో ఫార్మ్యులేట్ చేసుకున్నాము. 10వ తరగతి వరకు క్రొత్త సిలబస్ వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని ఎడ్యుకేషను మినిస్టర్సు కాన్ఫరెన్సులో 29–7–1985 నాడు ప్రకటించారు. వారు ఒక పుస్తకం యిచ్చారు. దానిని తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేయడం జరుగుతుంది. అసెంబ్లీలో సభ్యులను అడగడం జరుగుతుంది. రాజకీయ పార్టీలను అడగడం జరుగుతుంది. విద్యార్థులను, పేరెంట్సును, యూనివర్శిటీ వారిని, టీచర్స్ ఎసోసియేషన్స్‌ను, అందరిని అడగడం జరుగుతుంది. దానిమీద చర్చలు జరిగిన తరువాత మన నిర్ణయాన్ని విద్యాశాఖ మంత్రుల సమావేశానికి తెలియజేయడం జరుగుతుంది. దాని తరువాత వారు ఒక విద్యా విధానాన్ని రూపొందించుకుంటారు. మనకు సర్క్యులేట్ చేస్తారు. ఆ విద్యా విధానాన్ని మనం అమలుపరచే విషయము తరువాత ప్రభుత్వం నిర్ణయించడం జరుగుతుంది. ప్రస్తుతం సిలబస్ మార్చాలనే వుద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :- మంత్రిగారు చెప్పిన విషయం సెల్ఫ్ కాంట్రడిక్టరీగా వుంది. ఇప్పుడు ఆలోచన లేదంటున్నారు. ముఖ్యమంత్రిగారు అనేకసార్లు సభలలో ప్రసంగిస్తూ, యిప్పుడు వుండే విద్యా విధానం బానిస విద్యా విధానం బ్రిటిష్‌కాలంనుండి వచ్చినటువంటిది, దీనిలో మార్పు తీసుకురావాలని చెప్పినప్పుడు తప్పనిసరిగా వారి పాలసీలో యీ విద్యా విధానములో మార్పుచేయాలనే ఆలోచన వుండి వుండాలి. మంత్రిగారేమో యిప్పుడు అటువంటి ఆలోచన లేదంటున్నారు. కేంద్ర ప్రభుత్వముతో సమాలోచన చేయడం, విద్యామంత్రులు ఆలోచన చేయడం వేరే విషయము. మన రాష్ట్రములో ఏ విధమైనటువంటి విద్యా విధానం వుండాలనేది మనంనిర్ణయం చేసుకోవాలి. డిపార్టుమెంటువారు ఏ విధమైనటువంటి ఆన్సర్ పంపారో తెలియదుగాని ఆ రకంగా ఆలోచన లేదని చెప్పడం సమంజసముగా లేదు. ఒక మౌలికమైనటువంటి ప్రాతిపదికమీద ఏదైనా ప్రవేశపెట్టడానికి చూస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- 1984–85 లో వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. క్రొత్త ఏమీ కాదు. 7 జిల్లాలలో 105 పాఠశాలల్లో ప్రవేశపెట్టాం, యీ సంవత్సరము 16 జిల్లాల్లో 240 పాఠశాలల్లో వృత్తివిద్యా కోర్సులను ప్రవేశ పెడుతున్నాము. ఇప్పుడు వుండే విద్యా విధానం నిరుపయోగము, అని సెల్ఫ్ సఫిషియన్సీ వుండాలనే వుద్దేశముతో వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెడుతామని ముఖ్యమంత్రిగారు ప్రకటించడం వాస్తవమే, అది జరిగిపోయింది. 1984–85 లో ప్రవేశ

పెట్టాము. ఈ సంవత్సరం ఎక్స్‌టెండ్ చేశాము. క్రమేణా ఎక్స్‌టెండు చేయాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఈ విషయం కొత్తకాదు.

## Pulichintala Balancing Reservior

240—

* 648 Q. Sri Gangineni Venkateswara Rao (Vinukonda) :- Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

o) whether the Government requested the Union Government to include Pulichintala Balancing Reservoir on Krishna River under the World Bank Aid; and

b) if so, the action taken by the Union Government ?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదలశాఖ మంత్రి (శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :-

ఎ) లేదండి.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. వెంకటపతి :- పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరు ఇన్వెస్టిగేషను 9-3( పూర్తిఅయి అక్కడ ఒక ప్రత్యేకమైన ఇంజనీరింగు సర్కిలు పనిచేస్తున్నమాట నిజమేనా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- 24-2-1984 న ఒక డివిజను శాంక్షను చేసాము. నాలుగు డివిజనులతో గుంటూరు సర్కిలులో ఇన్వెస్టిగేషను డివిజనులు పనిచేస్తున్నాయి.

శ్రీ పి. వెంకటపతి :- అటువంటప్పుడు లేదండి, ఈ ప్రశ్నకు తావు లేదని సమాధానం ఎందుకు చెప్పారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ప్రపంచ బ్యాంకు సహాయం క్రింద చేర్చమని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా అని అడిగారు. అడగలేదు, దానికి తావు లేదని చెప్పాను. పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరుకు ప్రతిపాదన చేపట్టాము. కృష్ణా డెల్టాకు ఎర్లీవాటరు సప్లయి చేయడానికి ఈ ప్రోజక్టు చేపట్టామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరుకు ఎస్టిమేటు ఎంత ? దీనికి ఈ బడ్జెటులో ఎంత కేటాయించారు ? దీనిని ఎప్పుడు ప్రారంభిస్తారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఫీజిబిలిటీ రిపోర్టు తయారౌతున్నది. ఇన్వెస్టిగేషను కోసం ఈ సంవత్సరం రు. 68 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. ఆ ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చిన తరువాత డిటెయిల్డు ఇన్వెస్టిగేషను చేయించి సిడబ్ల్యుసికి ఎస్టిమేట్స్‌తో పంపించడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- సర్వేకు ఎప్పుడు డివిజనును ఏర్పాటు చేశారు ? రిపోర్టు ఇచ్చుటకు ఎందుకు ఆలస్యం జరుగుతున్నది ? దీనిని పూర్తిచేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- 24-2-1984 న డివిజను ఏర్పాటు చేయడం జరిగింది. ఫీజిబిలిటీ రిపోర్టు ఈ నెలాఖరులోగా రావచ్చు. రు. 138 కోట్లు అవుతుందని ఒక ఎస్టిమేటు వేయటం జరిగింది. ఆ ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చిన వెంటనే సిడబ్ల్యుసి కి పంపించడం జరుగుతుంది.

శ్రీ రామిరెడ్డి దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- ఈ పులిచింతల బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టినట్లయితే నాగార్జునసాగర్ క్రింప ఎంత ఆయకట్టు మునిగిపోతుంది ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద దాదాపు 2,130 ఎకరాల వెట్ ఏరియా మునుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- ఈ ప్రోజెక్టు నిర్మిస్తే ఎంత సేద్యం అవుతుంది ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఇది టెర్మినల్ రిజర్వాయరు. దీనిక్రింద క్రొత్త సేద్యం ఏమీ లేదు.

శ్రీ వడ్డె రంగారావు :- ఈ పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరు కావాలని ప్రజలు చాలాకాలంనుంచి కోరుతున్నారు. కావలసిన ఏర్పాట్లు చేయడానికి ఎంతకాలం పడుతుంది ?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- ఇప్పుడు ఫీజిబిలిటీ రిపోర్టు తయారౌతున్నది డిటెయిల్డు రిపోర్టు వచ్చిన తరువాత సిడబ్ల్యుసి కి పంపించడం జరుగుతుందని సభ్యులకు చెప్పాను. ప్రాజెక్టుయొక్క అంచనాలనుబట్టి ఇది ఎప్పటికి తయారౌతుందో చెప్పవచ్చు.

శ్రీ రామిరెడ్డి దామోదర్ రెడ్డి :- అక్కడ మైన్సు మునుగుతున్నట్లు రూమర్సు ఉన్నాయి. ఆ ఏరియాలో సిమెంటు ఫ్యాక్టరీలు కట్టుకొనడం జరిగింది. అవికూడా మునుగుతాయని అందరూ అంటున్నారు. అది నిజమా ? నిజం అయితే మైనింగు ఏరియాకూడా ఎంత మునుగుతుంది. ఎన్ని సిమెంటు ఫ్యాక్టరీలు మునుగుతాయి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- మైనింగు ఏరియా 20 ఎకరాలు మాత్రమే మునుగుతుంది. సిమెంటు ఫ్యాక్టరీలు మునగడంలేదు. వారికి పూర్తి కంపెన్సేషన్ ఇచ్చిన తరువాతనే ఈ ప్రోజెక్టు చేబట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :- రామతీర్థ రిజర్వాయరుకు గత 50 సంవత్సరాల నుంచి ఇన్వెస్టిగేషను చేయడం జరుగుతున్నది తప్ప ఎప్పుడూ ఒక దారికి రాలేదు. దాని డిటెయిల్డు ఇన్వెస్టిగేషనుకు మంత్రిగారికి వినతిపత్రాలు ఇచ్చాము. అది ఎంతవరకు వచ్చింది ?

Sri K. E. Krishna Murthy :- I request you to put a separate question.

Sri C. Ananda Rao :- Yes please.

శ్రీ కె. జాపిరాజు (కైకలూరు) :- ఈ పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరు యొక్క ఎస్టిమేటు ఎంత ? సెంట్రల్ గవర్నమెంటుకు ప్రపోజల్సు పంపిస్తే చాలదు. దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు తయారుచేసి తరువాత ఆ పథకము సెంట్రల్ గవర్న

మెంటుకు పంపిస్తే కృష్ణాజిల్లా రైతుల తరఫున మేముకూడా బలపరచడానికి సిద్ధంగా ఉన్నాము. అందుచేత సెంట్రల్ గవర్నమెంటుకు ప్రపోజల్సు పంపించడమే కాకుండా కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు, నిధులు ఏర్పాటుచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- ఒరిజినల్‌గా 1953-54 లలో దీనిని పెద్ద ప్రాజెక్టుగా చేపట్టాలని ఆలోచన జరిగింది. తరువాత నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు వచ్చిన తరువాత దీనిని కేవలం టెర్మినల్ రిజర్వాయరుగా చేబట్టాలనే ఉద్దేశంతో ఇప్పుడు ఫీజిబిలిటీ రిపోర్టుకు ఇన్వెస్టిగేషను చేయడం జరుగుతున్నది. దీనికి దాదాపు రు. 138 కోట్లు ఖర్చు అవుతుందని తెలిసింది. దానికి ఈ సంవత్సరం రు. 6.8 లక్షలు ప్రొవిజను పెట్టాము. 7 వ ప్లానులో 50 లక్షల వరకు ప్రొవిజను పెట్టాము ఈ ప్రాజెక్టుకు.

డా॥ ఎ. బాలకృష్ణయ్య (వసపర్తి) :- బచావత్ సంఘం తీర్పుప్రకారం మహారాష్ట్ర, కర్నాటకవారి వాటా నీటిని వాడుకుంటే ఈ పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరు లేకపోతే కృష్ణా డెల్టా దెబ్బ తింటుందనేది వాస్తవమా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- కృష్ణా డెల్టా కోసం 121 టిఎమ్‌సి బచావత్ అవార్డు ఉంది. ఈ పులిచింతల రిజర్వాయరు దాదాపు 45 టిఎమ్‌సి 75% డిపెండబిలిటీ పైన బిలో నాగార్జునసాగర్ ఆగ్‌మెంటుచేసి దానిద్వారా కృష్ణా డెల్టాకు ఇవ్వాలనే ఉద్దేశంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు) :- ఈ పులిచింతల బ్యాలెన్సింగు రిజర్వాయరులో 45 టిఎమ్‌సి నిల్వ చేయడంవల్ల ఆ నీటిని రాయలసీమకు మళ్లించే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఆ ఆలోచన ఉందా ? 45 టిఎమ్‌సి కన్నా పెంచే ఆలోచన ఉంటే దానిని ఎందుకు ఉపయోగించుకోరాదదు ?

శ్రీ కె ఇ కృష్ణమూర్తి :- బిలో నాగార్జునసాగరు మూసి, ఆలియా, ఆలేరు, ఇటువంటి రిజర్వాయరునుంచి వచ్చే ఫ్లడ్ వాటరుతో దాదాపు 45 టిఎమ్‌సి ని ఇక్కడ ఆగ్‌మెంటు చేయాలని ఉంది. ఆ ప్రతిపాదన గురించి ఇప్పుడు దర్యాప్తు జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

ఇక్కడ 45 టిఎమ్‌సి నీరు రాయలసీమకు కేటాయించిన 80 టిఎమ్‌సి లో నుంచి వాడుకోవచ్చు.

## L. A. Q. Postponed from 6-9-1985

172 —

### New Bus Routes in Nellore District

* 1050-Q. Sri Jakka Venkaiah :- Will the Minister for Transport, Roads & Buildings be pleased to state :

a) whether there is any proposal to open new bus routes in Nellore District during the current year, if so, the names of the routes;

b) the number of the routes that could not be opened for operation of buses due to stay orders of the Court; and

c) the steps taken by the Government so far to vacate the stay orders of the Court:

శ్రీ కె. జానారెడ్డి : రోడ్లు, రవాణాశాఖా మంత్రి :-

ఎ) అప్పటినుండి, కొత్త రూట్లను ప్రారంభించేందుకు ఈ క్రింది రూట్లకు సంబంధించి తాత్కాలిక పర్మిట్లు జారీచేయటం జరిగింది.

1) ఆత్మకూరు నుండి గోన్‌గుంట

2) డి.కె.డబ్ల్యు. కళాశాల నుండి గుడిపల్లిపాడు

3) నెల్లూరు నుండి కంచెర్లపాలెం

4) ఎన్.జి.ఎన్. కాలనీ నుండి చిన్న చెరికూరు

5) నెల్లూరు నుండి గోగులపల్లి

6) గూడూరు నుండి పొదలకూరు

7) గోగలపల్లి నుండి కావలి

ఈ క్రింది రూట్లకు సంబంధించి ప్రాంతీయ రవాణా అధికార్ల వర్గం ముందు ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి.

1) గూడూరు నుండి నడిగల్లు

2) గూడూరు నుండి గుమ్మళదిబ్బ

3) నెల్లూరు నుండి ఎల్లాయిపాలెం ద్వారా చెన్నూరు

4) ఎల్లాయిపాలెం నుండి జె.జె. పేట

5) ఎల్లాయిపాలెం నుండి పాతూరు

6) ఎల్లాయిపాలెం నుండి వావిలేటిపాడు

7) నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం

8) నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం ద్వారా జొన్నవాడ

9) నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం ద్వారా పవ్వేరు

10) కావలి నుండి బెడ్డపావని ద్వారా లక్ష్మిపురం

11) పంగూరు నుండి ఆత్మకూరు, రామనాయుడుపల్లి భీమవరం, గుండమాడగల ద్వారా వింజమూరు

12) [ఎ] ఆత్మకూరు నుండి వింజమూరు ద్వారా దుత్తలూరు
[బి] ఆత్మకూరు నుండి ఎ.ఎస్. పేట ద్వారా శ్రీకొలను

13) కావలి నుండి ఆలూరు ద్వారా ఇసకపల్లి
ఇసకపల్లి నుండి చెన్నరాయనిపాలెం

14) కావలి నుండి జలదంకి, కనిగిరి, వింజమూరు, ఎఫ్.ఎఫ్. డాం
కొండాపురం, కొమ్మి ద్వారా కొండాపురం

15) నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాలెం, కొరిమళ్ల ద్వారా శ్రీకొలను
శ్రీకొలను నుండి సిద్ధన్న కొండూరు

16) నెల్లూరు నుండి తాటిచెర్లపాడు

17) మోడిగుంట నుండి ఎగువ వెంకటరెడ్డిపల్లి

18) వెల్లిపాడు నుండి వేదయపాలెం

బి), సి) ఈ క్రింది రూట్లకు సంబంధించి రాష్ట్ర రవాణా అధికారవర్గ ట్రిబ్యునలు స్టే ఉత్తరువులు ఉన్నాయి.

1) నెల్లూరు నుండి తాటిచెర్లపాడు

2) మోడిగుంట నుండి ఎగువ వెంకటరెడ్డిపల్లి

3) పెల్లిపాడు నుండి వేదయపాలెం.

నెల్లూరు నుండి తాటిచెర్లపాడు రూటుకు సంబంధించి స్టే ఉత్తరువులు రద్దు చేయటం జరిగింది. మిగిలిన రెండు రూట్లకు సంబంధించి ఉత్తరువులను రద్దు చేయటాని ఆర్. టి. ఓ. చర్య తీసుకుంటున్నారు.

శ్రీ జక్కా వెంకయ్య :- నెల్లూరు జిల్లాలో కొత్తగా బస్సురూట్సు వేయడానికి హైకోర్టు స్టేలు అడ్డం వస్తున్నందువల్ల అక్కడ స్త్రీలకు, పిల్లలకు తలవంపులు జరిగే టట్లుగా ప్రయాణాలు జరుగుతున్నాయి. మంత్రికి ఫిర్యాదులు కూడా వచ్చాయి. వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు ? నేనుకూడా అనేక అర్జీలు పంపించాను.

శ్రీ కె. జానారెడ్డి :- బస్సులు ఎక్కువ చేయాలని అర్జీలు వచ్చిన తరువాతనే సుమారు ఏడు రూట్సులో తాత్కాలిక పర్మిట్స్ ఇచ్చి బస్సులు నడపడానికి అవకాశం ఇవ్వడం జరిగింది. ఇంకా కొన్ని రూట్లు ఇవ్వడానికి పరిశీలనలో ఉంది. మూడు రూట్స్‌లో స్టే వస్తే ఆ స్టే వెకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకటి వెకేట్ అయింది — ఇంకా రెండు వెకేట్ కావాలి.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఏ. రాంనారాయణరెడ్డి (రాపూరు) :- మంత్రిగారు జవాబులో చదివిన 18 రూట్సులో చాలా రూట్సు ఆర్టీసీ నడపలేమని సరెండర్ చేసిన రూట్సు. మొన్న 12 వ తేదీన జరిగిన మీటింగులో సరెండర్ చేసిన రూట్సుకు మళ్లీ అప్లికేషను పెట్టిన పరిస్థితి ఉంది. ఆర్టీసీ నడపలేకపోతే, ప్రయివేటువారు బస్సులు నడుపుతాము అంటే, మళ్లీ ఆర్టీసీవారు అప్లికేషను పెట్టడం ఏమిటి ? ఏరూట్సు మీరు నష్టం వస్తున్నాయని సరెండర్

చేశారో అవి ప్రయివేటు వారికి ఇచ్చే విషయం పరిశీలన చేస్తారా? రూట్సు తీసుకుని సరెండర్ చేయడము - ఆర్.టి.ఓ. పిలిస్తే మళ్లీ అప్లికేషన్ పెట్టడం ఏమిటి?

శ్రీ కె. జానారెడ్డి - ఆర్టీసీ సరెండర్ చేసిన రూట్సులో మళ్లీ అప్లికేషను పెట్టుకొంది - తప్పు ఉంటే వారు త్రిప్పడానికి పరిశీలన చేస్తాము - తప్పు లేకపోతే ఇతరులకు అవకాశం ఇస్తాము. ఆర్టీసీ దరఖాస్తు పెట్టనప్పటికీ - గతంలో వారు నడపలేదని ప్రజాసౌకర్యం ఆలోచించి పర్మిట్ ఇవ్వడం జరిగింది.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :- అసలు ఆర్టీసీ బస్సులు కొన్ని రూట్సులోనే మా ప్రాంతంలో ఉన్నాయి. ఎందుకల్లా ఆర్టీసీ బస్సులు విత్‌డ్రా చేశారు? దానితో ప్రయివేటు ఆపరేటర్సులో కుమ్మక్కు అయ్యారా? జొన్నవాడ పిల్గ్రిం సెంటర్ — నెల్లూరు కొండూరు పెద్దమార్గం — ఇటువంటి లాభాలు గడించే రూట్సు ఆర్టీసీ ఎందుకు విత్‌డ్రా చేశారు?

శ్రీ కె. జానారెడ్డి :- లాభాలు గడించే రూట్సులో విత్‌డ్రా చేసే సమస్య ఉండదు. నాకు వచ్చిన సమాచారం ఇంతవరకు ఆ రూట్సులో ప్రయివేటువారు నడుపుతున్నందున ఆర్టీసీ ఎక్కువ లాభం పొందలేకపోయింది. ఏ రూట్సు ఆర్టీసీ నడిపేందుకు జాతీయం చెయ్యాలి, ఏ రూట్సు ఇతరులకు ఇవ్వాలి అనేదానిమీద నోటీసులు ఇవ్వడం జరిగింది—హియరింగ్‌కు. ఆర్టీసీకి లాభాలువచ్చే రూట్సు విషయంలో ప్రయివేటు వారితో కొల్యూడ్ అయ్యే ప్రస్తావన లేదు. ఆర్టీసీ ద్వారాగానీ, ఇతరుల ద్వారాగాని నడపడం జరుగుతుంది.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి : లక్షల రూపాయలు ఇచ్చి రూట్సు కొనుక్కునే పరిస్థితి ఉంది. సమిష్టి రూట్ ఉన్నచోట నష్టాలు వస్తున్నాయి. సిద్దన్న కొండూరు బస్సు రోజూ నాలుగువేల రూపాయలు ఆర్జిస్తుంది. మంత్రికి సరైన సమాచారం లేదు. ఒక వైపు ఆర్టీసీ నేషనలైజ్‌చేస్తూ మరొకవైపు బస్సులు తీసివేయడం బాగాలేదు. అనేకమంది అప్లికేషన్సు పెట్టారు - మాకు ఆర్టీసీ బస్సులో, ప్రయివేటు బస్సులో ఏదో ఒకటి రవాణా సౌకర్యం కల్పించాలని అడుగుతున్నారు. మొన్న 12వ తేదీన జరగవలసిన మీటింగును వచ్చేనెల 15వ తేదీకి పోస్ట్‌పోన్ చేశారు. ఆర్టీసీ మీద ప్రజలకు మోజు లేదు - ఏదో ఒక బస్సు కావాలని అడుగుతున్నారు.

ప్రజల సౌకర్యానికి యిబ్బంది లేకుండా ప్రయివేటు ద్వారా కానీ, ఆర్.టి.సి. ద్వారా కాని వెంటనే బస్సులు యేర్పాటు చేస్తానని చెబుతున్నాను. ఇక్కడ ద్వంద్వంగా నడపడంవల్ల, బుచ్చిరెడ్డిపాలెంలో ఉన్నటువంటి రూట్‌లో అంతకుముందే ప్రయివేటుది ఉంది; వాటిని జాతీయం చేయకుండా ఆ ప్రయివేటు బస్సును తీసివేయడానికి లేదు. ఆర్.టి.సి. బస్సును వేయడానికి యిప్పుడక్కడ నష్టం వస్తున్న పరిస్థితి ఉంది. అయినప్పటికి ప్రయివేటువారి ద్వారాకాని, ఆర్.టి.సి. వారి ద్వారాకాని ఇంప్రూవ్‌మెంట్ చేయడం అనే దానికి ఇప్పుడు ఈ రూట్స్‌లో తాత్కాలికంగా పర్మిట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇంకా పర్మిట్స్ యిప్పించే ఏర్పాటు చేస్తాము. జాతీయం యొక్క ఆలోచనకూడా వేరే ఉందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఎగ్జామిన్ చేయించి ఆ ఇన్ఫర్మేషన్ తెప్పించండి.

L. A. Q. Postponed from 4-9-1985

156 —

## Deaf And Dumb Schools

* 1162-Q. Sri M. Gopala Krishna :- Will the Minister for Education be pleased to state :

a) the number of schools available for deaf and dumb children in the State and their strength;

b) Whether it is a fact that these schools are providing seats not more than 20% of the total applicants; and

c) if so, will Government consider to start some more schools to thease children ?

విద్యా శాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :-

ఎ) రాష్ట్రంలో చెవిటి, మూగ పిల్లలకోసం మొత్తం 6 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 3 ప్రభుత్వ యాజమాన్యంలోను, 3 ప్రయివేటు యాజమాన్యంలోను ఉన్నాయి. ఈ ఆరు పాఠశాలలో మొత్తం 1014 సీట్లు ఉన్నాయి.

బి) పాఠశాలలలో ఉండే సీట్ల సంఖ్యనుబట్టి విద్యార్థులను తరగతులలో చేర్చుకుంటున్నారు.

సి) రాయలసీమలో చెవిటి, మూగ పిల్లలకోసం మరో పాఠశాలను ప్రారంభించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ సంవత్సరంలో ఇందుకోసం 3 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- అధ్యక్షా, రాజ్యాంగ పరంగాకూడా ప్రభుత్వం ఆదర్శం ప్రతి ఒకరికి విద్యావకాశం కల్పించాలని. అట్లాగే చెవిటి, మూగ పిల్లలకు ప్రతి ఒకరికి విద్యావకాశం కల్పించవలసిన అవసరం ఉంది. ఈ నాడు ప్రతి డెఫ్ అండ్ డంబ్ స్కూల్స్‌లో 1 : 10 రేషియోలో చదువు చెప్పకుండా, 1 : 30, 1 : 40 రేషియోలో వారిని అడ్మిట్ చేసుకొని వారికి చదువు చెప్పలేని పరిస్థితి ఉంది. ఆ విధంగా కాకుండా అక్కడ 1 : 10 రేషియో మెయిన్‌టైన్ చేసే పరిస్థితికూడా ప్రభుత్వం ఆలోచిస్తుందా ? ఆ విధంగా టైము బౌండ్ ప్రోగ్రాం ప్రభుత్వం చేపడుతుందా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, ఈ ఏడు రాయలసీమలో ఒక పాఠశాల ప్రారంభించాలని రూ. 2 లక్షలు యిచ్చినారు. అదేవిధంగా సెవెన్త్ ప్లాన్‌లో రూ. 84 లక్షలు యీ పద్దు క్రింద కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- అక్కడ 1 : 30, 1 : 40 రేషియోలోకూడా అడ్మిట్ చేసుకొని వారికి న్యాయం చేయలేని పరిస్థితి ఉంది.- కనుక అక్కడ తప్పనిసరిగా 1 : 10 రేషియోను మెయిన్‌టైన్ చేసి వారికి న్యాయం కలుగజేస్తారా ? అని అడుగుతున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- పరిశీలిస్తాము.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర) :- అధ్యక్షా, యీ చెవిటి, మూగ పాఠశాలలు జిల్లాకు ఒకటి చొప్పున పెట్టడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉందా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, నేను చెప్పినాను. 7వ ప్రణాళికలో రూ. 84 లక్షలు కేటాయించినాము. దాని ప్రకారం పెట్టుకుంటూ పోతూ ఉంటాము.

శ్రీ వి. శ్రీరాములు :- ఇప్పుడు మంత్రిగారు అవి 3 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఈ సంవత్సరం యింకా యేమైనా క్రొత్తగా ప్రభుత్వ పాఠశాలలు తెరవబోతున్నారా ? తెలంగాణాలో, ఆంధ్రలో అదేవిధంగా ప్రయివేటు పాఠశాలలు మొదలు పెట్టడానికి అనుమతించబోతున్నారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ఒక పాఠశాల రాయలసీమలో నెలకొల్పబోతున్నాము. మిగతా ప్రయివేటువికూడా యేమీ లేవు. ఈ 7వ ప్లాన్‌లో కొంత కేటాయించినాము. దాని ప్రకారం యేమైనా క్రొత్తగా స్టార్ట్ చేస్తాము.

Smt. Y. Sitadevi (Mudinepalli) :- What are the conditions that have to be fulfilled for establishing such schools ?
నాయకర్‌గారు జిల్లాకు ఒకటి పెడరారా అన్నారు. కాని రెవిన్యూ డివిజన్‌కు ఒకటి పెడితే మంచిదని చెబుతున్నాను. దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- నేను చెప్పినాను. 7వ ప్లాన్‌లో రూ. 84 లక్షలు కేటాయించినాము. దానికి యెంతవస్తే అంతవరకు పెడుతూ ఉంటాము. రీసోర్సెస్ కష్టం కాబట్టి మొత్తం అన్ని జిల్లాలకు అనేది యిప్పుడు వాగ్దానం చేయడం వీలుపడదు.

శ్రీమతి వై. సీతాదేవి :- టు ఫుల్‌ఫిల్ ఫర్ ఎస్టాబ్లిషింగ్ సచ్ స్కూల్స్ అంటే దీనికి ప్రత్యేకమైన కండిషన్స్ యేమిటి ? సపోజ్ ఒక స్కూలు కావాలంటే దానిని ఫుల్‌ఫిల్ చేసే కండిషన్స్ ఉంటే చెప్పాలి.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- ప్రయివేటువి లేవు. అది ప్రభుత్వం వీలువుంటే పెడుతుంది. అంతకుముందు 3 ప్రయివేటువి వున్నాయి. ఒకటి దేవస్థానం సంస్థవారు మెయిన్‌టైన్ చేస్తున్నారు. ఇక వచ్చేవి ప్రభుత్వం పెడదామని ఆలోచన చేస్తోంది.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

240 — A

### Fixing Shutters to the Dindi Project

SHQ. 1364-T :- Sarvasri M. B. Chowhan (Devarakonda), Ch. Rajeswara Rao (Sircilla), G. Yadagiri Reddy (Ramannapet), and V. Narayana Rao (Sirpur) ;- Will tbe Minister for Major and Medium Irrigation be pleased to state :

a) Whether there is any proposal to fix 3 feet shutters to the Dindi Project and to dig a canal on its right side:

b) If so, the details thereof;

c) Whether there is also any proposal to change the Ayacut of this project from wet into Aaruthadi ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖామాత్యులు (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :

ఎ) అవునండీ.

బి) దిండి ప్రాజెక్టు క్రింద రిజర్వాయరుకు నీరు సరఫరా చేసే కాలువను త్రవ్వడానికి సంబంధించి చీఫ్ ఇంజనీరు 57.89 లక్షల రూపాయల ఖర్చుకాగల అంచనాను తయారుచేశారు. దీనివల్ల ఫాలింగు షట్టర్లను అమర్చడంద్వారా దిండి ప్రాజెక్టు పూర్తి రిజర్వాయరు మట్టాన్ని 3 అడుగుల మేర పెంచడానికి వీలవుతుంది. ప్రభుత్వ ఆదేశాం మేరకు సెంట్రల్ డిజైన్ల సంస్థ, చీఫ్ ఇంజనీరు దిండి ప్రాజెక్టు నిర్వహణ పద్ధతిని, పని తీరును పరిశీలించిన మీదట ప్రాజెక్టు పూర్తి రిజర్వాయరు మట్టాన్ని 3 అడుగుల మేర పెంచవలసిన అవసరం వుందని అభిప్రాయ పడ్డారు. పై ప్రతిపాదనకు సంబంధించిన డిజైన్లను సెంట్రల్ డిజైన్ల సంస్థ చీఫ్ ఇంజనీరు రూపొందిస్తున్నారు.

సి) అవునండీ. రెండవ పంటకాలంలో మాత్రమే ఈ ప్రాజెక్టు క్రింది ఆయకట్టు భూములను మాగాణి నుండి ఆరు తడిగా మార్చే ప్రతిపాదన వుంది.

శ్రీ ఎం.వి. చౌహాన్ :- ఈ ప్రశ్నను మేమే వేసేటప్పుడు ఈ 3 అడుగుల షట్టర్స్ బిగిస్తున్నారా అని అన్నాము. తర్వాత కుడివైపున కాల్వ త్రవ్వడానికి ప్రతిపాదన ఉందా? రెండింటిని కలిపి ఒకటే చేసినారా అంటే మంత్రిగారు అవును అనిసెలవిచ్చారు. అయితే కుడివైపున కాలువ త్రవ్వడానికి ఆ ఆయకట్టు ప్రాంతంలో ఉన్నటువంటి రైతాంగం వ్యతిరేకం కాదు. నేనుకూడా వ్యతిరేకంకాదు. 1942లో నిర్మించబడిన ఆ దిండి ప్రాజెక్టుకు ఈ నాటికికూడా 8 అడుగులు ఒండ్రుమట్టి రావడంవల్ల ఆ క్రింది వున్నటువంటి 12,500 ఎకరాలకు నీటిపారుదల సరిపోవడంలేదు. ఈనాడు పడవ పడి వుంది ఇటువంటి పరిస్థితిలో కుడి కాలువను ఎటువైపో మళ్ళించి, ఒకరికి వడ్డించిన విస్తరి అరకు తింటూ వుంటే దీనిని తీసి మరొకరికి తినమని వేస్తే యెట్లా వుంటుందో మంత్రిగారు ఆలోచించాలి. ఎప్పుడయితే 1942-46 కంటే ముందు పాతకాలంలో వున్న గన్పొల్ల అనే గ్రామాలకు నీరు యిచ్చే ఆ పాత కాల్వకు నీరు యివ్వలేని పరిస్థితిలో యీ నాడు ఆ కుడి కాల్వకు నీరు యివ్వడం ఎట్లా వుంటుందో మంత్రిగారు ఆలోచించాలి. అయితే మంత్రిగారు నీకు సమాధానం యిస్తూ, రెండవ పంట కాలంలో మాత్రమే యీ ప్రాజెక్టు క్రింది ఆయకట్టు భూములను మాగాణి నుండి ఆరుతడిగా మార్చే ప్రతిపాదన వుంది అన్నారు. దానికి ఇది వేసవి అన్నారు. వేసవిలో కాదు కదా యీ నాడు వర్షాకాలంలోకూడా పంట రావడానికి అక్కడ పడవ పడి వుంది. ఆ పడవ పడిన పరిస్థితిలో దానిని మార్చడానికి ఏమి జవాబు చెబుతారు ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- దిండి ప్రాజెక్టు క్రింద ఎంటైర్ సబ్‌మెర్జ్ యేరియా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినవి. దాని బెనిఫిషరీస్ నల్గొండ జిల్లాకు సంబంధించినవారు. అంతకుముందు నిజామాబాద్ అనే పల్లె దగ్గర దాదాపు 335 ఎకరాలకు నీరు లభ్యం అయ్యేది. ఇది అచ్చంపేట తాలూకాలో వుంది. ఆ చెరువు కట్ట దగ్గర మునిగి పోయింది. కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట తాలూకా వాస్తవ్యుల నుంచి రిప్రజంటేషన్స్ రావడంవల్ల రైటు సైడు ఛానల్ త్రవ్వాలని, దాని ద్వారా 800 ఎకరా

లకు నీరు యివ్వాలని ప్రతిపాదన ఆలోచన చేస్తున్నాము. వారు చెప్పినారు ఒక సైడు విస్తరి వదిలించి తీసివేస్తున్నారన్నారు. ఇక్కడ మాత్రం ఆ ఆయకట్టు తగ్గించడంలేదు. కేవలం రెండు పంటలకు వెట్ వేస్తున్నారు. మొదటి పంట వెట్ వేసుకొని, రెండవ పంట డ్రై వేసుకొని ఆ 800 ఎకరాలకు నీరు వచ్చే యేర్పాటు గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మనవి చేస్తున్నాను.

10-00 a.m. శ్రీ ఎం. బి. చౌహాన్ :- మంత్రిగారు 800 యకరాలకు నీరు యిస్తామనే దాంట్లో మేము వ్యతిరేకులము కాము. 800 ఎకరాల ఆయకట్టు గురించి ఆ డ్రైరాంగానికి నీరు యివ్వడంలో వ్యతిరేకులము కాము. అక్కడున్నటువంటి 12,500 ఎకరాలు భూమికి వర్షాకాలములోనే పంటకు నీరు అందించలేని పరిస్థితి ఉండగా, అక్కడ 8 అడుగుల ఒంట్రడుపట్టి పేర్కొని ఉండగా 1942 నుంచి ఉన్నటువంటి ఆయకట్టుకు నీరు అందించ లేని పరిస్థితి వుండగా, ఈ ప్రాంతమునుంచి ఏవో రిప్రజెంటేషన్స్ వచ్చినాయని చెప్పి 3 అడుగులు షట్టర్సు నిర్మాణము చేపట్టి 800 ఎకరాలకు నీరు యిస్తామని చెప్పడం చూస్తే చాలా ఆశ్చర్యంగా వుంది. పాత కాలవలద్వారా అక్కడున్నటువంటి డ్రైరాంగానికి నీరు అందక వారు ఆందోళన పడుతున్నారు. అప్పుడు 1972 సంవత్సరములో కరువు వచ్చింది. 1980 సంవత్సరములో పంటలేదు. మంత్రిగారు సమాధానంలో మాగాణి నుండి ఆరుతడిగా మార్చే ప్రతిపాదన ఉంది అని సమాధానం చెప్పారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- వెస్ట్ ప్లాంటులో 12,500 ఎకరాలు మొదటి క్రాప్ 2,500 వెట్ వేయడం జరుగుతుంది. దానిని తగ్గించకుండా ఉండటానికే 3 అడుగుల షట్టర్సు నిర్మాణము చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. కాని ఆయకట్టు తగ్గుతుందని దురభిప్రాయం గౌరవసభ్యులకు రాకూడదు. రైట్ ప్లాంటుకు 800 అడుగులు నీరు యివ్వాలని వుంది. లెఫ్ట్ ప్లాంటు నీరు యివ్వడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ మహ్మద్ రజబలీ (సుజాతానగర్) :- దిండి ప్రాజెక్టుకు కుడి కాలువ తీసి 3 అడుగులు షట్టర్సు నిర్మించి కుడివైపుగా కాలువను త్రవ్వడానికి సంబంధించిన ప్రతి పాదన వుందని మంత్రిగారు చెబుతున్నారు. ఆ ప్రాజెక్టులో ఇప్పటికే ఒంట్రడు పేర్కొని వుంది దానివలన ప్రస్తుతమున్న ఆయకట్టు తగ్గుతుందనే ప్రమాదం వుందని దానికి చర్యలు ఏమి తీసుకుంటున్నారో తెలియపరచాలని సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో వివరించండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఆ ప్రాంతములో వున్నవారు రిప్రజెంటేషను చేసినమీదట 3 అడుగుల షట్టర్సు నిర్మించి అటు కుడి కాలువ తీయాలని ప్రతిపాదన ఆలోచనలో వుందని మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ ఎం. బి. చౌహాన్ :- పాత కాలువ ద్వారా ముడిగంట్ల, పోలేపల్లి ప్రాంతానికి నీరు యిచ్చే దానికి ప్రయత్నం చేయకుండా క్రొత్తగా కుడి కాలువ తీసి వారికి నీరు ఇస్తామంటారేమిటి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ముందు ఆ ప్రాంతానికి నీరు అందించిన తరువాతనే ఈ ప్రాంతానికి నీరు అందించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేశాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- బాహస్‌గారు చెప్పిన విషయం వాస్తవం. గర్లపల్లి, లిమ్మాపురం వరకు కాలువ త్రవ్వారు. అక్కడ వరకు నీరు సరిగా అందించకుండా క్రొత్తగా కాలువ త్రవ్వడానికి పూనుకోవడం ఆశ్చర్యంగా వుంది. సిల్ట్ వున్న కారణంగా ఇప్పుడున్న ఆయకట్టుకు పూర్తిగా నీరు సప్లయి చేయకుండా క్రొత్తగా షట్టర్సు నిర్మించి వేరే కాలువ నిర్మాణము చేపడతామని మంత్రిగారు చెబుతున్నారు. ముందుగా ఇప్పుడున్నటువంటి పాత ఆయకట్టుకు నీరు సరిగ్గా సప్లయిచేసే కార్యక్రమము చేపట్టేందుకు ఆలోచిస్తారా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- సిల్ట్ తీసే కార్యక్రమము ప్రతి సంవత్సరము ప్రభుత్వము చేపట్టదలచి ప్రయత్నిస్తున్నది. పాత ఆయకట్టుకు నీరు అందించిన తరువాతనే పది కాలువ గురించి ప్రతిపాదన ఆలోచిస్తాము.

శ్రీ ఎ. యాదగిరిరెడ్డి :- దిండి ప్రాజెక్టు క్రింద సుమారు 17,000 ఎకరాలు సాగు అవుతున్నది. రెండు మూడు సంవత్సరాలలో ఆవరేజిగా 4,000, 5,000 వేల ఎకరాలు నీరు లేక ఎండిపోతున్నాయి. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ నుంచి దిండి వరకు తీసుకునివచ్చి దిండి రిజర్వాయరు చేసినట్లయితే దుంపేరు, నాంపల్లి, నల్లగొండలలో ఎక్కువ సేద్యమునకు అవకాశముంటుంది కాబట్టి ఆ విషయము గురించి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ప్రభుత్వము ఎప్పుడు రైతులకు తగిన సదుపాయాలు చేస్తూనే వస్తున్నది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు నుంచి దిండి లిఫ్ట్ ఇరిగేషను అడిగారు. శ్రీశైలం నుంచి పంపింగ్ చేసి ప్రాజెక్టు దిండికి ఇవ్వ రిజర్వాయరు నింపుకోవాలని వుంది. సమగ్రంగా దీని గురించి సర్వే రిపోర్టును వస్తే వివరాలు తెలియచేస్తాను.

## Short Notice Question Postponed from 23-8-85

90—A

### Embezzlement of 10 crores of rupees by District Marketing Committees

SNQ. 1345-P: Sarvasri C. Vittal Reddy, R. Sreenivasa Reddy, V. Narayana Rao, D. China Mallaiah (Indurthi) and G. Mallesh ; Will the Minister for Co-operation be pleased to state :

a) Whether it is a fact that public money worth nearly 10 crores of rupees was embezzled by both the officials and non-officials of District Marketing Societies in Andhra Pradesh ;

b) If so, tha action taken to recover the public money and the action taken against the persons responsible for the embezzlement ;

c) Whether a statement containing the district-wise particulars of the embezzlement, corruption and misappropriation committed in the District Marketing Co-operative Societies will be placed on the Table ot House ?

సహకారశాఖ మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు)

ఎ) జిల్లా సహకారశాఖ అధికార్లు తెలియజేసిన సమాచారం ప్రకారం ప్రభుత్వ అధికార్లు, అనధికార్లు, కొన్ని రవాణా ఏజెన్సీలు రూ. 1,37,64,845-35 పైసల మొత్తాన్ని దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. 1963-74 సంవత్సరాల మధ్యకాలంలో 18 జిల్లా సహకార మార్కెటింగు సంఘాలలో ఈ దుర్వినియోగం జరిగింది. అంశాల వారిగా వాటి వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | | |
|---|---|---|
| 1) | జిల్లా సహకార మార్కెటింగు సంఘాల మాజీ ఉద్యోగులు | రూ. 43,31,026-27 |
| 2) | మాజీ కార్యవర్గ సభ్యులు | రూ. 37,09,018-73 |
| 3) | ఏజెంటు సంఘాలు | రూ. 24,26,915-19 |
| 4) | రవాణా కంట్రాక్టరు | రూ. 27,40,885-16 |
| 5) | ప్రభుత్వ ఉద్యోగులు | రూ. 57,000-00 |
| | | రూ. 1,37,64,845-35 |

బి) మార్కెటింగు సంఘాలు ఎరువు రవాణా వరపరి పథకం క్రింద నిర్వహించిన ఎరువుల అమ్మకాలకు సంబంధించిన అనేక కేసుల్లో ఈ దుర్వినియోగం జరిగింది. ఈ కేసులన్నింటిలో క్రిమినలు, సివిలు చర్యలు ఇదివరకే ప్రారంభించారు. అవి కొనసాగుతున్నాయి.

సి) జిల్లా మార్కెటింగు సహకార సంఘాలలో దుర్వినియోగం జరిగిన మొత్తాలను తెలియజేసే వివరణను సభాసమక్షంలో వుంచడమయినది.

Statement Showing Amounts of Misappropriation in District Co-operative Marketing Societies in the State :

| S.No. (1) | Name of the D.C.M.S. (2) | Name of Officials/Non-Officials/Employees/Agent Societies involved (3) | Amount involved in misappropriation (4) Rs. | Remarks (5) Rs. |
|---|---|---|---|---|
| 1. | District Coop. Marketing Society, Ananthapur, | 1. Sri J.C. Diwakar Reddy Ex-President & Three Society Employees | 64,607-57 | |

| (1) | (2) | (3) | (4) Rs. | (5) Rs. |
|---|---|---|---|---|
| | | 2. K. Jabbar Mohinuddin Ex-Salesman | 1,31,792-05 | 1,96,399-62 |
| 2. | District Coop. Marketing Society, Rangareddy | J. Sreeram Reddy two other employees | 2,40,822-68 | 2,40,822-68 |
| 3. | District Coop. Marketing Society, West Godawari at Eluru | G. Nagamani Babu, Godown Keeper | 1,14,000-00 | 1,14,000-00 |
| 4. | District Coop. Marketing Society, Sangareddy, Medak District | 1. Agent societies | 6,12,284-62 | |
| | | 2. Society employees | 2,38,949-12 | |
| | | 3. Transport Contractors (M/s. S.S. Kanodia & M.M. Baig) | 12,51,000-00 | 21,02,233-74 |
| 5. | District Coop. Marketing Society, Nizamabad | 1. B. Venkata Reddy (CSR/Business Manager, Govt. Employee) | 57,000-00 | |
| | | 2. L. Ravindranath & Two other society employees | 4,26,359-66 | 4,83,359-66 |
| 6. | District Coop. Marketing Society, Guntur | 1. President & Panchayatdar | 1,17,140-18 | |
| | | 2. Employees of the Societies | 4,08,053-52 | 5,25,193-70 |
| | | | C/o | 36,62,009-40 |

| (1) | (2) | (3) | (4) Rs. | (5) Rs. |
|---|---|---|---|---|
| | | | B. F. | 36,62,009-40 |
| 7. | District Coop. Marketing Society, East Godavari at Kakinada | 1. M. Laxmayya & Two other Depot Keepers | 98,202-81 | 98,202-81 |
| 8. | District Coop. Marketing Society, Krishna at Vijayawada | 1. Ex-Presidents & Directors of the Societies | 1,94,708-00 | |
| | | 2. Ex-employee of the socs. | 1,90,347-00 | 3,85,055-00 |
| 9. | District Coop. Marketing Society, Vizianagaram | 1. Two Ex-employees<br>2. C. S. R. / Business Manager & One S. I. Auditor (Abettors) | 66,639-59 | 66,639-59 |
| 10. | District Coop. Marketing Society, Karimnagar | 1. Ex-Presidents & Office bearers of Societies | 18,46,387-12 | |
| | | 2. Ex-employees of Societies | 1,16,886-39 | 19,63,273-51 |
| 11. | District Coop. Marketing Society, Cuddapah | 1. Ex-Employees (12) | 13,68,741-75 | |
| | | 2. Transport Contractors (2) | 3,40,236-86 | |
| | | 3. Primary Agril. Co-operatives (51) | 2,51,283-31 | 19,60,266-92 |
| 12. | District Coop. Marketing Society, Srikakulam | 1. Ex-President of Coops. (5) | 52,540-84 | |
| | | 2. Ex-Employees (4) of Societies | 2,19,616-02 | 2,72,156-86 |
| | | | C/o | 84,07,604-09 |

| (1) | (2) | (3) | (4) Rs. | (5) Rs. |
|---|---|---|---|---|
| | | | B. F. | 84,07,604-09 |
| 13. | District Coop. Marketing Society, Khammam | 1. Ex-President of Societies | 5,71,203-65 | |
| | | 2. Ex-Secretary of Societies | 2,74,047-82 | |
| | | 3. Agent Societies | 58,043-08 | |
| | | | | 9,03,294-55 |
| 14. | District Coop. Marketing Society, Mahabubnagar | 1. Ex-Salesmen (9) of Societies | 94,345-84 | |
| | | 2. Transport Contractor one | 10,97,562-30 | |
| | | 3. Ex-President/ Secretaries of Agent Socs. (11) | 6,25,686-90 | |
| | | | | 18,17,595-04 |
| 15. | District Coop. Marketing Society, Chittoor | Ex-Godown Inspectors of Societies (5) | 5,77,540-54 | |
| | | | | 5,77,540-54 |
| 16. | District Coop. Marketing Society, Kurnool | S.S. Kanodia Transport Contract | 52,086-00 | |
| | | | | 52,086-00 |
| 17. | District Coop. Marketing Society, Warangal | 1. Ex-Salesman of Societies (6) | 31,774-18 | |
| | | 2. Agent Societies (11) | 4,13,730-54 | |
| | | 3. Ex-Presidents & Secretaries (19) | 2,36,744-47 | |
| | | 4. Common Agent (1) | 35,004-64 | |
| | | | | 7,17,253-83 |
| 18. | District Coop. Marketing Society, Adilabad | 1. Ex-Employees of Societies (7) | 88,693-91 | |
| | | | | 88,693-91 |
| 19. | District Coop. Marketing Society, Nalgonda | 1. Ex-Employees | 1,44,213-39 | |
| | | 2. Agent Societies | 10,56,564-00 | |
| | | | | 12,00,777-39 |
| | | | Grand Total | 1,37,64,845-35 |

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- ఇది కాంగ్రెసు ప్రభుత్వంలో జరిగిన అవినీతి అనుకోండి. కాజేసినటువంటి ధనము సుమారు రూ. 1,37,64,845-35 పైసలు వుందని మంత్రిగారు చెబుతూ జిల్లా మార్కెటింగు సహకార సంఘాలలో ద్రవ్యాపహరణ, అవినీతి దుర్వినియోగానికి సంబంధించిన వివరాలను జిల్లా వారీగా తెలిపే వివరణను సభాసమక్షమందుంచినట్లు మంత్రిగారు తమ సమాధానములో పేర్కొన్నారు. ఎక్సెప్ట్ మెదక్ జిల్లా ఎంతో వివరణ యిచ్చారనుకోండి. వారి దగ్గర నుంచి రికవరీ చేయడం పూనుకొన్నారా? ఎంత రికవరీ చేశారు? ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించే నిమిత్తం, ఎవరెవరు ఎంతెంత యివ్వాలో తెలుసుకునేందుకు హౌస్ కమిటీని నియమించేందుకు మంత్రిగారు అంగీకరిస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- జిల్లా సహకారశాఖ అధికార్లు తెలియచేసిన సమాచారం ప్రకారం మేనేజింగు కమిటీలు మినహా ప్రభుత్వ అధికార్లు, అనధికార్లు కొన్ని రవాణా ఏజెన్సీలు రూ. 1,37,64,845-35 వరకు దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. వీరికి షోకాజ్ నోటీసులు యివ్వడం, క్రిమినల్, సివిల్ ప్రొసీడింగ్సు యివ్వడం జరిగింది. 3,19,000 వరకు రికవరి చేయడం జరిగింది. యింకా రికవరీ జరగవలసినది చాలా ఉంది. గవర్నమెంటు ఆఫీసర్సు మీద, సొసైటీస్ ఎంప్లాయీస్ మీద క్రిమినల్, సివిల్ కేసులు జరుగుతున్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- క్రిమినల్ కేసెస్ ఒక భాగము. ప్రభుత్వోద్యోగులపై కేసులు పెట్టారు. అది మాకేమీ సంబంధము లేదు. మేనేజింగు కమిటీలను సంబంధించి మీరేమీ కేసులు తీసుకోవడం లేదు. రికవరీస్ లేవు. వీటన్నింటి గురించి విచారణ జరగవలసినది ఎంతో వుంది. దీనిమీద హౌస్ కమిటీని నియమిస్తే ఆ విషయాలన్నీ సంపూర్ణంగా చర్చించి ఆ కమిటీ రిపోర్టు సభముందు పెట్టడానికి వీలు అవుతుంది. కాబట్టి మంత్రిగారు వెంటనే హౌస్ కమిటీని నియమించాలని ఇందులో సంశయం, సందేహం పడవలసిన అవసరం లేదని మంత్రిగారు నా కోరికను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :- ఇన్వాల్వయిన అధికారులు ఇప్పటికీ కొనసాగుతున్నారా? ఎందుకు కొనసాగుతున్నారు?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- ప్రశ్నలో దాదాపు 10 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు వుంది. మంత్రిగారు మాకిచ్చిన నోటులో 1 కోటి 37 లక్షల రూపాయలు దోపిడీకి, నష్టానికి గురయిందని అన్నారు. ఇది వాస్తవము కాదు. దీనిపై సరియైన పరిశీలన జరగాలంటే హౌస్ కమిటీ తప్పనిసరిగా అవసరము. దీనికి మంత్రిగారు ఒప్పుకోవలెనని కోరుతున్నాను. మన రాష్ట్రములో 19 కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలున్నాయి. వీటన్నిటిమీదా క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేయటానికి హౌస్ కమిటీని వేయడానికి అంగీకరిస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- కొంతమంది ఉద్యోగులు ఉద్యోగములో కొనసాగుచున్నారు. కొంత మంది కేసులు అడ్మిట్ చేశాము కొంతమంది మీద క్రిమినల్, సివిల్ కేసులు పెట్టడం జరిగింది. కొంతమందిని రీయిన్‌స్టేట్ చేసి వుంటే వుండవచ్చు. ఆ సమాచారము నాదగ్గర లేదు. తరువాత మనవి చేస్తాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- హౌస్ కమిటీకి అంగీకరిస్తారా? రు. 10 కోట్లు ప్రజా ధనము దుర్వినియోగమయింది. హౌస్ కమిటీకి అంగీకరించవలసింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- మొన్న శాసనసభలో మెదక్ జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మీద హౌస్ కమిటీని వేయాలా వద్దా అన్నదానిమీద డిస్కషన్ జరిగినపుడు కాంగ్రెసు పార్టీ చీఫ్ విప్, వారి మెంబర్లు హౌస్ కమిటీని వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దయచేసి అదేవిధంగా ఇతర జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలలో భారీఎత్తున డబ్బు దుర్వినియోగం జరిగింది. హౌస్ కమిటీని మెదక్ జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీమీద వేయడం జరిగింది. ఇతర జిల్లా మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీల మీద కూడా హౌస్ కమిటీని వేయకపోతే న్యాయం జరుగదు, ఫ్రాడ్ బయటకు రాదు. ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగింది కాబట్టి వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. మల్లేష్ (మైదారం) :- ఇది సామాన్యమైన విషయం కాదు. 10 కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిన సంఘటన ఇది. ప్రభుత్వము ఒకవైపు అవినీతిని మేము వ్యతిరేకిస్తామని అంటున్నారు. మేము ఒక స్పెసిఫిక్ క్వశ్చన్ అవినీతిని గురించి వేసినపుడు ప్రభుత్వము యొక్క సమాధానము అవినీతిపరుల ఆటకట్టించే విధంగా వుండాలి. మంత్రిగారి సమాధానము గమనించారా లేదా? కొందరు రిటైర్ అయితే, కొందరు ఇంకనూ కొనసాగుతూ వున్నారు. వారిని ఇంకా కొంతకాలము పని చేయనీయకుండా నిష్పక్షపాతంగా మంత్రిగారు సమాధానం చెప్పడం విచారకరమైన విషయం. బాధ్యులైన వారి మీద ప్రజా ధనము నయాపైసా కూడా వదలిపెట్టడానికి వీలులేదు. తప్పకుండా దీనిమీద సమగ్ర విచారణకు హౌస్ కమిటీని వేయాలని డిమాండు చేస్తున్నాను. అవినీతికి వ్యతిరేకంగా మాట్లాడే ఈ ప్రభుత్వము చిత్తశుద్ధితో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- మంత్రిగారి సమాధానము ఒక కోర్టుకు సంబంధించింది. మాడిమాండ్స్ ఏమిటంటే 10 కోట్ల రూపాయలు అపహరణ వుంది కాబట్టి వెంటనే......

శ్రీ కె. బాపిరాజు :- ఇపుడు మెదక్ జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గురించి మిత్రులు, శాసన సభ్యులు విద్యాధరరావుగారు, ఇపుడే తమరి ఎదుట ప్రస్తావించారు. ఏమిటంటే, చీఫ్ విప్ బాపిరాజు, వారి సభ్యులు ఎంక్వయిరీకి హౌస్ కమిటీని వేయటానికి ఒప్పుకున్నారని అన్నారు. ప్రత్యేకంగా నాడు చెప్పినప్పుడు హవుస్ కమిటీ అనే మాట చెప్పి దాని పూర్తి వివరాలు చెప్పకుండా ఇపుడు అనటం జరిగింది. మొన్న తొందరపడి — మంత్రిగారికి కూడా చెబుతూ వచ్చాము ఇది పాతకేసు తిరగదోడేటప్పుడు ఎన్నో సమస్యలు రాష్ట్రములో వున్నపుడు, ప్రత్యేకంగా దీనిపై శ్రద్ధ తీసుకొని రీఓపెన్ చేయడం అంటే — రాజకీయ దురుద్దేశము అనేది ఒక ఆలోచన వున్నప్పుడు రాజకీయ హవుస్ కమిటీని వేయడానికంటే, రాజకీయాన్ని దూరంపెట్టి, ఒక హైకోర్టు జడ్జిచేతగాని, సుప్రీంకోర్టు జడ్జిచేతగాని జుడీషియల్ ఎంక్వయిరీ చేయిస్తే బాగుటుందని నేను అప్పుడే చెప్పాను. అప్పుడు కూడా తొందరపడకూడదని మంత్రిగారికి చెప్పాను. తేలిగ్గా వేసే ఈ హవుస్ కమిటీవల్ల దాని విధానములోనే తప్పుంది ఇక్కడ పొలిటికల్ ఇన్స్యూ ఇన్వాల్వు అయింది కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ ... ...

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. విద్యాధరరావు :- ఏమి పొలిటికల్ ఇస్యూ వుంది ఇది? పొలిటికల్ ఏమీ ... ...

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- రాజకీయాలకు దీనికి సంబంధము లేదు. ఇది అవినీతిపరులకు సంబంధం ఉన్న విషయం. ఏ రాజకీయాలు దీనికి సంబంధం వున్నా మాకు ఏమీ సంబంధం లేదు. కాని అవినీతి విధానాన్ని మనం నిర్మూలించాలి. ఇదే ప్రధానమైన విషయం. ఇప్పుడు జరిగినా 50 ఏళ్ళ క్రితం జరిగినా దానిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. ఒక కోటి కాదు పది కోట్లు దాకా వుంది కేసులు వున్నాయి. కేసులు కోర్టులలో జరుగుతున్నాయి. నేను ఇంటర్‌ఫియర్ కావడంలేదు. కాని మిగిలిన కేసులలో మేనేజిమెంటుకి సంబంధించిన కేసులలో అది సంపూర్ణ విచారణ జరగేందుకు హవుస్ కమిటీ ఒకటే మార్గం. న్యాయ విచారణ వేసినట్లయితే ఇంకా లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి. హౌస్ కమిటీ వేస్తే తొందరగా విచారణచేసి దోషులను శిక్షించే అవకాశం వుంటుంది కాబట్టి మంత్రిగారు వెంటనే హౌస్ కమిటీని వేయడానికి అంగీకరించాలని తమద్వారా నేను వారిని స్పష్టంగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :- ఇప్పుడు పది కోట్లు కుంభకోణం జరిగింది అనే అభిప్రాయం సభ్యులకు అందరికి వుండగా ఈ పర్యాయం ఒక కోటి 37 లక్షలు సుమారుగా జరిగింది అని మాత్రం మంత్రిగారు చెప్పడం జరిగింది. అలాంటి కాగితాలు కొలమునే పెట్టడం జరిగింది. కాని ఇదులో ఇంకా ఎంతో గందరగోళం వుంది. సమగ్రమైన విచారణ జరగాలి అని సభ్యులు అభిప్రాయపడుతూ వున్నారు. మొన్న మెదక్ సి. సి. ఎం. ఎస్. కొరకు హవుస్ కమిటీ వేయడానికి మంత్రిగారు ఒప్పుకున్నారు. ఆ పరిధిలోనే త్వరలో దీని ఈ కుంభకోణాన్ని పరిశీలించడానికి, పరిష్కరించడానికి, దోషులను కనుగొనడానికి ఆ దోషులు ఏ పార్టీని సమర్థించినా క్షమించ్యం కాదు అనే విషయాన్ని మీద్వారా మనవి చేస్తూ హౌస్ కమిటీని వేయడానికి విధాన నిర్ణయం తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు బాపి రాజుగారు చెబుతూ ఏదో రాజకీయ గా ఇన్‌వాల్వ్ అయ్యాను అంటున్నారు. అసలు ఈ రాజకీయ బుర్ఖాలు వేసుకునే కోట్లాది రూపాయలు దోచుకుని పోయినారు. దీనికి హవుసు కమిటీ వేయకపోతే ఎలా అవుతుంది? ప్రతి దానికి ఒక రాజకీయం చూపించి తప్పుకు పోవడమేనా? ఈ వేళ దీంట్లో ఆ రాజకీయాలను అడ్డుపెట్టుకునే కోటి 37 లక్షల రూపాయలు వసూలు కావలసి ఉంటే కేవలం మూడు లక్షలు రూపాయలు మాత్రమే వసూలు అయింది. మంత్రిగారు చెప్పారు. అది ఏ విధంగా వసూలు చేయాలి? దీంట్లో రాజకీయ శక్తుల ప్రమేయం వుంది. దానిని అడ్డు పెట్టుకొనే వాళ్ళు మొత్తంగా దోపిడి చేసుకొని పోయారు. ఒక రూపాయి కూడా ప్రభుత్వానికిగాని, ఈ సొసైటిలకుగాని వసూలుకాని ప్రమాదం వుంది కనుక దీనిమీద సమగ్ర విచారణ చేయాలి. దోషులు ఎవరో సంఘానికి చెప్పాలి. ఇదుగో మీ ఛైర్మన్‌గారు ఇట్లా వున్నాడు. అతను ఇన్ని లక్షల రూపాయలు దోపిడీ చేశాడు అని ప్రజలకు చెప్పాలి. అటువంటి వారిని ప్రజా ధనం నుంచి

తప్పించాలి. లేకపోతే ఇకముందు కూడా ఇటువంటి అపకతవకలు జరుగుతాయి కనుక హవుసు కమిటీ వేసి, సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ డిస్ట్రిక్టు కోపరేటివ్ సొసైటీలలో కోట్ల రూపాయలు మిస్ ఎప్రోప్రియేషన్ చేసినటువంటి విషయాలు ఇప్పుడు సభలో పెట్టారు. దాంట్లో పది కోట్లు అంటే కాదు రెండు కోట్లే అన్నారు. ఆ రెండు కోట్లు ఏ సంవత్సరం నుంచి ఏ సంవత్సరం వరకు ? తరువాత రిటైరు అయినటువంటివారు కొంతమంది వున్నారు కాబట్టి ఏమీ చేయలేక పోతున్నాము అన్నారు. రిటైరు అయినటువంటివారు కనుక వున్నట్లయితే వాళ్ళయొక్క ఇన్‌వాల్వ్‌మెంటు వున్నట్లయితే, ప్రభుత్వము గుర్తించినట్లయితే వారియొక్క ప్రోపర్టీస్ సీజు చేయడానికి ఈ ప్రభుత్వము ఏమైనా చర్యలు తీసుకున్నదా ? అదే రకంగా కొంతమంది అఫిషియల్సు ఇంకా అక్కడనే పనిచేస్తూ వున్నారు అని మంత్రిగారు చెప్పారు. మరి మిస్ ఎప్రోప్రియేషన్‌లో ఇన్‌వాల్వ్ అయినారు అని చెప్పి తెలిసిన తరువాత వారు అక్కడ పనిచేయడం రికార్డులను, సాక్ష్యాలను హుషప్ చేయడానికి వీలుండి ఎంక్వయిరీ దెబ్బతింటుంది కనుక వెంటనే వారిని సస్పెండు చేస్తారా ? అదే రకంగా ఈ మొత్తం లిస్టులో మంత్రిగారు ఏ రకంగా చూశారో తెలియదు గాని, దీంట్లో కొంత కావాలి అని చెప్పి వ్రాసినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే మేము అఫిషియల్సుయొక్క, నాన్-అఫిషియల్సుయొక్క పేర్లను సభకు చెప్పమని అడిగాము. డిస్ట్రిక్టు ప్రెసిడెంటు ఇన్‌వాల్వ్ అయినవారు ఎవరు అంటే దివాకరరెడ్డిగారి పేరు చెప్పారు. మరి డిస్ట్రిక్టు కోపరేటివ్ మార్కెటింగు సొసైటీ గుంటూరు. దానియొక్క ప్రెసిడెంటు ఎవరు ? ఇన్‌వాల్వ్ అయినవారు ఎవరు ? అదే విధంగా 8 వ నెంబరు ఎక్స్ ప్రెసిడెంటు డైరెక్టర్స్ ఆఫ్ సొసైటీస్, విజయవాడ, కృష్ణా డిస్ట్రిక్టు అన్నారు. అదే రకంగా ఖమ్మం డిస్ట్రిక్టు కోపరేటివ్ సొసైటీ, శ్రీకాకుళం డిస్ట్రిక్టు కోపరేటివ్ సొసైటీ, కరీంనగర్ కోపరేటివ్ సొసైటీస్ యొక్క ప్రెసిడెంట్లు ఎవరు ? దీంట్లో ఖచ్చితముగా రాజకీయ నాయకుల ఇన్‌వాల్వ్‌మెంటు వున్నది అని చెబుతున్నాను. ఆ ప్రక్కన వున్నటువంటి సభ్యులు చెపుతున్నారు. అందరు చెబుతున్నారు కాబట్టి రాజకీయాలకు విరుద్ధంగా మనం దీనిని సక్రమంగా న్యాయాన్ని పబ్లిక్‌కి చెప్పాలి అంటే జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. హవుసు కమిటీలో ఇక్కడ వున్నటువంటివారు రాజకీయ నాయకులే, అక్కడ వున్నటువంటివారు రాజకీయ నాయకులే కనుక ఆ రకమైనటువంటి ఇబ్బంది లేకుండా జుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే అన్నీ తేలతాయి. జుడిషియల్ ఎంక్వయిరీ వేసే ముందు మనం తీసుకోవలసిన చర్యలు అంటే అక్కడ పనిచేస్తున్నటువంటి వారిని వెంటనే సస్పెండు చేయడం, రిటైరు అయినటువంటి వారికి నోటీసులు ఇచ్చి, ఎవరైతే ఇన్‌వాల్వ్ అయినారో వారి ప్రోపర్టీ సీజ్ చేయడం చేయాలి. ఇది మంత్రిగారు ఒప్పుకుంటారా ? వారి పేర్లు చెబుతారా ? దానికి కారణాలుకూడా చెబుతారా ?

(ఇంటరప్షన్సు)

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :- అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారి దివాకరరెడ్డిగారి పేరుంది అంటే ఆయన క్వశ్చను వేశాడు అని అనుకుంటున్నారు. అది కాదు. మీరు డబ్బులు కాజేశారు అని ఇచ్చిన నోటులో దివాకర రెడ్డిగారి పేరు లిస్టులో ఫిగర్ అయింది. కాబట్టి తప్పనిసరిగా ఆ మెంబరుకి మాట్లాడే అవకాశం యివ్వవలసిన బాధ్యత తమకు వున్నది. అది నా మనవి.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- మేము కొన్ని ప్రశ్నలు అడిగినాము. వాటికి మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత అడగమనండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు ఈ సహకారాన్ని సంఘములో ప్రభువులు స్వాహా చేశారు అ రా సరిసి అని అంటున్నారు కాస్త దానినిగూడ దృష్టిలో పెట్టుకుని సమాధానం చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్స్ )

చాలామంది సభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు.

10-30 a.m. డా|| వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- మాటిమాటికి కాంగ్రెసు పరిపాలన, కాంగ్రెసు పాలనలో అంటూ యిన్ని రోజులుగా ఆ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. కాని ఎన్ని రోజులు ఆ మాటలు మాట్లాడతారు ?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- నేనుకూడా మాట్లాడాలి, నాకు అవకాశం యివ్వాలి, ఇది చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు రిప్లయి యిచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ సభ్యులు అడగవచ్చు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- ఆ క్లారిఫికేషన్సుకు సమాధానం మంత్రిగారు చెప్పేముందు నేను మంత్రిగారికి ఒక విషయం చెప్పాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- మినిస్టరుగారు ముందు స్టేటుమెంటు చేయనీయండి.

శ్రీ వై. రామకృష్ణుడు :- నా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం డి. ఎస్. ఎం. ఎస్. మిస్‌అప్రాప్రియేషన్ రెండు కోట్ల రూపాయలు మాత్రమే జరిగినదని చెప్పాను. కాని 10 కోట్ల రూపాయలు అని యిక్కడ సభ్యులు అంటున్నారు. నేను విచారణ చేశాను. కోఆపరేటివ్ యాక్టు ప్రకారంగా అన్ని రూల్సు ప్రకారం చేశాను. చాలాకేసులు ఎంక్వయిరీలో మిస్‌అప్రాప్రియేషన్ క్రింద తేలిన దానిలో సివిల్ యాక్షన్, క్రిమినల్ యాక్షన్ క్రింద కూడా కేసులు బుక్‌చేయడం జరిగినది. కొన్ని కేసులు కోర్టులో, పెండింగులో వున్నాయి దాదాపు రూ. 3 లక్షలు రికవరీ చేశాము మిగతా ఎమౌంటుకూడా చేస్తాము. మొత్తం 19 కేసులు వుండే అందులో 18 కేసులలో మేనేజిమెంటువారిమీద కేసులు యాక్టు ప్రకారం బుక్ చేయడం జరిగినది. ఇది మిగిలిన ఒక కేసు కూడా మెదక్ జిల్లా డి ఎస్. ఎం. ఎస్. కు సంబంధించినది. మొత్తం 115 సొసైటీలు యీ మిస్ అప్రాప్రియేషన్ కేసుల క్రింద ఇన్‌వాల్వు అయితే, వారిమీద సివిల్, క్రిమినల్ యాక్షన్ ఇనిషియేట్ చేసాము కొన్ని కోర్టులో పెండింగులో వున్నాయి గవర్నమెంటు ఎంప్లాయీస్ ఇన్‌వాల్వు అయిన కేసులలో వారిని సస్పెండు చేశాము. ఇపుడు కాంట్రాక్టర్సుకు కూడా ఇందులో భాగం వుంది. అయితే ఎవరు అయినా అఫిషియల్, నాన్ అఫిషియల్ అయినా సరే కోఆపరేటివ్ సొసైటీలతో మిస్ అప్రాప్రియేషన్ చేసిన వారిని అన్నివిధాలా యాక్షన్ తీసుకున్నాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- మేము అడిగిన ప్రశ్నలకు సమాధానం రాలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- గౌరవ సభ్యులు అడిగిన దానికి నేను సమాధానం చెప్పాలి, నేను యీ మిస్ అప్రాప్రియేషన్ కేసుల విషయంలో ఏమీ నిర్లక్ష్యం చేయలేదు. ఏ సంవత్సరంనుంచి ఏ సంవత్సరం వరకూ చేశామంటే యిపుడు 1963-64 సంవత్సరంలో జరిగిన మిస్ అప్రాప్రియేషన్ కేసుల విషయంలో చేశాము. మిస్ అప్రాప్రియేషన్ కేసులు పెద్దగా కనిపించడంలేదు., అట్లాగే రిటైర్డ్ ఎంప్లాయీస్ విషయంలో కొన్ని కంటి మీద కేసులు ఇనీషియేట్ చేశాము. అలాగే మేనేజిమెంటు కమిటీవారికి కొందరి మీద కోర్టులో సివిల్, క్రిమినల్ కేసులు పెట్టి అన్నివిధాలా చర్యలు తీసుకున్నాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- నేను అడిగిన దానికి సమాధానం మంత్రిగారు చెప్పలేదు.

(శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, శ్రీ పి. జనార్ధనరెడ్డి, శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి లేచి డిప్యూటీ స్పీకరుగారిని పైము కొరకు అడుగుతున్నారు)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- ఇపుడు యీ సభలో ఒక గౌరవ సభ్యునిమీద అభియోగం వచ్చింది. కాబట్టి వారికి యీ సభలోనే మాట్లాడే అవకాశం యివ్వాలి. అది సభా సాంప్రదాయము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- ఇపుడు ఒక జిల్లాలో యింకా కేసు కాలేదు చేయలేదన్నారు. అట్లాగ ఏ దుకు జరిగింది? తరువాత 1963-64 లో 2 కోట్లు రూపాయలు మిస్ ఎప్రాప్రియేషన్ అయినపుడు అప్పటినుండి యిప్పటివరకూ ఎంత రికవరీ చేసినారు. తరువాత మిస్ ఎప్రాప్రియేషన్ రు. 10 కోట్లు అయిందా లేదా అనేది మంత్రి చెప్పాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఆ విషయం యిదివరకు మంత్రిగారి సమాధానంలో చెప్పారు కదా?

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- మేము అడిగిన దానికి సమాధానం చెప్పలేదు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) - ఈ మిస్ ఎప్రాప్రియేషన్ విషయంలో నా పేరుకూడా ప్రస్తావనకు వచ్చింది కాబట్టి నాకు కొంత చెప్పుకోడానికి స్పీకరుగారు అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- నేను అడిగినదానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఇంద్రసేనారెడ్డిగారు 3 జిల్లాల మిస్ ఎప్రాప్రియేషన్ ఎమౌంట్ ఎంత? ఎంత రికవరీ అయింది అని అడిగారు కాని మంత్రిగారు దానికి సమాధానం యివ్వలేదు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- మొదటగా నా పేరు యీ విషయంలో ప్రస్తావనకు వచ్చింది కాబట్టి నేను మాట్లాడుతున్నాను. 1973 సంవత్సరంలో జిల్లా మార్కెటింగు సొసైటీకి నేను ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నారు. అప్పుడు చల్లా సుబ్బారాయుడుగారు మార్కెటింగుకు సంబంధించిన మంత్రిగా వున్నారు. గత 15 సంవత్సరాలుగా చల్లా సుబ్బారాయుడుగారు మంత్రిగా వున్నప్పుడు డి. ఎస్.

ఎం. ఎస్. కు సంబంధించిన ఒక ఆఫీసరుగారు తెలంగాణాలో కరువు పరిస్థితి ఉంది కాబట్టి జొన్నలు కొనుగోలు చేసి తెలంగాణా ప్రాంతానికి ఎక్స్‌పోర్టు చేయాలని మాకు ఆశపెట్టినపుడు మేము పర్మిషన్ కొరకు అప్లయిచేశాము. తరువాత లారీలు పంపినపుడు తహశీల్ దారుగారు వెంటనే వెరిఫైచేసి ఏ ఊరుకు ఎవరు ఎవరికి పంపిస్తారు అనేది నమోదు చేశారు. మేము యీ తెలంగాణా ప్రాంతానికి కలక్టరుగారిద్వారా తాడిపత్రి నుంచి పంపించినపుడు ఆ ట్రాన్సాక్షన్ పూర్తిచేయలేదని చల్లా సుబ్బారాయుడుగారు తమ అధికారాన్ని వుపయోగించి సొసైటీలు చాలా లాభాలు సంపాదించాయని అభియోగం చేసి కేసులు పెట్టారు.

(చాలామంది సభ్యులు లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేశారు)

(అంతరాయము)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- దివాకర్‌రెడ్డిగారు ఎక్కడా డైవర్ట్ కాలేదు. ప్రశ్నకు సంబంధించినదే చెపుతున్నాడు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- (శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డివైపు చూచి) మీకు అవకాశం ఇచ్చాను. క్వశ్చన్‌కు సంబంధించి అడగండి.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- దీనికి సంబంధించిన పూర్వాపరాలను మేము వివరించకపోతే ఎట్లా అర్థమవుతుంది? ఆ సందర్భంలో కలెక్టరుగారు ప్రత్యేకంగా అక్కడ ఒక తహసిల్దారును ఏర్పాటుచేస్తే, ఆయన ఏ లారీ ఎన్నిగంటలకు పోతోంది, ఎక్కడికి పోతోంది, సరుకు ఎవరికి పంపుతున్నారు, వారికి పర్చేస్ పర్మిట్ వుందా లేదా అనేది చూసిన తరువాతే అనుమతించేవారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రిగారూ, సమాధానం చెప్పండి.

(అంతరాయం)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- దివాకర్‌రెడ్డిగారు ఇంకా పూర్తిచేయలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- (డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారిని ఉద్దేశించి) ప్రశ్న అడగవలసింది దివాకర్‌రెడ్డిగారు, మీరు అంతరాయం కలిగించకండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- గౌరవ సభ్యుడిమీద ఆరోపణ వచ్చింది. ఆయనపై వచ్చిన ఆరోపణ గురించి ఆయనను చెప్పమనండి. అంతేకాని సభను డిస్టర్బ్ చేయడం మంచిది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- దివాకర్‌రెడ్డిగారు, మీరు ప్రశ్నకు సంబంధించి, మంత్రిగారు చెప్పవలసిన రిప్లయికి సంబంధించి ఏమైనా వుంటే అడగండి. నేను అనుమతిస్తాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి :- నేను మాట్లాడేది ప్రశ్నకు సంబంధించే తప్ప మరేమీ కాదు. అప్పుడు మా కో-ఆపరేటివ్ సొసైటీకి రమారమి ఒక లక్ష రూపాయలదాకా లాభం రావడం జరిగింది. కాని ఆనాడు మంత్రిగావున్న చల్లా సుబ్బారాయుడుగారు పొలిటికల్ మోటివేషన్‌తో నాపై...

(అంతరాయము)

గౌరవ సభ్యుడు :- ఆనాడు వారు కాంగ్రెస్‌కు చెందినవారు. ఈనాడు తెలుగు దేశంలో వున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- (శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డిగారిని ఉద్దేశించి) ప్రశ్న అడగదలచుకొంచే సూటిగా అడగండి, కాని ఉపోద్ఘాతం వద్దు.

(అంతరాయము)

డా॥ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- ఆయనపైన వచ్చిన అభియోగం గురించి ఆయన స్టేట్‌మెంట్ ఇస్తున్నారు.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- ప్రభుత్వంలో వున్నవారు బురద చల్లడం చాలా సులభం, కాని కడుక్కోవడం చాలా కష్టం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ప్రశ్నకు సంబంధించిన విషయం సూటిగా అడగమని మీకు చాలాసార్లు చెప్పాను.

(అంతరాయము)

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- బురద చల్లడం, కడుక్కోవడం అనేది కూడా ప్రశ్నకు సంబంధించినదే కాదా ?

(అంతరాయము)

శ్రీ బి. బుచ్చయ్యచౌదరి :- గౌరవ సభ్యుల గురించి పేర్కొన్నప్పుడు దాని గురించి సమాధానం చెప్పడానికి వారికి అవకాశం ఇవ్వాలి, ఆ విధంగా ఇచ్చారు. కాని వారు సభలోలేని వ్యక్తుల గురించి చెప్పి మొత్తం ఇష్యూను తప్పుదారి పట్టించేలాగా చేస్తున్నారు.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- ఆ కర్మ మాకు పట్టలేదు. తప్పుదారిలోకి తీసుకు వెళ్ళడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు ప్రశ్నకు సంబంధించి చెప్పదలచుకొన్న దేమిటో సూటిగా చెప్పండి.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- దానిగురించే చెపుతున్నాను. అధికారంలో వున్నవారు బురద చల్లడం చాలా సులభం. చల్లించుకొన్నవారు కడుక్కోవడం చాలా కష్టమని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- మాకు మాట్లాడేందుకు అవకాశం యివ్వరా ఏమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- (శ్రీ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారిని ఉద్దేశించి) దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతుంటే మధ్యలో మీరు ఇంటర్‌ఫియర్ అవుతున్నారు. మీరు గొడవ చేస్తే ఎలా చేయను. దివాకర్‌రెడ్డిగారికి చెప్పుకొనే అవకాశంకూడా పోతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- ఈ హవుజ్‌లో డెమొక్రటిక్ రైట్ లేదంటారా? తీసివేయ దలచుకున్నారా? చెప్పండి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- అది సభా మర్యాద కాదు.

(Mr. Speaker in the Chair)

శ్రీ యం. నరసింహారెడ్డి (శ్యాంపేట) :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ సమాధానం సభను మిస్‌లీడ్ చేసేటట్టుగా వుంది. ఎందుకంటే మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు కొందరు డిస్ట్రిక్ట్ సొసైటీల ప్రెసిడెంట్ల పేర్లు ఇవ్వడం ఏమిటి, మరి కొందరి పేర్లు ఇవ్వకపోవడం ఏమిటి? దీనివల్ల ఇప్పుడు కాంగ్రెసుకు చెందిన ప్రెసిడెంట్ల పేర్లు మాత్రం ఇచ్చి, మిగతావారి పేర్లు ఇవ్వలేదని మాకు అపోహ కలుగుతోంది. కొందరి పేర్లు ఇచ్చి, మరికొందరి పేర్లు ఇవ్వకపోవడంవల్ల ఈ సస్పిషన్ క్రియేట్ అవుతోందని మనవి చేస్తున్నాను.

Sri K. Vidyadhara Rao :- Mr. Speaker; Sir,

With you permission, I may quote Rule 284 (P. 143), of the Rules of Procedure and conduct of Business in The Andhra Pradesh Legislative Assembly.

It reads as follows :

"284. A member may with the permission of the Speaker make a personal explanation although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise."

Mr. Speaker :- I have heard you. I will hear the objection of other members also, and take a decision, if I find any substance in the objections.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు వచ్చిన ఒక షార్ట్ నోటీసు క్వశ్చన్‌కు సంబంధించి సభముందు ఒక స్టేట్‌మెంట్ వుంచడం జరిగింది. ధనాపహరణ, అవినీతి, ధన దుర్వినియోగానికి సంబంధించి ఆరోపణ చేయబడిన వ్యక్తుల పేర్ల పట్టిక అది. అందులో జె. సి. దివాకర్‌రెడ్డిగారి పేరు పేర్కొనబడింది. ఆయనద్వారా, కో-ఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన మరికొంతమంది ఎంప్లాయీస్ ద్వారా 64 వేల రూపాయలు దుర్వినియోగం జరిగినట్టు అందులో పేర్కొన్నారు. ఒక గౌరవ సభ్యుడిపై ఒక ఎలిగేషన్ చేయబడినప్పుడు, అదీకాక అప్పుడు ఆయన సభలో వున్నప్పుడు దాని గురించి వివరణ ఇవ్వడానికి ఆయనకు అవకాశం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆ ప్రకారం ఆయన వివరణ ఇస్తూ మధ్యలో చల్లా సుబ్బారాయుడిగారి పేరు పేర్కొనడం జరిగింది. హి ఈజ్ ఓన్లీ ట్రైయింగ్ టు డ్రా ది ఫాక్ట్స్ - పరిస్థితులు ఎలా వచ్చాయో చెపుతూ, ఆ సందర్భంగా కేవలం సుబ్బారాయుడుగారి పేరు చెప్పారు. అయితే అతి ఉన్నత స్థానంలో వున్న ప్రధానమంత్రిగారి పేరో, ప్రెసిడెంట్‌గారి పేరో సభలో ఎలా చెప్పకూడదో, అదేవిధంగా సుబ్బారాయుడిగారి పేరుకూడా సభలో ఉచ్ఛరించకూడదనే మాదిరిగా తెలుగుదేశం సభ్యుల్లు అభ్యంతరం తెలిపారు. ఈ ఇష్యూ అక్కడ ఉత్పన్నమైంది. ఈ సభలో ఏ పరిస్థితులలోనూ చల్లా సుబ్బారాయుడిగారి

పేరు చెప్పకూడదా ? ఈజ్ హి ఆల్సో లైక్ ప్రైమినిస్టర్ ఆర్ ప్రెసిడెంట్ ? దయ చేసి అది చెప్పమనండి. మీరు క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుండనవచ్చు లేదా లేదనవచ్చు. కాని వాస్తవంగా జరిగింది ఇది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :- అధ్యక్షా, విద్యాధరరావుగారు తమ దృష్టికి తెచ్చిన విషయం కరక్టే. Any Member can give personal explanation but it should not be debated. Our Member was on his legs and the Hon'ble Speaker has permitted him to speak, but in the meanwhile other Members converted that into debate. We cannot convert it into debate. A Member has got a right to give his explanation. Sir, I will draw your attention and I will again read Rule 284, "A Member may with the permission of the Speaker make a personal explanation, although there is no question before the House but in this case no debatable matter may be brought forward and no debate shall arise". So, it is upto the Speakar to find out a solution. Let us stick on to the Rule, so that we can proceed further. Otherwise we will not go further.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :- అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా కాలం క్రితం జరిగిన విషయానికి సంబంధించిన ప్రశ్న అని మంత్రిగారే ఒప్పుకొన్నారు. 1968 నుంచి 1970 వరకు తొమ్మిది కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని చాలా కాలం క్రితం ఇదే అసెంబ్లీలో అప్పటి మంత్రి బత్తిన సుబ్బారావుగారు ప్రకటన చేశారు. ఆ దుకు సంబంధించిన లిఖిత పూర్వక సమాధానాలు అసెంబ్లీ రికార్డ్సులో ఉన్నాయి. వెతికితే దొరుకుతాయి. ఆనాడు దుడిపూడి ప్రభాకరరావుగారు, రామచంద్రారెడ్డిగారు మొదలైన వారు కూడా సభ్యులుగా వున్నారు. డబ్బు దుర్వినియోగమైందని ఇంతకుముందే కన్‌ఫం అయిన విషయం. నేరం ఎవరు చేశారనే వివరాలుకూడా వున్నాయి. నేరం చేసినవారి పేర్లుకూడా ఇక్కడ డిబేట్‌లో పేర్కొనబడినాయి. అప్పుడు కరణం రామచంద్రరావుగారు కూడా వున్నారు. ఆనాడు మంత్రిగారు ఈ సెక్టారులో తొమ్మిది కోట్ల రూపాయల మేరకు ధనం దుర్వినియోగమైందని తెలియజేస్తే ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానంలో కేవలం రెండు కోట్ల కంటే తక్కువ మాత్రమే దుర్వినియోగమైనట్లు పేర్కొన్నారు. అదీకాక పీరియడ్‌ను కూడా తగ్గి చారు. ఆనాడు తొమ్మిది కోట్ల రూపాయలు దుర్వినియోగమైందని చెపితే ఇప్పుడు కేవలం రెండు కోట్ల రూపాయల వరకు మాత్రమే దుర్వినియోగమైందని చెప్పారు. అంటే ఈ లోపల ఏమైనా డబ్బు రాబట్టారా ? లేక అధికారులు తెలుగుదేశం మంత్రిగారికి తెలియకుండా దీనిని కప్పిపుచ్చి మరొక మార్గంలో ఈ రెండు కోట్ల రూపాయలకే పరిమితం చేశారా ? ఎందుకంటే దీనిగురించి అసెంబ్లీలో సీరియస్‌గా డిబేట్ చేశాం. కొందరు వ్యక్తులు ప్రాసిక్యూట్ అయ్యారు, అరెస్టు అయ్యారు. వారి పేర్లు చెప్పకపోయినా ఇది జగమెరిగిన సత్యం. అయితే ఈనాడు పార్టీకి చెక్కభజన చేస్తున్న డి.సి.ఎం.ఎస్. వారిని ఉద్ధరిద్దామన్న ఉద్దేశంతో దుర్వినియోగం జరిగిన డబ్బు తొమ్మిది కోట్ల రూపాయలైతే దానిలో ఏడు కోట్లు తగ్గించి కేవలం రెండు కోట్లే దుర్వినియోగమైందని చెపుతున్నారంటే అసలు దీనిగురించి తెలుసుకొనడానికి సభా కమిటీని వేయవలసిన అవసరం ఉంది, దోషులు ఎవరో తేల్చి డబ్బు రాబట్టవలసిన అవసరం వుందని నా అభిప్రాయం. 1968 నుంచి 1970 వరకు డబ్బు దుర్వినియోగమైతే కేవలం 1963_64 వ సంవత్సరానికి

సంబంధించిన వివరాలే మంత్రిగారు చెప్పారు. అన్ని విషయాలూ తేలాలి. కాంగ్రెసువారో మరొకరో భుజాలు తడుముకుంటే ప్రయోజనం లేదు. అందువల్ల సభా కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ గాయని నరసింహారెడ్డి :- మిస్ ఎప్రాప్రియేషన్ అయిన ఎమౌంట్సు తగ్గించి చెప్పారని రజబలీగారు అన్నారు అదికాక ఏ జిల్లాలో ఎంత మిస్ అప్రాప్రియేషన్ జరిగిందో జిల్లాలవారీగా వివరాలు తెలియజేస్తే ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. ఇక పోతే ఎవరైనా సభ్యుడిపై ఏదైనా ఆరోపణ వస్తే దానిగురించి వివరించడానికి ఆ సభ్యుడికి స్వేచ్ఛ ఉంది. అయితే ఆ సభ్యుడు వివరాలు చెపుతుంటే మరొక సభ్యుడు వేరే విషయాలు చెపుతూ ఇష్యూను డైవర్ట్ చేయడానికి చూస్తున్నారు. ఈ ఇష్యూ డైవర్ట్ కాకుండా చూడాలని కోరుతున్నాను.

Sri P. Ramachandra Reddy :- Sir, kindly let the Member resume his talk. That is only the solution. Let the Member explain what he wants to. Where is the question of further debate here? The details can be asked subsequently. When the Member was on his legs, he was prevented. So, Sir, let him continue.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, దాదాపు 10 కోట్ల రూపాయల మేరకు ప్రజాధనం దుర్వినియోగమైందని గౌరవ సభ్యులు చెప్పారు. కాని మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 1963-64 లో కోటి ముప్పయ్యేడు లక్షలు దుర్వినియోగం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఇంకా ఎక్కువ డబ్బు దుర్వినియోగమైంది. దాదాపు 10 కోట్ల మేర డబ్బు దుర్వినియోగమైంది కాబట్టి దీనిని గురించి క్షుణ్ణంగా పరిశీలించడానికి హౌస్ కమిటీని వేసి, దోషులపై తగిన చర్య తీసుకోవాలని గౌరవ సభ్యులు కోరటం జరిగింది. ఈ విషయమై మంత్రిగారినుండి ఎలాంటి సమాధానమూ రాలేదు.

శ్రీ జె. సి. దివాకర్ రెడ్డి :- ఇందులో నా పేరును ప్రస్తావించడం జరిగింది కాబట్టి నేను చెప్పేది వినాలని కోరుతున్నాను. 1973 వ సంవత్సరంలో నేను మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంట్‌గా వుండడం సంభవించింది. అప్పుడు ఆ ప్రాంతంలో కరువు వున్నందువల్ల కలెక్టరుగారు డి.సి.ఎం.ఎస్. మేనేజరును పిలిచి ఆ ప్రాంతానికి సహాయం చేయమన్నారు. ఆ సందర్భంలో మిస్ అప్రాప్రియేషన్ చేశానని మంత్రిగారు అన్నారు. ఆ కర్మ ఇక్కడ ఎవరికీ పట్టలేదని మనవిచేస్తున్నాను. అంతేకాదు, మంత్రిగారికి తెలుసో తెలియదోకాని ఆనాడు నాపై క్రిమినల్ కేసు కూడా అనంతపురం కోర్టులో పెట్టడం జరిగింది. అయితే దానిని కోర్టువారు కొట్టివేయడం, ప్రభుత్వం దానిపై హైకోర్టుకు వెళ్ళడం, హైకోర్టులో కూడా కేసును కొట్టివేయడం జరిగింది. అంతేకాదు, ఆనాడు ప్రభుత్వం నియమించిన సి.ఎస్.ఆర్., ఆనాడు మంత్రివర్గంలో వున్నవారి ప్రోద్బలంతో నేనూ, మిగతా సభ్యులూ చెప్పేది వినకనే విచారణ జరిపి సుమోటివ్‌గా చర్య తీసుకోవడం జరిగింది. ప్రభుత్వంలో ఉన్నవారు మిగతావారిపై మట్టి చల్లడం చాలా సులభం, కాని దులిపించుకోవడం కష్టం, దులిపించుకొనేవారికే ఆ ఇబ్బంది ఏమిటో తెలుస్తుందని మనవిచేస్తున్నాను. ఇక్కడ 64 వేల రూపాయలు దుర్వినియోగమైందని మంత్రిగారు చెప్పారు.

అధ్యక్షా, అక్కడ డెలివరీ అక్కడే యివ్వవలసి వుండగా యివ్వకుండా ఈ ప్రాంతంలో బయర్స్‌కు డెలివరీ యిచ్చారు అనేది యిక్కడ అభియోగం. ఆ రోజు మేము ఎక్స్‌పోర్టు చేసేరోజు, ప్రతి రోజూ అనంతపూర్ తహశీలుదారుగారు ఫిజికల్‌గా వెరిఫై చేసి ఎవరికి పంపిస్తున్నారు, దానికి బాడుగ ఎంత, ఎన్ని టన్నులు పోతున్నది ఫిజికల్‌గా వెరిఫై చేసి సర్టిఫై చేసేవారు. వారు దీన్ని మా దృష్టికి తీసుకురాలేదు. తరువాత డి.సి. ఎం.ఎస్. ను స్వాధీనం చేసుకోవాలన్న అభిప్రాయంతో ఆనాడు ప్రభుత్వంలో వున్నవారు సి.యస్.ఆర్. ను వేసి మాకు అవకాశం యివ్వకుండానే నిర్ణయానికి రావడం జరిగింది. దీనిమీద కోర్టుకు వెళ్ళడం జరిగింది. ఈరోజు కూడా ఇది కోర్టులో పెండింగ్‌లో వుంది. ఇది ఫాల్స్ యిన్‌ఫర్‌మేషన్. ఇది తప్పుడు అభియోగం అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. 11-00 a. m.

(ఇంటరప్షన్స్)

హవుసు కమిటీ అంటున్నారు. అది వద్దు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ తీసుకు రండి. లేదా ఏ కమిటీ వేసినా ఆ కమిటీ నిర్ణయం ప్రకారం పోవడానికి మేము సిద్ధంగా, తయారుగా వున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- ఓన్లీ మినిష్టర్ కాన్ మేక్ ఎ స్టేట్‌మెంట్, నాట్ ఎ మెంబర్. ఆయన క్లారిఫికేషన్ అంటే డిబేటబుల్ సబ్జెక్ట్ కాన్పుయితే ఆయన ఎక్స్‌ప్లనేషన్ యివ్వడం ... ... డెఫినైట్‌లీ ఇది డిబేటబుల్ సబ్జెక్ట్. నేను అనేది ఏమి టంటే ఒకసారి కేస్ వుంది అంటున్నారు వారు లేదు అంటున్నారు. మిగతా సభ్యులు మాటలాడి క్లారిఫికేషన్ అడిగే అవకాశం కలుగుతున్నది, కనుక దయవేసి మినిష్టర్‌గారిని స్టేట్‌వైడ్ ఎంతమంది వున్నారో, వారి పేర్లు చదవమనండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- ఇది చాలా విలువయిన సమయం. ఇంకా పొడిగించడం సరికాదని అధ్యక్షులవారిద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎంతో ప్రజాధనం దుర్వినియోగం అయింది. ఇది దీర్ఘకాలికంగా వున్న పరిస్థితి. దీనిమీద క్రిమి నల్ కేసులు పెట్టాలి. దానిరోజాయ మొత్తం పది పేర్లు పేర్కొన్నారు. ఈ సభా కాలం ముగియబోయేలోపల మిగతా అధర్ధుల పేర్లు, ఎవరెవరు ఈ దారుణానికి, అవినీతికి పాల్పడ్డారో, వారి పేర్లు చెప్పాలి. ఈ పేర్లు యివ్వడం తప్పనిసరిగా చాలా అవసరం. ఈ చర్చను ఇంతటితో ముగించి సభా కమిటీని వేయడానికి మంత్రిగారు ఎందుకు హెజి టేట్ చేస్తున్నారో, కానీ చేయవలసిన అవసరం లేదని విజ్ఞప్తిచేస్తూ సభాకమిటీని వేయ డానికి అంగీకరిస్తారో, లేదో, స్టేట్‌మెంట్ యివ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఇక్కడ వివరించిన స్టేట్‌మెంట్‌లో వాదాపు ఐదు, ఆరు, డి. సి. యం. యస్. ల వరకు పేర్లు తెలియపరచలేదని చెప్పారు. నేను ఇంతకుముందు చదివిన స్టేట్‌మెంట్‌లో నాన్-అఫిషియల్ ఏజెంట్స్ అంటే ప్రయిమరీ మార్కెటింగ్ సొసైటీస్ అని చెప్పడం జరిగింది. వాటికికూడా వీటిలో భాగం వుంది. వారు సరిగా ప్రొసీడింగ్స్ — అంటే వాళ్ళ అమ్మేదాని సేల్ సర్టిఫికేట్స్ సబ్‌మిట్ చేయడం, ప్రొక్యూర్ చేయడం మొదలయినవి చేయకుండా వుండడంలో భాగంవుంది కనుక ప్రయిమరీ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలోకూడా నాన్-అఫిషియల్స్ వున్నారు కనుక వారి మీదకూడా ఇనిషియేట్ చేయడం జరిగింది. ఇటువంటి కేసులు

డి.సి.యం.యస్. లో ఎక్కడయితే వుంటాయో, అక్కడ ఆ పేర్లను తెలియపరచలేదు. ఎందుకంటే ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. ఒక్కొక్క జిల్లాలో డి. సి. యం. యస్. లు చాలా వుంటాయి కనుక వాటిని తీసుకురావాలంటే కొంచెం టైమ్ కావాలి; కనుక ఆలస్యం అయింది. డి. సి. యం. యస్. లెవల్ వరకు ఎన్నో పేర్లు వుంటాయి. అన్ని పేర్లను యిందులో పొందుపరచడం జరిగింది. అదేవిధంగా యిప్పుడు రూ. 9 కోట్లు అని ఆ రోజు చెప్పడం జరిగిందని అన్నారు. ఆ రోజు జరిగిన సంఘటన నాకు తెలియదు. నేను ఈ రోజు ఇన్‌ఫర్మేషన్ ప్రకారం చెప్పడం జరిగింది. ఏది ఏమయినప్పటికి, అనంతపురం గురించి సభ్యులు చెప్పారు. అనంతపురం గురించి గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం, అనంతపురం డి. సి. యం. యస్. గురించి ఆఫీషియల్స్‌కు సంబంధించినంతవరకు ఒక లక్ష రూపాయలకు పైచిలుకు మిస్ ఎప్రొప్రియేషన్ జరిగింది. ఆనాడు మేనేజింగ్ కమిటీ వారిచే రూ. 64 వేలకు పైచిలుకు మిస్ ఎప్రొప్రియేషన్ జరిగింది. ఇద్దరి మీదకూడా క్రిమినల్ కేసులు మూవ్ చేయడం జరిగింది. ఎమవుంటును రికవరీ చేయుటకుగాను సివిల్ కేసు కోర్టులో పెండింగ్‌లో వుందని మనవి చేస్తున్నాను. ఏది ఏమయినప్పటికి ఈ నాడు ఒక కోటి 50 లక్షల రూపాయలు మిస్ ఎప్రొప్రియేషన్ జరిగింది. అదేవిధంగా మెంబర్స్ దృష్టిలోకూడా చాలా మిస్ ఎప్రొప్రియేషన్ జరిగిందనే అనుమానం వుంది కనుక హవుసు కమిటీని వేయడానికి ప్రభుత్వం ఒప్పుకుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :- Now the consensus is that there should be a House Committee. So, a House Committee be oppointed. There is no problem.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- మాకు ఇచ్చిన లిస్టు అంతా మేము చదివి చూశాము. కొన్నిచోట్ల ఎక్స్-ప్రెసిడెంట్స్ అన్నారు. ఒక్క మెంబర్ పేరు పెట్టారు. అది పద్ధతి కాదు. అన్ని పేర్లు వ్రాయాలి. కొన్ని పేర్లు వ్రాసి, కొన్ని ఎక్స్ అని వ్రాశారు.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌లో కోర్టు నన్ను ఆక్విట్ చేసిందని చెప్పాను. దాన్ని మినిస్టర్‌గారు తమ స్టేట్‌మెంట్‌లో చెప్పలేదు. అది కరెక్టు కాదు. కోర్టులో వుందని చెప్పారు. ఆక్విట్ చేసినట్లు చెప్పలేదు. ఆయన యిక్కడే వున్నారు. అది నిజమా, కాదా అనేది చెప్పాలికదా.

## Condolence Motion

**Re-Demise of Sri K. Ramakistoo, former member of the A.P. Legislative Assembly.**

మిస్టర్ స్పీకర్ :- "ఆంధ్రప్రదేశ్ విధానసభ మాజీ సభ్యులు శ్రీ కె. రామ కృష్ణుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపమును వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది."

శ్రీ కె. రామకృష్ణుడుగారు ప్రజానాయకుడు. ఆయన అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. పీడిత ప్రజల అభివృద్ధి కోసం రామ కృష్ణుడుగారు నిర్విరామ కృషి చేశారు. ఆయన సాధుస్వభావం కలవారు. సౌమ్యులు. బడుగు వర్గాల వున్నతికి చాలా కృషి చేశారు. శ్రీ రామకృష్ణుడు 1967 లో ఆదిలాబాద్

నియోజకవర్గం నుంచి ఎన్నిక అయ్యారు. 8-9-1985 న ఆయన అదిలాబాద్‌లో మరణించారు. వారి ఆత్మ శాంతికి ప్రార్థిస్తూ గౌరవసూచకంగా రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

**The motion was adopted now can, all the Members standing for two minutes in silence.**

## Business of the House

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, అసెంబ్లీ మొదలయిన మొట్టమొదటి రోజునే సెప్టెంబర్ 15 వ తారీఖు లోపల మంత్రులయొక్క, మిగతా సభ్యుల యొక్క ఆస్తులను ప్రకటించాలని చెప్పారు. ఆ విషయం సభలో అందరిముందు చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఎంతమంది యిచ్చారు? ఎంతమంది యివ్వలేదు? వివరాలను అందరికి తెలియపరచవలసిందిగా నేను విన్నవించుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, ఆస్తుల ప్రకటన గురించి చాలా మంది ఎం. ఎల్. ఏ. లు యిచ్చి వున్నారు. ఈ సభలో మిమ్ములను కోరేది, కేవలం కవర్స్‌లో పెట్టి సీల్‌చేసి ఇవ్వడంకాకుండా, మొదట మంత్రులు, తదుపరి సభ్యులు వారి వారి ఆస్తులను గురించి స్పష్టమైన ప్రకటన ఈ హౌస్‌లో చేయాలని నేను కోరుతున్నాను. ఈ హౌస్‌లో ప్రకటన చేస్తే తమ కాన్‌స్టిట్యుయెన్సీలోని ప్రజలకు, ప్రభుత్వానికి తెలిసే అవకాశం వుంటుంది. సీల్‌వేస్తే ఎక్కువ ప్రాముఖ్యత వుండదు. కనుక ఓపెన్‌గా డిక్లేర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినట్లుగా 15 వ తారీఖు వరకు యివ్వాలని వుంది. 14, 15 తారీఖులు వర్కింగ్ డేస్ కాదు కనుక టుడే ఈజ్ ది లాస్ట్ డే ఫర్ ఫైలింగ్. ఈ రోజు సాయంత్రం వరకు వచ్చేవి దృష్టికి తీసుకొని రేపు అనౌన్స్ చేయడం జరుగుతుంది. కొంతమంది సభ్యులు యింకా పొడిగింపు కోసం అడుగుతున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఓపెన్ స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

**Mr. Speaker ;- If the House feels, it could be extended upto the end of the session.**

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఈ సెషన్ ఎండింగ్ వరకు...

మిస్టర్ స్పీకర్ :- మీరందరూ ఒప్పుకుంటే. **That I will decide. cannot decide it now.**

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :- నిన్న 15 వ తేదీన కరీంనగర్ జిల్లాలో చాలా ఘోరమైన......

మిస్టర్ స్పీకర్ :- ఇది అయిన తరువాత.

శ్రీ ఎ. నరేంద్ర :- తమరు చెప్పారు. 14, 15 హాలిడేస్. ఆ రోజు ఈ ప్రశ్న ఉత్పన్నమయినది. ప్రభుత్వంలో వున్న మంత్రులు, ముఖ్యమంత్రిగారు ఇచ్చారా లేదా అనేది ప్రధానమైనది. వీరందరూ ప్రస్తుతం ఇచ్చారా, లేదా, మేము ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు ఈవినింగు వరకు టైమ్ వుంది.

శ్రీ ఎ. నరేంద్ర :- 12వ తేది క్రిందటి నెల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ రోజు 16వ తేది. నెల దాటిపోయింది.

Mr. Speaker :- We need not go into all those details.

శ్రీ ఎ. నరేంద్ర :- మంత్రులు, ముఖ్యమంత్రిగారు ప్రకటించడములో తప్పు ఏమిటి ?

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలి :- ప్రకటించడం మంచిది.

మిస్టర్ స్పీకర్ :- ఈ రోజు సాయంత్రం వరకు వెయిట్ చేయాలి. We have given time till this evening. In fact, most of the Members have requested me that the date should be extended.

శ్రీ ఎ. నరేంద్ర :- మెంబర్స్‌కి సంబంధించిన ప్రశ్న అసలు కానేకాదు.

మిస్టర్ స్పీకర్ :- అందరికి వర్తించుకుందాము.

శ్రీ ఎ. నరేంద్ర :- అందరూ అధికారంలో ఉన్నారా ? ఆ రోజు ప్రశ్న కూడా అదే వుంది. మీరు కూర్చోమంటే ఎట్లాగ ?

మిస్టర్ స్పీకర్ :- కూర్చోమంటే కూర్చోవాలి.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- నాది డ్యూ ఉంది, డిక్లేర్ చేయాలి.

శ్రీ ఎ. నరేంద్ర :- సబ్మిట్ చేయాలి కదా ?

Mr. Speaker :- All the Members must submit. If you don't submit it, we don't compel you.

శ్రీ ఎ. నరేంద్ర :- మేము అప్పుడే సబ్మిట్ చేశాము. మేము సబ్మిట్ చేయకలే దనేది కాదు. నాకు అర్థం కావడం లేదు.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :- నాకు ఒక అనుమానం వుంది. ఈ లాండ్ సీలింగ్, ఇన్‌కంటాక్స్ లలో చాలా మంది ఉన్నారు. ఉమ్మడి కుటుంబాలు వున్నాయి. అటువంటి సందర్భములో కలిపి ఇస్తారా ? సభ్యులకు సంబంధించి మాత్రమే ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- జాయింట్ హిందూ ఫామిలీ.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :- వారు సెపరేట్‌గా వుంటే వారు వుంటారా ?.

మిస్టర్ స్పీకర్ :- ఎవరు వుంటే వారికి ఇవ్వండి.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :- వ్రాసుకొన్నట్లుగా ఇస్తాం. వారి పేపర్తో ప్రాపర్టీ వుంటే ఇవ్వాలా ? పెరిగినా కూడా ఇవ్వాలా ?

శ్రీ మహమ్మద్ రజబ్అలి :- ఆంధ్రదేశములో మూడు నాలుగు జిల్లాలలో చాలా అల్లకల్లోలముగా వుంది. ఇది సమావేశం మొదటిరోజులోనే ప్రస్తావనకు వచ్చింది నిన్న 15వ తేదీ తెల్లవారుఝామున రాజరెడ్డి, ప్రముఖ సాంఘిక కార్యకర్త, తెలంగాణా సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు అయిన ఆయనను రాడికల్స్ దారుణంగా హత్య చేయడం జరిగింది ఇంతవరకు ఎవరి ఆచూకి తీయడం కాని, అరెస్టు చేయడం కాని జరుగలేదు. ఈవేళ కరీంనగర్ జిల్లా అంతా అట్టుడికినట్లు వుంది. పూర్తిగా శాంతిభద్రతలు లేక పూర్తి రక్షణ లేక ప్రజలు భయభ్రాంతులుగా వున్నారు. ఇలా అనేక హత్యలు జరుగుతూ వుంటే, వీటిని ఏదో ఒకరకంగా అంతం చేయాలన్న ఒక నిర్దుష్టమైన ఆలోచన లేకపోవడంవల్ల, తరతమమైన వ్యత్యాసాలు లేకుండా హత్యలు ఘోరంగా జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి ఏమి చేయాలన్నది ఆలోచించాలి. రాజరెడ్డిగారి అమూల్యమైన ప్రాణాలు తీయడం జరిగింది. ఈ వార్త తెలియగానే సి.హెచ్. రాజేశ్వరరావుగారు హుటాహుటిగా అంత్యక్రియలలో పాల్గొనడానికి అక్కడికి వెళ్ళారు. ఎవరి నమ్మకం, విశ్వాసం వారిది వుండవచ్చు. కాని వారి వారి విధానాలవల్ల అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోంది. ఇటువంటి వాటిని మనసుందరం ఖండించవలసిన అవసరం వుంది. ఇక్కడ ముఖ్యమంత్రిగారు వున్నారు. శాంతిభద్రతల విషయములో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మనవి చేయవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మీరు నోటీసు ఇవ్వడం జరిగిందా ?

శ్రీ సి.హెచ్. విఠల్రెడ్డి :- మీ దృష్టికి రూలు 304 క్రింద నోటీసు ఇచ్చాము. 8-00 గంటలకు మీ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఈనాడు ఘోరంగా, దారుణంగా జరిగిన విషయం.

మిస్టర్ స్పీకర్ :- వారు చెప్పినవి కాకుండా, వేరే వుంటే చెప్పండి.

శ్రీ సి.హెచ్. విఠల్రెడ్డి :- వేరే చెపుతాము. ఇందులో పోలీసువారు ఇన్వాల్వు అయి చర్యలు తీసుకోవడం లేదు. దారుణంగా 16 మంది నక్సలైట్లు ఇంటిలో జొరబడి హత్య చేశారు.

మిస్టర్ స్పీకర్ :- రూలు 304 క్రింద యిచ్చిన నోటీసు మీద మాట్లాడండి. I have already received the notice. I will pass necessary orders on that.

డా॥ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- కడపజిల్లా, జమ్మలమడుగు తాలూకా గొల్లకుంట అనే గ్రామములో ఒకటే రోజున ఒకే సమయములో ముగ్గురిని దారుణంగా హత్యచేయడం జరిగింది. ఈ ముగ్గురు చాలా శాంతికాముకులు. వీరికి ఎవరితో ఏవిధమైన తగాదాలు, కొట్లాటలు లేవు. అయినా వీరు దారుణంగా హత్య చేయబడ్డారు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఒక ఎన్నికలో వీరు ఒక అభ్యర్థి తరఫున ఏజంటుగా నిలబడితే......

Mr. Speaker :- You have to listen to me.

Dr. Y. S Rajasekhara Reddy :- We have brought it to your kind notice. Unfortunately, it has been disallowed. It is a very serious matter...

Mr. Speaker :- If it has been disallowed, I will not permit you to say anything on that. If you want to bring it to my notice, let the other questions be over. Let them be discussed. Then I will hear you, not before that. Every time those questions which are not posted are being discussed than those questions which are posted. I will ask Sri Rambhupal Chowdary to raise this important question. Afterwards I will hear you.

## Matters Under Rule 304

1. re : Increase of Water Cess by the Government.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :- రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని ప్రసంగాలలో చెప్పుకుంటున్నాము. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు ఎన్నోసార్లు చెప్పారు, కాని ఈరోజు ఏమి జరిగింది? రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని రైతు మేలు కోరి భూమి శిస్తు రద్దు చేశాము ఒకవైపు భూమి శిస్తు రద్దు అంటూ నీటి తీరువ వసూలు చేశారు. దీనివల్ల రైతు వెన్నెముకను మనము విరగ్గొడుతున్నామా లేక రైతును మనము బలపరుస్తున్నామా అన్నది ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఏర్పడింది. మనము ఇక్కడ సమావేశం అవుతున్నప్పటికి బడ్జెట్‌లో దీని మీద ప్రతిపాదన ఏమీ లేదు. ఒకసారి మనము ఆలోచిస్తే, మనము ఇక్కడ చర్చించుకుంటున్నాము, గెజిట్‌లో నోటిఫికేషన్ ఇచ్చాము అంటే ఎంతమంది రైతాంగము ఈ నోటిఫికేషన్‌ను గమనిస్తారని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఇలాంటి ప్రధానమైన సమస్య ఉత్పన్నం అయినప్పుడు రైతులకు సంబంధించిన ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు ప్రతిపక్ష నాయకులతోను కనీసం మిత్ర పక్షాలకు సంబంధించిన వారితోను సంప్రదించి నీటితీరువ వేస్తే బాగుండేది. ఈరోజు రైతు ఏ పరిస్థితులలో వున్నాడు, అతను అధికభారాన్ని భరించగలడా అనేది ఆలోచిస్తే రాయలసీమ ప్రాంతములో 50 ఎకరాలు వున్న రైతు ప్రభుత్వములో ఉండే ఎల్.డి.సి. కన్నా హీన పరిస్థితిలో వున్నాడు. ముఖ్యముగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో మెట్ట ప్రాంతాలలో వున్న రైతులు ప్రభుత్వములో ఒక ఎల్‌డిసి అనుభవించే సదుపాయాలు కూడా వారికి ఈనాడు లేవు. ఈరోజు రైతు ఘోరమైన పరిస్థితిలో వున్నప్పుడు మనము అతని మీద అదనపు భారము వేసి మరీ కృంగదీయడం న్యాయం కాదు. ముఖ్యమంత్రి గారు ఇప్పటికైనా స్మాల్ ఫార్మర్స్‌కి, మార్జినల్ ఫార్మర్స్‌కి నీటితీరువ నుంచి ఎగ్జెంప్ట్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం తొందరపాటు చర్య తీసుకోవడం జరిగింది. ఈ నీటి తీరువ పెంచడం సమంజసం కాదు. ఎందుకంటే మన అసెంబ్లీ సమావేశాలు 12వ తేదీన ప్రారంభం అవుతూవుంటే మొదటి తేదీన గెజిట్‌లో వీరు ప్రకటించారు. పది పదిహేను రోజులలో అసెంబ్లీ సమావేశాలు వస్తూ వున్నప్పుడు తొందరపాటుగా గెజిట్‌లో ప్రకటించడం సమంజసం కాదు. ఇది ద[illegible]మైన విషయము.

ఈనాడు రైతులు చాలా బాధపడుతున్నారు. ఎందుకంటే యీ ప్రభుత్వంగాని, కేంద్ర ప్రభుత్వంగాని రైతులు పండించే పంటకు గిట్టుబాటు లేకుండా, గిట్టుబాటు ధర ఇవ్వకుండా వారిపైన పన్నులు వేయడం అనేది ఏవిధంగా వున్నది అనేది మీరు ఒకసారి చూసినట్లయితే స్పష్టముగా అర్థమవుతుంది. కేటగిరి 1, 2లో ఎక్కడైతే ప్రాజెక్టులు వున్నాయో అక్కడ ఎకరానికి వెట్ క్రాప్‌కి రు. 60, సెకండ్ క్రాప్‌కి రు. 90, ఫస్ట్ ఇరిగేషన్ క్రాప్‌కి రు. 40, సెకండ్ డ్రై క్రాప్‌కి రు. 60, ఫసలీ క్రాప్‌కి రు. 150. చిన్న చిన్న కుంటలు, 10 సార్లు వర్షం కురిస్తేనేకాని కుంటలు నిండని ప్రాంతాలలోకూడా నీటి తీరువ ఎక్కువగా పెంచారు. 3, 4, 5 కేటగిరీల క్రింద రు. 40 ఎకరానికి ఫస్ట్ సింగిల్ వెట్ క్రాప్‌కి, సెకండ్ క్రాప్‌కి రు. 60, ఫస్ట్ డ్రై క్రాప్‌కి రు. 20, సెకండ్ డ్రై క్రాప్‌కి రు. 30 – ఈ విధంగా పన్నులు వేసేటందుకు, నీటి తీరువ పెంచడానికి యీ ప్రభుత్వం పూను కున్నది. దీని ద్వారా సుమారుగా ప్రభుత్వానికి రు. 50 రు. 60 కోట్లు ఆదాయం వస్తుంది. కాని రెవెన్యూ మినిస్టరుగారు రు. 20 కోట్లు అంటున్నారు. లెక్కప్రకారం చూస్తే, రు. 40 రు. 50 కోట్లు పన్నులు రైతులపైన వేయడం జరిగింది. ఇది చాలా విచారకరమైన విషయం. భారతీయ కమ్యూనిస్టు పార్టీవారు పన్నులు వేయడానికి వ్యతి రేకం కాదు. కాని ఎవరైతే భూస్వాములు వున్నారో, ఎవరైతే అత్యధిక భూములు కలిగి వున్నారో వారిపైన అదనముగా పన్నులు పెంచాలి. ఎవరైతే 5 ఎకరాలు, 10 ఎక రాలు కలిగి వున్నారో అటువంటి పేదవారిని, బలహీనవర్గాలవారిని ఎగ్జెంప్ట్ చేయాలి. రెవెన్యూ మినిస్టరుగారు వారి గురించి ఆలోచన చేస్తామని, అఖిలపక్ష సమావేశం పిలుస్తా మని వారు మొన్ననే శలవిచ్చారు. ఈనాడు యీ విషయములో చాలా దారుణం జరిగింది. ఈ పన్నులు వేసే పద్ధతి, విధానం అశాస్త్రీయమైనది. సరి అయిన పద్ధతి కాదు. కాబట్టి వెంటనే దీనిని విరమించుకోవాలని మీ ద్వారా గౌరవనీయ రెవెన్యూ మంత్రిగారిని కోరు తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :- అధ్యక్షా, ఈ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం యీ హౌస్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకో కుండా ఆర్బిట్రరీగా వాటర్ రేట్స్‌లో మార్పు తెచ్చే యీ నెవ్ రివిజన్ ప్రతిపాదించడం ఏమాత్రం భావ్యం కాదు, సమంజసం కాదు. సహేతుకంకూడా కాదు. ఆర్డినెన్స్‌లకు స్వస్తి చెప్పి గౌరవమైన పద్ధతిలో హవుసులో ప్రవేశపెట్టిన తరువాత ఏదైనా లెజిస్లేషన్ తీసుకోవాలని సూత్రప్రాయంగా అంగీకరించిన యీ రాష్ట్ర ప్రభుత్వం యీనాడు నీటి తీరువ విషయములో దుర్మార్గంగా ప్రవర్తించిందని నేను మనవిచేయక తప్పదు. నీటి తీరువ రేట్స్ పెంచే ఉద్దేశం బహుశా ప్లానింగ్ కమిషన్‌వారు యిచ్చిన ఆదేశాల ప్రకా రంగా ప్రభుత్వం తన ఆదాయాన్ని, వనరులను పెంచుకొనే భాగంగా యీరోజు రైతుల పైనకూడా పన్నుల భారం వేయడానికి నిర్ణయించి వుండవచ్చు. కాని గత ప్రభుత్వాలు సాధారణముగా రైతులను ఆదుకోడానికి సన్నకారు రైతులమీద పన్నుల భారం పడ కుండా, లేకపోతే ఇరిగేషన్ సోర్సెస్ వర్గీకరణను అనుసరించి, ప్రికేరియస్ సోర్సెస్‌గా గుర్తించబడని టాంక్స్ క్రింద, అయకట్టు లాండ్ క్రింద యీ నీటి తీరువ విధించకుండా నిర్ణయాలు చేసిన సంగతి మీకు తెలుసు.

కానీ ఇప్పుడు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలలో, నోటిఫికేషన్లలో ఇంతకు పూర్వము అమలులో వున్న వర్గీకరణకు స్వస్తి చెప్పబడింది. దానికి భిన్నంగా యూనిఫాం వాటర్

రేట్స్ పేరులో క్లాస్ 3, 4 మరియు 5 వాస్తవంలో ప్రికేరియస్ సోర్సెస్. వాటికి అదనపు రేట్లు విధించి అక్రమంగా పన్నులభారం వేశారు. పేదరికంలో కృంగిపోతున్న, ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాల రైతులమీద, అస్యూర్డ్ వాటర్ సప్లయి లేనటువంటి ఈ సోర్సెస్ క్రింద చాలా దుర్భరంగా జీవనం గడుపుతున్న వ్యవసాయదారులకి గొడ్డలిపెట్టుగా 1, 2 క్రాప్‌లకి రు. 40 అనీ, 2 మరియు 3 క్రాప్‌లకు రు. 60 అనీ (అవే క్లాస్ 3, 4, 5 సోర్సెస్‌లోని) చివరకు దో ఫసలీ క్రాప్ పేరుతో రు. 125 వరకూ పెంచి. ఒక భయంకరమైన పరిస్థితిని సృష్టించారు. పాప్యులిస్ట్ ప్రోగ్రాంస్ అమలుచేస్తూ జనాన్ని ఆకర్షించే కార్యక్రమం తీసుకుని. చివరకు ఈ పన్నుల భారము ఇతరత్రా రైతులమీద మోపడంవల్ల సామాన్యజనం ఇబ్బంది పాలవుతారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం వనరులను పెంచుకుంటూ, సామాన్యులమీద శిక్ష విధిస్తున్నారు అని మనవి చేస్తున్నాను. ఇది సహేతుకంగా లేదు. పునఃపరిశీలించి మార్పులు వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, శాసనసభ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అసెంబ్లీని నిర్లక్ష్యంచేసి, ఈ నీటి తీరువ పన్నులను విధించడం నిజంగా బాధాకరంగా ఉన్న విషయం. ఈ నిర్ణయాన్ని నోటిఫికేషన్ ద్వారా ప్రకటించి, ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానము వమ్ముచేసి ఈ రకంగా ప్రభుత్వం వ్యవహరించిందంటే ఆంధ్ర ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు. వరదలు, అనావృష్టి, తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల గిట్టుబాటు ధర లేక రైతులు నష్టములు పడిపోయివున్న పరిస్థితుల్లో, నీటి మీద పన్నులు వేయడంవల్ల, రైతులు లేవలేని పరిస్థితి ఏర్పడింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు రైతు కుటుంబాలకు ఏవేవో చేస్తామని వాగ్దానాలు చాలా చేశారు. కానీ వాటికే భిన్నంగా ప్రవర్తించడం చూస్తున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం తాము చేయదలచుకున్న సహాయ కార్యక్రమాలు ఇవనీ, అవనీ అనేక రకాలుగా చెప్పారు. కానీ రైతులకు ఈ విధమైన భారం విధించడం వల్ల నిజంగా ఆశ్చర్యపడుతున్నారు. "దేవుడిచ్చిన భూమికి" అన్నారు. "ఈ భూమికి పన్నెందుకు?" అన్నారు. రైతాంగంపట్ల తమకుగల అభిమానాన్ని మాటలతో చెప్పి ఓదార్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేసింది. కానీ కుడి చేత్తో ఇచ్చి ఎడమచేత్తో లాక్కున్నది నీటి తీరువ పెంచి. చడీ చప్పుడు లేకుండా చాప క్రింద నీరులాగా రు. 75 నుంచి 175 లకు పెంచడం ఎంతవరకూ ప్రభుత్వం ఆలోచించి చేసిన నిర్ణయమో ఆలోచించాలి. ఆర్డినెన్సుల ద్వారా, అడ్డగోలు వ్యవహారాలు సాగించడానికి అలవాటు పడిన కాంగ్రెస్ పార్టీ పతనమై ...

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను మనవి చేసేది వినండి. వారు ఆవిధంగా చేశారు కనుకనే పతనమైనారు. ఆ విషయం గుర్తు చేసుకునే ఇంగిత జ్ఞానము ...

మిస్టర్ స్పీకర్ :- దయచేసి సరైన మాటలు ఉపయోగించండి.

శ్రీ ఎ. నరేంద్ర :- సారీ. ఇంగిత ఆలోచన లేకుండా అదే రకంగా తెలుగుదేశం ప్రభుత్వం వ్యవహరించడం ఎంత వరకూ సమంజసం? అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి, సభ్యులతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని భావం అయినా ప్రభుత్వానికి రాకపోవడం అందరకూ బాధగా వుంది. ఎందుకు ఈ తొందరపాటు చేశారో అర్థం

కావడం లేదు. ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ కంకణం కట్టుకుని, గొంతులు ఎత్తి అరిచిన సందర్భం ముఖ్యమంత్రిగారు, వారి సభ్యులు మరచారా ?

మిస్టర్ స్పీకర్ :- "బెల్"

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, అవకాశం ఇవ్వరుంచే ఇవ్వరండి, మేము చెప్పము 304 లో మాట చెప్పరనే అధికారం లేదా ? ఈ విషయం చాలా సీరియస్‌గా వుంది. యావత్ ఆంధ్ర ప్రజానీకము ఆందోళన చెందుతున్నారు. రైతులు బజారునపడే పరిస్థితి వస్తే రెండు నిముషాలు సమయం ఇవ్వరా ?

Mr. Speaker :- Your excitement will not alter me.

శ్రీ ఎ. నరేంద్ర :- తమరు మన్నించాలి. ప్రతిదానికీ దబాయించి మాట్లాడితే లాభంలేదు, మేము పిల్లలము కాము.

మిస్టర్ స్పీకర్ :- నో, నో.

శ్రీ ఎ. నరేంద్ర :- బెదిరించి మాట్లాడరాదు.

మిస్టర్ స్పీకర్ :- ప్రతి వారికి టైము కేటాయించాలి. I am not permitting you. You ought to understand how you have to address the Chair.

శ్రీ ఎ. నరేంద్ర :- మేము రేపటినుంచి ప్రశ్నలు వేయము. సౌమ్యంగా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- అందరికీ సమయం యివ్వాలి. మీరు పిల్లలు కాదనే విషయం నాకూ తెలుసు. నేను వార్నింగు బెల్ యిచ్చాను రెండు, మూడు నిముషాలలో పూర్తి చేయమని. నాకు తెలుసు, ఎవరికి ఎంత టైము యివ్వాలో. You cannot protest about that.

శ్రీ ఎ. నరేంద్ర :- 329 మీద రెండు, మూడు గంటలు అన్‌లిమిటెడ్‌గా చర్చించిన సందర్భాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- అర్ధగంటకంటే ఎక్కువ కేటాయించరాదని ఆల్‌రెడీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీరు రెండు నిముషాలలో ముగించండి.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, అప్రజాస్వామికంగా విధించిన ఈ సీటితీరువ పన్నులు వెంటనే వాపసుతీసుకోవాలి. బడుగువర్గాలను ఆదుకొనడానికి, ప్రారంభించిన సంక్షేమ పథకాలు పూర్తిచేయడానికి అన్యాయంగా, అక్రమ పద్ధతిలో పన్నులువేసి, బడుగు రైతులను, బక్క రైతులను అన్యాయం చేయడం సమంజసం కాదు. నిధుల కొరతను నివారించడానికి చేస్తున్నాము అని అనుకోకుండా, ప్రభుత్వం పేద ప్రజలను అన్యాయం చేయరాదని కోరుతున్నాను. ప్రజలు ఆందోళన చేసిన తరువాత ప్రభుత్వం హామీ యిచ్చి పరిశీలిస్తామని, పరిశీలించి దాదాపు 5 ఎకరాల మాగాణి భూమికి శిస్తు లేకుండా చేస్తామని చెప్పడం మరొక దురదృష్టకరం. ముందే ఆలోచించి నిర్ణయం తీసుకుంటే, ఆందోళనదాకా ఎందుకు వస్తుంది ? ఆందోళన వచ్చిన తరువాత తిరిగి ప్రభుత్వం తగ్గిస్తామని చెప్పడం,

ఈ రకమైన పరిస్థితికి దారి తీయకుండా నీటి తీరువ వాపసు తీసుకోవాలి. రైతు సంక్షేమం మీదనే రాష్ట్ర ప్రగతి ఆధారపడి వుంటుంది కనుక నీటి తీరువ పన్ను వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి :- అధ్యక్షా, రైతాంగం పరిస్థితిని మెరుగుపరచడానికిగాను ప్రభుత్వం వైపునుంచి యీ ప్రతిపాదన రాలేదు. ఈ ప్రభుత్వం కాని, యింతకుముందు ప్రభుత్వాలు కాని, వారికి అనుకూలంగా ఆచరణలో ఏరకమైన చర్యలు తీసుకున్నా కాని ఫలితాలు రైతులకు అనుకూలంగా వుండడంలేదు. ఈ నీటితీరువ అనేది చాలా ముఖ్యమైన సమస్య అయినపుడు శాసనసభ సమావేశాలు జరుపుతూ ఉంటే అనేక సమస్యలు యీ సభలో చర్చించవలసి ఉండగా కేవలం నోటీసు యివ్వకుండా దొడ్డిదారిని యిటువంటి పద్ధతిని ఎందుకు అవలంభిస్తున్నారో తెలియడంలేదు. ఇపుడు పెద్ద రైతులకు శిస్తు రద్దు చేశారు. 5 ఎకరాలు లోపున వున్న రైతులకు సహాయం చేస్తామన్నారు. ఏమీ పంటలు పండని పొలాలమీద విచక్షణా రహితంగా పన్నులు వేయడం మంచిదికాదు. అందుచేత చిన్న రైతులకు వర్తించే యీ పన్ను హెచ్చింపు వుండకూడదని మా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

రెవిన్యూ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి)

అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1957, 1959, 1963, 1974 సంవత్సరములలో మొత్తం నాలుగు పర్యాయాలు మాత్రమే నీటి రేట్లను సవరించడం జరిగింది.

మాగాణి, మెట్ట భూములపై భూమి శిస్తును, నీటి రేట్లను పెంచడానికి 1975, అదనపు మాగాణి అసెస్మెంటు చట్టాన్ని రద్దుచేయడానికి సంబంధించిన ప్రతిపాదనను 20-1-1982 తేదీ, నెం. 19 (6) / 82 తీర్మానంలో అప్పటి మంత్రిమండలి ఆమోదించింది. వివిధ పరిపాలక కారణాలవల్ల ఆ తీర్మానాన్ని అమలు చేయలేకపోవడం జరిగింది. నీటి రేట్లను సవరించాలన్న ప్రతిపాదనను మరోసారి జాగ్రత్తగా పరిశీలించడం జరిగింది. నీటిపారుదల వనరుల నిర్వహణ, నిర్మాణవ్యయం బాగా పెరిగిపోయింది. రైతులు సేద్యపు నీటి ప్రయోజనం పొందుతున్నారు కాబట్టి ఆ రైతులే ఆ నీటి వనరుల నిర్మాణ, నిర్వహణ వ్యయాన్ని భరించాల్సి వుంటుంది అనే దృక్పథంతోపాటు ధరల పెరుగుదల, వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల ఆధారంగాకూడా రేట్లను తగిన విధంగా సవరించవలసి వుంది. లోగడ ఈ సవరణ ఒక దశాబ్దం క్రిందట అంటే 1-7-1974 న జరిగినందువల్ల ప్రస్తుతం వసూలు చేస్తూవున్న అన్నిరకాల వివిధ నీటి రేట్లకు బదులుగా హేతుబద్ధమైన, సరళమైన, ఒకరకమైన నీటి రేట్లను వసూలుచేసే విషయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ఈ రేట్లు 1 నుండి 5 తరగతుల వనరులకు వర్తిస్తాయి. అదే ప్రకారం 1-8-85 తేదీ, నెం. 2387 / ఎం. 1 / 84-4 / 5 మెమోతో ప్రకటన జారీచేసి, దానిని 3-8-85 తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచికన ప్రచురించడంకూడా జరిగింది. ఈ విషయంలో ప్రజలు ఏమైనా అభ్యంతరాలను లేదా సూచనలను చేయదలచితే, వాటిని తెలుపడానికి వారికి 30 రోజులు గడువు యిస్తూ, ఆ ప్రకటనను జిల్లా గెజెటులో ప్రచురించవలసిందిగా కలెక్టర్లను కోరడంకూడా జరిగింది. ఆ ఆదేశాల ప్రకారం ముసాయిదా నియమావళి వున్న ప్రకటనను కలెక్టర్లు గెజెటులో ప్రచురిస్తున్నారు. అందువల్ల, అందుపై అందిన ఏవైనా అభ్యంతరాలను, సలహాలను పరిశీలించిన మీదట ప్రతిపక్ష నాయకులతో

వివరంగా చర్చించి, రేట్లను ఖరారుచేసి, వివరాలను సభాసమక్షములో వుంచడము జరుగుతుంది.

దీనిని యిదివరకే 1985 ఆగష్టు 8వ తేదీనాడు గెజిట్‌లో ప్రచురించడం జరిగింది. అంటే యీ శాసనసభా సమావేశాలకు మూడు రోజుల ముందుగానే ప్రచురింపబడింది. ఇపుడు నీటితీరువ పరిస్థితి బాగాలేదని, దానిని బాగుచేయాలని, నీటిని సప్లయిచేసే కాలువలను మైన్‌టైన్ చేయాలని, కొత్త ప్రోజెక్టులు కట్టాలనే యీ నీటిరేట్లు పెంచడం జరుగుతున్నది. ఈ పెంపుదలవల్ల ప్రభుత్వానికి కేవలం 20 కోట్ల రూపాయలు ఎడిషనల్‌గా వస్తుంది. అంతకన్నా ఎక్కువ రాదు. ఇందులో రిజిష్టరు వెట్‌కు పెంపుదల లేదు. వెట్ లాండు అని రిజిష్టరు అయిఉంటే డ్రయిలేండు అని క్లాసిఫికేషన్ చేసి, డ్రయి లాండు క్లాసిఫికేషన్ క్రింద క్లాసిఫికేషన్ లేకపోతే యిది వర్తించదు. ముఖ్యమంత్రిగారి సమక్షంలో ప్రతిపక్ష నాయకులు సమావేశము ఏర్పాటు చేస్తాము. ప్రిలిమినరీ పబ్లికేషన్ మాత్రమే అయింది. యింకా ఫైనల్‌గా రేట్లు పెంపుదల జరగలేదు. దీనిని ముఖ్యమంత్రిగారితో చర్చించిన తరువాత రేట్లు పెంపుదల ఫైనలైజేషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎమ్. రాఘవరెడ్డి (నక్రిరల్) :- ఇపుడు మంత్రిగారి క్లాసిఫికేషన్స్ ప్రకారంగా చూసుకుంటే రైతులు చాలా యిబ్బంది పడతారు. 1978 సంవత్సరం క్లాసిఫికేషన్స్ ఇపుడు ఉన్నాయి. ఇపుడు రెండు మూడు మాసాలు నీరు అందించే పొలాలకు, పంటలు పండని పొలాలకు కూడా రేట్లు హెచ్చింపు జరిగేలా వుంది. కాబట్టి అటువంటి వాటిని మినహాయించాలి.

శ్రీ వడిపూడి ప్రభాకరరావు :- మిత్రులు శ్రీనివాసుల్‌రెడ్డిగారు సీజన్డ్ పార్లమెంటేరియన్‌గా ఉంటూ సభా సాంప్రదాయానికి విరుద్ధంగా జరిగినపుడు, ఎసెంబ్లీ సమావేశము మూడు రోజులలో జరుగబోతూ ఉండగా యీ ఆర్డినెన్స్‌ను ఏ విధంగా యిష్యూ చేశారో తెలియదు. రైతులమీద యింత భారం వహించే పనులకు ఆయన బాధ్యత వహించి ఎందుకు చేశారు ?

శ్రీ మహమ్మద్ రజబాలీ :- రెవెన్యూ మంత్రిగారు చెప్పినవి విన్న తరువాత కూడా మా డౌటు యింకా బలపడుతున్నది. మాగాణికి మాత్రమే యీ నీటి రేట్లు హెచ్చింపు వర్తిస్తుందని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- మాగాణిగా రిజిష్టరు-అయినా డ్రై-లాండ్‌కు వాటర్ రేటు వర్తించదు

శ్రీ మహమ్మద్ రజబాలీ :- నేను తెలంగాణా ప్రాంతానికి చెందినవారి భూముల విషయంలో కొన్ని సూచనలు చేస్తాను. ఇపుడు తెలంగాణాలో కొన్ని జలాధారాలు వున్నాయి. అందునుంచి సంవత్సరానికి 4 నెలలో, మూడు నెలలో నీరు అందుతుంది. వాటి క్రింద 4, 5 ఎకరాలు 10 ఎకరాలు భూములు రైతులు సాగుచేసుకుంటూ వుంటారు. అమాయకులైన రైతులు ఆ భూములు సాగుచేసుకొని పొట్టపోసుకొంటూ ఉంటే, అటువంటి భూములనుకూడా యీ వాటర్ రేటు హెచ్చింపు కొరకు నమోదు చేస్తున్నంటే, రైతులు చాలా బాధలు పడతారు. కాబట్టి మంత్రిగారు యీ భూముల విషయంలో యీ రేట్ల హెచ్చింపు వర్తించదని హామీ యివ్వాలి. తరువాత యీ విధంగా పన్నులను

వాటర్ రేటు క్రింద పెంచినపుడు కేవలం 20 కోట్ల రూపాయల ఆదాయం కొరకు యీ విధంగా రైతులను బాధలు పెడతామనడం సబబుకాదు. ఇపుడు యిటువంటి భూములకు 1/4 వంతు శిస్తు ఎన్‌హాన్స్ చేస్తే ఎకరానికి 40 రూపాయలు హెచ్చింపు కనపడుతున్నది. దీనివల్ల రైతాంగం చాలా దెబ్బతినే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఎంత డబ్బు నిజంగా వస్తుంది అనేది అంచనా వేయడానికిగాను ఒక కమిటీని వేస్తే, వారు కూర్చొని మనకు ఒక రిపోర్టు తయారుచేసి యిస్తారు. ఆ విధంగా రైతులకు న్యాయం చేకూర్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- రెవిన్యూ మంత్రిగారు తెచ్చిన యీ నీటితీరువ రేట్ల హెచ్చు మూలంగా రైతులమీద భారం 50 కోట్ల రూపాయల వరకూ పడుతున్నది. ఇపుడు మంత్రిగారు సమాధానంలో తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర రైతులకు ఒకేవిధమైన నీటి తీరువను విధించినట్లు చెబుతున్నారు. ఈ విషయంలో ప్రత్యేకంగా తెలంగాణా, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల రైతులు ఆందోళన పడుతున్నారు కాబట్టి దీనిని సవరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- ఇపుడు మన ఆంధ్రప్రదేశ్‌లో ఎడిషనల్ ఎసెస్‌మెంటు సెస్సు యాక్టు ఒకటి వుంది. దానిని అనుసరించి భద్రతలేని పంటలకు, చెరువులకు క్రాస్ బెడ్లు, పర్రెకాల్వలు అలాంటి వాటికి మినహాయింపులు చేస్తున్నారు. ఇపుడు మంత్రిగారు తెస్తున్న బిల్లువల్ల వారికికూడా యీ వర్తింపు ఉండి రేట్లు ఎన్‌హాన్సు చేశారా?

మిస్టర్ స్పీకర్ :- గవర్నమెంటు సోర్సెస్‌ను యుటిలైజ్ చేస్తున్న వారికి మాత్రమే యిలా హెచ్చింపు ఉంటుందని మంత్రిగారు జవాబులో చెప్పారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- రిజిష్టరు అయిన వెల్ కాకపోతే యీ రిజిష్టరు కాని మామూలు డ్రైయిగా చేస్తూ ఒక యాక్టు ప్రభుత్వం తీసుకువచ్చింది. వాటి పరిస్థితి ఏమిటి ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- అపోజిషన్ లీడర్సుతో అన్ని విషయాలు చర్చించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రిలిమినరీ నోటిఫికేషన్ మాత్రమే ఇష్యూ చేయడం జరిగింది. ఫైనల్ నోటిఫికేషన్ యింకా కాలేదు. ఆ సమావేశములో చిన్నచిన్న విషయాలు చర్చించుకొని సర్దుబాట్లు చేసుకోవచ్చును. ఇపుడు యిది ఎందుకు హెచ్చింపు జరుగుతోందంటే దాదాపు 10 సంవత్సరాల నుంచి యీ హెచ్చింపు లేదు. ఇపుడు ధరలు అన్నింటికీ పెరిగాయి. ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, పనిముట్లు కొనుగోలు మొదలైన పద్దులకు గాను ప్రభుత్వమునకు ఎక్కువ మొత్తం ఖర్చు పెరుగుదల మూలంగా యీ పన్నులు పెంచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలని యీ విధంగా చేయడం జరిగింది. అయినా యీ పన్నుల హెచ్చింపు ప్రిలిమినరీ నోటిఫికేషన్ మాత్రమే ఇష్యూ చేయడం జరిగింది. తొందరలో ముఖ్యమంత్రిగారి సమక్షంలో అపోజిషన్ పార్టీ లీడర్సుతో సంప్రదించి యీ ఫైనల్ నోటిఫికేషన్ యిష్యూ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి స్పీకరుగారిని అనుమతి కోరారు)

మిస్టర్ స్పీకర్ :- ఇందులో సిగ్నేటరీస్‌కు మాత్రమే మాట్లాడడానికి అవకాశం యివ్వగలను. ఇపుడు మంత్రిగారు చెబుతున్నది ఏమిటంటే రు. 20 కోట్లు చాలా స్వల్ప ఆదాయమని అంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం రావట్లేదా?

ఒక గౌరవ సభ్యుడు :- మంత్రిగారు ప్రతిపాదించిన హెచ్చింపును ముందుగా విత్‌డ్రా చేసుకొంటే మంచిదని నా మనవి. ప్రతిపక్షంవారితో సంప్రదించిన తరువాత కన్సల్టేషన్స్ జరిగిన తరువాత యీ బిల్లు తీసుకురావచ్చును. కాబట్టి యీ బిల్లును మంత్రిగారు విత్‌డ్రా చేసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :- బిల్లు విత్‌డ్రా చేసుకునే సమస్య లేదు. అసెంబ్లీ కూడా ప్రతిపక్షం నాయకుల సమక్షంలో చర్చించడం జరుగుతుంది.

Re- irregularities committed by the Executives of Andhra Pradesh Mining Corporation Limited.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, ఇపుడు యీ ఆ మైనింగు కార్పొరేషన్ అవకతవకలు చర్చించడానికి తీసుకున్న సంధర్భంలో నేను మనవిచేసేది ఏమిటంటే మన రాష్ట్రంలో ఉన్నటువంటి భూగర్భ సంపదలు వెలుపలకు తీయగలిగితే వాటిని ప్రజా ఉపయోగానికి ఇవ్వగలిగితే మనరాష్ట్రానికే కాకుండా మొత్తం భారతదేశానికికూడా ఎంతో ఉపయోగం అయి ఆర్థిక పరిస్థితి మెరుగుపడడానికి దోహదపడుతుంది. ఈ భూగర్భ సంపదలను వెలుపలకు తీయాలనే ఉద్దేశ్యంతో గతములో ప్రభుత్వములు, యిప్పటి యీ తెలుగు దేశం ప్రభుత్వంకూడా మైనింగు కార్పొరేషన్స్ ఏర్పాటు చేసినవి. ఇతర రాష్ట్రాలకు అంతే కాకుండా యితర దేశాలకు మన ఖనిజ సంపదను ఎగుమతి చేయాలనే ఉద్దేశ్యంతోనే యీ మైనింగు కార్పొరేషన్స్ పెట్టాము. మనం యీ కార్పొరేషన్స్‌ను ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం అయితే మంచిదే కానీ రోజువారీ దినచర్యలుచేస్తూ ఆచరణలో వచ్చేసరికి ఈ కార్పొరేషన్స్ ఛైర్‌మెన్, మేనేజింగు డైరక్టర్లుకూడా ఈప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనాన్నికూడా దుర్వినియోగం చేశారు. అందువల్ల యీ కార్పొరేషన్ చాలా నష్టాలకు గురిఅయినట్లు అర్థం అవుతున్నది. ఉదాహరణకు యీ కార్పొరేషన్‌కు సంబంధించి యిక్కడ అందరి సభ్యుల దృష్టికి ఒక సంఘటనను తెస్తున్నాను. 1978 సంవత్సరంలో భూగర్భ సంపద గల ఒక గనిని ఒక కాంట్రాక్టరుకు కాంట్రాక్టు యివ్వడం జరిగింది. అపుడు దానికి టెండర్లు పిలవడం జరిగింది. డక్కన్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ అని బెంగుళూరు కంపెనీకి మాల కొండారెడ్డి అనే వ్యక్తి వైస్ ఛైర్‌మెన్‌గా వుండేవారు. టెండరు వారికి యివ్వడం జరిగింది. ఒక మీటరు త్రవ్వడానికి రు. 8-50 పైసలు ట్రాన్స్‌పోర్టు చార్జీలు క్రింద యిచ్చారు. అసలు రు. 8-50 పైసలు ఖనిజసంపదను తరలించడానికి ఖర్చు అవుతే రు. 8-50 పైసలు టెండరు పెట్టినవానికి ఆ కాంట్రాక్టు యిచ్చారు.

మొట్టమొదట యీ కాంట్రాక్టును యిచ్చేటప్పుడు దానిలో అవకతవకలు జరిగాయని దీనివల్ల అర్థం అవుతున్నది.

Sri V. Ramabhupal Choudary :- One clarification, Sir?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- There cannot be clarifications in between Members. Clarifications can be sought from the Minister and not from a Member.

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి :- అక్కడ ట్రాన్స్‌పోర్టు చార్జెస్......

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :- గౌరవ సభ్యులు చెప్పినట్లు బరైట్స్ ట్రాన్స్‌పోర్టు గురించి కాదు......

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి :- ఓవర్ బర్డెన్ చార్జెస్ ఆనాడు ఫిక్స్ చేయడం జరిగింది. రు 8-60 ల చొప్పున కాంట్రాక్టరుకు యివ్వడం జరిగింది. మొట్టమొదట డిపార్టుమెంటువారు ఎస్టిమేటెడ్ రేట్స్ రు. 3-50 లు అనుకున్నారు. తరువాత టెండరు రు. 8-50 లకు పెంచడం ద్వారా యీ టెండరు యివ్వడములోనే కొంత వరకు ప్రభుత్వానికి నష్టం జరిగింది. దానిలో 5 లక్షల టన్నులు ట్రాన్స్‌పోర్టు చేయాలని, 7 మాసాలలో పూర్తిచేయాలని, ఆ కాంట్రాక్టరులో అనుమతి యివ్వడం జరిగింది. ఏడు మాసాలలో నెలకు 75 వేల టన్నుల లెక్కన, రోజుకు కనీసం 3 వేల టన్నుల చొప్పున అక్కడనుండి తరలించాలని అగ్రిమెంటు ఎంటర్ అయి కాంట్రాక్టరుకు యివ్వడం జరిగింది. ఏ రోజు అయినాసరే మూడువేల టన్నులు పూర్తి చేయకపోతే, నెలకు 75 వేల టన్నులు తీయకపోతే ఒక మెట్రిక్ టన్నుకు రెండు రూపాయలు పెనాల్టీ వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎటువంటి పరిస్థితులలోను రూ రేట్సు యింక్రీజ్ చేయాలనే ప్రతిపాదన బోర్డు ముందుకు రాకూడదనికూడ అగ్రిమెంటులో ఎంటర్ కావడం జరిగింది 1979 లో ఆ తరువాత మళ్ళీ యం.డి. గారు మారడం, మారిన తరువాత పార్థసారథిగారు యం. డి. గా రావడం, వారు 5 లక్షల టన్నులే గాకుండా, మరో 9 లక్షలకు పెంచుతూ, రు. 10-40 లకు ఆ రేటుకు ఎన్‌హాన్సు చేయడం జరిగింది. తరువాత సిన్హాగారు యం.డి. గా వచ్చినప్పుడు 9 లక్షల టన్నుల నుండి 50 లక్షల టన్నులకు పెంచి, 12 రూపాయిలు మెట్రిక్ టన్నుకు పెంచడం జరిగింది. ఈ విధంగా పెంచుకుంటూ పోతున్నప్పుడు 1980 వ సంవత్సరములో బోర్డు-మీటింగులో చర్చించుకోవడం, చర్చించుకున్నప్పుడు దానిలో ఏడు మాసాలు దాటిపోయిందనే విషయంకూడ ఏ యం.డి. ప్రస్తావన చేయకపోవడం మీ దృష్టికి తెస్తున్నాను. అదే విధంగా 1980 లో బోర్డు మీటింగు జరిగినప్పుడు మైన్స్ కార్పొరేషను సంస్థయొక్క బోర్డు మెంబర్సు అందరుకూడ రోజుకు మూడువేల టన్నులు ఖచ్చితంగా తీయడం లేదని, రెండు రూపాయలు మెట్రిక్ టన్నుకు పెనాల్టీ వేయాలని, అతని నుండి పెనాల్టీస్ రికవర్ చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం, బోర్డు రెజుల్యూషను పాసుచేయడం జరిగింది. ఈ విధంగా ఏప్రిల్ 1980 నుండి వసూలుచేయమని బోర్డు యం డి. గారికి ఆదేశాలు యివ్వడం జరిగింది. 1981 లో ఆ సంస్థకు ఇ. ఎస్. రెడ్డిగారు యం డి. అండ్ వైస్ ఛైర్మన్‌గా రావడం జరిగింది. అప్పుడు గత రెజుల్యూషన్స్‌ను అన్నింటిని దృష్టిలో పెట్టుకొని — ఈ రెజుల్యూషనును సరైన పంథాలో ఆలోచిస్తే, ఈ కాంట్రాక్టు విషయములో ఏ విధంగా సెటిల్ చేయాలనే విషయము, గత బోర్డు రెజుల్యూషన్‌ను దృష్టిలో పెట్టుకొని — ముందుకు నడవాలని ఒక అధికారం వారికి యివ్వడం జరిగింది. ఇక్కడ ప్రత్యేకంగా ఆలోచించవలసిన విషయం

వుంది. బోర్డు తమ రెజుల్యూషన్నును దృష్టిలో పెట్టుకొని, మీరు ప్రవర్తించండి, ఈ మేటర్ సెటిల్ చేయండి అని యిస్తే, ఆయన అక్కడ అధికార దుర్వినియోగము, ధన దుర్వినియోగము చేశారని తేటతెల్లం అవుతుంది 1981 నవంబరులో చార్జ్ తీసుకున్న తరువాత యీ అధికారాన్ని యిచ్చిన తరువాత అధికార దుర్వినియోగము ఏ విధంగా చేశారంటే, మూడువేల మెట్రిక్ టన్నులు తీయలేకపోయినా, నెంకు 75 వేలు చేయలేకపోయినా, ఆయన, కాంట్రాక్టరు అడిగిన రిక్వెస్టు అన్నింటిని రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో కన్సిడరు చేసి దరిదాపు రు. 50 లక్షలు యీ సంస్థకు నష్టం తీసుకువచ్చారని తెలియజేస్తున్నాను. కొంతవరకు పెనాల్టీ రూపములో అంతకుముందు యం.డి. ఏదైతే తీసుకొని వున్నారో దానిని తిరిగి ఇచ్చివేయడం జరిగింది. ఈ అన్ని చర్యలవల్ల కోటి 50 లక్షలు ఆ సంస్థకు నష్టం వాటిల్లింపని తెలియజేస్తున్నాను. ఈనాడు యీ సంస్థలో, గనులలో జరిగే అవకతవకలమీద పూర్తి విచారణ జరుపవలసిన అవసరం వుంది. మైన్స్ అన్నింటిని నేషనలైజ్ చేయవలసిన అవసరం వుంది. భూగర్భములోవున్న ఖనిజ సంపద రాష్ట్ర ప్రజలకు గాకుండా యితరుల స్వార్ధానికి ఉపయోగించే విధంగావుంది గాబట్టి దీనిమీద హౌసు కమిటీని వేసి, మొత్తం కార్పొరేషను మొదలుపెట్టినప్పటి నుండి యీ రోజువరకు ప్రతి ఒక చర్యమీద క్షుణ్ణంగా ఎంక్వయిరీచేసి, హౌసు కమిటీ ద్వారా రిపోర్టు సభకు సమర్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- అధ్యక్షా, మిత్రులు ఇ. ఎస్. రెడ్డిగారి గురించి చెప్పారు. మిస్ అప్రాప్రియేషన్ గురించి హౌస్ కమిటీని వేయాలన్నారు దానితో ఏకీభవిస్తున్నాను. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని — మేము నోటీసు యిచ్చాము — యిదే గాకుండా యితర కుంభకోణాల గురించి తమ దృష్టికి తీసుకురావడం అవసరము. ముఖ్యంగా నల్లరాయి అనేది భారతదేశములో తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర రాష్ట్రంలో దొరుకుతుంది, ప్రపంచ దేశాలలో జపాను తరువాత మన భారతదేశములో యీ నల్లరాయి ఎక్కువగా దొరికే అవకాశం వుంది. మన రాష్ట్రములో ముఖ్యంగా వరంగల్, ఆదిలాబాదు, నిజామాబాదు, ఖమ్మం, చిత్తూరు జిల్లాల్లో యిది దొరుకుతుంది. ఈ నల్లరాయిని యిక్కడ పాలిష్ చేయకుండా ఇక్కడినుండి యితర దేశాలకు పంపించితే అక్కడివారు కొన్ని కోట్ల రూపాయలు సంపాదించడం జరుగుతోంది. అయితే యిది ప్రభుత్వ దృష్టికి రాకుండా డిపార్టుమెంటులోని క్రింది ఆఫీసర్సు లోకల్ కాంట్రాక్టర్సుతో కుమ్మక్కయి యీ ప్రభుత్వానికి కొన్ని కోట్ల రూపాయల నష్టాన్ని కలుగజేస్తున్నారు. దీని గురించి ఎంక్వయిరీ చేసి తక్షణమే చర్య తీసుకోవాలి. ఉదాహరణకు ఒక క్యూబిక్ మీటరు నల్లరాయి — వరంగల్‌లో దొరికేది — పాలిష్ చేయకుండా యితర దేశాలకు — జపాన్ దేశానికి — పంపుతే దాని విలువ పదివేల రూపాయలు వుంటుంది. ఆ ఒక క్యూబిక్ మీటరు నల్లరాయికి కాంట్రాక్టర్సు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే ప్రైస్ కేవలం 25 పైసలు.

మిస్టరు స్పీకరు :- నల్లరాయి గురించి యిదివరకే చర్చించుకోవడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :- వరంగల్‌లో డిప్యూటీ డైరక్టరు, మైన్స్ అండ్ జియాలజి, విజయకుమార్ ఎవరైతే వున్నారో, ఆతను యం. కోటిరెడ్డి అనే కాంట్రాక్టరుకు సర్వేనెంబరు 1051/1లో 12-4-1985 నాడు లీజ్‌కు యివ్వడం జరిగింది.

5 సంవత్సరాల కొరకు – అదే భూమిని 1978 వ సంవత్సరములో దశరథరామయ్య గారికి లీజుకు యివ్వడం జరిగింది. కాని దశరథరామయ్యగారికి యిచ్చిన లీజును ఏకారణం లేకుండానే మధ్యన క్యాన్సిల్ చేయడం జరిగింది. దశరథరామయ్యగారికి లీజును యిచ్చినప్పుడు ఏడు ఎకరాలతో నల్లరాయి విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చునే ఉద్దేశముతో యిచ్చారు. తిరా. దశరథరామయ్యగారు ఆస్పాసు వెళ్ళిన తరువాత చూస్తే ఏడు ఎకరాలకు బదులు కేవలం రెండుఎకరాల భూమి వుంది. తరువాత దానిని తోటిరెడ్డిగారికి యిస్తూ, డైరక్టరు ఏ విధంగా సూచించారంటే–ఇది నల్లరాయి కాదని కేవలం కాంపౌండువాల్ కట్టడానికి వుపయోగించే రాయి అనిచెప్పి అతనికి ఇవ్వడం జరిగింది. తోటిరెడ్డిలో అక్కడ వున్న విజయకుమార్ అనేఅతను దుష్కృత్యాయి కొన్ని లక్షల రూపాయలు సంపాదించడమే గాకుండా రాష్ట్రానికి కోట్ల రూపాయల నష్టాన్ని తీసుకువచ్చి పెడుతున్నాడు.

1978 లో ఎంతో విలువైన రాయిగా వుంది సేల్ అవుతున్న నల్లరాయిని ఇపుడు ఒక ఆర్డినరీ రాయిగా, కాంపౌండుకు వుపయోగపడే రాయిగా చిత్రీకరించి ఎక్కువ విలువకు అమ్ముతున్నారు. దీనిని మంత్రిగారు విపులంగా సభకు తెలియజేయాలని మనవి చేస్తున్నాను. ఎన్నో కేసులు ఇలాంటివి జరుగుచున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో, వరంగల్ జిల్లాలోని తీగలవెల్లి గ్రామంలో ఈ రాయి లీజు విషయంలో ఆఫీసర్లు దుష్కృత్యాయి, కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ఇ ఎస్. రెడ్డి కేసు, ఇంకా చూడవలసి వున్నవి చాలా కేసులు వస్తాయి. కనుక తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, కార్పొరేషన్‌లో జరిగిన, జరుగుతున్న కుంభకోణంలో ఎవరినీ సమర్థించాలని మా అభిప్రాయం కాదని మనవి చేస్తున్నాను. వాస్తవంగా ఈ కుంభకోణంలో ఇన్వాల్వయి వాస్తవంగా దుర్వినియోగం చేసినవారు తప్పించుకొన్నారు. ఈవాళ నిరపరాధులను శిక్షించడానికి ప్రభుత్వము తయారైంది. శిక్షించింది కూడా. ఎస్. కె సిన్హా, మ్యానేజింగు డైరెక్టరుగా వున్నప్పుడు 9 లక్షల టన్నుల నుండి 50 లక్షల టన్నుల వరకు ప్రొడక్షన్ పెంచాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. 8.50 రూపాయలు వున్నదాన్ని రు. 12,50 లు చేయడం జరిగింది. తరువాత 1982లో ఇ ఎస్. రెడ్డిగారు ఎం డి. గా రావడం జరిగింది వాస్తవంగా వారు పెంచిందిలేదు, తరిగింది లేదు. ఎ.సి బి. రిపోర్టులో 8 మంది అధికారులమీద చర్య తీసుకొమ్మని వుంటే ఒకరి మీదనే చర్య తీసుకోవడం జరిగింది. మా అభిప్రాయం ఆ ఒకరిమీద ఎందుకు తీసుకొన్నారని కాదు. మిగతా వారిమీద కూడా ఎందుకు చర్య తీసుకోలేదని అడుగుతున్నాను? మన రాష్ట్రములో అత్యున్నతమైన ధర్మ సంస్థ. హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంటు పరిగణనలోకి ముఖ్యమంత్రిగారు తీసుకోక పోయినందుకు తమ విచారాన్ని వ్యక్తంచేసి, జడ్జిమెంటును యథాతథంగా పరిగణనలోనికి తీసుకోవాలని కోరుతున్నాను. ఒకరిమీద చర్య తీసుకొని, మిగతా వారిని అదే స్థానాల్లో పెట్టడం న్యాయం కాదు.

Sri C. Ananda Rao :- Mr. Speaker, Sir. It is known to everyone that a person having a small piece of land of mining is becoming millionaire and going up and up. He is making profits whereas the Corporation is not. What are the ressons? So many irregularities are committed by various officers at various levels resulting in putting the Corporation at the loss ot crores of rupees.

The person heading the Corporation, in the name of removing over-burden, increased the rate from Rs. 15-57 to Rs. 16-57 per M. T. and thus made the Corporation incurr a loss of Rs. 6 crores. In 1983, fortunately, the party in power, was changed and an enquiry was ordered. Then a report was submitted to Government indicating the officer who was responsible for the loss. Then an A.C.B. enquiry was also ordered. Then action was taken by Government suspending some officers.

Here I would like to mention that at every stage, there is a default on the part of some officers. Action should be taken against Mr. E. S. Reddy also because action has already been taken against other officers who were responsible for the loss of the Corporation. What action should be taken against him-depends upon the gravity of the case. The Board had taken some decisions which the Managing Director should implement them scrupulously. But on 19-12-1981, this man increased the rate of removal of over-burden from Rs. 13-34 to Rs. 14-34 with effect from 19-12-1980. Another time, he increased the rate from Rs. 14-35 to Rs. 16-35 with effect from 5-4-1982. In the year 1982, he collected some penalties and this is the gravity of the case. But in the counter affidavit all the facts of the case are not stated. The rates were given with retrospective effect. An impression was given that it was all due to price escalation and Mr. Reddy was not responsible. This is only an interim order and my friends mistook it as a final order. An interim order, as well know, can be changed at any time. This is the officer who is responsible for the loss of the Corpcration. Even the Board of Management has said that it has not given so much powers to the Managing Director.

Sri K. Ramachandra Reddy :- He is answering for the State.

Sri C. Ananda Rao :- I am placing the facts before the House. All our friends have requested for a House Committee and the Minister agreed for the House Committee. This House Committee would see that the Corporation runs efficiently and also the Stata Ex-chequor is benifited.

గనులశాఖ మంత్రి (శ్రీ డి. సత్యనారాయణ) :- అధ్యక్షా, 1978 లో మాం కొండయ్యగారు డర్కన్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వారికి కాంట్రాక్టు ఇవ్వడం మాట వాస్తవమే. డిపార్టుమెంటువారు కూడా రు. 3-50 పైసలు అని చెప్పినప్పుడు దానిని రు. 8-50 పైసలకు ఇవ్వడం కూడా జరిగింది. కానీ కండిషన్సు కూడా విధించడం జరిగింది. ఏ కండిషన్సుతో అయితే ఎగ్రిమెంటు కంట్రాక్టరు చేసికొన్నాడో, దానిని డీవియేట్ అయితే పెనాల్టీ కూడా వేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. కానీ ఆ తరువాత దానిని పెంచుకుంటూ పోయారు—కంట్రాక్టరు రిక్వెస్టువల్ల రేటు రు. 12 వరకూ పెంచుకుంటూ పోయారు. కానీ ఇ.ఎస్. రెడ్డిగారు వచ్చినప్పుడు—ఆ కంట్రాక్టరు ఎగ్రిమెంటు

చేసుకున్న దానిని చూడకుండా, ఆ కండిషన్స్ ఫాలో కాకుండా, పూర్తిగా మొదటి నుంచీ కూడా ఆయన కోరిన ప్రకారంగానే, కండిషన్స్ వదలి, ఆయనకు కన్సెషన్సు ఇవ్వడం జరిగింది. ఆ రేటు కన్సెషను ఇవ్వడంవల్ల ఒక కోటి 50 లక్షల రూపాయలు నష్టం వచ్చిన మాట వాస్తవం. దానిలో ఎలాంటి డౌట్ లేదు. దీనిలో నాకు కూడా సందేహాలు వున్నాయి కాబట్టి హౌస్ కమిటీకి రిఫర్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు. అటువంటి విషయాలలో అధికారులు తప్పుచేసిన వారిని శిక్షించితేనే ఇకముందు వచ్చే అధికారులు సక్రమంగా పనిచేస్తారు. అదేమాదిరిగా గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు చెప్పినట్లు— వరంగలులో అప్పన్నపల్లి విషయంలో బ్లాక్ గ్రానైట్ విషయంలో చెప్పారు, అది దశరథ రామయ్యగారికి ఇవ్వడం జరిగింది. ఆయనకు 7 ఎకరాలు లీజ్‌కు ఇచ్చారు. రెండు ఎకరాలే గ్రానైట్ వుంది. అయిదు ఎకరాలు బ్లాక్ గ్రానైట్ కాదనిచెప్పి, రిబేట్‌గా ఇవ్వకుండా, వోకల్‌గా చెప్పడం జరిగింది. కానీ ఆర్డర్సు మాడిఫయ్ చేయకుండానే. డిమార్కేట్ చేయకుండానే జరుపుకుంటూ పోయారు కాబట్టి దానిలో దశరథరామయ్యగారిది పూర్తిగా తప్పు ఉంది కాబట్టి దశరథరామయ్యగారు కండిషన్సు ఫాలో కాలేదు—దానివల్ల ఆయన లీజ్ క్యాన్సిల్ చేయడం జరిగింది. కానీ దశరథరామయ్యగారు కోర్టుకు వెళ్ళారు— ప్రభుత్వానికి అపీల్ పెట్టుకున్నారు. కోర్టులో కూడా నాలుగు నెలల లోపల, అపీలు తొందరగా పరిశీలించమని ప్రభుత్వాన్ని కోరినప్పుడు—ప్రభుత్వానికి అపీల్ చేసుకొన్నప్పుడు—ఆ ప్రభుత్వ దృష్టిలో ఉన్నప్పుడు—డి. డి. గారు తిరిగి దానిని కోటిరెడ్డిగారికి లీజ్‌కు ఇవ్వడం జరిగింది. అది మాత్రం తప్పు. లీజ్‌కు ఇవ్వడం తప్పు. లీజ్‌కు ఇవ్వడం తప్పుగానీ దానిలో ప్రభుత్వానికి నయాపైసా నష్టం లేదు ఎందుకంటే మైనింగు ఆపరేషన్స్ చేయలేదు. లీజ్‌కు ఇచ్చినప్పుడు మాదిరిగానే వుంది. కోటిరెడ్డిగారు మైనింగ్ ఆపరేషన్స్ చేయలేదు కాబట్టి దాంట్లో ప్రభుత్వానికి నయాపైసా నష్టం జరగలేదు. అధికారులు మాత్రం ఇల్లీగల్‌గా లీజ్‌కు ఇచ్చినమాట వాస్తవం. ముఖ్యమంత్రి ఆదేశానుసారంగా మేము అధికారులను పంపించి, దానిపై ఎంక్వయిరీ జరిపించాము. ఆ రిపోర్టు కూడా వచ్చింది. లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నాము. లీగల్ ఒపీనియన్ రాగానే తప్పకుండా అధికారులమీద చర్య తీసుకుంటామని మీద్వారా మనవి చేస్తున్నాను.

Sri K. Vidyadhar Rao :- Mr. Speaker, Sir. The misuse of mineral wealth in the State has been a matter of concern to everyone who is interested in the welfare of the State. We have seen that the mineral wealth namely byrite or any other minerals of the State is being totally misused because of the mis-management or the restraints on State Government by the Central Act or by the fradulent practice of the previous Government.

( INTERRUPTIONS )

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- మంత్రి హౌసు కమిటీని వేయడానికి ఒప్పుకున్నారు — దానిమీద యింక చర్చ ఎందుకు ?

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి :- విద్యాధరరావుగారు ముందు అడిగితే, మీరు తరువాత అవకాశం యిస్తానని అన్నారు.

Sri K. Vidyadhar Rao :- Sir, I was the signatory of the notice.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- మంత్రి హౌసు కమిటీకి ఒప్పుకున్న తరువాత మళ్ళీ చర్చ ఎందుకు ?

మిస్టర్ స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగాలి అంటున్నారు.

( INTERRUPTIONS )

Sri K. Vidyadhar Rao :- I want some clarification from the Minister.

( INTERRUPTIONS )

Mr. Speaker :- Everybody has accepted for the proposal that a House Committee has to be appointed.

Sri K. Vidyadhar Rao :- There are three things......

( INTERRUPTIONS )

I would like to explain them.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- ఏదో ఒక పద్ధతి పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :- వారు క్లారిఫికేషన్సు అవకాశం అడుగుతున్నారు.

శ్రీ ఎస్ ఇంద్రసేనారెడ్డి :- మంత్రి ఎక్స్‌ప్లనేషన్ ఇస్తే—అది సంతృప్తిగా లేకపోతే క్లారిఫికేషన్సు అడుగుతారు. మంత్రి హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్న తరువాత ఇంకా చర్చ ఎందుకు ? చర్చకు అవకాశం ఇస్తే అందరికీ ఇవ్వండి. ఒకసారి హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నారు—ఇంక చర్చ ముగించండి. ఒకసారి ఒక నిర్ణయం ఇచ్చిన తరువాత ఇంక చర్చ ఎందుకు ?

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఇంకా చర్చ జరిగితే హౌస్ కమిటీ ఎందుకు ?— మేము హౌస్ కమిటీకి ఒప్పుకోము.

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి :- రూల్ 304 లో నోటీసు ఇచ్చిన తరువాత కొంత మందికి మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు ...

మిస్టర్ స్పీకర్ :- అందులో పాయింట్ ఆఫ్ డెస్ప్యూట్ లేదు.

శ్రీ ఎ. రాంనారాయణరెడ్డి :- విద్యాధరరావుగారు మాట్లాడాలి అని అడిగినప్పుడు మంత్రి స్టేట్‌మెంట్ అయ్యాక మీరు మాట్లాడండి అని చెప్పారు: మీరు ఇచ్చిన అనుమతితో వారు మాట్లాడుతున్నారు. ఇంకా కొన్ని పాయింట్స్ మంత్రి దృష్టికి మీ దృష్టికి తీసుకురావాలని చర్చ తీసుకుంటున్నప్పుడు వద్దు అనడం బాగాలేదు. మీరు అవకాశం ఇవ్వండి. సిగ్నేటరీస్ అందరికీ అవకాశం ఇవ్వండి—మాకు చెప్పుకునే అవకాశం లేదంటే ఎలా ? ఈ కార్పొరేషన్‌లో జరిగిన అవకతవకలు చాలా వున్నాయి—అవి చెప్పే అవకాశం మాకు ఇవ్వండని కోరుతున్నాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- ఏదో పిడుగుకు, బియ్యానికీ ఒకే మంత్రము 12-00
అయినట్లు అన్నింటికీ హౌస్ కమిటీలను వేస్తూ యీ లెజిస్లేచర్ గౌరవాన్ని, హౌస్ కమిటీ గౌరవాన్ని వాల్యూను లేకుండా చేస్తున్నారు. ఇపుడు ఇల్లీగల్ యాక్టివిటీస్ జరిగినపుడు హౌస్ కమిటీని వేయడం సమంజసంగా వుంటదు.

శ్రీ కె. విద్యాధరరావు :- ఈ మార్కెటింగు కోపరేటివ్ సొసైటీ వ్యవహారం చాలా ముఖ్యమైనది కాబట్టి దీనికి మాట్లాడడానికి టైము ఇవ్వాలి.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I) :- నేను ఒక ముఖ్య విషయం యీ సొసైటీల వ్యవహారానికి సంబంధించి చెప్పదలచుకున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇపుడు క్లారిఫికేషన్స్ పేరుతో పేర్లు ఇచ్చి నోటీసు ఇచ్చిన వారికి మాత్రమే మాట్లాడడానికి ఎలా చేస్తున్నారా ? ఇపుడు అందరు సభ్యులు మాట్లాడవలసిన అవసరం లేదు ఎందుకంటే మంత్రిగారు ఎట్లాగూ దీనిమీద హౌస్ కమిటీని వేస్తానని హామీ ఇచ్చారు కాబట్టి హౌస్ కమిటీవారు అన్ని విషయాలు పరిశీలించి వారి రిపోర్టు ఇస్తారు, అవి సరిపడంత పెద్దవారు కాబట్టి ఇక్కడ డిస్కషన్ అనవసరం అనుకుంటాను. ఏమైనా సభ్యులు క్లారిఫికేషన్స్ అడగదలచుకుంటే అక్కడ హౌస్ కమిటీలోనే అడగాలి కాని ఇక్కడ హవుస్ టైము తీసుకొని డిస్కస్ చేయవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- ఇపుడు హవుస్ కమిటీ వేస్తామంటున్నారు కాని నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నదేమంటే యీ విషయం కోర్టులో పెండింగులో వుందని కూడా అంటున్నారు కాబట్టి దానిమీద డిస్కస్ చేయకూడదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సభ్యులు మరల డిటైల్స్‌లోకి పోతున్నారు.

శ్రీ మహమ్మద్ జాని :- హవుస్ కమిటిని వేయడానికి ముందు యీ విషయం చర్చించాలి. మేము అందుకు ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :- మా పేర్లు నోటీసులో ఉన్నా మేము కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ :- ప్రతిసారి సభ్యులు ఒకే విషయంమీద మాట్లాడుతూ వుంటే, మనం బిజనెస్ నడపలేము.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇపుడు యింకా డిస్కస్ చేయవలసిన అంశాలు ఎజెండాలో చాలా మిగిలిపోయాయి కాబట్టి స్పీకరుగారు రూలింగు యిచ్చి, డిస్కషన్ అపు చేయిస్తే మంచిది.

శ్రీ మహమ్మద్ జాని :- అసలు యీ విషయంపై హవుసు కమిటీ అక్కరలేదు. ముందు మేము చెప్పేది వింటే సరిపోతుంది.

(ఎమోషనల్‌గా మాట్లాడారు)

Mr. Speaker :- You do not become excited and emotional. Now that the members of the Opposition Parties and also Sri Ram Reddy has spoken on this, there is nothing more to be explained. Now the concensus has been to refer the matter to the House Committee.

( Interruptions )

If the discussion goes on, I have no objection to listen. I have given enough time to all.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఇపుడు 12-30 గంటలు అయింది. ఇపుడు హవుసు కమిటీని ఫారమే చేయండి. తరువాత హవుసు కమిటీలో అన్ని విషయాలు పరిశీలించబడతాయి దీనిమీద ప్రతి సభ్యునికి క్లారిఫికేషన్స్ అడగడానికి సమయాన్ని యిచ్చి, హవుసు టైము వృధా చేయవలసిన అవసరం లేదు. ఇపుడు మనము యింకా 12-30

గంటలకు 329 నోటీసు డిస్కస్ చేస్తూవుంటే, మనకు మిగతా డిమాండ్లు చర్చించడానికి ఏమీ టైము సరిపోతుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :- ముందుగా హవుసు కమిటీకి స్పీకరుగారు దాన్ని ట్రీట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఇప్పుడు హవుసు కమిటీ కాకుండా యీ మార్కెటింగు వ్యవహారంమీద కోట్ల రూపాయలు మిస్ అప్రోప్రియేషను జరిగింది కాబట్టి జుడిషియల్ కమిటీని వేస్తే బాగుంటుంది. దోషులైన వారిని పనిష్ చేస్తే మేము అందరము కూడా సపోర్టు చేస్తాము.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- దయచేసి ప్రభాకరరావుగారిని ఎలౌ చేసారు కాబట్టి మాట్లాడనివ్వండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- ఎన్. జీ. ఓస్. యిస్యూమీద ముఖ్యమంత్రిగారు యిక్కడ టైము వృధా చేయకుండా స్టేటుమెంటు చేయించాలని కోరుతున్నారు.

Mr. Speaker :- Now the matter is closed. It will be referred to House Committee.

Sri K. Prabhakar Rao :- Now. the Members want that this should be brought under judicial enquiry. It is better you take a decision.

శ్రీ మహమ్మద్ జానీ :- తమరు సిగ్నేచరు చేసినటువంటి నోటీసు మాకు ఇష్యూ చేయడం జరిగింది. అందువలన......

Mr. Speaker :- I am not going to hear anything. You cannot insist.

Sri Raghava Reddy :- Point of order......

Mr. Speaker ;- I have said it is already referred to the House Committee.

శ్రీ మహమ్మద్ జానీ :- మీరు నోటీసు యిచ్చారు. క్లారిఫికేషను అడుగుతున్నాను. ఎలౌ చేయకపోవడం మంచి పద్ధతి కాదు......

Mr. Speaker :- The matter is set at rest. It is not the convention to raise the same matter twice on one day. I would have no objection to listen to you an hour more, but there are Demands to be passed.

Now, it is nearing one O' clock. We are to take up Calling Attention Motions also. I have sensed the feeling of the House. As there seemed to be something wrong and corrupt practices have come to notice, the issue was requested to be referred to the House Committee. All these things will come before the House Committee.

Sri Kudupudi Prabhakar Rao :- I request you to direct the Government to have a 'Judicial Committee'.

Mr. Speaker :- That, the House Committee will decide.

Sri Basheeruddin Babu Khan (Bodhan) :- Sir, we would like to know if the said committee would examine the judgement

of the Court or the working of the Corporation too. The matter is sub-judice, and discussion is not good.

గౌరవ సభ్యుడు :- మిగిలిన ఆఫీసర్సునుకూడా సస్పెండు చేయాలి.

Sri Mohd. Jani :- (... ...)

Mr. Speaker :- Mr. Jani, you must abide by my ruling. I am not allowing you to speak. There are certain conventions and rules, which all of us have to observe. There are certain ways to bring matters to the notice of the speaker. I have been observing that certain members are not following conventions.

శ్రీ మహమ్మద్ జాని :- నాకుకూడా చాన్సు ఇవ్వండి. సిగ్నేచరు చేసినవారిలో వున్నాను ... ... నన్ను డినై చేస్తూ అటు ఛాన్సు యిస్తున్నారు.

Mr. Speaker :- Mr. Jani. Do not take me to a point, where I will have to take certain 'harsh' decisions. There are persons casting aspersions on Speaker. I am pained at that. I am giving you opportunity. Please abide.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, తొందరపడి మీరు ఒక నిర్ణయానికి రావద్దు. ఏదైనా ఆలోచించండి. మీరు మమ్ముల్ని అందరిని కలుపుకుని చాలా సమర్థవంతంగా కలుపుకుని తీసుకుని వెళ్ళాలి, తొందరపడవద్దు వారికి ఒకటికి రెండుసార్లు ఛాన్సు యివ్వలేకపోవడం చూశాను — వారు ఒక పక్కనుండడం వలన There seems to be a communication gap.

Mr. Speaker ;- I have already stated, "The matter is closed".

శ్రీ కె. బాపిరాజు :- మీరు తొందరపడి ఒక నిర్ణయానికి రావద్దు. మొఖము యిటు చూపండి. చిన్నవాడిని, పెద్దమాట మాట్లాడుతున్నాననే భావము పెట్టుకోవద్దు కోఆర్డినేట్ చేసి మమ్ముల్ని కో-ఆపరేట్ చేసుకునే ప్రయత్నంలో ఉండండి.

We are like one big family; you are our family-head.

Mr. Speaker :- Is anybody in doubt about that ?

శ్రీ కె. బాపిరాజు :- డౌట్ ఏమీ లేదండి. జానీగారి విషయములోనే ...

మిస్టర్ స్పీకర్ :- (నవ్వుతూ) జరుగుతున్నది. విధి లేదు. మీతో కో-ఆపరేట్ చేయక మార్గము లేదు.

శ్రీ కె బాపిరాజు :- ఇందాక నవ్వుతూ లేరు. ఇప్పుడు నవ్వుతూ ఉన్నారు. మీరు ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి ...

Mr. Speaker :- In view of the fact that the matter has been referred to House Committee, there is no need of further clarification.

Sri K. Vidyadhara Rao ;- Will the working of the Corporation also be examined ?

Mr. Speaker ;- Everything.

Sri K. Vidyadhara Rao :- Then, it is all right.

Mr. Speaker :- Now, Hon'ble Chief Minister will make - Statement.

## STATEMENT BY THE CHIEF MINISTER

### Re : Supreme Court Judgement - Superannuation of Government Employees

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు) అధ్యక్షా,

1. శ్రీ బి. ప్రభాకరరావు తదితరులు రాష్ట్ర ప్రభుత్వంపై వేసిన నెం. 5447 తదితర రిట్ పిటీషన్లను పురస్కరించుకొని, సుప్రీంకోర్టు 1985 ఆగస్టు 19వ తేదీన తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుపై సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా గౌరవనీయ సభాపతి గారు కోరగా సుప్రీంకోర్టు తీర్పు ప్రతి అందిన తరువాత సభలో ప్రకటనచేస్తానని 1985 ఆగస్టు 19వ తేదీన నేను సభకు తెలియజేసిన విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసినదే. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుండి 55 సంవత్సరాలకు తగ్గించినందువల్ల ఈ కేసులు దాఖలైన విషయంకూడా గౌరవనీయ సభ్యులకు తెలిసిందే.

2. ఈ విషయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసి 1985 ఆగస్టు 20వ తేదీ సాయంత్రం ఆ తీర్పు ప్రతిని సేకరించడం జరిగింది.

3. రాజ్యాంగంలోని 32, 142 పరిచ్ఛేదాల క్రింద తనకుగల అధికారాలను పురస్కరించుకొని సుప్రీంకోర్టు తీర్పు అమలు భాగాన్ని ఆదేశాల రూపంలో యిచ్చింది. ఈ ఆదేశాలను 'ఎ' అనుబంధంలో తిరిగి పొందుపరచడం జరిగింది.

4. ఈ విషయంలో కొత్త ఢిల్లీలోని ప్రముఖ సీనియరు న్యాయసంహాదారుల సలహాలను కూడ తీసుకోవడం జరిగింది. కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి, అమలుపరచవలసిందిగా వారు ప్రభుత్వానికి సలహా యిచ్చారు. అయితే, ఈ తీర్పును అమలుపరచడంవల్ల, భారీమొత్తం అంటే సుమారు 86 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. దీనివల్ల ప్రభుత్వం చేపట్టిన ఈ క్రింది కొన్ని సంక్షేమ పథకాలను అమలుపరచడంలో యిబ్బందులు ఏర్పడతాయి.

1) బలహీన వర్గాలవారికి 2 రూపాయలకు కిలో బియ్యం పథకం;
2) వ్యవసాయ కూలీలకు వృద్ధాప్య పింఛను పథకం:
3) వితంతువుల పింఛను పథకం;
4) గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు శాశ్వత గృహనిర్మాణ పథకం;
5) బలహీన వర్గాలవారికి, ఇతరులకు సగం ధరకే చేనేత ధోవతులు, చీరలు విక్రయించే పథకం.

అందుచేత, ఈ తీర్పు ప్రకారం చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం మొత్తాన్ని చెల్లించేందుకు తగిన ఆదేశాలు యివ్వవలసిందని కోరుతూ, కోర్టువారికి దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రభుత్వానికి సలహా యివ్వడం జరిగింది. ఆమేరకు, ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో ఈరోజు ఒక దరఖాస్తును దాఖలుచేయడం జరిగింది. ఈ విషయంలో ఏదేని తదుపరి చర్య లేదా నిర్ణయం తీసుకునేముందు ప్రభుత్వం ఈ దరఖాస్తుపై కోర్టు వారు యిచ్చే ఆదేశాలకై వేచి వుంటుంది. ఆ దరఖాస్తు ప్రతిని 'బి' అనుబంధంగా జత పరచడం జరిగింది.

## ANNEXURE - A

## OPERATIVE PART OF THE JUDGEMENT OF SUPREME COURT Dt. 19-8-1985

"1. All employees of the Government, public corporations and local authorities who were retired from service on the ground that they had attained the age of 55 years by 28-2-1983 or between 28-2-1983 and 23-8-1984 shall be reinstatee in service provided they would not be completing the age of 56 years on or before 31-10-1985.

2. All employees who were compelled to retire on February 28, 1983 and between February 28, 1983 and August 23, 1984 and who are not eligible for reinstatement under the first clause, shall be entitled to be paid compensation equal to the total emoluments which they would have received, had they been in service, until they attained the age of 58 years, less any amount they might have received ex-gratia or by way of pension etc. or under the interim orders of this Court. They will be entitled to consequential retiral benefits.

3. Such of the employees as have not been compelled to retire by virtue of orders of stay obtained from the High Court or the Administrative Tribunal; or who have actually been reinstated in service pursuant to interim orders of this Court, shall be allowed to continue in service until they attain the higher age of superannuation.

4. The reinduction of those employees that have been compelled to retire previously will put them ask as regards their seniority in precisely the same position which they occupied before they were retired from service. They will be entitled to all further consequential benefits.

5. The employees who were retired and who are reinducted will be entitled to be compensated for the period during which they were out of service in the same manner as mentioned in clause (2).

6. In the matter of reinduction of employees who do not attain the age of 58 years on or before 1st October, 1985, the Government may exercise an option not to reinduct them in the case of all or some or any of the employees, as the case may be, provided the employees are paid the compensation as in the case of those covered by (2) and (5).

7. All interim orders are vacated and subject to these directions, the Government is free to revert persons promoted or appointed to the posts held by persons who were retired on having attained the age of 55 years by 28-2-1983 or between 28-2-1983 and 23-8-1984 to the posts which they held on

February 28, 1983 or on the dates previous to their promotion or appointment provided that they need not be so reverted, if they would otherwise be entitled to be promoted or appointed even if the other employees had not been retired consequent on the lowering of the age of superannuation.

8. The Government shall be free to create supernumerary posts wherever they consider it necessary so to do.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఎట్లాగూ ఈవినింగ్ కూర్చున్నాము కనుక ఆలస్య మైనా మాట్లాడనివ్వండి.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, ఈయొక్క ఇండస్ట్రీ లేబర్ డిమాండ్స్ మీద చర్చ సందర్భంగా నేనొక విషయం తెలియచేస్తున్నాను. నిజంగా ఈ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో కార్మికుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిందనుకున్నామే కాని వచ్చిన తరువాత కార్మికులకు ఏవిధంగానూ న్యాయం జరగకుండా దినదినం లాకవుట్లు, లేఆఫ్‌లు, సంవత్సరాల తరబడి కంపెనీలు మూతపడి పోయాయి. కార్మికుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. లేబర్ కమిషనర్‌గా ఒక మంచి అధికారి వుండేవారు. అటు తెలుగుదేశం ప్రభుత్వ పాలసీలను ఇంప్లిమెంట్ చేస్తూ, ఇటు కార్మికులకు న్యాయం చేస్తూ పార్థసారథిగారు అనే ఆ అధికారి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మొదటిసారిగా మేనేజిమెంట్లు కార్మికులకు అన్యాయం చేయకుండా న్యాయం చేసిన వ్యక్తి వారు. అయనను మేనేజిమెంటు వత్తిడివల్ల అక్కడ వుంచకుండా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈనాడు డి.బి.ఆర్. మిల్లు. రెండు సంవత్సరాలుగా సర్‌సిల్క్ అదేవిధంగావుంది. అటు లేబర్ డిపార్టుమెంటుకు వాల్యూ వుంచ డంలేదు. ఇటు ప్రభుత్వంతరపున ముఖ్యమంత్రిగారి, మంత్రుల ఆదేశాలు మేనేజిమెంటు ఒప్పే చేయడంలేదు. మినిమం వేజెస్ కమిటీ వుండేది. దానికి నారాయణరావు ఛైర్మన్. దానిని రద్దు చేశారు. ఇన్‌చార్జి లేకుండా చేశారు. మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ కావడంలేనందున చాలా మంది కార్మికులకు ఇబ్బంది కలుగుతోంది. ఆ వేసిన కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి మినిమం వేజెస్ ఇంప్లిమెంట్‌చేసే విషయం ఆలోచించాలి. లేబర్ డిపార్ట్‌మెంట్‌లో బిల్డింగ్ లేదు. అద్దె బిల్డింగ్‌లో వుంటున్నారు. అప్పట్లో విజయ భాస్కర్ రెడ్డిగారు, అంజయ్యగారు ముఖ్య మంత్రిగా వున్నప్పుడు, నా నియోజకవర్గం చిక్కడపల్లిలో శంకుస్థాపన చేశారు. కొంత డబ్బు ఇచ్చారు. మిగతాది ఇవ్వలేదు. డబ్బులేక బిల్డింగ్ కట్టలేదు. లేబర్ డిపార్ట్‌మెంటు కన్‌సీలియేషన్ మీటింగుకువెడితే కూర్చోడానికి ఫర్నిచర్ వుండదు. రూమ్స్‌లేవు. కన్‌సిలి యేషన్ ఆఫీసర్లకు పవర్స్‌లేవు. మేనేజిమెంటు వెనక్కిపోయినా, లేబర్ యూనియన్ వెనక్కిపోయినా ప్రయోజనంలేదు. కన్‌సిలియేషన్ ఆఫీసర్లకి పవర్స్ ఇవ్వాలి. కార్మికులంతు

అన్యాయం జరిగితే మేనేజిమెంటుకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అవకాశం వుంది. లేబర్ కమీషనర్‌కి, అసిస్టెంట్ కమిషనర్ కాడిగిరికి వెహికిల్స్ లేవు. మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ చేయడానికి అవకాశం లేదు. కన్సిలియేషన్ మీటింగ్స్‌కు వెళ్ళడానికి అవకాశం లేదు. వెహికిల్స్ ప్రొవైడ్ చేయాలి. పక్కా ఇండ్ల మరమ్మత్తు, నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. పేదలకు ఇళ్ళు కట్టిస్తున్నారు. ఆ కార్యక్రమాన్ని అమలువేసే కార్మికులకు ఈనాడు సంవత్సరాల తరబడి కాజువల్ లేబర్‌గా పనిచేస్తున్నా, వారిని పర్మనెంట్ చేయడానికి ఇంతవరకు సరైన నిర్ణయం తీసుకోవడం లేదు. కొంతమంది సూపర్‌వైజర్లు ప్రొబేషన్ పీరియడ్‌లో పనిచేస్తున్నారు. అక్కడి యూనియన్‌ను రికగ్నైజ్ చేయడంలేదు. పేదవారికి కార్మికులు ఇండ్లు కడుతున్నారు. అటువంటివారి యూనియన్‌ను రికగ్నైజ్ చేయకుండా, సమస్యలు పరిష్కారం చేయకుండా, రిటైర్డ్ మిలటరీ అధికారిని డైరెక్టరుగా పెడితే, వారక్కడ మిలిటరీ చట్టము నడిపిస్తున్నారు. సివిల్‌లో మిలటరీవారిని పెడితే, పబ్లిక్ డెవలప్‌మెంట్ కోసం కరెక్ట్ తింకింగ్ లేకపోతే, డిస్ట్రిక్టివ్ పరిస్థితులు వస్తాయి. పక్కా ఇళ్ళ మరమ్మత్తు చేసే కార్మికుల యూనియన్ రికగ్నైజ్ చేయాలి. లేబర్ మినిస్టర్‌గారు ఈ విషయంలో చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇంద్రారెడ్డిగారు యువకులు. ఒకప్పుడు మా పార్టీలో ఉండేవారు. ఇప్పుడు తెలుగుదేశం మంత్రి అయినందుకు సంతోషం. కార్మికులకు న్యాయం చేస్తారని అనుకున్నాము కానీ చేయలేకపోతున్నారు. అక్కడ ఇబ్బందులున్నాయి. మేము వారి వెంట వుంటాము. కార్మిక లోకమంతా వుంటుంది. కార్మికులకు అనుకూల వాతావరణం కల్పించాలి. మేనేజిమెంటుకు అన్యాయం చెయ్యమని మేము అనం. చట్టపరంగా కార్మికులకు ఇచ్చే వాటిని పరిశీలన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇండస్ట్రీల సంగతి చూస్తే, పబ్లిక్ సెక్టార్స్ క్షీణిస్తున్నాయి. రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ వుంది. చాలా దీనావస్థలో వుంది. ప్రభుత్వం చిన్న ఫోర్జ్ కంపెనీలకు పర్మిషన్ ఇస్తున్నారు. చిన్నచిన్నవి తక్కువ ఖర్చులో వుంటాయి కనుక పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్‌తో కాంపిటీషన్‌తో నిలబడలేక పోతున్నాయి. కనుక ఫోర్జ్ కంపెనీలను పబ్లిక్ సెక్టార్‌కు ఇప్పించాలి. అది రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ బెస్ట్ యూనిట్. దానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇచ్చి పైకితేవాలి. కృషి ఇండస్ట్రీ వుంది. సనత్‌నగర్‌లో వుంది. అది సిక్ ఇండస్ట్రీ. దాని విషయంలో మెమొరాండం ఇచ్చాము. దానికి ఆర్థికపరమైన సహాయం చేయండి. పైకితెండి అన్నాము. ఆల్విన్ బాగా ఎక్స్‌పాండ్ అయింది. అదేరకంగా మిగతా ఇండస్ట్రీలను. స్టేట్ ఇండస్ట్రీలను పైకి తీసుకు వచ్చే కార్యక్రమం తీసుకోవలసిన అవసరం వుంది. తెలుగుదేశం ప్రభుత్వం అందుకు కృషి చేసినట్లయితే మా పార్టీ సహకారం తప్పకుండా వుంటుంది. కార్మిక, శ్రామికవర్గం అంతా ప్రభుత్వానికి అండగా వుంటారు. లేకపోతేమాత్రం వ్యతిరేకంగా పోరాడాల్సి వుంటుంది. అది మా కర్తవ్యం. కనుక ముఖ్యమంత్రిగారు డి.బి.ఆర్. మిల్స్ ప్రారంభించడానికి గాను చర్యలు తీసుకొనగలరని ఆశిస్తున్నాను. వారన్నారు, తొందరలో చర్య తీసుకుంటామని. అది నా నియోజకవర్గంలో వుంది. 3,000 మంది వర్కర్స్ వున్నారు.

అంతర్గాం స్పిన్నింగ్‌మిల్స్ గురించి విద్యాసాగరరావుగారు చెప్పారు. చాల సంవత్స రాలనుంచి సరిగా ఫంక్షన్ చేయడంలేదు. లాక్ ఔట్‌లో వుంది. లాక్ ఔట్ని లిఫ్ట్‌చేసి కార్మికులకు జీతభత్యాలు యిప్పించి న్యాయం చేయాలి. కష్ట జీవులపక్షాన నిలబడాలని చెప్పాము. తెలుగుదేశం ప్రభుత్వం క్రైసిస్‌లో ఉన్నప్పుడు శ్రామిక వర్గమంతా వీరి అండన నిలబడి బలపరిచారు. అటువంటి సంఘటనలను జ్ఞాపకముంచుకొని కార్మికులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి. శ్రామికవర్గము ప్రభుత్వంతో సహకరించక పోతే ప్రభుత్వం నడవదు. కాబట్టి వారికి న్యాయం కలుగచేయడానికి ప్రయత్నం చేయా లని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, మనం ఈరోజున కార్మిక పద్దుపైన మాట్లాడు తున్నాం. కార్మికుల కండ్లనీరు తుడవడానికే ఉన్నట్లు వుంది లేబరు డిపార్టుమెంటు. కార్మి కులకు మేనేజిమెంటుకు తగాదా వచ్చినప్పుడు చర్చలు విఫలమైనపుడు కన్సీలియేషన్ ఆఫీసరుకు రిఫర్‌చేస్తే వారికి ఏవిధమైన పవర్స్ లేవు. వారిదగ్గర చర్చలు జరుగుతాయి. చివరకు ఒప్పందానికి రాకపోతే ఆ అధికారి చర్చలు విఫలమైనట్లు ఫెయిల్యూర్ రిపోర్టు వ్రాసి గవర్నమెంటుకు రిఫర్‌చేస్తారు. కన్సీలియేషన్ ఆఫీసరుదగ్గర సెటిల్ కాకపోతే గవర్నమెంటుకు పోవడానికి ఎంతకాలం పడుతుందీ, ఎప్పుడు పరిష్కారమవుతుందీ అంతు పట్టని సమస్య. కన్సీలియేషన్ ఆఫీసర్‌దగ్గర పరిష్కారం కావాలి. దానికి తగిన పవర్స్ వారికి వుండవలసిన అవసరం వుంది. కన్సీలియేషన్ ఆఫీసర్ మేనేజిమెంటుకు భయపడే పరిస్థితి వుండకూడదు. దానికి అనువుగా చట్టాన్ని సవరించవలసిన అవసరం వుంది. తీర్పు యిచ్చే అధికారం వుండాలి. మేనేజిమెంటుకు సమన్స్ యివ్వడంలో, కార్మికుల కోర్కెలను మన్నించడానికి యాజమాన్యం సిద్ధముగా లేము అంటే ఏమీ చేయలేని పరి స్థితి వుంది. చట్టాన్ని మార్చి కన్సీలియేషన్ ఆఫీసరు తీర్పు యిచ్చే అధికారాలు యిస్తే, మేనేజిమెంటు భయపడుతుంది లేకపోతే భయపడరు. యాజమాన్యం లాక్-ఔట్ ప్రకటించినపుడు, ఇల్లీగల్‌గా లాక్-ఔట్ ప్రకటించారని డిపార్టుమెంటు అన్నప్పటికి యాజమాన్యానికి ఏమీ పోదు. వారిపైన ఏదో రకమైన వత్తిడి తెచ్చి, ఓపెన్ చేయించ డానికి ప్రయత్నం చేయలేని పరిస్థితి వుంది. ఇల్లీగల్ లే ఆఫ్ చేస్తే రక్షించే పరిస్థితి లేదు. అప్పుడు కూడా ప్రొహిబిట్ చేశామంటున్నారు. సెక్షన్ 25 (ఎమ్) క్రింద ప్రొహిబిట్ చేస్తే చేసుకోండి, మేము మాత్రం కొనసాగిస్తామని లే ఆఫ్ కొనసాగిస్తు న్నారు. చట్టరీత్యా చర్య తీసుకొనే అధికారం మనకు లేదు. క్లోజర్‌కు నోటీసు యిస్తే, రెఫ్యూజ్ చేస్తున్నారు. పెర్మిషన్ రెఫ్యూజ్ చేసినా క్లోజ్ చేస్తున్నారు. వారిని శిక్షించే విధంగా చట్టము లేదు. లోటుపాట్లతోవున్న చట్టము కార్మికుల సంక్షేమానికి ఉపయోగ పడే విధంగా లేదు. లే ఆఫ్ అయినా, లే ఔట్ అయినా, క్లోజర్ అయినా వేస్తున్న పెనాల్టీ ఎంత ? లక్షలు, కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి. ఫ్యాక్టరీ నడుపుతూ వున్న వారికి రు. 1000 ల నుంచి రు. 5000 ల వరకు పెనాల్టీ వేస్తే, ఆ చాప్టర్ క్లోజ్ అయిపోతుంది. రు. 1000 లు పెనాల్టీ వేస్తే భయపడతారా ? ఇల్లీగల్ అని చెప్పిన

ప్పటికి కూడా, వీరు వేస్తున్న పెనాల్టీని స్వీకరించడానికి సిద్ధముగా వున్నారు కాని వీరి మాట ఓప్పుకోడానికి సిద్ధముగా లేరు. రిగరస్ యింప్లిమెంటేషన్ పెట్టాలి. ఆ రకంగా చట్టములో మార్పు తీసుకురాకపోతే లేబరు డిపార్టుమెంటు మాట వినరు. రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపాలి. స్టాండర్డ్సు ప్రకారం చేయాలనే బాధ్యత ఏ యూనియన్‌కు లేదు. ట్రేడ్ యూనియన్స్‌కి సంబంధించి చట్టములో మార్పు తీసుకు రావలసిన అవసరం వుంది. 2, 3 సంవత్సరాల కొకసారి ఎన్నికలను జరపాలి. అలా జరిపించే అధికారం డిపార్టుమెంటుకు వుండాలి. కార్మికులకు గృహ నిర్మాణం అన్నారు. వారికి నిర్మిస్తున్న గృహాలెన్ని ? మన రాష్ట్రములో వారికి యిచ్చిన యిళ్లు చూస్తే, ఏమీ లేదనే చెప్పవచ్చు. పరిశ్రమలలో సమస్యలను పరిష్కరించలేని పరిస్థితి ఏర్పడుతున్నది. మిత్రులు అంతర్గాం మిల్స్ గురించి చెప్పారు. నరసింహారెడ్డిగారు డి.బి.ఆర్. మిల్స్ గురించి చెప్పారు. సర్ సిల్క్ వుంది. హామీలిస్తున్నారు. కార్మికుల సంక్షేమం కోరుతూ వుంటే సింగరేణి గనులను జి. వి. రావుగారికి అప్పగించండి. గతంలో అడిగాము. ఇంతవరకు ప్రభుత్వం ఆలోచన చేయలేదు. వారికి అప్పగిస్తే, వారు ఆటోమేటిక్‌గా పరిష్కరిస్తారు. దాన్ని గురించి ఆలోచించండి. డి. బి. ఆర్. మిల్స్‌ని 30 రోజులలో ఓపెన్ చేయిస్తామన్నారు 2, 3 మాసాలైనది. ఓపెన్ చేయించే పరిస్థితి కన్పించడం లేదు. చేసిన వాగ్దానమును నిలబెట్టుకొంటే సంతోషిస్తాం. నిలబెట్టుకొంటారనే నమ్మకం లేదు. ఈ చర్చ సందర్భంలోనైనా మంత్రిగారు డేట్ ప్రకటిస్తే బాగుంటుంది. ఇ. ఎస్. ఐ. హాస్పిటల్స్‌లో కార్మికులకు మందులు లేవు, డాక్టర్స్ లేరు. 1978 లో మెడికల్ డిపార్టుమెంటు నుంచి ఇ. ఎస్. ఐ హాస్పిటల్స్‌ని వేరు చేశారు. దానివల్ల ఈ హాస్పిటల్స్‌లోవున్న రోగులను సరిగా చూసే పరిస్థితి లేదు. మెడికల్ డిపార్టుమెంటులో వుంటే హౌస్ సర్జన్స్, స్టాఫ్ నర్సుల సహాయం అందుతూ వుండేది. స్టాఫ్ నుంచి ఈ హాస్పిటల్స్‌కి డబ్బు వస్తుంది. యాజమాన్యం సగం డబ్బు యిస్తున్నది. దానితో యివి నడుస్తున్నాయి.

గత సంవత్సరం ఇ.ఎస్.ఐ. హాస్పిటల్‌లో 30 కోట్ల రూపాయలు మిగిలింది. ఇంకా ఎక్కువ హాస్పిటల్స్ పెట్టడానికి అవకాశం వుంది. కాని అలా మిగులుచున్న డబ్బును వేరేవిధంగా డైవర్ట్ చేశారు. ఈ ఐ.ఎస్.ఐ. హాస్పిటల్‌ను మెడికల్ డిపార్టుమెంటుతో కలిపి దాని ఆధ్వర్యం క్రిందకు తీసుకువచ్చి మందులు సప్లయి చేయ్యటానికి అన్ని సౌకర్యాలు కలుగచేయటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించాలి.

లేబర్ డిపార్టుమెంటు క్రింద ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్ వుంది. అక్కడ మినిమం వేజెస్ యాక్టునుగాని, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టునుగాని, ప్రొహిబిషన్ అఫ్ కంట్రాక్టు లేబర్ యాక్టునుగాని అసలు చేయడంలేదు. చాలా [illegible]లలో 600, 800 రూపాయలు ఇస్తున్నట్లుగా వ్రాయించుకుంటూ కేవలం 125, 120 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నట్లు కన్పించడంలేదు. వారు

కేవలం మేనేజిమెంటువారి చేతుల్లో కీలుబొమ్మలుగా తయారవుతున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్స్ ఆఫీసర్స్ సంఖ్యకూడా తక్కువగా వుంది. వారి సంఖ్యను పెంచవలసి వుంది 5, 6 జిల్లాలకు ఒక ఆఫీసర్ అయితే వారు ఏవిధంగా పనిచేస్తారు? కనుక రెండు జిల్లాలకు ఒక ఆఫీసరు అయినా వుండవలసింది. జిల్లాకు ఇద్దరు ముగ్గురు డెప్యూటీ కమీషనర్స్ ఆఫ్ లేబర్‌ను వేయవలసిన అవసరం వుంది. ప్రొబేషనర్స్, ట్రైనీస్, అప్రెంటిస్ అని అనేక విధాల విభజించి వారికి పర్మినెంటుగా ఉద్యోగాలు ఇవ్వకుండా, పర్మినెంట్ ఉద్యోగులు చేసే పనిని వీరిచేత చేయిస్తూ కన్సాలిడేటెడ్ పే ఇస్తున్నారు. కనుక ఎక్కడైనా అప్రెంటిస్‌లుగా పని చేస్తున్న వారికి పర్మినెంట్‌గా ఉద్యోగం వస్తుందనే నమ్మకం లేకుండా వుంది. వీరి విషయంలో నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఏదైనా ఒక ఇండస్ట్రీ పెట్టుకున్న వ్యక్తి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల నుండి అప్పు తీసుకుని విద్యుచ్ఛక్తి రాక, నీరు రాక, మునిసిపల్ కార్పొరేషన్ పర్మిషన్ రాక ఆ ఆఫీసుల చుట్టూ తిరగలేకపోతున్నారు. అటు ఇండస్ట్రీ ప్రారంభం కాకపోయినా బ్యాంకులో వడ్డీ కట్టలేకుండా వున్నారు. కనుక సింగిల్ విండో పద్ధతి పెట్టి ఒక ఇండస్ట్రీ స్టార్ట్ చేయాలనుకున్న వ్యక్తికి అన్ని సదుపాయాలూ ఒకేచోట తొందరగా దొరికే పద్ధతి ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఈ విషయాలలో తగు నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని :- అధ్యక్షా, మన రాష్ట్రంలో 55 లక్షల మంది ఆర్గనైజ్డ్ వర్కర్స్ వున్నారు. అన్-ఆర్గనైజ్డ్ వర్కర్స్ 70 లక్షల మంది వున్నారు. కాని యీ డిమాండ్స్ పరిశీలిస్తే కార్మికవర్గ సంక్షేమానికి చెప్పుకోతగ్గ మేరకు బడ్జెటు ప్రపోజల్స్ లేవని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో లేబర్ ఎడ్వయిజరీ బోర్డ్స్ వున్నాయి. మోటార్ వర్కర్స్ ట్రాన్స్‌పోర్ట్ కమిటీ వుంది. బీడి అండ్ సిగార్ వర్కర్స్ వున్నారు. ఆంధ్రప్రదేశ్ స్టీల్ లేబర్ ఎడ్వయిజరీ కమిటీ కేవలం పాలసీ మేకింగ్ కమిటీగా మాత్రమే వుంది. కార్మికుల సంక్షేమం కోసం, వారి బాగోగుల కోసం యీ కమిటీ పనిచేసే అవకాశం లేకుండా వుంది. పారిశ్రామిక ప్రశాంతి వుంది. కార్మికుల సమస్యలను ప్రభుత్వం సాల్వ్ చేస్తున్నది. వారి సంక్షేమంకోసం కృషి చేస్తున్నది అని డిమాండ్‌లో ప్రభుత్వం చెప్పుకున్నది. కాని డిటైల్డ్‌గా చూస్తే, గత రెండు, మూడు సంవత్సరాలలో మనం ఎన్ని మాన్‌డేస్ కోల్పోయామో తెలుస్తుంది. 1982 వ సంవత్సరములో పది లక్షల మాన్‌డేస్ కోల్పోతే, 1983 లో 18 లక్షల 90 వేలు, 1984 లో 13 లక్షలు కోల్పోయాము సమ్మెల రూపంలో. 1983 లో లక్షా 98 వేల 481 మంది, 1984 లో 11 లక్షల 5 వేల నాలుగుమంది వర్కర్స్ సమ్మెకు ఎఫెక్ట్ కావలసివచ్చింది ప్రభుత్వం మేనేజిమెంటుల వత్తిడికి లొంగిపోతున్నదికాని కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు. డి. బి. ఆర్. మిల్స్ విషయంలో, చల్లపల్లి షుగర్స్ విషయంలో, సర్‌సిల్క్ విషయములో ప్రభుత్వం మేనేజిమెంట్సుకు తలవంచి, కార్మికులను గురించి పట్టించుకోలేదని

ఇంతకుముందే కొందరు చెప్పారు. మేనేజిమెంటుకే యీ ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నదని చెప్పటానికి సందేహం లేదు. డి.బి.ఆర్. మిల్స్‌లోని వర్కర్స్ నవంబరు 1984 నుండి జీతాలులేక ఆకలి చావులకు గురి అవుతున్న సంఘటనలు వున్నాయి. ఎకనమిక్ రివ్యూ చూస్తే, 43 ఇండస్ట్రీస్‌ను శాంపుల్‌గా తీసుకుంటే, ఉత్పత్తి తగ్గిపోతున్నట్లు విదితం అవుతుంది షుగరు ఇండస్ట్రీ 1982లో 5 లక్షల 39 వేల టన్నులు ఉత్పత్తి చేస్తే, 1983 లో 4 లక్షల 29 వేల టన్నులకు తగ్గిపోయింది. 1984 లో 2 లక్షల టన్నులకు పడిపోయింది. కోన్ ఇండస్ట్రీ ప్రొడక్షను దాదాపు 50 పర్సెంటు తగ్గిపోయింది. సిగరెట్స్ ప్రొడక్షను 1982లో 10 కోట్ల 89 లక్షలు వుంటే, 1983లో కేవలం 10 కోట్ల 1760 టన్నులకు తగ్గిపోయింది. ఈ విధంగా ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ రోజు రోజుకు తగ్గిపోతున్నది. ఆ ఇండస్ట్రియే గాకుండా, కాటన్, కెమికల్ ఫర్టిలైజర్స్, జ్యూట్, డ్రగ్ ఇండస్ట్రీస్‌లోకూడ మొత్తంమీద ప్రొడక్షను తగ్గిపోతున్నది తప్ప యింక్రీజు కావడంలేదు. ఎంప్లాయిమెంటు రిజిస్టర్స్ ప్రకారము 1983 లో 20 లక్షల 35 వేల అనెంప్లాయిడ్ వుంటే, 1984 లో 22 లక్షల 21 వేలకు పెరగడం జరిగింది. ఎంతమందికి ఉద్యోగం వచ్చిందనేది పరిశీలిస్తే, 1983 లో 35 వేలమందికి యిస్తే. 1984 లో కేవలం 14 వేల 781 మందికి యివ్వడం జరిగింది. ఈ సంవత్సరము యిప్పటివరకు చూస్తే, కేవలం 5 వేల మందికి ఉపాధి కల్పించినట్లు విదితం అవుతుంది. ఎక్కడైనా ఎంప్లాయిమెంటు ప్రొవైడ్ చేయాలంటే, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు చేయాలి. పని లేని వారికి పని కల్పించే విధంగా ఇండస్ట్రియల్ విధానం వుండాలి. దురదృష్టవశాత్తు రు. 50 కోట్లకు మించి ఇండస్ట్రీస్‌కు మన బడ్జెటులో ఎలాట్ చేయలేక పోయాము. దానివల్ల అసలు ప్రకటన చెప్పినదానికి అనుగుణంగా ప్రభుత్వం నడవడం లేదనేది విదితం అవుతున్నది. చైల్డ్ లేబరు వుంది. వారు హోటల్స్‌లో పనిచేస్తూ, బాధ పడుతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వచ్చిననాడే యీ సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri Md. Mukarramuddin :- Sir, The Andhra Pradesh Minorities Corporation has come into existence with the aim and object of upliftment of the minorities. This Corporation is working under the Industries Department, whereas in my opinion, it should have come under Social Welfare Department.

The authorised capital of this Corporation is only one crore and the amount granted is only 50 lakhs. This is grossly insufficient. The Karnataka Government has formed a similar Corporation with an authorised capital of 10 crores and granted another 10 crores for the upliftment of poor minorities.

The S. C., S. T., and B. C. Corporations spend as administrative expenditure and assistance Rs. 87 lakhs each, but this minorities corporation has been given only Rs. 50 lakhs. This is not justified.

For urban development and development of Old Hyderabad, Quli Qutab Shah Development Authority has been constituted but it is devoid of any powers. It has no powers under the Urban Areas Developments Act. The funds grauted to this Authority is quite insufficient. Its Memorandum of Association provides that there should be 3 local MLAs. nominated by the Government. The Government has nominated none. Consequently, only the Officers are running the whole show, and taking all types of decisions, without knowing the pulse and difficulties of the city area. In the absence of MLAs., and MPs., on the Committee, developmental work is not taking place on proper lines.

I hope the Government will be magnanimous and raise the authorised capital to Rs. 10 crores, and raise the grants to Rs. 2 crores. The Government may also take immediate steps to nominate MLAs and MPs. on the Managing Committee.

Sri M. V. Krishna Rao (Tanuku) :- I strongly support the Demand presented by the Minister for Industries.

దానితోపాటు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నాను. ముఖ్యంగా ఇండస్ట్రీస్ స్టార్టు చేయాలన్నప్పుడు ఎవరికైనా ముందుగా కావలసింది డబ్బు, స్థలం, పవరు ఫెసిలిటీ. ఈనాడు చాలామంది పెద్దవారికి ఆ యిబ్బంది వుండకపోవచ్చు. కాని క్రొత్తగా యిండస్ట్రీ పెట్టే వారికి చాలా కష్టాలు వుంటున్నవి. అందుకని వారికి అవి అన్నీ కల్పించడానికి సింగిల్ డోర్ సిస్టం క్రిందకు తీసుకువస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఎ.పి.ఐ. డి.సి., ఎస్.ఎస్.ఐ.డి.సి. ఉన్నవి. లైసన్సు యిచ్చేప్పుడు ఎంటర్‌ప్రిన్యూర్ ప్రతిసారి ప్రతి ఆఫీసుకు తిరగకుండా ఒకే రూఫ్ క్రింద అన్ని ఏర్పాటు చేస్తే పెట్టిన అప్లికేషను శాంక్షను అయిన వెంటనే ఆయనకు లైసన్సుతోపాటు యీ ఫెసిలిటీస్‌ను వెంటనే ఇవ్వడంవల్ల ఆ ప్రాజక్టును తొందరగా పూర్తిచేసుకొని ముందుకు వెళ్ళడానికి అవకాశం వుంటుంది. ఈనాడు ఎంటర్‌ప్రిన్యూర్, ఎస్.ఎఫ్.సి. కి వెళ్ళి, ఐ.డి.సి. కి వెళ్ళి, టౌన్ ప్లానింగుకు వెళ్ళి, ఇట్లా ఇవిఅన్నీ తిరిగి వచ్చేసరికి ఆయన అనుకున్న ప్రాజెక్టు కాస్ట్ పెరిగిపోతుంది. వర్కింగ్ కేపిటల్ దెబ్బతినిపోయి చాలా కష్టాలపాలు అవుతున్నాడు. తర్వాత ఆ ఫ్యాక్టరి సిక్ కావడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం అన్నింటిని ఒకేచోటుకు తీసుకువచ్చి సింగిల్ డోర్ సిస్టం ద్వారా ఎంటర్‌ప్రిన్యూర్‌కు సహాయపడాలి అని కోరుతున్నాను. ఇండస్ట్రీస్ ఎక్కువగా వస్తే ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ ఎక్కువగా పెరుగుతుంది.

Industries are assential for economic progress.

మన రాష్ట్రములో రాయలసీమ బ్యాక్‌వర్డ్ ఏరియా. దానికి ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీ ఇచ్చి ఎక్కువ ఇండస్ట్రీస్‌ను తీసుకురావలసిన బాధ్యత వుంది. ఎందుకంటే

రాయలసీమలో నీటి ఇబ్బంది వుంది, వ్యవసాయం చేసుకోడానికి కష్టంగా వుంది. ప్రభుత్వము ఎక్కువ సబ్సిడీ ఇచ్చి ఎక్కువ ఇండస్ట్రీస్‌ను తీసుకురావాలని కోరుతున్నాను. పోలవరం, గోపాలపురం, ఏరియాస్ వెనుకబడి వున్నవి. ఈ ఏరియాస్‌లో కూడా ప్రభుత్వము సబ్సిడి ఇచ్చి పైకి తీసుకువచ్చే అవకాశం వుంది. పోలవరంలో అన్ని ఫెసిలిటీస్ వున్నవి. ప్రభుత్వం దానిగురించి వెంటనే చర్య తీసుకొని దానిని డెవలప్ చేయవలసిందిగా కోరుతున్నాను. 1983 నుండి ఎస్.ఎఫ్.సి., ఎ.పి.ఐ.డి.సి., ఎస్.ఎస్.ఐ.సి. లకు ఇచ్చిన ఫండ్సు చూస్తే నాకు అనిపించింది ఏమంటే మనం ఇచ్చే ఫండ్సు ప్రతి సంవత్సరం తగ్గుతున్నవి. కనుక ప్రభుత్వం వాటికి ఎక్కువ ఫండ్సును ఇచ్చి రాష్ట్రములో ఎక్కువ ఇండస్ట్రీస్‌ను తీసుకురావాలి. ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ బోర్డు అని పెట్టారు. వారికి కేవలం జీతాలు ఇవ్వడం జరుగుతున్నది తప్ప వారినుండి వర్కు ఎక్స్‌ట్రాక్ట్ చేయలేకపోతున్నాము. ప్రోగ్రెస్‌ఫుల్‌గా ఎంత చేస్తున్నారనేది ఆలోచించి, ఏరియాస్‌ను సెలెక్ట్‌చేసి అక్కడ ఎంటర్‌ప్రిన్యూర్స్‌కు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రెడీ చేసి పెడితే కొత్తవాడు ఆ సైట్‌ను తీసుకొని వర్కు చేసుకోడానికి వీలుంటుంది. ప్రతి జిల్లాలో ఇవి వున్నవి. వాడు ఖాళీగా కూర్చుంటున్నారు. దే యాస్ విదం వెరీ తేజి.

కనుక ప్రభుత్వంవారు యీ డిపార్టుమెంటును బాగా యాక్టివ్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు మన రాష్ట్రం వ్యవసాయంమీద ఆధారపడి వుంది. కనుక అగ్రికల్చరల్ బేస్డు ఇండస్ట్రీస్ గురించి ఆలోచించవలసిన అవసరం చాలా వుంది. ఈనాడు మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ అండ్ అగ్రికల్చరల్ ఖార్యొకర్తలలాంటివి. దేనికి డబ్బు కేటాయింపు తగ్గించినా నష్టదాయకంగా వుంటుంది. ఇండస్ట్రీసుకు తగ్గిస్తే, అగ్రికల్చర్ దెబ్బతింటుంది. ఇరిగేషనుకు తగ్గిస్తే, ఇండస్ట్రీసు దెబ్బతింటాయి. కనుక ప్రభుత్వమువారు యీ రెండింటిని రెండు కళ్లగా చూసుకొని, ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను. పవర్‌కూడా మేజర్ రోల్‌ను ప్లే చేస్తున్నది. ఈ రోజున మన రాష్ట్రంలో బాగానే వుంది. వచ్చే 5 సంవత్సరాలలో యితర రాష్ట్రాలకన్నా మనం పవర్‌లో వెనుకపడతామేమోననే భయం వుంది. అందుచేత ఎక్కువ డబ్బు స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డుకు యిచ్చి, జనరేషను పెంచాలి. మనకు గవర్నమెంటు ఇండస్ట్రీస్ చాలా వున్నాయి. అవన్నీ చాలా నష్టాలలోకి వెళుతున్నాయి. వీటికి సరైన టెక్నోక్రాట్స్‌ను వేసి, మన ఇండస్ట్రీసును పైకి తీసుకొని రావాలి. ఉదాహరణకు నెల్లూరు తీసుకోండి. నెల్లూరు స్పిన్నింగు మిల్లును 8 మాసాలు లే అవుట్ చేశారు. తరువాత 6 మాసాలు లాకవుటులో వుంది. తరువాత ప్రభుత్వం రు. 75 లక్షలు యిచ్చి, ఒక టెక్నోక్రాట్‌ను అక్కడ వేసారు. మళ్లీ 6 మాసాలు కాకుండానే ఆయనను అక్కడనుంచి బదిలీచేసారు. ఈ వేళ ట్రేడ్ యూనియన్స్ అన్నీ సమ్మె చేస్తున్నాయి. ఇచ్చిన రు. 75 లక్షలు గంగలో పోసినట్లు అవుతుంది. ఆ ఆఫీసర్సును తరచు మార్చకుండా వుండేటట్లు చూడాలి. వారికి ప్రొడక్షను ఛార్జు యిచ్చి, దానికి సరిగా పాలో అవుతున్నారో లేదో చూడాలని

కోరుతూ, నాకు యీ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి అభివందనములు తెలువుతూ సెలవు తీసుకొంటున్నాను.

డా॥ సజ్జా చంద్రమౌళి :- అధ్యక్షా, మనకు పరిశ్రమలు చాలా ముఖ్యమైనటువంటివి. మనకు పరిశ్రమలు లేనిదే నిరుద్యోగ సమస్య తీరదనేది నిర్వివాదాంశం అని మనవిచేస్తున్నాను. ఈవిధంగా చూస్తే కొన్ని కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే కొన్ని వేలమందికి ఉద్యోగాలు సమకూరుతున్నాయి. చేనేత పారిశ్రామికులుకాని చేతివృత్తులవారు కాని — వారంతా ఆర్థికంగా ముందుకు రావాలంటే వారినందరినీ ఎక్కువగా ఆదరించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తున్నాను. చేనేత పారిశ్రామికులకు ఎన్నో రకాల సహాయం చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వంకూడా చేయడానికి ముందుకు వస్తున్నది. అయినప్పటికి ఆచరణయోగ్యంగా వుండడంలేదు. డి.ఆర్.డి.ఐ. వారు మగ్గానికి మూడవవంతు ఇచ్చే లోనుకాని సబ్సిడీకాని తొందరగా శాంక్షను కాకపోవడంవల్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈనాడు చేనేత పరిశ్రమ ఉపయోగించే రామెటీరియల్స్ — యారన్‌కాని రంగులుకాని రసాయనిక పదార్థాలుకాని తక్కువ ధరకు ఇవ్వకపోతే వారు పవర్‌లూమ్స్‌తో కాని మిల్లుల కాంపిటీషనుతో కాని ఎదుర్కొనే శక్తి లేదు. అందువల్ల వారికి ఆ సహాయం చేయవలసిన అవసరం వుంది. 1984 నవంబరులో బ్రహ్మాండమైన తుఫాను వచ్చి నెల్లూరు జిల్లాలో చాలామంది చేనేత పారిశ్రామికులు నష్టపడ్డారు అప్పుడు మగ్గానికి 1,100 రూపాయలు ప్రభుత్వం ఇస్తానని వాగ్దానం చేసింది. వారు కొత్తమగ్గాలు తెచ్చుకోలేదనే నెపంతో రు. 150 లు మాత్రమే ఇచ్చి రు. 1,100 లు ఇవ్వకుండా ఎగగొట్టి వారికి అన్యాయం చేశారు. చీరాల ప్రాంతంలో ఐ.ఎల్.టి.డి. ఒకటి వుంది. అది ఈనాడు మూలపడే పరిస్థితిలో వుంది. దానిని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. అక్కడ సిగరెట్ ఫ్యాక్టరీ పెట్టుకొనడానికి అవకాశాలు వున్నాయి. దానిమీద ఆధారపడినటువంటి ప్రజలు వృత్తులు లేక కొంతమంది సాంఘికంగా దురాచారాలకు— దొంగలుగా మారుతూ వుండడం జరుగుతున్నది. ఆ పనులు చేసుకునేవారిలో ముఖ్యంగా వెనుకబడినవారు, షెడ్యూల్డు కాస్టువారు, షెడ్యూల్డు ట్రైబ్సువారు వున్నారని మనవి చేస్తున్నాను. అందుచేత వారికి అక్కడ పనికల్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన ప్రభుత్వం స్పిన్నింగు మిల్సును ఎక్కువ జేస్తున్నది. ఎక్కువ చేయాలి కూడా. కాని సహకార రంగంలో వున్నటువంటి స్పిన్నింగు మిల్సులో ఎందుకు నష్టాలు వస్తున్నాయనే విషయం ఆలోచించాలి చీరాలలో ఆర్.నారాయణ గుప్తగారు అనే ఆయన ఎమ్.డి. గా చార్జి తీసుకున్నారు. ఆయన 10-9-1984 నుంచి 31-5-1985 వరకు వున్నారు. ఆయన మొదట చేరేప్పటికి ఎక్యుమ్యులేటెడ్ లాస్ రు. 183 లక్షలు వుంటే ఆయన 8 మాసాలలో 64 లక్షలు నష్టం చూపించారు. అంటే నెలకు 8 లక్షలు లాస్ వచ్చింది. దీనికి కారణాలు ఏమిటని ఆలోచించి దానిని సక్రమంగా నడిపించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈపరిశ్రమలు స్థాపించేప్పుడు సెంట్రల్ గవర్నమెంటు

కాని స్టేట్ గవర్నమెంటు కాని కొన్ని ప్రాంతాలలోనే సబ్సిడీ ఇస్తున్నారు. మా చీరాలలో సబ్సిడీ ఇవ్వకపోవడంవల్ల అక్కడికి పరిశ్రమలు రాలేకపోతున్నాయి. అక్కడున్నటువంటి పారిశ్రామికులకు హైడ్రో సదుపాయాలు, ఇ.ఎస్.ఐ సదుపాయాలు అములుపరచవలసిన అవసరం వుంది వారికి కావలసినటువంటి ఆరోగ్య పరిస్థితులు కల్పించలేకపోతున్నారు. వారినుంచి డబ్బు వసూలుచేసి వారికి ఎటువంటి ఆరోగ్య సౌకర్యం కలుగజేయడం లేదని మనవిచేస్తున్నాను. చిన్న పరిశ్రమలలో — కుమ్మరి వృత్తులు చేసుకునే వారికీ మట్టి దొరకడంలేదు. మట్టి ఎక్కడైనా దొరికేదో అది ఇతరులకు పట్టాలుగా ఇవ్వడంవల్ల వారు మట్టి తెచ్చుకోలేక పోతున్నారు. వారికి సహాయం అందడంలేదని మనవి చేస్తున్నాను. మనకు ఓ.ఎస్.జి.సి. వుంది. ఓ.ఎస్.జి.సి ఎక్కడైతే పనిచేస్తున్నదో అక్కడ ఆఫీసు లేకుండా మద్రాసులో వుండడం హాస్యాస్పదమైన విషయమని మనవి చేస్తున్నాను. లేబరు గురించి ఒక విషయం మనవిచేస్తాను. చాలామంది పిల్లలను మ్యాచ్ ఫ్యాక్టరీలోకాని అగరుబత్తీల ఫ్యాక్టరీలోకాని బీడి ఫ్యాక్టరీలలోకాని నియమిస్తున్నారు. అది చాలా దారుణమైన విషయం. ఆ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళు కావలసిన అవసరం వుంది. వారు మానసికంగా, శారీరకంగా పెరగడానికి వీలులేని పరిస్థితులు వున్నాయి. చీరాల ప్రాంతంలోని 3 వేల మంది చేనేత కార్మికులు కొట్టాయిలో నివసిస్తూ వారు కొంతమంది ఆసామీలకు అమ్ముడుపోతూ వున్నారు. వారు తీసుకున్న డబ్బు తిరిగి కట్టలేకపోవడం వల్ల వారు పెళ్ళిళ్ళకుకాని ఇతర ఫంక్షన్సుకుకాని మొత్తం కుటుంబంవారంతా రాలేరు. వారు తమ భార్యనో, పిల్లలనో అక్కడ వుంచి మిగిలినవారు పోవలసిన అవసరం వుంది. ఆవిధంగా వారు అక్కడ బాండెడ్ లేబరుగా వున్నారు. ఆ బాండెడ్ లేబరును మనం తగ్గించవలసిన అవసరం వుంది. వారికి రక్షణ కల్పించవలసిన అవసరం వుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, కార్మిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సుపైన నేను మాట్లాడుతున్నాను. వారి డిమాండులో కార్మికుల జాగ్రత్తల గురించి, పారిశ్రామిక శాంతి గురించి 18 చట్టాలు వున్నాయని చెప్పారు. కర్మాగారాలలో అశాంతి వచ్చినప్పుడు, ఆ ఫ్యాక్టరీ లాకవుటు అయిన తరువాతనే మంత్రిగారు కాని, ముఖ్యమంత్రిగారుకాని కలుగజేసుకొనడం జరుగుతున్నది. ఈనాడు ఎ.పి. ఇండస్ట్రీస్ — ముఖ్యంగా డి.బి.ఆర్. మిల్లు, అంతర్గామి స్పిన్నింగు మిల్లు, విజయా స్పిన్నింగు మిల్లు — మొదలైనవి యెన్నో బంద్‌లో వున్నప్పటికీ, ప్రభుత్వము యేమీ పట్టించుకోవడము లేదు. కార్మికులు దేశానికి వెన్నెముక అని, కార్మికులకు మేలు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం పుట్టిందని ముఖ్యమంత్రిగారు యెన్నోసార్లు పారిశ్రామిక ప్రాంతాలలో చెప్పడము జరిగింది. కాని కార్మికుల గురించి, వ్యవసాయ కూలీల గురించి యీ ప్రభుత్వము యేమీ పట్టించుకోవడము లేదు. కార్మిక చట్టాలు అమలుచేసే అధికారులు, చట్టాలు యెన్ని వున్నప్పటికీ, వాటిని అమలుపరచడంలేదు. లేబరు అడ్వయిజరీ బోర్డును

1983లో యేర్పాటు చేసామని, మంత్రిగారు వారి డిమాండులో చెప్పారు. ఆ అడ్వయిజరీ బోర్డు మీటింగు ఒక్కసారి అయినా జరిగిందా అని అడుగుతున్నాను. ఆ బోర్డులో కార్మిక నాయకులుకాని, మేనేజిమెంటు తరపు వారుకాని, అధికారులుకాని వుండే కర్మాగారాలలో వుండే అశాంతి గురించి సలహాలు యివ్వడానికి వీలు వుండేది.

కాని యిప్పుడు ఆ కమిటీ పనిచేయడము లేదు. ఇంతకుముందు ముఖ్యమంత్రి 5-30 p. m.
మాట్లాడుతూ, 30 శాతం స్త్రీలకు రిజర్వేషను వుంటుందని చెప్పడము జరిగింది. 4 లక్షల మంది స్త్రీ కార్మికులు వున్నారు. వారి బాగుకోసం కార్యక్రమాలు యింప్లిమెంటు చేయడానికి ముగ్గురు అసిస్టెంటు కమీషనర్స్ వుండేవారు. ఆ పదవి రద్దుచేయడం జరిగింది. 4 లక్షల స్త్రీల పరిస్థితి యెలావుంది, వారిపైన యెలాంటి అత్యాచారాలు జరుగుతున్నాయి తెలుసుకునే ఆ పదవి రద్దుచేయడము జరిగింది. లేబర్ కాంట్రాక్టు సిస్టమ్‌లో మధ్య దళారులు వుండకూడదని ఉపన్యాసాలు యివ్వడము జరిగింది. దానికొరకు యేమీ చేయడము లేదు. పోలీసు హౌసింగు కార్పొరేషను వుంది — అలాగే పారిశ్రామిక కార్మికులకు హౌసింగు కార్పొరేషను పెట్టాలని ఒక జి ఓ వుంది. దానిని ప్రభుత్వము యేమీ పట్టించుకోవడము లేదు. ఈ ప్రభుత్వము యెన్ని సంవత్సరాలు జరిగినా దానిని పట్టించుకోవడము లేదు. ముఠా జట్టువారి సంక్షేమము కొరకు ఒక స్కీము వుంది — ఇంతకు ముందు మేనేజిమెంటువారు కోర్టునుంచి స్టే తీసుకురావడము జరిగింది. రెండు పోస్టులు వున్నాయి — అవికూడ అమలు చేయడము జరగడం లేదు. మెటర్నిటీ బెనిఫిట్సు సరిగ్గా అమలు జరుగుతున్నదీ, లేనిది చూడడానికి రెండు ఇన్‌స్పెక్టరు పోస్టులు వున్నాయి — ఒక పోస్టు రద్దు చేయడము జరిగింది. 50 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు — కోటి 50 లక్షల మంది అన్-ఆర్గనైజుడు సెక్టారులో పనిచేస్తున్నారు. మినిమమ్ వేజెస్ యాక్టు వుంది — ఆ చట్టము అమలు చేయడానికికూడా సరైన స్టాఫ్ లేదు. మినిమమ్ వేజెస్ బోర్డు ఛైర్మన్ పదవీ కాలం అయిపోయింది. మళ్ళీ ఛైర్మన్‌ను పెడుతున్నారా, లేదా తెలియదు. అన్-ఆర్గనైజుడు లేబర్‌కు మినిమమ్ వేజెస్ యే విధంగా అమలుచేస్తారు అని అడుగుతున్నాను. ఎంప్లాయిమెంటులో రిజిస్టర్ చేయించుకున్న నిరుద్యోగులు 25 లక్షల మంది వున్నారు. వారికి ఏజ్ బార్ అవుతున్నది. హైకోర్టునుండి జడ్జిమెంటు వచ్చింది — జి. ఓ. 533, 1406 హైకోర్టు రద్దు చేయడము జరిగింది, డైరెక్టుగా పేపర్ ఎడ్వర్‌టైజ్‌మెంటు యిచ్చి, ఉద్యోగులను నియామకము చేసుకోవచ్చు అని చెప్పడము జరిగింది. అట్లాంటప్పుడు ఎంప్లాయిమెంటు ఆఫీసులు యెందుకు వుండాలి? నిరుద్యోగులు సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు — ఉద్యోగాలు రావడము లేదు. ఇన్‌ఫ్లుయన్సు వున్నవారికి ఉద్యోగాలు దొరుకుతున్నాయి — రిజిస్టర్ చేయించుకున్న వారికి ఉద్యోగాలు దొరకడము లేదు. కార్మిక మంత్రే ఉపాధి మంత్రిగాకూడా వున్నారు — ఆయన మంత్రి కాకముందు...

Expunged as ordered by the Chair

మంత్రే యిలాచేస్తే యేమి బాగుంటుంది చెప్పాలి. ఇలాచేస్తే సెల్ఫ్ ఎంప్లాయిమెంటు క్రింద ఉపాధి కల్పన యేవిధంగా కల్పిస్తారు?

శ్రీ కె. వీరయ్య (వేమూరు) :- అధ్యక్షా, సభ్యులు మంత్రిమీద ఎలిగేషన్స్ చేయకూడదు

The Hon'ble Member made an allegation against the Minister. Has he taken the prior permission ?

Mr. Speaker :- No...... please sit down.

శ్రీ పి. జనార్ధనరెడ్డి - రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ మౌలాలీలో వుంది. దానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఆర్డర్స్ వున్నాయి. 1981-82 వరకు దానికి లాభాలు వచ్చాయి 1982-83 నుంచి రు. 6 కోట్లు నష్టం వచ్చింది. ఎమ్. డి మిస్ మేనేజిమెంటువల్ల, సరిగ్గా పనిచేయక పోవడంవల్ల అంత నష్టం వచ్చింది ముఖ్యమంత్రి దగ్గరే పరిశ్రమల శాఖ వుంది — వారు చర్య తీసుకోనందువల్ల దారుణంగావుంది. నాగార్జున ఫెర్టిలైజర్స్ అని వుంది ఆ కంపెనీకి వేరే పరిశ్రమలు కూడా వున్నాయి. రు. 550 కోట్లు పరిశ్రమ — నాగార్జున స్టీల్స్, నాగార్జున సిగ్నొడ్స్ మున్నగు మూడు నాలుగు పరిశ్రమలు వున్నాయి వారికి. అవి నష్టాంలో వుంటే రు. 550 కోట్లు నాగార్జున ఫెర్టిలైజర్స్‌కు ఎలా ఇచ్చారు అర్థం కావడంలేదు. బ్యాక్‌గ్రౌండ్ ఏమున్నది వుందో — పార్టనర్‌షిప్ వుందో తెలియడంలేదు. నాగార్జున ఫెర్టిలైజర్స్ ఎవరికి యివ్వాలి అని ఒక కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. దానికి అప్పుడు వున్న చీఫ్ సెక్రెటరీ రామన్ వుండేవారు. ఇండస్ట్రియలిస్ట్స్ కావాలి అన్నప్పుడు కొంతమంది అప్లయ్ చేసినారు. కానీ నాగార్జున ఫెర్టిలైజర్సుకే ఎందుకు ఇచ్చారో అర్థంకావడంలేదు. లేబర్ డిపార్టుమెంటులో రద్దయిన పదవులను అతి తొందరలో పూర్తిచేయాలి. లేకపోతే మళ్ళీ కార్మికులకు నష్టం జరుగుతుంది. లేబర్ డిపార్టుమెంటులో — ఎడిషనల్ కమీషనర్ పోస్టు, అసిస్టెంటు ఉమెన్ కమీషనర్ పోస్టు, ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు. ఇండస్ట్రియల్ హౌసింగ్‌లో, కాంట్రాక్టు లేబర్ సెక్రటరీ పోస్టు, హమాలీ సంక్షేమ ఛైర్మన్ పోస్టులు రద్దుచేయడం జరిగింది. కార్మికులకు మేలు చేస్తామనే ప్రభుత్వం ఆ కార్మికుల చట్టాలు అమలు జరగాలంటే అధికారులు ఎక్కువ కావాలిగానీ తక్కువ చేయడం జరిగింది రిటైర్ అయిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చింది. వారుకూడా కార్మికులే. సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తరువాత ముఖ్యమంత్రి నేను 50 శాతం ఇస్తాను అని చెప్పడం న్యాయం కాదు.

( ఇంటరప్షన్స్ )

కర్మాగారాలలో ట్రేడ్ యూనియన్ నాయకులు వుంటారు. వారు కార్మికులకోసం పోరాడినప్పుడు, వారిని ఉద్యోగాలనుంచి మేనేజిమెంటు తొలగించడం జరుగుతున్నది.

అయితే, ఒక జనరల్ సెక్రటరీకాని ప్రెసిడెంట్‌కాని వున్నప్పుడు, వారు అక్కడ వేలాదిమంది కార్మికులను బాగుచేయాలంటే మేనేజ్‌మెంటుతో గట్టిగా మాట్లాడి,

పోరాడవలసి వుంటుంది. కనుక ఆమేనేజ్‌మెంటుకు ఆపార్టీ నాయకులను ఉద్యోగము నుంచి తీసివేయాలనే ఉద్దేశ్యము వుంటుంది అటువంటి కార్మిక నాయకులను ఉద్యోగము నుంచి తీసివేసిన తర్వాత వారు లేబర్ కోర్టుకుకాని, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కుకాని, హైకోర్టుకు కాని, సుప్రీమ్ కోర్టుకుకాని వెళ్ళి అక్కడ కేసు గెలిచిన తర్వాత వారికి పూర్తి జీతము ఇవ్వాలి. వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలన్నప్పుడు ప్రధులము యే విధముగా చేస్తున్నారో. ప్రయివేటు మేనేజ్‌మెంటుకూడా అదేవిధముగా చేసే పరిస్థితులు వున్నాయి. ... ఆ జనరల్ సెక్రటరీని తీసుకున్నట్లయితే, కొన్ని కోట్ల రూపాయలు అటువంటివుండే మేనేజ్‌మెంటు కార్మికులకు యివ్వవలసి వస్తుంది. ... నష్టము వస్తుంది. కాని ఆ జనరల్ సెక్రటరీని, అటువంటి వారిని తీసివేయడానికి మేనేజ్‌మెంటు రు. 1 లక్ష యివ్వడానికి వెనుకకు పోదు. ప్రభుత్వము యిటువంటి సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు అమలుచేయకపోతే, కర్మాగారాలలో పనిచేసే కార్మికులకు యే విధముగా న్యాయము ... చేస్తారని అడుగుతున్నాను. ప్రభుత్వము కమీషనర్ ఆఫ్ ఉమెన్ వెల్‌ఫేర్‌నుంచి పోస్టు పోస్టులు రద్దు చేసినారో, వాటిని వెంటనే ఫిలప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- గౌరవ సభ్యులు యేదైతే నాపైన అభియోగము చేసినారో దానిని రికార్డు నుంచి తొలగించాలి. వారికి పున ... నీయమైన చరిత్ర యున్నది తెలుసు.

Expunged as ordered by the Chair

వున్నటువంటి సభ్యుడు యీ విధముగా మాట్లాడడము సమంజసము కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- నేను మాట్లాడింది తప్పు అయితే ఎక్స్‌పంజ్ చేయండి. నేను గూండానో, దగాకోరునో యిక్కడ అందరికీ తెలుసును. నేను గూండాను, ... అయితే ప్రజలు మరల రెండవసారి నన్ను ఎన్నుకోవడము జరిగింది. ఇప్పుడు ప్రజలు యింకొకసారి ఎన్నుకున్నప్పుడు ఆయన చేసిన వ్యాఖ్యలన్నీ ప్రజలు తెలుపుతారని మనవి చేస్తున్నాను. వారు యీ ......

Expunged as ordered by the Chair

యేదైతే అన్నారో అది ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- అది ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, నామీద చేసిన అభియోగముకూడా ఎక్స్‌పంజ్ చేయించాలి.

మిస్టర్ స్పీకర్ :- మినిస్టరుగారి మీద అన్నది అదికూడా ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, యీ పారిశ్రామికాభివృద్ధి యీనాడు ఎంతయినా అవసరం అని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం కూడా పారిశ్రామిక అభివృద్ధిలోనే రాష్ట్ర ప్రగతి ఉందని విశ్వసిస్తున్నది ఈ పారిశ్రామికాభివృద్ధి విషయంలో గౌరవనీయులైన సభ్యులు ఎంతోమంది అతి ముఖ్యమైన సూచనలు చేసినారు. గౌరవ

శ్రీయుతులైన రామచంద్రారెడ్డిగారు, విద్యాధరరావుగారు, నరసింహారెడ్డిగారు మున్నగు వారందరూకూడా ఎంతో ఉత్సాహంతో, ఉద్రేకంతో అమూల్యమైన సూచనలు చేసినారు. వారందరికి నా పరిపూర్ణమైన అభినందనలు, అభివందనలు తద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పెరగాలంటే అది రెండు విధాలుగా జరగాలి. ఒకటి వ్యవసాయిక సంబంధమైనటువంటి పారిశ్రామిక ప్రగతి రెండు సామాన్యంగా పరిశ్రమల స్థాపన; రెండు భాగాలుగా దానిని గమనించవచ్చును. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన అటువంటి పరిశ్రమలు మనము రాష్ట్రంలో నెలకొల్ప వలసిన అవసరం ఎంతోవుంది ఎందుచేతనంటే మన రాష్ట్రం ఆనాదిగా వ్యవసాయక క్షేత్రం ముఖ్యంగా అమూల్యమైన సేవలతో, రైతులంతరూ అన్నదాతలుగా ప్రజానీకానికి తిండి పెడుతున్నారు. వారు అహర్నిశలు శ్రమించి పంటలు పండిస్తున్నారు. వారికి సరియైన సంక్షేమం కలగాలంటే వ్యవసాయకపరమైన పరిశ్రమలు మనము వారికి నెలకొల్పవలసిన అవసరం ఎంతో వుందని మనవిచేస్తున్నాను. ఈ పరిశ్రమలకు సంబంధించిన విషయంలో మనకు యెరువుల కర్మాగారములు ఎంతో ముఖ్యమైనవిగా ప్రభుత్వం పరిగణిస్తుందని మనవిచేస్తున్నాను. అందుకుగాను ఎన్నో సంవత్సరాలుగా నిలబడిపోయిన గోదావరి ఫర్టిలైజర్స్, నాగార్జున ఫర్టిలైజర్స్ యీ రెండు ఫ్యాక్టరీలకు వెంటనే తగిన ప్రోత్సాహం యివ్వడం, అవి నిర్మాణాత్మక దశలో వున్నాయని తెలియ చెప్పడానికి సంతోషిస్తున్నాను. గోదావరి ఫర్టిలైజర్స్ రు. 100 కోట్లు పెట్టుబడితో నిర్మాణ దశలో ఉంటే నాగార్జున ఫర్టిలైజర్స్ కూడా సుమారు రు. 500 కోట్లు వ్యయంలో రూపొందింప బోతోందని మనవిచేస్తున్నాను. అది రోజుకు 900 టన్నులు అమోనియా, 1500 టన్నులు ఉత్పత్తి చేయగలుగుతుందని, తద్వారా రైతు పంటను అభివృద్ధి చేసుకోవడానికి వీలవుతుందని, ఇది రైతు సంక్షేమానికి ఎంతైనా అవసరం వుందని మనవిచేస్తున్నాను. కేవలం వ్యవసాయపు పంటలే కాకుండా ఆ పరిధిలోకి వచ్చేటటువంటి యీ కొబ్బరి మొదలైన పరిశ్రమలుకూడా స్థాపించాలనే ఉద్దేశ్యంతో మన కోనసీమలో కొబ్బరి ఎక్కువ ఉత్పత్తి అవుతుంది కనుక అక్కడ కోయర్ ఇండస్ట్రీ కూడా పెట్టాలి. ఆ కొబ్బరి నూనెను తీసేటటువంటి కర్మాగారాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా యీనాడు చక్కెర ఫ్యాక్టరీలు వున్నాయి. వీటి విషయంకూడా మనము గమనించవలసి వుంది. అంటే కేవలం చక్కెర ఉత్పత్తితోనే సరిపడితే యీనాడు అనుకున్నటువంటి ప్రోత్సాహము ఆ పరిశ్రమలకు లభించడము లేదు. కనుక ఆ పరిశ్రమలకు అనుబంధ పరిశ్రమలు యేర్పరచి, ప్రతి పరిశ్రమలో కూడా అనుబంధ పరిశ్రమలు స్థాపించే అవకాశము కల్పిస్తే, యెక్కువ న్యాయము కలుగుతుందేమో, రైతులకుకూడా తగు గిట్టుబాటు ధర రావడానికి అవకాశము కలుగుతుందేమోననే ఉద్దేశ్యముతో ప్రభుత్వము యీనాడు యిటువంటి అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నదని మనవి చేస్తున్నాను. ఆ అనుబంధ పరిశ్రమలలో ముఖ్యముగా ఆల్కహాల్ ఉత్పత్తి చేయడము, అదేవిధముగా రసాయనిక పదార్థాలు

ఉత్పత్తి చేయడము, అదేవిధముగా సుగర్‌కేన్ పిప్పినుండి కూడా పేపరును ఉత్పత్తి చేసే టటువంటి అనుబంధ పరిశ్రమలు యేర్పాటు చేయడము, వీటన్నిటి విషయములో ప్రభుత్వము పూర్తిగా ప్రయత్నిస్తుంది. అంతేకాదు సుగర్‌మిల్స్‌ను సంబంధించి నామమాత్రముగా వున్నటువంటి సుగర్ ఫెడరేషన్ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించి, అది చక్కబడేందుకు మార్గాలు ఆలోచించాలి. ప్రభుత్వముకూడా పూర్తిగా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. ఈ నాడు రైతులకు సరియైన ధర రావడానికి ప్రభుత్వమునుండి ప్రోత్సాహము లభించాలనే ఉద్దేశ్యముతో వారికి అడ్వాయిజరీ ప్రైస్ యివ్వడము కూడా జరుగుతోంది. అయినా వారి సంక్షేమము కొరకు ఆయా మిల్లులకు అనుబంధ పరిశ్రమలు స్థాపించినప్పుడే ఆ మిల్లులు రైతులకు సరియైన గిట్టుబాటు ధరను యివ్వగలవని మనవిచేస్తున్నాను. అదేవిధముగా మూతపడివున్న చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీని కూడా చల్లపల్లి కెమికల్స్ కాంప్లెక్స్ అనే పేరుతో అక్కడ రసాయనిక ద్రవ్యాలు, అదేవిధంగా ఆల్కహాల్ ఉత్పత్తి చేసేటటువంటి ఒక అనుబంధ పరిశ్రమ యిక్కడకూడా యేర్పరచి, దీనిని కూడా ఒక ఆరోగ్యవంతమైనటువంటి విధానముతో రూపొందించాలనేదే ప్రభుత్వము యొక్క విధానముగా మనవిచేసినాను. ఆ తర్వాత ముఖ్యముగా రైతు ఫెడరేషన్ అనే దానిని ప్రారంభించాలనేది ప్రభుత్వ విధానముగా మనవిచేస్తున్నాను. సుమారు మనకు 141 కో-ఆపరేటివ్ ధాన్యము మిల్లులువుంటే వాటిలో యెక్కువ భాగము మూతపడివుంటే, వాటిని మనము యీనాడు ఉపయోగించుకోలేని విధానములో వుండే యీ పరిస్థితిని ప్రభుత్వము శోచనీయముగా భావిస్తున్నదని మనవిచేస్తున్నాను.

ఒక రైస్ మిల్స్ ఫెడరేషను ఫారముచేసి ఆ ఆర్గనైజేషను క్రిందను ఔట్‌ట్రాప్స్ ఏర్పాటుచేసి 22 1/2 లక్షల టన్నుల బియ్యము - మన రాష్ట్రములో రెండు రూపాయల కిలో బియ్యము పంచే విధానములో బియ్యం అవసరము వుంది కనుక 141 కో-ఆపరేటివ్ రైస్ మిల్లును ఫెడరేషను క్రిందను సిద్ధాంతపరంగా తీసుకునివచ్చి ఆ బియ్యము అందించేందుకు ఈ సంవత్సరము ప్రవేశపెట్టేందుకు పూర్తిగా ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. ఉత్పత్తి అయ్యేటప్పుడు, చిట్టులతో హార్డుబోర్డ్స్, ఎడిబుల్ ఆయిల్ మిల్స్ ప్రోత్సహించి వీటిని అనుబంధ పరిశ్రమలద్వారా పరిపుష్టి బలాన్ని చేకూర్చుతామని ప్రభుత్వం సవివరంగా గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. మహబూబ్‌నగర్‌లో 15. 20 కోట్ల రూపాయలతో వేరుశనగనూనె మిల్లు స్థాపనకు ప్రభుత్వము తగు నిర్ణయము తీసుకుందని సవివరంగా మనవిచేస్తున్నాను. ఇంకో కాంప్లెక్స్ రాయలసీమలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంయొక్క ఆలోచనగా వుందని మనవి చేస్తున్నాను. మధ్యతరహా పరిశ్రమలు 1956లో 48 కోట్ల రూపాయలతో 45 యూనిట్స్ వుంటే 1985 సంవత్సరములో రు. 2,001 కోట్ల పెట్టుబడితో 462 యూనిట్స్‌లో 3,50,000 పారిశ్రామికులతో పనిచేస్తున్నాయి. 274 యూనిట్స్ అదనంగా పెంచేందుకు వాటి నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిలో రెండు కాస్టిక్ సోడా ప్రాజెక్ట్సు

కర్మాగారాలు, శ్రీకాకుళంలో పని ప్రారంభించాయి. మచిలీపట్టణంలో ఒకటి ప్రారంభించడానికి తగు కృషి జరుగుతున్నది. దానికి త్వరలోనే రూపకల్పన, నిర్మాణం జరుగుతుందని నా ఆశను వ్యక్తము చేస్తున్నాను. ఆల్విన్ నిషాన్ లైట్ కమర్షియల్ వెహికల్ ఫ్యాక్టరీ మెదక్‌లో ప్రారంభించబడింది అక్కడ వాహనాలు తయారీ ప్రోత్సాహకరంగాను, లాభసాటిగాను వుంది వెస్లాన్ ఫ్యాక్టరీ, స్పెషల్ స్టీల్ స్ట్రిప్ ప్లాంటు ఫ్యాక్టరీ శ్రీకాకుళంలో ప్రారంభించడానికి సంపూర్ణంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 1983-84 సంవత్సరములో 144 లైసెన్సులు కేంద్ర ప్రభుత్వము నుంచి పొందగలిగితే 1984-85 సంవత్సరములో 351 లైసెన్సులు 626 కోట్ల రూపాయల పెట్టుబడిలో 47,000 మందికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వము ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. ఈ పరిశ్రమలలో వరుసగా రసాయనిక పరిశ్రమలకు, హెవీ ఇంజనీరింగు పరిశ్రమలకు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడుతుందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. 1984-85 సంవత్సరములో రు. 10.71 కోట్ల పెట్టుబడి అయితే 5,638 మందికి ఉపాధి కల్పించబడింది. 40 పెద్ద, చిన్నతరహా పరిశ్రములు నెలకొల్పబడతాయని మీద్వారా మనవిచేస్తున్నాను. ప్రతిజిల్లాలో 100 కోట్ల రూపాయల పెట్టుబడితో 7 వ ప్రణాళికలో పారిశ్రామిక విభాగాన్ని సాధించాలని, 600 పరిశ్రమలు స్థాపించాలనేది ప్రభుత్వ విధానంగా నేను సవివరంగా మనవిచేస్తున్నాను. మనరాష్ట్రములో 14 జిల్లాలలో సెంట్రల్ సబ్సిడీ స్కీము క్రింద ఎప్పటికప్పుడు పరిశ్రములు నెలకొల్పబడుతున్నాయి. శ్రీకాకుళం, ఆదిలాబాదు, అనంతపురం జిల్లాలకు అతి ప్రాముఖ్యత యిస్తున్నామని, ఇవ్వవలసిన ప్రోత్సాహాన్ని ఇచ్చి అవి పరిగణించబడతాయి అని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఏడు జిల్లాలలో విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, రంగారెడ్డి జిల్లాలలో 20 క్రొత్త సెంటర్సు ఏర్పాటు కాబోతున్నాయి. పారిశ్రామిక విధానాలు అవలంబించడంవలన ఈ పట్టణాలు, ఈ జిల్లాల అభివృద్ధికి పాటుపడడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీకి సంబంధించి ఈ ఆధునిక యుగములో ఎంతైనా ప్రాధాన్యత వుంది. ఈ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఎలక్ట్రానిక్ కార్పొరేషను ద్వారా సమన్వయ పరిచే పారిశ్రామిక కృషిజరుగుతున్నదని మనవిచేస్తున్నాను. వరంగల్లు, తిరుపతి, విజయవాడ వద్ద గన్నవరంలోను ఈ మూడు ప్రాంతాలలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీ అభివృద్ధి పరిచేందుకు పరిపూర్ణమైన కృషి జరుగుతున్నది. విశాఖపట్టణంలో ఆయిల్ రిఫైనరీ ప్రారంభించబడింది. ఓ.యన్.జి. విషయములో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. అక్కడ గ్యాస్ ఎంత లభ్యము అవుతున్నాయో, ఊహకు అందని విషయంగా అంచనా వేయడానికి వీలులేని విషయంగా వున్నందువలన దానిగురించి తగినంత అంచనా వేసేందుకు కృషి జరుగుతూందని మనవి చేస్తున్నాను. పూర్తిగా ఈ గ్యాసును వంటకు ఇంధనంగా వుపయోగించుకునేందుకు. దీనివలన పారిశ్రామికాభివృద్ధి విధానం పొందేందుకు ప్రయత్నంచేస్తున్నాము. ఇందుగురించి పరిపూర్ణమైన

కృషి జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వముతో రాష్ట్ర ప్రభుత్వము ఎంతో శ్రద్ధగా పరిశీలనతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ మనకు వున్న కోరికలను, పారిశ్రామికాభివృద్ధి కొరకు మనకు గ్యాస్ ఎంతఆయితే లభ్యమవుతుందో అంత ఉపయోగించుకుంటామనికూడా కేంద్ర ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. పెట్రోలు బేస్డ ఇండస్ట్రీస్ ఆయిల్ బేస్డ ఇండస్ట్రీస్ ఎక్కువగా వచ్చే అవకాశం వుంది. దీనివిషయంలో మనకువున్న ముడిపదార్థాలు, ఖనిజాలు ఎక్కువగా వుపయోగించుకుని వాటి వలన ఎక్కువ పారిశ్రామికాభివృద్ధి తీసుకుని రావడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నదని మనవిచేస్తున్నాను. ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ 121 వున్నాయి. 92, 96 ప్లాట్లు పారిశ్రామిక స్థలాలుగా విభజించబడింది. 2,296 పారిశ్రామిక ఉత్పత్తులకు పనికివచ్చే షెడ్స్ ఏర్పాటు చేయబడతాయి. 4,000 ఇండ్లు పారిశ్రామికులకు నివాసానికి ఏర్పాటు చేయబడతాయని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను. 7వ ప్లాను సంవత్సరములో 104 స్థలాంలో పారిశ్రామిక వాడలు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మనవిచేస్తున్నాను. దీనికి మొత్తం 266 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. 16,000 యకరాలలో 104 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ అభివృద్ధి పరచడానికి తగినటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, 5,000 పారిశ్రామికులకు ఇండ్లు కట్టి ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నదని మనవిచేస్తున్నాను. విశాఖపట్టణాన్ని ఫ్రీ ట్రేడ్ జోన్‌గా చేయాలని కేంద్ర ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. ఎగుమతులు చేసే పరిశ్రమలు మనమే స్థాపించాలని ఆ ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతిచేసి విదేశీ మారక ద్రవ్యము ఆర్జించడానికి అనువుగా వుంటుంది కాబట్టి విశాఖపట్టణం ఓడరేవుగా అభివృద్ధి చెందుతూంది కాబట్టి ఇటువంటి ఎగుమతులు చేసుకోవడానికి వీలుగా వుంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో విశాఖపట్టణంను ఫ్రీ ట్రేడ్‌గా ఏర్పాటు చేయాలనే విషయం మీద ఒత్తిడి తేవడం జరుగుతూందని గౌరవనీయులైన సభ్యులకు మనవి చేస్తున్నాను. అల్యూమినా, బాక్సైట్ ఖనిజాలు విశాఖపట్టణంలో వున్నాయి. ఎల్యూమినా, బాక్సైట్ ఇతర దేశాలకు ఎగుమతి చేసేకంటే ఆ ఖనిజాలతో మన దేశములోనే ఉత్పత్తులు తయారు చేసి వాటిని ఇతర దేశాలకు ఎగుమతిచేస్తే బాగుంటుందనే కోరికను కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్ర ప్రభుత్వము తెలియచేయడం జరిగింది. ఈ ఖనిజాన్ని ఉపయోగించుకుని, పారిశ్రామికాభివృద్ధి చేసుకుని రాష్ట్ర అభివృద్ధికి దోహదముచేసే పరిశ్రమలు ప్రభుత్వం నిర్వహించే కృషి చేస్తున్నదని మనవిచేస్తున్నాను. మొదట్లో ఖాజీపేటలో రైల్వే కేరేజెస్ వర్క్‌షాప్ వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపించింది. ఎన్నో ఆశలు చూపించారు. స్థల పరీక్ష చేశారు. బాగుందని అన్నారు. ఆశలు చూపారు. ఇప్పటికైనా ఖాజీపేటలో రైల్వే కేరేజెస్ వర్క్ షెడ్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరుగుతూందని, దానిగురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని గౌరవనీయులైన సభ్యులకు మనవిచేస్తున్నాను.

6-00 p.m. ఆదేవిధముగా మెదక్‌లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి సంబంధించిన యంత్రాల విభాగాన్ని అక్కడే వుంచాలని రాష్ట్ర ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యముగా వివరించడము జరిగింది. ఈనాడు కేంద్ర ప్రభుత్వములో వున్నది కాంగ్రెసు [ఐ] ప్రభుత్వము కాబట్టి గౌరవ సభ్యులు, ఇది మన రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాబట్టి, మీ పార్టీ పరంగా మీరు కూడా కృషిచేసి, మన రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వములో సహకరించాలని వినయపూర్వకముగా అర్థిస్తున్నాను. పరిశ్రమల స్థాపనకు ముందుకువచ్చే వారికి, ఇన్సెంటివ్స్ యిచ్చి, ఒక అనువైన విధానము అంటే ఏవిధముగా సౌకర్యాలు కలిగిస్తున్నాము? ఏవిధమైన అనువైన వనరులు కలిగిస్తున్నామంటే, మన రాష్ట్రములో మనకున్న — అదృష్టవశాత్తుగా యీనాడు సమృద్ధిగా వనరు విధానము వుంది. ఎక్కువగా ఎలక్ట్రిసిటీ, మీద ఆధారపడే పరిశ్రమలను స్థాపించుకోడానికి మనకవకాశముంది. ఇంత భూమి, ఇంత నీరు మనకుంది. ఏవిధముగానైనా సరే పారిశ్రామికాభివృద్ధికి, ఎవరైనా ముందుకు వచ్చే వారికి, తగిన వనరులన్నిటినీ ఆకర్షణీయముగా ప్రోత్సాహము యివ్వడానికి ప్రభుత్వముయొక్క విధానమును అవలంభించి, అటువంటివారికి తగిన ప్రోత్సాహము యివ్వాలన్నది ప్రభుత్వముయొక్క విధానము.

మనకున్న వనరులు — విద్యుచ్ఛక్తి, నీటి వనరులు, ఖనిజ సంపద బాక్సైట్ సున్నపురాయి, ముడి ఇనుము, భూమి వనరులు వీటినన్నిటిని రాష్ట్రాభివృద్ధికి యెంతైనా ఉపయోగించుకొని, కార్యక్రమాలు జయప్రదము చేయాలని ప్రభుత్వముయొక్క బలమైన ఉద్దేశముగా వుంది. అందువల్ల ముందుకువచ్చే వారికి ఇంటరెస్టు ఫ్రీ, సేల్స్ టాక్స్ ఒక కోటి రూపాయలకు మించకుండా యిచ్చే విధానము ప్రభుత్వము కల్పించింది. కావలసిన భూమి సేకరించడానికి ఎగ్జెంప్షన్ యిస్తూ, వారికి ఎకరానికి 5 వేల రూపాయలు మించకుండా వుండే విధముగా వనరులు కల్పించడానికి ప్రభుత్వము నిశ్చయించుకొన్నది. వారు వాడుకొనే విద్యుచ్ఛక్తికి 3 సంవత్సరాలకు అయ్యే ఖర్చులో 1/4 శాతము సబ్సిడీ యిచ్చే విధానము ప్రభుత్వము కలిగించింది. వాడుకోవలసిన నీటి విషయములో 75 శాతము చార్జి చేస్తూ, 5 సంవత్సరముల వరకు ఆ వనరులుకూడా యివ్వడానికి సంబంధించింది వుంది. ముఖ్యముగా సింగిల్ విండో విధానము గురించి గౌరవ సభ్యులు చెప్పారు. వారికి కావలసిన అవసరాలు ఒకేచోట సమకూర్చబడే విధముగా ఈ సింగిల్ విధానముకూడా మనము అనుసరించడము జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇదంతా కేవలము ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి తోడ్పడేటందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశము. ప్రభుత్వము తీసుకొంటున్న విధానముకూడా అదేనని సవినయముగా మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ యాజమాన్యాన్ని నేను పూర్తిగా అభినందిస్తున్నాను, ఈ సభా ముఖంగా. వారు మొత్తముమీద నిర్విరామ కృషి చేస్తున్నారు. మొత్తము 60 కోట్ల రూపాయలు పెట్టుబడి వుంది. వాళ్ళ షేర్ క్యాపిటల్ 51.84 కోట్ల రూపాయలు వుంది. 594 పరిశ్రమలకు వారు యీనాడు సహాయము

చేశారు. మొత్తము పెట్టుబడి రు. 2,519.97 కోట్ల రూపాయలతో లగా 60 వేల మంది పారిశ్రామికులకు ఆ సంస్థ ఉపాధి కల్పించింది. వారన్న దానిలో నేరాకరి గమనించాను. నిధులు మాత్రము ప్రభుత్వము తగినంతగా కేటాయించలేదేమోనని, దాన్ని నేను అంగీకరిస్తున్నాను. ఎందుకంటే, ఈ బడ్జెటు ప్రకారము ఆ విధముగా రు. 5 కోట్లు వ్యయము జరిగింది. వీలునుబట్టి, మనకు పన్నుల రాబడినిబట్టి, ఎంతైనా దాన్ని ప్రోత్సహించడానికి, ప్రత్యేకముగా ప్రభుత్వము తగిన పద్ధతిని, ప్రోత్సాహకరమైన విధానాన్ని, ఈ ప్రభుత్వము అవలంబిస్తుందని మనవి చేస్తున్నాను. డిస్-ఇన్వెస్టుమెంటు క్రింద 6 కోట్ల రూపాయలు రీపఫిల్ చేయడానికి, మరల తీసుకోడానికి జరిగింది దీనివల్ల ఇదివరకే ప్రోత్సహించినటువంటి పరిశ్రమలు చక్కగా నిర్వహించబడుతున్నప్పుడు, దానిలో మనము పెట్టిన పెట్టుబడిని తిరిగి తీసుకోడానికి, మరొక పరిశ్రమలో ఆ పెట్టుబడిని పెట్టి, ఆ పరిశ్రమను ప్రోత్సహించడానికి యీ నిధులు ఉపయోగించుకోవడము జరుగుతుందని గౌరవ సభ్యులకు మీద్వారా సవినయముగా మనవి చేస్తున్నాను.

ఎ. పి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్. ఇది ముఖ్యముగా గత 5 సంవత్సరముల నుండి మన దేశములో వున్నటువంటి ఉన్నతమైన సంస్థలలో యీ సంస్థ ఒకటిగా రూపొందించబడడము మనము గర్వించాలి. ఈ సంస్థయొక్క యాజమాన్యాన్ని నేను పూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సంస్థకు 1985లో 42.54 కోట్ల రూపాయలు ఎరా కెక్ చేయడము జరిగింది. ఇప్పటికే 231.51 కోట్ల రూపాయలు విడివిడిగా అంపకము పంచిపెట్టడము జరిగింది. ఏ ప్రదేశమైతే వెనుకబడివుందో, ఎక్కడయితే పరిశ్రమలు కావాలని కోరుకుంటున్నామో, ఎక్కడయితే పారిశ్రామికముగా వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధిపరచాలని ఆకాంక్షిస్తున్నామో అక్కడవుండే పరిశ్రమలకు మనము ప్రత్యేకంగా రు. 207 కోట్ల పెట్టుబడిని పెట్టడము జరిగింది. దీనివల్ల 1,57,901 మంది పారిశ్రామిక సోదరులకు, కార్మికవర్గానికి ఉపాధి కలిగించని మనవి చేస్తున్నాను. మన ప్రవాస ఆంధ్రులు, ప్రవాస భారతీయులు వున్నారు. వారు ఎవరైనా సరే, ఇక్కడకు వచ్చి ఈ స్టేట్‌లో పరిశ్రమలకుగాని, ఆసుపత్రులకుగాని, ఎలక్ట్రానిక్ పరిశ్రమలకుగాని వారు పెట్టుబడిపెట్టి, ఇక్కడ వ్యాపారము సాగించుకోవడానికి, వారికి అనువైన విధానాలను అన్నిటిని యీ ప్రభుత్వము ఆలోచిస్తున్నది. దానికోసము ప్రత్యేకముగా 'యాప్రిచ్', అనేటటువంటి ఒక కార్పొరేషన్‌కూడా స్థాపించడము జరిగిందని సవినయముగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు సుమారుగా 24 పరిశ్రమలకు 59 కోట్ల రూపాయలతో వారికి లైసెన్సులు తీసుకోవడము జరిగింది. ఆరు కొత్త లైసెన్సులను రు 24.20 కోట్లకు సంబంధించిన పెట్టుబడితో నిర్వహించగలిగేటటువంటి పరిశ్రమలకు, సిద్ధము చేయడము జరిగింది. దీనివల్ల సుమారు 1650 మందికి ఉపాధి కలుగుతుందని మనవి చేస్తున్నాను. వీరికోసము ప్రత్యేకముగా 3, 4 చోట్ల — విశాఖపట్టణములో ఒకటి, తిరుపతిలో ఒకటి, హైదరాబాదులో 1, 2 ప్రాంతాలలో ప్రత్యేకముగా అనువైన ప్రదేశాలను పారిశ్రామిక వాడలుగా నిర్ణయించడము జరిగింది. వారు వస్తే, వారికి ఆ ప్రాంతాలను చూపించడము,

వారి అనుమతిమీద అక్కడ పరిశ్రమలను పెట్టుకొనే విధానానికి పూర్తిగా ప్రభుత్వము సహకరిస్తుందని మనవి చేస్తున్నాను.

ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం మన రాష్ట్రములో ఎ. పి. స్టీల్సు విషయం వచ్చినపుడు, అప్పటి గౌరవసభను అభినందిస్తున్నాను. ఇదివరకు ఒకసారి వారు ఎ.పి. స్టీల్సు కంపెనీ విధానం బాగాలేదని, నష్టాలువస్తున్నాయని చెప్పినపుడు, స్వయంగా మీరు దానిని నడిపి చూడండి అని అన్నాము. వారు నడిపి చూపారు. దానివల్ల కోటికి పైచిలుకు లాభాలు రావడం జరిగిందని నా పరిపూర్ణమైన సంతృప్తిని వారికి వ్యక్తంచేస్తున్నాను. ఇంతటితో ఆగకుండా ఆరు ప్రత్యేకమైన రీరోలింగ్ మిల్ విభాగాన్ని దానికి అమర్చితే ఇంకా ఎక్కువ లాభాలు రావడానికిగానీ, మనము సరియైన అయొర్కు ఇనుము సరుకుతో రాడ్స్ – పైపులుగాని మన ప్రభుత్వానికి అవసరమైన ఉత్పత్తులు చేసుకోడానికి అవకాశంగా వుంటుంది. దానివల్ల మన రాష్ట్రానికి ఎక్కువ మేలు జరుగుతుందనే భావంతో ఎ.పి. స్టీల్సుకు ప్రత్యేకంగా అటువంటి రీరోలింగ్ విభాగాన్ని అమర్చడానికి ప్రభుత్వమే నిర్ణయం తీసుకొన్నదని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, ఇదివరకు విద్యుచ్ఛక్తి విధానంలో ప్రభుత్వము ఈరోజున రైతుకు 50 రూపాయలకే ఒక హార్స్ పవర్ సంవత్సరానికి ఇవ్వగలిగింది; అంటే, ఏవిధంగా వ్యవసాయానికి కృషి జరుగుచున్నదో, ఏ విధమైన ప్రోత్సాహం ఇవ్వబడుగుతున్నదీ ఒకసారి గమనించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు ఎక్కడచూచినా వ్యవసాయానికి అభివృద్ధి జరిగిందంటే ఇదొక కారణంగా నేను పరిగణిస్తున్నాను. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ 2వ దశ ప్రారంభించడం జరిగింది. రాయలసీమలో మైలవరం రిజర్వాయర్ దగ్గర ఒక ప్రత్యేకమైన 220 మె. వా. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే థర్మల్ పవర్ స్టేషనని 200 కోట్ల ఖర్చుతో అక్కడ నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. దీనివల్ల రాయలసీమలో ఇంకా ఎక్కువ పరిశ్రమలు రావడానికిగాని పారిశ్రామికాభివృద్ధి జరగడానికిగాని ఎక్కువ రైతులకు సరి అయినటువంటి సౌకర్యాలు అందించడానికిగాని వీలుంటుంది అనికూడా నేను మనవి చేస్తున్నాను. ఇవిఅన్నీ కేవలం వెనుకబడిన ప్రాంతాలకు ఏవిధంగా అభివృద్ధి చేయడానికి వీలువుంటుందో ఆవిధమైనటువంటి కృషికి ప్రభుత్వం చేస్తున్నటువంటి విధానంగా మీకు నేను మనవిచేస్తున్నాను. ఇక గౌరవనీయ సభ్యులు ముఖ్యంగా శ్రీ నరసింహారెడ్డిగారు డి.బి.ఆర్. మిల్సు సందర్భంలో చెప్పారు. ఆ డి.బి.ఆర్. మిల్సు సందర్భంలో నేను చెప్పదలచుకున్నాను. మూడురోజుల క్రితమే రిజర్వు బ్యాంకునుంచి తాకీదు మనకురావడం జరిగింది. 18 నెలలు ఆ వడ్డీతో మాత్రము మేము రాయితీ ఇవ్వడానికి వీలుఅవుతుంది. మిగిలిన సుమారు రు. 74, 75 లక్షలు మాత్రము ప్రభుత్వము భరించాలి అనేటటువంటి విధానం సూచించడం జరిగింది. ఈనాడు కార్మిక శ్రేయస్సు దృష్ట్యా శ్రమజీవుల సంక్షేమానికి ఈ 75 లక్షల రూపాయలు ప్రభుత్వము ఆధరువు అందించడానికి ఏమాత్రము వెనుదీయదనికూడా వారికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను. అది త్వరలోనే ఆ మిల్లు ప్రారంభించడం జరుగుతుందని గౌరవనీయులకు మీద్వారా మనవిచేస్తున్నాను. అదేవిధంగా సర్ సిల్కు

విషయంతోకూడా నేను వారికి తెలియజేస్తున్నాను. ఎప్పటికప్పుడు శ్రీమాన్ కమిటీలో కూడినటువంటి మేనేజింగు విభాగాన్ని ఏర్పరచడం దీనిలో లేబర్ పోస్టుకి సంబంధించినటువంటి ఒక సభ్యుడు ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఒక సభ్యుడు ఆ సర్ సిల్కు ఫ్యాక్టరీకి సంబంధించినటువంటి ఒక సభ్యుడు ఈ ముగ్గురితో కూడినటువంటి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మన ప్రభుత్వం తరఫున కమిటీసభ్యులుగా వున్న హరినారాయణ గారిని ప్రత్యేకంగా అక్కడ వున్నటువంటి సమస్యలు అన్నీ గమనించి అతిత్వరలో ఆ ఫ్యాక్టరీని తెరిపించే విధానం, నడిపించే విధానం చూడవలసిందిగా ప్రత్యేకమైనటువంటి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని వారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ రెండు మిల్సుకూడా అతిత్వరలోనే పూర్తికాగలవు అనేటువంటి నా ప్రగాఢ విశ్వాసాన్ని తమద్వారా గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఇక పోతే ముఖ్యంగా పొల్యూషన్ కంట్రోలు. ఈనాడు ముఖ్యముగా గాలిలో వున్నటువంటి కాలుష్యము ఏవిధంగా ఈనాడు ఇంచుమించుగా ప్రపంచాన్ని అంతా కూడా భయపెడుతున్నది మనందరికీ తెలుసు. ఎక్కడచూసినా అంతాకూడా గ్యాస్‌లీక్ లేకపోతే జలకాలుష్యంవల్ల ఏదో కీళ్ళవాపులు లేకపోతే జ్వరాలు రావడమో మనందరము గమనిస్తూనే వున్నాము. ఇటువంటి దురదృష్టకరమైన విధానాలు రూపొందింపడానికి, ప్రత్యేకంగా పొల్యూషన్ కంట్రోలు బోర్డువారికి తగినటువంటి ఆదేశాలు ఇచ్చి ఏవిధంగానైనా సరే వాటిని వెంటనే నివారణచేసే మార్గాన్ని చూడవలసిందిగా కోరడం జరిగింది. ఈ సెప్టెంబరు 30 వ తారీకు లోపల సిమెంటు ఫ్యాక్టరీలో జరుగుతున్నటువంటి ఈ వాయు కాలుష్యాన్ని నివారించే యత్నాలు అన్నీకూడా ప్రత్యేకంగా అమలుపరచ బడుతున్నాయి అనికూడా నేను గౌరవనీయ సభ్యులకు మనవిచేస్తున్నాను. ఇక జలకాలుష్యం నివారించే విషయంలో, మిగిలిన కాలుష్యాలు కానివ్వండి ఈనాడు హైదరాబాదులో వున్నటువంటి హుస్సేను సాగరులో మురికినీటి కాలుష్యం కానివ్వండి మరొకటి కానివ్వండి, మరొకటి కానివ్వండి ఏ కాలుష్యమైనా సరే ఈనాడు నివారింపడానికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలి అనేటువంటిది ప్రభుత్వ విధానంగా గౌరవనీయులైన సభ్యులకు మీద్వారా నేను మనవిచేస్తున్నాను. ఇక ముఖ్యంగా ప్రభుత్వం తీసుకున్నటువంటి కొత్త విషయాలు, కొత్త నిర్ణయాలు కూడా తెలియచేయవలసిన బాధ్యత నాకు ఉన్నది. ముఖ్యంగా మైనారిటీస్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ విషయంలో ఎవరైతే అల్పసంఖ్యాక వర్గంగా సమాజంలో వున్నారో ఎవరైనా ఆర్థిక వనరులు లేక ఇబ్బంది పడుతున్నారో ఎవరైతే ఆర్థికమైనటువంటి పరిపుష్టికోసం తహతహ లాడుతున్నారో అటువంటి అల్పసంఖ్యాక వర్గంకోసం ఒక కోటి రూపాయలు మూలధనాన్ని కేటాయించడం మైనారిటీస్ కార్పొరేషను ఏర్పాటు చేయడము జరిగిందని గౌరవనీయ సభ్యులకు మీద్వారా నేను మనవిచేస్తున్నాను. ఒక కోటే కాదు ఈనాడు కొంత ఖర్చుపెట్టిన తరువాత ఎంతైనాసరే అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుంది, అల్పసంఖ్యాక వర్గాలుగా వున్నవారికి సంపూర్ణమైనటువంటి ఆర్థికాభివృద్ధిని అందించడం వారియొక్క సంక్షేమాన్ని చూడడం తన బాధ్యతగా భావిస్తున్నది అని గౌరవనీయ

సభ్యులకు మీద్వారా మనవిచేస్తున్నాను. మరొక కొత్త విధానం అధ్యక్షా. ఈనాడు ఎక్కడాలేని, ఇంతవరకుగా మనదేశంలో కూడా ఎక్కడా లేదు. షోరు డెవలప్‌మెంటు అథారిటీ ఒకటి ప్రారంభించడం జరిగింది మన రాష్ట్రంలో అని మనవిచేస్తున్నాను. తడ నుంచి ఇచ్ఛాపురం వరకు కూడా సుమారుగా 990 కిలోమీటర్ల పొడుగుగా వున్నటువంటి ఒక సుదీర్ఘ తీరప్రాంతాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేకంగా ఈచర్య తీసుకోబడుతోంది అని మనవిచేస్తున్నాను. నీటిమట్టము నుంచి ఐదు కిలోమీటర్ల వరకు ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించకుండా సరి అయినటువంటి కట్టుదిట్టాలతో దీనిని పూర్తిగా ఏవిధంగా అభివృద్ధి చేసుకోవాలో ఏవిధంగా మనకు వస్తున్నటువంటి తుఫానులు కానివ్వండి జల ప్రళయాలుగాని నివారించుకోవాలో ఏవిధంగా మనకు వున్నటువంటి సుదీర్ఘమైన తీర ప్రాంతాన్ని మన ఆర్థికాభివృద్ధికి దోహదం చేసుకోవాలి అనే విధానంలో ఈ షోరు డెవలప్‌మెంటు అథారిటీ అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ భూములు అన్ని పరిరక్షించడం వాటిని పారిశ్రామికంగా మత్స్య పారిశ్రామికంగా లేకపోతే అరణ్యాలని పెంచి, టూరిస్టు విభాగములుగా, ఏవిధంగా ఎక్కడ ఏమి వుంటే బాగుంటుంది ఏవిధంగా ఎక్కడ ఏ పరిశ్రమ వుంటే బాగుంటుంది అనేటువంటి ఒక మాస్టరుప్లాను వేయించి మనకు వున్నటువంటి తీర ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధిచేసే విధానాన్ని ప్రభుత్వం అవలంభిస్తోందని గౌరవనీయ సభ్యులకు నేను మీద్వారా మనవిచేస్తున్నాను. కాబట్టి అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమిటంటే మనకు వున్న పరిమిత వనరులలోనే ప్రభుత్వం ఏమాత్రంకూడా లోపము చేయకుండా వున్నంతలో తగు విధానంతో పారిశ్రామికాభివృద్ధి ప్రోత్సాహానికి కృషిచేస్తున్నదని నేను గౌరవనీయ సభ్యులకు మనవిచేస్తున్నాను. పరిశ్రమలు అంటే కేవలం ఏదో ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లద్వారా నడిపించడం కాకుండా టెక్నోక్రాట్సుని పెట్టి ఏ పరిశ్రమలలో ఎవరైతే చక్కగా నిర్వహించ గలుగుతారో వారిని కూడా ఇక్కడ మేనేజింగ్ డైరెక్టరుగా ఏర్పరచడం లేకపోతే ఆ పరిశ్రమలలో ముఖ్యమైన వారిని ఛైర్మన్‌లుగా ఎన్నుకుని ఆ కార్పొరేషన్ నిర్వహించే విధానాలను అవలంభించడం మాత్రమే ప్రభుత్వం ఈనాడు జరుపుతున్న విధానంగా గౌరవనీయ సభ్యులకు మీద్వారా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఏదైనా రాష్ట్రాభివృద్ధి లక్ష్యము పారిశ్రామికాభివృద్ధి పారిశ్రామిక ప్రగతి మా ధ్యేయము. అందువలన ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా తగు కృషి చేస్తున్నది దానికి ఏమాత్రంకూడా లోటు చేయకుండా పరిపూర్ణంగా ఆ లక్ష్యముతోనే ఈ పారిశ్రామిక ప్రగతిని సాధించడానికి కృషిచేస్తుంది అనిచెప్పి గౌరవనీయ సభ్యులకు మనవిచేస్తూ ఈ పారిశ్రామిక డిమాండును వీరందరుకూడా మన్నించి ఆమోదించవలసిందిగా నేను కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్సు కావాలి. ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మన దగ్గర ట్రాక్టర్లపైన టాక్సేషను పెర్సెంటేజి యెక్కువ వుండె. మన దగ్గర ఉత్పత్తి అయిన ట్రాక్టర్లు బయట కొంటున్నారు. బయటివి తక్కువ ధరకు మన దగ్గర అమ్ముతున్నారు. ట్రాక్టర్లపైన మన దగ్గర యింతవరకు కాంప్రహెన్సివ్ ట్రాక్టరు యూనిటు లేదు. ఈ మధ్యనే ఒకటి, రెండు వస్తున్నాయి. ట్రాక్టరుపైన యితర రాష్ట్రాలలో 1 పెర్సెంటు, 2 పెర్సెంటు వున్నది. మన దగ్గర 8 పర్సెంటు

వున్నది. ట్రాక్టర్లుపైన టాక్సు తగ్గిస్తే తప్పు చేసినట్లే బయట పడిపోయి అనుకుంటారు. బయట ట్రాక్టర్లు మన దగ్గర కొంటారు. బీదరులో పోయి మన మెదక్‌వారు కొంటారు. మద్రాసు పోయి ప్రక్క జిల్లా వాళ్ళు కొనడమువల్ల మనకువచ్చే టాక్సుకూడా పోతుంది. కనుక ఆ టాక్సును తక్కువ చేయడము అవసరము అనేది ఒకటి. రెండవది సెంటర్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ గ్రోత్ యేదైతే పెడుతున్నారో పూర్తిగా ఇండస్ట్రీస్ లేని డిస్ట్రిక్టు దీంట్లో లేవు. ఉదాహరణకు మహబూబ్‌నగరుగాని, నిజామాబాదుగాని వున్నప్పటికీ నేను మళ్ళీ సెలెక్టు చేసినారు ఇది కొంచెము రీ-కన్సిడర్ చేయాలి మూడవది, మెదక్ జిల్లాలో న్యూక్లియస్ కాంప్లెక్సు వస్తుంది. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, జహీరాబాదు ఏరియాలో వుండె. పటన్ చెరువు ఏరియాలో ఇండస్ట్రీలు వచ్చినాయని డ్రాప్ చేసివుంటే చేసి వుంటారుగాని సిద్దిపేటలో, మెదక్‌లో ఏమీ ఇండస్ట్రీస్ రాలేదు. ఆ న్యూక్లియస్ కాంప్లెక్సు ఇన్‌కంప్లీటుగా వదిలివేసి, దాని పని ఆపేసినారు. దానికి బదులు ఆదిలాబాదు, అనంతపూరు, శ్రీకాకుళము అట్లనే వుండిపోయినవి మెదక్ తీసివేసి ఆదిలాబాదుతో సెలెక్టు చేసినారు. ఆదిలాబాదులో పెట్టండి అవసరముంటే, కాని మెదక్‌లో, సిద్దిపేటలో తీసి వేయవద్దు మూడవది స్పీచ్‌లో మంచిగా చెప్పినారుగాని, మేము సీరియస్‌గా విన్నాము అన్ని సబ్జెక్టులు కవరు చేసినారు డబ్బులిచ్చే దగ్గరకి వచ్చి, మళ్ళా వెనుకకు పోయినారు డబ్బు యివ్వందే ఇండస్ట్రీస్ రావు. మీరు పది కోట్లు యిస్తే, బయటనుంచి యింకొక రు. 9 కోట్లు వస్తాయి. కనుక మీరు యిప్పుడైనా రీ-ఎలోకేట్ చేసి ఎప్రోప్రియేషను బిల్లులోనో దేనిలోనో ఒక రు. 20 కోట్లు అయినా, దీనికి యెక్కువ చేస్తే ఒకవైపు వున్న వనరుని ఉపయోగించుకో గలుగుతాము నిరుద్యోగ సమస్యను మీట్ అవుతాము ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎక్స్‌పాన్షియన్ వచ్చినది వచ్చేవారికి మన ఇన్‌వెస్టుమెంటుతో యొకటి మనం రేషియోలో ఇన్‌వెస్టు చేయగలుగుతాము. పూర్వము 51 పర్సెంటు ఇన్‌వెస్టు మెంటు చేసేది. ఇప్పుడు 5, 10, 6 వాటిన్ చేస్తున్నాము. కామన్‌ల్ రేషియో కూడా తగ్గింది. ఎంటర్‌ప్రెన్యూర్‌ని తెచ్చుకోవలెనంటున్నాము. కనుక డబ్బురాక వచ్చి చీఫ్ మినిస్టరు వెనుకకు పోయినారు. దయచేసి, మరల దీనికి రీ-ఎలోకేషన్ చేసి, దీనికి రు. 20 కోట్లు యెక్కువ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు రామచంద్రారెడ్డిగారు చెప్పారు. వారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు నో ఇండస్ట్రీ డిస్ట్రిక్టు అనేది మన రాష్ట్రములో లేదు అని కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది. ఆ విధానము గౌరవనీయ సభ్యులకు తెలిసేవుంటుంది. నో ఇండస్ట్రీ డిస్ట్రిక్టు కాదు, నో ఇండస్ట్రీ బ్లాక్సుగా నిర్ణయము తీసుకోవాలి ప్రభుత్వము అనేటువంటి విధానము రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయడము జరిగింది. కాస్త యేదో రు. 5 కోట్లు ప్రతి జిల్లాలోను వున్నంతమాత్రముచేత ఆ జిల్లాలో పరిశ్రమలు వున్నట్లే లెక్క అనుకోవడము పొరబాటు. ఈనాడు వెనుకబడిన ప్రాంతాలు జిల్లాలో యెన్నో వున్నాయి కాబట్టి నో ఇండస్ట్రీ బ్లాక్సుగా పరిగణించాలి అనేది యీనాడు ప్రభుత్వ సిద్ధాంతముగా తెలియచేయడము జరిగిందని మనవి చేస్తున్నాను. ఇక టాక్సేషనుకి సంబంధించినంతవరకు వస్తువులు రాయితీ చేయడమువల్ల ఉత్పత్తులు పెరగడానికిగాని, మిగిలిన వస్తువులుకూడా యెక్కువ కావడానికిగాని, లభించడానికిగాని అవకాశమువుంది అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కావలసింది పారిశ్రామికవంశముచేయడం కాబట్టి అవివివిధంగాచేస్తే బాగుంటుందనేది పరిశీలన చేస్తామని మనవిచేస్తున్నాను. తరువాత రామచంద్రారెడ్డిగారు యీ పారిశ్రామిక అభివృద్ధి పెట్టుబడికి 20 కోట్ల రూపాయలు అదనంగా యివ్వాలన్నారు. మేము కేంద్రప్రభుత్వంనుంచి ఏమైనాడబ్బు సంపాదించగలిగితే తప్పకుండా యీ 20కోట్ల రూపాయలు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కేటాయింపు పెంచగలని మనవిచేస్తున్నాను.

شری محمد احسان اللہ خان - مائینا رٹیز فینا نشیل کارپوریشن کے تعلق سے ابھی چیف منسٹر صاحب نے کہا ہے اور رنگائی قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی کیلئے ایک کروڑ روپیہ دیا گیا ہے - اس پر پہلے میرا یہ اعتراض ہے اس وقت جیسے ہم بیکورڈ فینانس کارپوریشن، کرسچن فینانس کارپوریشن ہے جو سوشیل ویلفیر ڈپارٹمنٹ کے تحت چلائے جاتے ہیں - لیکن مائینا ریٹیز کارپوریشن کو انڈسٹریس کے تحت کر دیا گیا ہے - اور فنڈ کو بالکل محدود کر دیا گیا ہے - میں چاہونگا کہ اس کارپوریشن کو بھی سوشیل ویلفیر ڈپا- رٹمنٹ کے تحت کر دیا جائے - دوسری بات یہ ہے کہ آپ جب دوبا رہ برسر اقتدار آئے اس وقت آپ نے وعدہ کیا تھا کہ کارپوریشن کو ۱۰ کروڑ روپیہ دیئے جائینگے - لیکن اسکے بعد آپ نے ایک کروڑ روپیہ دینے کا وعدہ کیا - لیکن اب اس کارپوریشن کیلئے صرف 50 لاکھ روپیہ دیا گیا - آپ جب کارپوریشن کا افتتاح کر رہے تھے اس وقت وہاں پر تقریباً پانچ ہزار غریب عورتیں اور مرد لوگ جمع تھے - اس تقریب لوگوں میں رکشا چلانے والے بھی تھے - اس وقت مائینا ریٹیز کارپوریشن سے صرف ان لوگوں کو 200 روپے دئے گئے اور باقی 1800 سو روپیہ بنک سے دلواتے ہیں - یہ فراڈ اور سلسلہ کر رہے ہیں - اسکے سوا اور کچھ نہیں ہو رہا ہے - مائینا ریٹیز فینانشیل کارپوریشن کوئی کام نہیں کر رہا ہے - اس کارپوریشن کے ساتھ نا انصافی ہو رہی ہے - میں چاہونگا کہ اس کارپوریشن کو بھی جس طریقہ سے اربن ڈیولپمنٹ اتھارٹی قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی وشاکھاپٹنم اتھارٹی اور ہڈا وغیرہ ہے - اور ان کو ایکٹ کے تحت رجسٹر کیا گیا ہے - لیکن قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی کو سوسائیٹیز ایکٹ کے تحت رجسٹرڈ کیا گیا - اور اس کے اختیارات کو بالکل محدود کر دیا گیا ہے - چیف منسٹر صاحب اس کا جواب دیں -

శ్రీ ఎన్. టి. రామారావు :- యీ మైనారిటీస్ అభివృద్ధి కొరకు వారికి 1 కోటి రూపాయలు యిచ్చాము.

شری محمد امان اللہ خان - چیف منسٹر

اردو میں جواب دیں -

شری این ٹی راما راؤ - مائنارٹیز کارپوریشن کو اس وقت ایک کروڑ روپیہ دیا گیا ہے - مائناریٹیز فینانشیل کارپوریشن سارے ہندوستان کے اندر تین اسٹیٹ میں، گجرات، بہار اور آندھرا پردیش - اس سال اس کارپوریشن کیلئے ایک کروڑ روپیہ دیا ہوں یہ خرچ ہونیکے بعد اور دونگا - میں یہ وعدہ کر رہا ہوں -

హైదరాబాదు నగర అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు మంజూరుచేయడము జరిగింది. చార్మినార్ నుంచి ఫలక్‌నామాకు కూడా అదనముగా నిధులు కేటాయించి పాత సిటీ పనులు, డ్రయినేజి స్కీములకొరకు కొంత డబ్బు యివ్వాలని ఉద్దేశ్యమువుంది. ఈ ట్విన్ సిటీస్‌ను ఆరోగ్యకరమైన, సుందరవంతమైన పట్టణముగా చేయాలనుకుంటూ, దానికి కృషిచేస్తున్నాము. ఈ విషయములో చార్మినార్ ప్రాంతానికి చెందిన యితర ... ల సభ్యులు యేవిధముగానూ సంకోచించవలసిన అవసరములేదు. ఈ హైదరాబాదు, సికిందరాబాదు నగరాభివృద్ధికి పూర్తి చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :- ప్రభుత్వము ఏమి కృషిచేసింది? కుతుబ్‌షాహి డెవలప్‌మెంటు బోర్డు అని పెట్టి దానిని సొసైటీగా రిజిస్టరు చేసారు. అందులో ఎమ్మెల్యేల రిప్రజెంటేటివ్స్‌ను ఎందుకు వేయలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :- ఆ విషయములో పరిశీలించడము జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- పరిశీలించడం ఏమిటి? అది ఏమి మాట? సరైన జవాబు ముఖ్యమంత్రిగారు ఇవ్వాలికదా? నేను తెలుగులో వారికి తెలిసేట్లు అడుగుతున్నా, జవాబు రాకపోతే ఎట్లాగు? ఈ కుతుబ్‌షా కమిటీలో పొలిటికల్ రిప్రజెంటేటివ్స్ పేరు యింక్లూడ్ చేస్తారా చేయరా?

శ్రీ ఎన్. టి. రామారావు :- ఆ కమిటీని మేము యీనాడు ఏర్పరచింది కాదు. గౌరవసభ్యులు చెప్పిన విషయం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- ముఖ్యమంత్రిగారు నాకు కొన్ని విషయాలకు సమాధానం యివ్వగోర్తాను. ఇపుడు చెరకు ఇండస్ట్రీలో పెట్రోలు, ఆయిల్ మొదలైనవి ఉపయోగిస్తారు. వారికితగినఆల్కహాల్‌సప్లయిచేయడంలేదు. ఆవిషయంపరిశీలనచేయిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :- సభ్యులు చెప్పిన విషయాన్ని నేను గమనించాను. చల్లపల్లిలో చక్కెర ఫ్యాక్టరీకి ఆల్కహాల్ కాకుండా కెమికల్స్ కొన్ని ఇంటర్‌మ్యాస్ చేయించాము. చక్కెరకంటే కూడా యీ చక్కెర ఫ్యాక్టరీలలో తయారయ్యే మొలాసిస్ నుండి ఆల్కహాల్ ఎక్కువ తయారుచేస్తే మంచిదని ఆవిధంగా ఆలోచనలు చేస్తున్నాము. తరువాత ప్రభుత్వంతో సంప్రదించి మాత్రమే పరిశ్రమలు పెడితే మంచిదని చెప్పాము. ప్రజలకు ఉపయోగపడే వస్తువులే యీ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి చేయడం మంచిదని ఫ్యాక్టరీలు పెట్టుకునేవారికి సూచన చేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అంతర్‌గామి స్పిన్నింగు మిల్లు కరీంనగర్‌లో ఏర్పాటుచేసినది అక్కడ రిహాబిలిటేషన్ సెంటరుగా వుండి బర్మానుంచి వచ్చిన వారికి పునరావాసము కల్పిస్తున్నది. కాని అక్కడ ఆ స్పిన్నింగు మిల్లు పనిచేయక స్త్రీలు, పిల్లలు తమ చెంబు తపాలా అమ్ముకొని జీవిస్తున్నారు. ఆ సమస్య పరిష్కారము కోసము సింగరేణి కాలరీస్‌లో వారికి ఉపాధికల్పన కల్పించాలని సింగరేణి మేనేజింగు డైరెక్టరు జి. పి. రావుగారిని అడగడం జరిగింది. కరీంనగర్‌ను సింగరేణి గనులు చాలా దగ్గరలో ఉంటాయి కాబట్టి ఆ బర్మా కాందిశీకులకు చాలా ఉపయోగపడుతుంది. ఆవిషయం ముఖ్యమంత్రిగారు పరిశీలిస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :- గౌరవ సభ్యులు సూచించినట్లుగా తప్పకుండా సింగరేణి మేనేజింగు డైరెక్టరు శ్రీ జి.పి. రావుగారితో సంప్రదించి ఏ విధముగా ఆ మిల్లును ఓపెన్ చేయించాలో పరిశీలన చేయిస్తాను.

శ్రీ నాయని నరశింహారెడ్డి :- ఈ డి.బి.ఆర్. మిల్స్ తాండూరులో లాకౌట్ తొలగించి. దానిని పునఃప్రారంభింప చేస్తామని యిక్కడ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారుకూడా హామీలు యిచ్చి వున్నారు. కాని దాని డేట్ అనేది చెప్పడము లేదు. మూడు రోజులలోనా, వారం రోజులలోనా, నెలలోనా ఓపెన్ చేయించేది ముఖ్యమంత్రిగారు చదివితే మంచిది. అక్కడ కార్మికులు చాలా అవస్థలు పడుతున్నారు. మూడువేల మంది కార్మికులు అక్కడ వున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు :- మేము యీ డి.బి.ఆర్. మిల్స్‌ను తెరిపించడానికి ఏ విధముగా ప్రయత్నాలు చేస్తున్నామో తెలుసు. గౌరవ సభ్యులకు యెంత ఆసక్తి వుందో, అంతే ఆసక్తితో ఆ మిల్లును తెరిపించాలని మాకు వుంది. దానికి అన్నివిధాలా ప్రభుత్వము కృషిచేస్తున్నది. దానిని తిరిగి ప్రారంభించడము కోసము 75 లక్షలు రన్నింగు కేపిటల్ కొరకు అడిగితే కృష్ణంరాజు అనే ఎంటర్‌ప్రెన్యూర్‌కు ప్రభుత్వము సహాయము చేయడానికి ప్రయత్నిస్తున్నామని వారికికూడా తెలుసు. వీలైనంత త్వరలో ఆ డి.బి.ఆర్. మిల్లును తెరిపిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- పోలవరం బేక్‌వర్డ్ ఏరియా. అక్కడ ఎక్కువ మంది షెడ్యూల్డ్ ట్రైబ్స్ వున్నారు. ఈ ఏరియాతో కలిపి మొత్తం వెస్ట్ గోదావరి జిల్లాను ఇండస్ట్రియల్ బేక్‌వర్డ్ ఏరియాగా డిక్లేర్ చేస్తారా ?

( సమాధానం లేదు )

శ్రీ వడ్డి రంగారావు :- అధ్యక్షా, ఈనాడు తీవ్రస్థాయిలో వున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కాటేజ్ ఇండస్ట్రీస్ దోహదం చేస్తాయన్న విషయం ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. అందువల్ల రాష్ట్రంలో గ్రామ ప్రాంతాలలోగానీ, పట్టణ ప్రాంతాలలోగానీ కాటేజ్ ఇండస్ట్రీస్‌ను ప్రోత్సహించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- ఈ ప్రశ్నకు చిన్నతరహా పరిశ్రమలశాఖామంత్రి గారు సమాధానమిస్తారు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- రాష్ట్రంలో ఎప్పటినుంచో అలాగే వుండిపోయిన పునాదిరాళ్ళకు ముఖ్యమంత్రిగారు విముక్తి కలిగిస్తున్నారు. ముఖ్యంగా మా జిల్లాలో నాగార్జున ఎరువుల కర్మాగారం, గోదావరి ఎరువుల కర్మాగారం పూర్తిచేశారు. ఇక మిగిలిపోయింది మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ. అది వస్తుందో రాదో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి దాని విషయం తెలియజేయాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :- మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ విషయంలో ప్రభుత్వం శ్రద్ధతో పనిచేస్తోంది. దానికి కో-ప్రమోటర్స్‌కోసం ప్రయత్నం చేయడం జరుగుతోంది. దీని విషయంలో ఆసక్తి చూపుతూ ఇద్దరు, ముగ్గురు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. కాబట్టి వెంటనే ఈ విషయమై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యుడు :- డ్రగ్ ఇండస్ట్రీస్ విషయం తీసుకుంటే మనరాష్ట్రం అమ్మకం విషయంలో రెండవస్థాన, ఉత్పత్తి విషయంలో మూడవస్థానంలో వుంది. దీని గురించి ముఖ్యమంత్రిగారు విపులీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :- మూడు కోట్ల రూపాయల పెట్టుబడితో నాగార్జున సాగర్ ప్రాంతములో డ్రగ్స్ కర్మాగారాన్ని నెలకొల్పాలనే నిర్ణయము తీసుకోవడము జరిగింది. అవసరమైన సామాన్య మందుల తయారీ యిక్కడ చేయడము జరుగుతుంది. దీనివల్ల సక్రమమైన ధరలకు మందులు సమకూర్చడానికి అవకాశము కలుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- వ్యవసాయరముగా మన రాష్ట్రము చాలా పేరుపొందింది. అందువల్ల యిక్కడ వ్యవసాయోత్పత్తులపైన ఆధారపడిన పరిశ్రమలు, వ్యవసాయానికి ఉపయోగపడే పరిశ్రమలు — ఈ రెండూ చాలా ముఖ్యమైనవి. అందువల్ల యిలాంటి పరిశ్రమల యేర్పాటుకు ప్రాధాన్యత యిచ్చి, ఇతర పరిశ్రమలకంటే యెక్కువగా యీ పరిశ్రమలు యేర్పాటుచేసే వారికి ఇన్సెంటివ్ యిచ్చే విషయము ఆలోచిస్తారా? ఇక పోతే, పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో ఆయా రంగాలలో అనుభవము లేని ఐ. ఏ. ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్‌ను వేయడమువల్ల, ఆ పరిశ్రమలకు నష్టాలు వస్తున్నాయి. అందువల్ల, ఆయా పరిశ్రమలకు సంబంధించిన పరిజ్ఞానమువున్న అధికారులనే వాటిలో నియమించి, వాటిని కాపాడటానికి ప్రయత్నము చేస్తారా? ఉదాహరణకు రిపబ్లిక్ ఫోర్జ్

కంపెనీ ఎం.డి. గా అనుభవములేని వ్యక్తిని నియమించడమువల్ల, రెండు సంవత్సరాలలో ఆ కంపెనీకి 6 కోట్ల రూపాయల నష్టము వచ్చింది.

శ్రీ ఎన్ టి. రామారావు :- వ్యవసాయోత్పత్తిపై ఆధారపడిన పరిశ్రమ గురించి అంటే తవుడునుంచి నూనె తీసే పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వము కృషిచేస్తోందని మనవి చేసాను. అదేవిధముగా ఎరువుల కర్మాగారము గురించికూడా మీకు తెలుసు. ఇలాంటి పరిశ్రమల గురించి ప్రభుత్వము శ్రద్ధవహించడము జరుగుతోంది. ఇక యిలాంటి పరిశ్రమలు యేర్పాటుచేసేవారికి ఇన్సెంటివ్ యివ్వాలని అడిగారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను యేర్పాటుచేయదలచుకొన్న వారికి తగిన ఇన్సెంటివ్స్ వున్నాయి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, ఎంతోమంది పరిశ్రమలను స్థాపిస్తున్నారు. అందువల్ల ప్రత్యేకముగా యెక్కువ ఇన్సెంటివ్ యివ్వవలసిన అవసరములేదేమోనని భావిస్తున్నాను. ఇక వివిధ పరిశ్రమలలో ఆయా రంగాలలో పరిజ్ఞానము వున్నవారినే నియమించాలని చెప్పారు. దీనికో నేను ఏకీభవిస్తున్నాను. ఐ ఏ.ఎస్., ఐ పి ఎస్ ఆఫీసర్ను అడ్మినిస్ట్రేషన్‌లో ఉపయోగించుకొని, పరిశ్రమలలో మాత్రము ఆయా రంగాలలో పరిజ్ఞానము కలవారినే నియమించడము జరుగుతుంది. ముఖ్యముగా కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ విషయములో యీ విధముగా చేయాలని. ప్రభుత్వము వారినుంచి అప్లికేషన్స్ కూడా తీసుకోవడము జరిగింది. వెంటనే ఒక నిర్ణయము తీసుకొని, ఎంపిక చేయడము జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- డి.బి.ఆర్. మిల్స్‌ను తెరిపించడానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి అందుకు ప్రయత్నాలు కూడా చేస్తున్నారు అయితే ఎప్పటిలోగా దానిని తెరిపించేందుకు చర్య తీసుకొంటారని అడిగితే వ్యాపారులో, అతిథ్యులో, సాధ్యమైనంతత్వరలో అనే సమాధానాలు వస్తున్నాయి దానిని తెరిపించేందుకు ప్రభుత్వం 75 లక్షల రూపాయల భారాన్ని భరిస్తుందనికూడా చెప్పారు. అందువల్ల ఫార్మాలిటీస్ పూర్తిచేసే ఫలానా తేదీలోగా దీనిని తెరిపించడం జరుగుతుందనే నిర్ణయం తీసుకొని స్పెసిఫిక్‌గా మాకు తెలియజేయవచ్చుకదా. అలా ఒక స్పెసిఫిక్ డేట్ చెప్పడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది? ఇక సర్ సిల్కు మిల్లు విషయం పరిశీలించడానికి ప్రభుత్వం హరినారాయణగారిని పంపించింది. అయితే ప్రభుత్వం తరఫున వెళ్ళినవాడు మాతో చెప్పింది ఏమిటంటే దానిని ఇప్పుడే తెరిచే అవకాశం లేదని. అసలు ప్రభుత్వంద్వారా దానికి డబ్బు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారా? ఎప్పుడు దానిని తెరిపిస్తారో స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ ఎన్. టి. రామారావు :- హరినారాయణరావుగారిని అక్కడికి పంపించడం జరిగింది. వారినుంచి రిపోర్టు రాగానే సర్ సిల్క్ మిల్స్‌ను తెరిపించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. ఇక డి బి.ఆర్. మిల్స్ విషయంలో రిజర్వు బ్యాంకు నుంచి ప్రభుత్వానికి మూడు రోజుల క్రితమే ఒక ఉత్తరం వచ్చింది. దాని ప్రకారం ప్రభుత్వం రు. 75 లక్షలు పెట్టడానికి సిద్ధంగా వుంది. కృష్ణంరాజుగారికి ఈ విషయం వెంటనే తెలియజేసి దానిని తెరిపించడానికి ఏర్పాట్లు చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- ఇపుడు వారు, రిజర్వు బ్యాంకువారు చెప్పినటువంటి విష యాన్ని ఒప్పుకున్నారు. రూ. 75 లక్షలు దానికి ఇరిస్తామని చెప్పారు. దానికి ఫార్ములాస్ ఏమి వున్నాయి. ప్రభుత్వము చేతిలోవుంది. 15 వారాలు, రోజులు ఏదో చెప్పవలసిన అవసరము వుంది. త్వరలో, త్వరలో అంటే దానిమీద యిన్ని 18 మాసాల వరకు (15 మాసాలు) ఆందోళనపడుతున్నారు. ఇంకా యెక్కువ జాప్యము చేయండా, అది ఏదయినా డేట్ ఆలోచించి చెపితే, కార్మికులకు సంతోషము కలుగుతుంది. సునాయాస ముగా, శాంతియుతముగా పరిష్కారము అయ్యే పరిస్థితి వుంది. తమరు వారము రోజుల్లు టయిము తీసుకుని చెప్పండి. సరిపోతుంది. త్వరలో, త్వరలో అంటుంటే అట్లాగే పోతోంది.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, కొన్ని ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్స్‌ను దీంట్లో శ్రద్ధ వున్నటువంటి విషయము. కేవలము మా చేతిలో లేదు. ఫలాన రోజు అని చెప్పడానికి ప్రభుత్వముయొక్క ఆసక్తి చెపుతున్నాను. వారికికూడా తెలుసు కోవడు లకు మనవి చేస్తున్నాను. సాధ్యమైనంత త్వరలో, ఏమాత్రం అయినా అక్కడి శ్రామిక లకు, కార్మికులకు యిబ్బంది లేకుండా తొలగించే ప్రయత్నము చేయబడుతుందని సవినయ ముగా మనవి చేస్తున్నాను.

శ్రీ మహ్మద్ రజబలి :- అధ్యక్షా, ఇపుడు దానిపై ముఖ్యమంత్రిగారు మంచి ప్రోగ్రెస్ అని తెలిపారు. అందులో భాగముగా, ఖమ్మంలో ఎ.పి. స్టీల్ ప్లాంటు విషయ ములో అపుడు వారిని చాలా రిక్వెస్టు చేశాము. దీన్ని మీరు ప్రైవేటువారికి ఇవ్వవద్దు, ఆ నిర్ణయాన్ని మార్చుకోవాలని చెప్పినాము. దానిపై ప్రోగ్రెసు కూడా ప్రకటిం చారు. చాలా సంతోషము. అయితే నేను అడిగేది ఒకటే. ఈ ప్లాంటును శాశ్వతముగా మీరె నడిపించడానికి నిర్ణయము తీసుకున్నారా అనేది స్పష్టము కాలేదు. ఎందుచేతనంటే, మీరు ప్రకటించిన ప్రోగ్రెసు చాలా సంతోషముగా వుంది. ఒక కోటి రూపాయలు ప్రోగ్రెసు వచ్చిందని చెప్పారు. మేము అందరముకూడా అప్పుడు చెప్పాము. దాన్ని శాశ్వ తముగా మీరు నడిపించడానికి, ప్రభుత్వమే చేపట్టడానికి కృతనిశ్చయములో వున్నారా అనేది స్పష్టము కాలేదు. కనుక తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రజబలిగారికి ఎందుకు ఆ సందేహము వచ్చిందో నాకు అర్థము కావడము లేదు. కేవలము ఎడ్మినిస్ట్రేషన్ అట్లాగే వుంచకుండా, ఎ.పి. స్టీల్స్ రీ-రోలింగు విభాగాన్ని మార్చుతున్నామని యిదివరకు తమ ద్వారా మనవిచేశాను. వారికి సందేహము అక్కరలేదు. ప్రభుత్వమే ఆ మిల్లును నడుపు తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరేది ఏమి టంటే, అసలు మన రాష్ట్రంలో మానవ వనరులు వినియోగానికి సంబంధించిన ప్లానింగు మన రాష్ట్ర ప్రభుత్వానికి వున్నదా ? అది సరిగా లేదని నా అభిప్రాయం. ఎందువల్లనంటే నిరుద్యోగ సమస్య నానాటికీ పెరుగుతున్నది. అన్నిటికంటే ముఖ్యమైనది సంపద పెరుగు

దలతోపాటు పని లభ్యంకావాలి. పని లభ్యంకావడం తగ్గుతుంది. ఎన్నో స్కీములు వున్న ప్పటికి మానవ వనరుల వినియోగంమీద మాత్రం తగినటువంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వానికి లేవని నేను చెపుతున్నాను. దానిని ఏమైనా సరిచేసి మానవ వనరుల వినియోగాన్ని సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదా ? రెండవది. పరిశ్రమలలో నష్టాన్ని ప్రభుత్వ రంగంలో వుండే పరిశ్రమలలో వచ్చే నష్టాన్ని తీరా నష్టం వచ్చాక మేలుకోవడం జరుగుతుంది. అట్లా రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ఒక టాస్కుఫోర్సును, ఒక విజిలెన్సు సెల్‌ను ఏర్పరచి జాగ్రత్తగా నడిపించేటటువంటి ప్రయత్నం ఏదైనా వుందా ? మూడవది – రాష్ట్ర ట్రేడింగు కార్పొరేషన్ చాలా నిద్ర పోతున్నది. దానికి పెట్టుబడి పెంచి, పొగాకు, పత్తి లాంటి వాణిజ్య సరుకులను కొన్ని చేసి అవసరమైతే రైతులను ఆదుకోవడానికి ప్రొవిన్షియల్ స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ రీ-యూనిట్ చేస్తారా ? నాలుగవది – ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యొక్క ఈక్విటీ కాపిటల్ రు. 10 కోట్లు వుంది. మార్కెటు లోనుద్వారా రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ప్రతిఏటా రు. 100 కోట్లు లెక్క పెంచి రానున్న 5 ఏళ్ళలో రు. 500 కోట్లకు రాష్ట్ర ఇండస్ట్రియల్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఈక్విటీ కాపిటల్ పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయకూడదు ? వీటిమీద ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, ఈనాడు మానవ వనరులు ఉపయోగించాలంటే, కేవలం పరిశ్రమలయొక్క స్థాపనల్లో కాదు విద్యావిధానం మారాలి, నేను ఎన్నో సార్లు, ఎన్నోసభల్లో చెప్పడం జరిగింది. యీనాడు వృత్తిపరమైన విద్యాబోధన వుంటే గాని సంపూర్ణమైన నిరుద్యోగ సమస్య పూర్తికాదని నా అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నాను. చదువుకున్నవారు ఉద్యోగంకోసం ఎగబడడం కాకుండా, స్వతంత్రంగా తన కాళ్ళమీద తాను నిలబడి, తనచేతిలో వున్నటువంటి ఆ విజ్ఞానంద్వారా తాను పొందుపరచుకున్నటువంటి ఆ విజ్ఞానంద్వారా స్వతంత్రంగా జరగడానికి దేశ సౌభాగ్యానికి దోహదపడడానికి ఉపయోగపడాలని నేను కోరుకుంటున్నాను. ఇక ప్రభుత్వపరంగా యీ మానవశక్తిని వినియోగించుకునే విధానం ఏవిధంగా ప్రభుత్వం అవలంభిస్తుందో గౌరవ సభ్యులకు తెలుసు. యీరోజు తెలుగుగంగ విషయం వచ్చినా, కర్నూలు జిల్లాలో కాంట్రాక్టర్లను నివారించి అక్కడున్నటువంటి సామాన్య ప్రజానీకానికి త్రవ్వకం పనులు మొదలు శ్రమ శక్తితో కూడిన పనులలో ఉపయోగించడం, మానవశక్తిని పూర్తిగా మన రాష్ట్రాభివృద్ధికి వాడుకోవడం ప్రభుత్వ విధానంగా వారికి మనవిచేస్తున్నాను. మధ్య కాంట్రాక్టర్లను నివారించి సాధ్యమైనంతవరకు యీ మైనరు యిరిగేషన్ ప్రాజెక్టులు కొన్నిగాని, అన్నిటిని యీ మానవశక్తితో సాధించాలనేది ప్రభుత్వ ధ్యేయం అని వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. ఇకపోతే, యీ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ విషయంలోకూడా మేనేజింగు బోర్డు కూడా వుంది. అది ప్రభుత్వం ఏర్పరచిందని మనవిచేస్తున్నాను. సకాలంలో ఆడిట్ చేయించడం సరియైన విధానంలో, నష్టాలు లేకుండా చూడడానికి సరియైన సలహాలు

అందించడానికి యీ మోడరన్ బోర్డు ఉపయోగించేందుకు యిదికూడా చేయడం జరుగు తుందని మనవిచేస్తున్నాను. ఇంకా ఎక్కువ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నష్టంకాకుండా యీ పరిశ్రమంలో ఉపయోగకరంగా వుండే విధా నాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా వారికి మనవిచేస్తున్నాను. ఇకపోతే, ముఖ్యంగా వారికి యీ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ఏవిధంగా నడపాలనేటువంటి విధానం ఏమిటో ముఖ్యంగా ఇదివరకు మనవిచేశాను. ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్సు కాకుండా ఆ పరిశ్రమలో మంచి అనుభవం వున్నవారిని టెక్నోక్రాట్స్‌ను, ఆ విజ్ఞానవేత్తలను కూడా ఆ కార్పొరేషన్ చైర్మన్లుగాకాని, మేనేజింగు డైరెక్టరుగాగాని ఏర్పాటుచేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇక ఎన్.టి.సి. విషయం అడిగారు, నిజంగా వారితో ఏకీభవిస్తున్నాను. ఎన్.టి.సి. యీనాడు ఆశించినటువంటి ఫలితాలు సాధించలేకపోతున్నది. ఏ విధంగా అయినాసరే దాన్ని పటిష్టవంతంగా చేసి ఎక్కువ వ్యాపారాత్మకమైన యీరాష్ట్రవ్యాప్తంగా విధానానికి అనుగుణంగా వుండేటట్లుగా రూపొందించాలన్నదే ప్రభుత్వంయొక్క ఆశయంగా మనవిచేస్తున్నాను. ఇపుడు బొగ్గు, రైతులకు ఎన్.టి.సి. ద్వారా సరఫరా, ఎక్స్‌పాన్షన్, మినరల్స్, రిసోర్సెస్‌ను కూడా ఆ ఎన్.టి.సి. ద్వారానే వ్యాపారం చేయాలి. ఆ గనులు రానివ్వండి, మిగిలిన వ్యాపారాత్మకమైన వస్తువులు కానివ్వండి జాతీయం చేయాలనేటు వంటి ప్రభుత్వపరమైన విధానంగా వారికి నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II) :- ముఖ్యమంత్రిగారు సమాధానం వివరించలేదు. తరువాత సభ్యులు గుర్తుచేసిన తరువాత త్వరలోనే ప్రభుత్వం యిస్తామని అన్నారు. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ కో-ప్రమోటర్స్ వస్తున్నారని చెప్పారు. వారి పేర్లు ప్రమోటర్స్ ఎవరో ఏదో ముఖ్యమంత్రిగారు వివరించగలరని కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, ఇపుడు ఆ విషయ్ బట్టల వ్యాపారానికి సంబంధించినవారు ఒకరు, తరువాత మరొక యిద్దరు కూడా వస్తున్నారు. సుమారు రు. 100 కోట్లకు పైగా పెట్టుబడి వుంటుంది. అటువంటి పెద్ద మొత్తాన్ని పెట్టవలసిన సమర్థులు వచ్చినపుడు, కనీసము దాని విషయము పరిశీలించుటము జరుగుతుందని నేను వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా రిపబ్లిక్ ఫోర్జ్ ఫ్యాక్టరీ కొన్ని రోజులవరకు, 1982 వరకు బాగా లాభాలు వచ్చేవి. మళ్ళీ 3 సంవత్సరాలలోనే 6 కోట్ల రూపాయలు నష్టము వచ్చింది. మరి దానిపై ప్రభుత్వము ఏమి చర్య తీసుకుంది? మేనేజిమెంటు మిస్ ఎప్రొప్రియేషన్ అక్కడ జరుగుతున్నది. నాగార్జున ఫెర్టిలైజర్సు గురించి నేను అడుగు తున్నాను. ఇపుడు వున్నవారికి నాగార్జున ఫెర్టిలైజరు ఏ విధముగా యిచ్చారని అడుగు తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, కొంచెము మాంద్యమువున్న మాటతో ఏకీభవిస్తున్నాను. ఈ నాడు తగినటువంటి పనికూడా ప్రత్యేకముగా ఆ పరిశ్రమకు

లభించబడలేదు. దీని విషయములో తగినటువంటి శ్రద్ధ తీసుకోవడము జరుగుతుంది. వచ్చే నష్టాలు నివారించడానికి ప్రయత్నించడము జరుగుతుందని నేను సవినయముగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :- ముఖ్యమంత్రిగారు, ఇండస్ట్రీ డిమాండుమీద యిచ్చిన సమాధానము చాలా సంతోషముగానే వుంది. ఆయన వాక్చాతుర్యము అన్ని చూస్తే యిది ఊహాతీతము. కాని నేను ఆయనను కించపరచడము లేదు. పొగుడుతున్నాను. అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఆవి చెప్పిన రీతి, వారు మన స్టేట్‌ను ఇండస్ట్రియలైజ్ చేయాలనేటటువంటి ఉత్సాహము చూస్తుంటే నిజముగా నేను అభినందిస్తున్నాను.

అదే సందర్భంలో మన ముఖ్యమంత్రిగారి మాజీ నియోజకవర్గం అయినటువంటి తిరుపతి మహాపట్టణం గురించి మనవిచేస్తున్నాను. అధ్యక్షా, అక్కడ ట్రాన్స్‌ఫార్మర్స్ యూనిట్ వుంది. అది ఎ.పి.ఐ.డి.సి.కి. సబ్సిడీగా పనిచేస్తోంది. మైసూరు రాష్ట్రంలో జాయింట్ వెంచర్‌గాకూడా వుంది. అది జయప్రదం కావడంలేదు. కారణం ఏమిటో తెలియదు కానీ మూసివేసే పరిస్థితిలో వుంది. మన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు అక్కడ తయారుఅయ్యే ట్రాన్స్‌ఫార్మర్లను కొనడంలేదని చెప్పారు. అది ఎంతవరకు నిజమో మన ముఖ్యమంత్రిగారు సెలవివ్వాలి. అలాగే వారు ఇంతకుముందే చెప్పినట్లు తిరుపతి పట్టణాన్ని ఇండస్ట్రియలైజ్ చేయాలి. చిత్తూరు జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు లేవు. కనుక యిండస్ట్రియలైజేషన్ గురించి ప్రత్యేకమైన వుత్సాహం చూపిస్తారా? ట్రాన్స్‌ఫార్మర్స్ పరిస్థితి చెబుతారా? చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు మీద్వారా నేను మనవి చేస్తున్నాను. చెంగారెడ్డిగారు ప్రశ్నించారు. నా నియోజకవర్గం, ఏ నియోజకవర్గం అయినా ఒకటే మనందరికీకూడా. సంపూర్ణమైన మన రాష్ట్ర సంక్షేమం కావాలి. ఈనాడు తిరుపతికి సంబంధించినంతవరకు అక్కడ ఎన్నో పరిశ్రమలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈనాడు వారు మనవిచేసినటువంటి ట్రాన్స్‌ఫార్మర్స్ ఫ్యాక్టరీ చాలా మంచి ఉత్పత్తులను తయారుచేస్తూ మంచి ఉత్పత్తులతో, మంచి పురోభివృద్ధిలో వుందని నేను వారికి మనవిచేస్తున్నాను. ఇదివరకు నా స్పీచ్‌లో చెప్పాను — తిరుపతిలో ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ కాంప్లెక్స్ కూడా కట్టి అభివృద్ధిచేయాలనే ప్రభుత్వ విధానాన్ని వారికి నేను తెలియజెప్పాను. అదేవిధంగా మొజాయిక్ టైల్స్ ఫ్యాక్టరీ ఇలా ఎన్నో పరిశ్రమల్లు తిరుపతిలో రావడానికి తగినటువంటి ప్రోత్సాహం ప్రభుత్వం ఇస్తుందని వారికి మనవిచేస్తూ, వారు గనుక ఏదయినా పరిశీలనను ఇచ్చినట్లయితే ప్రభుత్వం సహాయం చేస్తుందని నేను వారికి సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం (ఆమదాలవలస) :- అధ్యక్షా, 30 సంవత్సరాల తరువాత, యిప్పటికి అయినాసరే శ్రీకాకుళంను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే నిర్ణయం ప్రభుత్వము తీసుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తంచేస్తూ, అదే సందర్భంగా మన ఆల్విన్స్

ఎక్స్‌పాన్‌షన్ అనేది చేయబోతోంది. దానిలో రిఫ్రిజిరేటర్స్ యూనిట్ అనేది శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించడానికి పెట్టండని ముఖ్యమంత్రిగారికి గతంలో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దాని విషయం, ప్రభుత్వం ఎప్పటిలోగా టాస్క్‌ఫోర్స్‌ను పంపించి, చేస్తుంది? యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కావలసినంత వుంది. లేబర్‌ను ప్రొవైడ్ చేస్తున్నారు. అలాగే కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీస్ అన్నీ వున్నాయి. ఆ ఆలోచనను ప్రభుత్వం చేస్తుందా అని తమద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం. వెంకటరామి నాయుడు (పార్వతీపురము) :- అధ్యక్షా, నేను మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యముగా సామాన్య ప్రజల జీవనాధారము అయిన పట్టు పరిశ్రమ గురించి యిందులో ప్రస్తావనరాలేదు. ఈ నాడు కరవు పీడిత ప్రాంతాలు అయిన రాయలసీమ జిల్లాలలో సామాన్య ప్రజలు పట్టు పరిశ్రమమీద ఆధారపడి, దానిని కుటీర పరిశ్రమగా యీనాడు వారు పరిగణిస్తున్న సమయములో.........

ఈ పట్టు పరిశ్రమకు కర్ణాటక రాష్ట్రములో కావలసిన ఎక్స్‌పోర్టు ఆర్డర్స్ వుండే, వాటిని బయట దేశాల్లో సంపాదిస్తే కూడా......

**Mr. Speaker :-** Minister for Small Scale Industries will answer your question.

శ్రీ ఎన్.టి. రామారావు :- చాలా మంచి ప్రశ్న వేశారు వెంకటరామి నాయుడు గారు. ఈ నాడు సమాధానము చెప్పవలసిన అవసరము వుంది. మెరక ప్రాంతాలుగా, ఇరిగేషన్ డ్రై ప్రాంతాలలో యీ నాడు యీ సెరీ కల్చర్ అతి ప్రాముఖ్యమైనది. ముఖ్యముగా అనంతపురము జిల్లాలో, మదనపల్లి ప్రాంతములో దీని అభివృద్ధిని గురించి యీనాడు ప్రభుత్వము ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా నేను ప్రత్యేకముగా అనంతపురం జిల్లా కలెక్టరుగావున్న మిసెస్ ఛటర్జీగారికి ఆ జిల్లాలో పరిస్థితి వారికి పూర్తిగా తెలుసును, కనుక ఆమెను సర్‌సిల్క్ కార్పొరేషన్‌కు మేనేజింగ్ డైరెక్టరుగా యేర్పరచడము, సర్‌సిల్క్ అభివృద్ధిని చేపట్టడము, అదేవిధిగా యీనాడు హిందూపూర్‌లో స్పన్ సిల్క్ ఫ్యాక్టరీనికూడా ప్రభుత్వము ఆమోదించడము జరిగింది. పూర్తిగా ఆ పరిశ్రమను ప్రోత్సహించడము జరుగుతుంది. ఏ మాత్రము విస్మరించలేదని మాత్రము గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు, సోదరులు సీతారామ్‌గారు ఉత్సాహముతో అడుగుతున్నారు. నా స్పీచ్‌లోనే వుంది. ఆదిలాబాద్ జిల్లా, శ్రీకాకుళము జిల్లా, అనంతపురము జిల్లాలు పూర్తిగా వెనుకబడిన జిల్లాలు అని, పూర్తి సునిశిత విధానముతో వాటిని ప్రోత్సహించడము జరుగుతుంది. ఈనాడు వారు రిఫ్రిజిరేషన్ డిపార్ట్‌మెంట్ ఒకటి _ అక్కడ ఒక యూనిట్ పెడతారా, ఆ విషయము ఆలోచించండని యిదివరకే వారు చెప్పడము జరిగింది. ఆ విషయము ప్రభుత్వము ఆమోదిస్తుంది, ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :- అధ్యక్షా, గౌరవసభ్యులు సీతారాంగారు అడిగారు. ముఖ్యంగా 329 లో ఒక ప్రశ్న వేయగా డిస్‌అలౌ చేశారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో

ఒక కో-ఆపరేటివ్ పరిశ్రమ తప్ప ప్రైవేటు యిండస్ట్రీస్ ద్వారా చేసి చాలామంది ఇతర ప్రాంతాలవారు వలస పోతున్నారు. యిండస్ట్రియలైజేషన్ పూర్తిగా చేసి. అయితే శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం సంతోషించదగిన విషయం. ఈ సంవత్సరం మిగతా జిల్లాలలోకంటే బిగ్, మీడియం మేజర్ యిండస్ట్రీస్ ఏవయినా యిక్కడ చేపట్టకపోతే చాలామంది వలస పోతారు కనుక మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని యిండస్ట్రియలైజ్ చేయవలసినదిగా కోరుతున్నాను

( ఇంటరప్షన్స్ )

శ్రీ వి. సంజీవరావు (మెదక్) :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చక్కెర పరిశ్రమ గురించి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీని నెలకొల్పడానికి లైసెన్స్ గురించి... అది ఎప్పుడు ప్రారంభించబడుతుందో మాకు (దయచేసి) చెప్పాలి. రెండో విషయం పురుష ఎంటర్‌ప్రైజ్ గురించి ఏమి చెప్పలేదు. ఆ ఎంటర్‌ప్రైజ్‌లో స్పెషల్ స్కీమ్స్ ఏవయినా ఎవాల్వ్ చేస్తారా ? తెలియచేయాలి.

శ్రీ యన్. టి. రామారావు :- అధ్యక్షా, మెదక్ జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ నెలకొల్పాలనే ఉద్దేశంతో ఆలోచన వున్నది అన్న సంగతి గౌరవనీయ సభ్యులకు మనవిచేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో కూడా అటువంటిది ఏదయినా ఏర్పరిస్తే బాగుంటుంది అది ఎక్కడ ఏర్పరుస్తే బాగుంటుంది అనే పటువంటి విధానం ఆలోచించి మాంజిపల్లి, పోచంసెట్టిపల్లి, రంగంపేట, పోర్సెట్టిపల్లి మొదలగు అయిదు ప్రాంతాలలో ఎక్కడ పెడితే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వానికి వుంది. రూ. 10 కోట్లతో కూడిన ఆ పరిశ్రమను వెంటనే ఏర్పాటుచేసే విధానం గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం. నాగలక్ష్మమ్మ :- మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర దగ్గర కొత్తూరులో కొన్ని పరిశ్రమలు వున్నాయి. వాడు స్థానికులను తీసుకోకుండా మద్రాసు, బెంగుళూరు నుంచి లేబర్‌ని ఇంపోర్టు చేసుకొని, ఉద్యోగాలు యిస్తున్నారు. స్థానికులకు సహాయము చేయడానికి ప్రభుత్వము ఏమేమి చర్యలు తీసుకుంటున్నారో తెలుపాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

గౌరవ సభ్యుడు :- శ్రీకాకుళం జిల్లాలో డిఫెన్స్ ఇండస్ట్రీ పెట్టే ప్రతిపాదన వుందని కలెక్టరుగారు చెప్పారు. అది ఎంతవరకు నిజము ?

శ్రీ యు. కృష్ణారావు (నాగావళి) :- ఈనాడు మహిళల సంఖ్య మన రాష్ట్రములో విపరీతముగా పెరుగుతూ వుంది. ఎం.ఎల్.ఏ. ల నియోజకవర్గాలకు వెడితే చాలా యూనిట్స్ స్టార్టు చేస్తున్నారు. మహిళలకు ప్రత్యేకముగా ఏమైనా యూనిట్స్ పెట్టే ప్రపోజల్స్ వున్నాయా, లేదా అని ముఖ్యమంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి :- 1976 లో రీజనల్ ఫండ్స్ క్రింద మెదక్ జిల్లాలోను, మహబూబ్ నగర్ జిల్లాలోను రెండు షుగర్ ఫ్యాక్టరీలు శాంక్షన్ అయ్యాయి.

అయితే మెదక్ జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీ స్టార్ట్ అయింది. కమిషన్ అయిపోయింది. ఇప్పుడు ప్రొడక్షన్‌లోకూడా వుంది. కాని మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రము షుగర్ ఫ్యాక్టరీ స్టార్ట్ కాలేదు. అప్పటి ప్రభుత్వము ఏ ఆలోచనతో మొదలుపెట్టలేదో తెలియదు. ఈ ప్రభుత్వము ఆ విషయము పునరాలోచనచేసి, షుగర్ ఫ్యాక్టరీ అక్కడ ఓపెన్ చేసే దానికి ప్రయత్నము చేస్తుందా ?

మిస్టర్ స్పీకర్ - షుగర్ ఫ్యాక్టరీకి షుగర్ కేన్ వుందా లేదా ?

శ్రీ ఎల్. రవీంద్రనాథ రెడ్డి :- అక్కడ ఆర్.డి.ఎస్. కెనాల్ ఉంది. ప్రస్తుతం కెసి కెనాల్ వుంది షుగర్‌కేన్ డెవలప్‌చేసే అవకాశాలు వున్నాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :- పరిశీలన జరిగింది కాని మహబూబ్‌నగర్ జిల్లా విషయంలో ఒక నిర్ణయం తీసుకోలేదు. మెదక్ జిల్లాలో మాత్రము షుగర్ ఫ్యాక్టరీ పెట్ట డానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. 1,250 మెట్రిక్ టన్నులు పెరడ ఉండేటువంటి శక్తితో కూడినది. కాబట్టి స్థల పరిశీలన జరుగుతోంది దాని విషయములో కూడా త్వరలో ఒక నిర్ణయం తీసుకోబడుతుందని గౌరవనీయ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :- ఆంధ్ర రాష్ట్రములో మార్క్‌ఫెడ్ క్రింద నడిచే యూనిట్స్‌లో కోట్లాది రూపాయల నష్టం వస్తోంది. ఉదాహరణకు కరీంనగర్ యూనిట్స్‌లో కోట్లాది రూపాయలు నష్టం వస్తోంది దీని విషయములో ప్రత్యామ్నాయ ఏర్పాటుచేసి ఎంక్వయిరి వేసి మార్క్‌ఫెడ్ క్రింద ఉపాధికల్పనకు ఏమైనా ప్రయత్నాలు చేస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు - ఇదివరకు మార్క్‌ఫెడ్ విషయములో నష్టాలు వచ్చినమాట వాస్తవమే కాని ఇప్పుడు కట్టుదిట్టమైన పద్ధతిలో సాగుతూవుంది. ఇదివరకు జరిగిన అవకతవకలమీద ఏదైనా రిపోర్టువుంటే తెప్పించి దానిని పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి (చిన్నతరహా పరిశ్రమలశాఖ మంత్రి) :- గ్రామీణ చిన్నతరహా పరిశ్రమల డిమాండ్ గురించి యీ బడ్జెటు సమావేశములో రామచంద్రారెడ్డి గారు, చంద్రమౌళిగారు, జనార్దనరెడ్డిగారు వగైరాలు చాలామంది చర్చించారు. చాలా సంతోషము వారి అమూల్య, అమోఘమైన సలహాలకు తమ ద్వారా వారిని అభినందిస్తు న్నాను. గ్రామీణ ప్రాంతాలలో — చాలా గ్రామాలలో స్వశక్తిపైన వుందామని కొంత మంది పెత్తందార్లు, భూస్వాముల వర్గాల మధ్య స్వయంశక్తితో పోషించుకోడానికి వీలు లేనటువంటి నిర్భాగ్య, దౌర్భాగ్య పరిస్థితులలో వున్నటువంటి కమ్మరి, కుమ్మరి, దొమ్మర, వడ్రంగి, దూదేకుల, హరిజన, గిరిజన వగైరా జాతులయొక్క సర్వవ్యాప్తమైన ఆర్థిక అమంగళాన్ని నిర్మూలించి, వారికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చేటటువంటి కార్యక్రమములో ఒక భాగముగా యీ కుటీర పరిశ్రమలు వున్నాయన్నది తమకు తెలియ కుండా పోలేదు. అనేక రకాల కార్యక్రమాలు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్‌వారి

ఆధ్వర్యములో జరుగుతున్నాయన్న విషయము, వారికి అన్నిరకాలైన సదుపాయాలు సమకూర్చ సందర్భాలు తమకు తెలియకుండా పోలేదు. ఈ గ్రామీణ ప్రాంతాలలో వుండే ఓటువంటి ఇండస్ట్రీస్‌కి మార్కెటింగ్‌కాని, ఆర్థిక స్థోమతకాని, టెక్నాలజీకాని వగైరా కార్యక్రమాలు లేకుండా తరతరాలుగా వారి వృత్తి ద్వారా వున్న యీ వ్యక్తులను ప్రోత్సహించే కార్యక్రమము కాబట్టి యీ కార్యక్రమాలు చేపట్టబడ్డాయన్నది తమకు తెలియకుండా పోలేదు. ముఖ్యముగా తెలుగుదేశము ప్రభుత్వానికి తెలుసు, కేవలము ఒక దేశపు సౌభాగ్యము ఉన్నతమైనటువంటి ధన కనక వస్తు వాహనాల రాసులపైన ఆధారపడి లేదు. ప్రకటిత సంపద అనేటువంటిది వికసితమైన హస్తకళలను, కుల వృత్తిని ప్రోత్సహిస్తేనే సాధ్యమవుతుందన్న ఉద్దేశముతో వీటన్నిటినీ గ్రామీణ, కుటీర పరిశ్రమల ద్వారా 4 శాతము వడ్డీతో. కొంత గ్రాంటులతో యీ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాము. దాదాపు 20 కార్యక్రమాలు — సోప్. హమ్‌గర్, దాంబు, మేట్ వీవింగ్ వగైరా కార్యక్రమాలు చేపట్టడము జరుగుతోంది.

ఈ చేనేత కార్యక్రమాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ఏమైనా ఆర్థిక సదుపాయాలు సమకూర్చాలని, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశముకొద్దీ యీ చేనేత కార్మికులకు సంబంధించి మాస్టర్ వీవర్స్ చేతుల క్రింద వుండేవారికి ఆర్థిక సహాయాన్నిచేసి, సహకార పరిధిలోకి తీసుకు రావలిగే సందర్భములో మాత్రము వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడానికి వీలవుతుందనే ఉద్దేశములో రు. 200 షేర్ ధనము చెల్లించి, రు. 180 ఋణముగా ఏర్పాటు చేయడము. రు. 20 సభ్యుడి నుంచి వసూలు చేసి సహకారరంగములోకి రావడానికి అవకాశాలు కల్పిస్తున్నాము. **అదే** విధముగా చేనేత సహకార సంఘాలకు నూలు సప్లయిచేసే సందర్భములో నూలు కట్టకు రు 2 తక్కువ ధరకు సప్లయిచేసి ఆప్-కో ద్వారా వారు తయారుచేసినటువంటి వాటికి మార్కెటింగు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నటువంటి విషయము తమకు తెలుసు. మాదరనైజేషన్ విషయముతో అధునాతన పద్ధతులలో ఆధునీకరణ లేనిదే యీ కార్యక్రమము సఫలీకృతము కాదనే ఉద్దేశముతో ఆధునీకరణకు సహకార పరిధిలోవున్న సభ్యులకు రు. 5 వేలు ఋణ సౌకర్యము అందచేసే ఏర్పాట్లు వున్నాయి. పాత పద్ధతులతో యీ వస్త్రాలను తయారు చేస్తే యీనాడు మోడరన్ మరమగ్గాలతో కంపీట్ చేయడము కష్టమనే ప్రస్తుతము 1985-86 సంవత్సరములో రాష్ట్రములోని కోస్తా, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో మూడు ఆధునీకరణ చేనేత శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసిన విషయము. **అదే** విధముగా వీరికి, రెసిడెన్స్ కమ్ వర్క్ షెడ్ ఏర్పాటు కార్యక్రమాన్ని, ఈ 2500 చేనేత కార్మికులకు వసతి ఏర్పాటుచేసే సందర్భాలుకూడా తమకు తెలుసు ఈ కార్యక్రమాలతోపాటు నాబార్డ్ నుంచి తీసుకునే పదిన్నర శాతము ఋణ సౌకర్యము ఏర్పాటుచేసే సందర్భములో ఏడు శాతము వడ్డీ రేటుతో ఏర్పాటుచేస్తూ వుండే సందర్భములో అదే వడ్డీ రేటుతో స్టేట్ కోపరేటివ్ అపెక్స్ సొసైటీ ద్వారా డిస్ట్రిక్టు సెంట్రల్ ద్వారా చేనేత సహకార సంఘాలకు ఆర్థిక వనరులను సమకూర్చి తద్వారా వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు

పడడానికి వుపయోగపడే విధానములో యీ ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జెస్ వగైరాల కోసము రాష్ట్ర ప్రభుత్వము మూడు శాతము యీ చేనేత సహకార సంఘాలకు కేంద్ర సహకార బ్యాంకులు చేసే ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్ కార్యక్రమాల క్రింద వారికి కూడా దాదాపు మూడు శాతము రేట్ ఆఫ్ ఇంటరెస్ట్‌తో ఏర్పాటుచేస్తూ వున్నాము. ఈ రకంగా యీ చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చొప్పరి, దూదేకుల వగైరా అనేక రకాల కులవృత్తులకు సంబంధించిన వారికికూడా యీ గ్రామీణ పరిశ్రమల ద్వారా ఆర్థిక సహాయము అందచేయడము, అదే విధముగా గుట్టలలోని రాళ్ళనైనా మట్టి పల్లెను మలచి జీవకళను నింపే శిల్పులకు ఆర్థిక సదుపాయాలు సమకూర్చి, వారిని ప్రోత్సహించేటువంటి కార్యక్రమాలు యీ గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన చేతి వృత్తుల కార్యక్రమాలు వున్నాయి. ఈ సందర్భములో మల్బరీ విషయము గురించి కూడా తమకు తెలుసు. మొత్తము రాష్ట్రములో 100 శాతము మల్బరీలో దాదాపు 90 శాతము మల్బరీ కల్టివేషన్ రాయలసీమ ప్రాంతములోనే వుంది.

చాలా పల్లపు ప్రాంతాలలో నివసించే ఎస్.సి.ఎస్.టి. లకు ప్రత్యేకమైన స్పెషల్ కంపోనెంట్ స్కీములను ఏర్పాటుచేసిన సందర్భాలున్నాయి. తరువాత దాదాపు 74 సీడ్ ఫారాలు, పట్టుమిల్లుల ఉత్పత్తులకు 40, చాకిరేవుల గురించి 52, ఎక్స్‌టెన్షన్ మరియు శిక్షణాకేంద్రాలు 54, సివిల్ యూనిట్స్ 46, పట్టు ప్రయోగశాలలు 11 అంటే బావులు త్రవ్వడానికి, కటింగ్స్, మల్బరీ కల్టివేషన్‌కి కొన్ని సందర్భాలలో ఎరువులు ఏవైనా వస్తే 50 శాతం సబ్సిడీతో సిల్క్ వలలు ఇప్పించడము, రోడ్స్ వేయడం. మోటార్లు ఫిక్స్ చేయడమూ, ఈ రకంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీల గురించి చెప్పాలంటే గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి సామాన్యమైన వ్యక్తులు, నిరుద్యోగులు కాస్త టెక్నాలజీ తెలిసినవారికి లైసెన్సులు. రా మెటీరియల్ సప్లయిచేసే విషయము, మార్జిన్ మనీ జాయింట్ వెంచర్ అనే కార్యక్రమము, ఉన్నతసహా పరిశ్రమల ద్వారా చేపడుతున్న విషయం తెలిసినదే. ఈ సందర్భంలో చేనేత పరిశ్రమలకు సంబంధించికానీ, హస్తకళలకు సంబంధించిన వారికిగాని హాండిక్రాఫ్ట్స్, ఆప్కో ద్వారా చేనేత కార్మికులకు కావలసిన సహాయం అందచేయడం జరుగుతోంది. ఈ రకంగా అనేక కార్యక్రమాలు రైతు ముందుకు రావడానికి ఆస్కారం వుంటుందనే ఉద్దేశంతో చేపట్టడం జరిగింది. 7వ ప్రణాళికలో లూమ్స్ మోడర్నైజేషన్‌కి రు. 83 వేలు, వర్క్ షెడ్‌కి రు.75 లక్షలు, ఇళ్ళకు రు. 75 లక్షలు, శిక్షణా కార్యక్రమాలకుగాను రు. 26 లక్షలు కేటాయించి చేనేత కార్మికులను, హస్తకళలకి సంబంధించినవారిని ప్రోత్సహించి, వారి పరిస్థితులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపట్టిన సందర్భంగా, ఈ డిమాండును సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, ఎన్ని సిక్ యూనిట్స్ వున్నాయి ? వాటిని ఏరకంగా రివైవ్ చేస్తారు ? మాకు తెలిసినంతవరకూ వేలాది సిక్ యూనిట్స్ వున్నాయి. ఏమి చర్య తీసుకుంటారు ?

డా॥ ఎస్. చంద్రమౌళి :- అధ్యక్షా, నెల్లూరులో 1984 లో నవంబర్ మాసంలో తుఫాను వచ్చింది. చేనేత కార్మికులు దానివల్ల ఎఫెక్ట్ అయినారు. ఒక్కొక్క మగ్గానికి రు. 11,000 ఇస్తామని, రు. 550 సబ్సిడి రు. 550 లోన్ ఇస్తామని వాగ్దానంచేసి కనీసం సగంకూడా ఇవ్వకపోగా రు. 150 ఇల్లు పోయినందుకు అని ఇచ్చి, మిగలాడబ్బు ఎగ గొట్టారు. ఈ విషయంలో తగినచర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా, రాష్ట్రంలో మొత్తము 48 వేల 562 యూనిట్స్ వున్నాయి. వాటిలో 25 నుండి 30 శాతం వరకు సిక్ యూనిట్స్. వాటిని రివైవ్ చేయడానికిగాను, రాష్ట్రప్రభుత్వం ఇండస్ట్రియల్ రికన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వగైరా సంస్థలద్వారా ప్రధాన కార్యదర్శి నాయకత్వంలో రిజర్వ్ బ్యాంకు, ఇతర జాతీయం చేయబడిన బ్యాంకుల సహకారంతో ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. కుంటుపడిన పరిశ్రమం స్థితిగతులను పరిశీలించి పునరుద్ధరింపడానికి సూచనలు చేశారు. నెల్లూరు జిల్లాలో నవంబరు 1984 లో వచ్చిన తుఫాను ఫలితంగా నష్టపడిన చేనేత కార్మికులకు ప్రభుత్వం రు 23.87 లక్షలు మంజూరు చేసింది. ఇంతవరకు రు. 15.20 లక్షలు బట్వాడా చేశారు. మిగిలిన రు 8.67 లక్షలు త్వరగా బట్వాడా చేయాలని జిల్లా కలెక్టరును కోరడమైంది

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- అధ్యక్షా, మంత్రిగారు శక్తి, ఆసక్తి, అనురక్తి, భక్తితో చెప్పారు ఎ.పి.ఎస్ ఎస్.ఐ.డి.సి. మీద అంతసద్దృష్టి పడలేదు. ఈ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిమీద శ్రద్ధవహించి నిధులు కేటాయించి, అభివృద్ధి రాష్ట్రంలో పాటిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, నావద్ద గ్రామీణ పరిశ్రమలకు సంబంధించి వున్న విషయం చెప్పాను. రాష్ట్రంలో మొత్తం పల్లెలలో అగ్గి మందులేని అగ్గి పుల్లలుగా వున్న పరిస్థితులలో వాటిని మహత్తరమైన కాంతితో ప్రజ్వరిల్ల చేయాలని గతములో చెప్పాను. ఇండస్ట్రీలకు సంబంధించిన విషయంలో ముఖ్యమంత్రిగారు ఇదివరకే చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేటాయించిన నిధులకి బదులుగా వీలయినంత వరకూ ఆర్థిక వనరులను సమకూర్చుకున్నట్లయితే, తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు.

శ్రీ జె. వెంకయ్య :- చేనేత వృత్తులు దెబ్బతిన్న రోజులలో వికాసము చేస్తామన్నారు. అది ఊహా ? వాస్తవమా ? సొసైటీలు మాత్రము పని చెప్పడము లేదు. నేయించడము లేదు. చేనేత కార్మికులకు నిర్దుష్టముగా ఏమి చేయబోతున్నారు ? చిన్న తరహా పరిశ్రమల నిర్వహణలో చాలా జాప్యము వుంది. నిధులు చాలవు. ఆర్థిక అమంగళము పోవాలంటే ఎక్కువ నిధులు కేటాయించాలి. ప్రతిపక్షాలతో మాట్లాడి బడ్జెటు సవరించే విషయము ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అధ్యక్షా, యిదివరకే చెప్పాను. ఖాదీ విలేజ్ ఇండస్ట్రీల ద్వారా కుమ్మరి, కమ్మరి, వడ్ల, చాకలి వగైరా వారల సంక్షేమ కార్యక్రమాల కోసము, వారి వృత్తుల కోసము రు. 5 కోట్లు కేటాయించాము. అందులో కూడా 4 శాతము రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ తో కొన్నిటికి, మిగిలిన వాటికి గ్రాంటు యివ్వడము జరుగుతుంది. హాండీక్రాఫ్ట్స్ కార్పొరేషన్ ద్వారా, ఆప్కో ద్వారా, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ ద్వారా గ్రామాలలో వారికి ట్రయినింగు ప్రోగ్రాంసు యిచ్చి వారి పరిస్థితులను మెరుగు పరచి, వారు తయారుచేసే వస్తువులు కొనుగోలుచేసి, వారికి మార్కెటింగు సౌకర్యాలు మెరుగుపరచడము జరుగుతుంది. చేనేత కార్మికుల గురించి చెప్పాను. 7వ ప్రణాళికలో రు. 40 కోట్లు ప్రత్యేకముగా చేనేత కార్మికుల పరిస్థితులను మెరుగు పరచడానికి కేటాయించడము జరుగుతుంది.

వారికి నూలు సరఫరా చేస్తున్నాం. మోడర్నైజేషన్ కు డబ్బు ఇస్తున్నాం. మార్కెటు ఫెసిలిటీస్ ఏర్పాటు చేస్తున్నాం. 5 లక్షల చేనేత కార్మికులలో 3 లక్షల 29 వేలమంది సహకార పరిధిలో వుంటే మిగతావారిని కూడ సహకార పరిధిలోకి తీసుకు రావలసి వుంటుంది. వయబుల్ సొసైటీలద్వారా ఈ సొసైటీలకు ఏర్పడిన నష్టాన్ని పూర్తిచేసి వాటి కెపాసిటీని పెంచడానికి మూలధనాన్ని పెంచడం జరుగుతున్నది. చేనేత కార్మికుల పరిస్థితి అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతున్నది.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- 1984 లో వచ్చిన తుఫాను బీభత్సంవల్ల నెల్లూరు జిల్లాలో చేనేత కార్మికులకు తీవ్రమైన నష్టము కలిగింది. దానికి ప్రభుత్వం కొంత డబ్బు సహాయంగా ఇచ్చారు. కనీసం సగంకూడా ఖర్చుపెట్టలేని విషయాన్ని మంత్రిగారు చెప్పారు. సంవత్సరమైనా ప్రభుత్వమిచ్చిన సహాయాన్ని చేనేతకార్మికులకు అందించడంలో యంత్రాంగం విఫలమైనది. పరిశీలించి వారికి సరియైన ఆర్థిక సహాయం అందచేయడానికి తగిన సౌకర్యాలు కలుగచేస్తారా? మహిళలకు చిన్నతరహా పరిశ్రమలద్వారా ప్రత్యేకమైన సహాయాన్ని అందచేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- నవంబరు 1984 లో వచ్చిన తుఫాను బీభత్సంలో చేనేత కార్మికులకు ఏర్పడిన నష్టాన్ని భర్తీచేసి వారికి కావలసిన సౌకర్యాలను సమకూర్చడానికి రు. 23.87 లక్షలు కేటాయించాము. అందులో 15 లక్షలు విడుదల చేయడం జరిగింది. నిజముగా నష్టపోయినవారు అవునా కాదా అనే వెరిఫికేషనులో ఆలస్యమైనది. అనుమానం వున్న కేసులు క్లారిఫైచేసి నిజముగా నష్టపోయినవారిని అధికారులు ధృవీకరించిన తరువాత మిగతా మొత్తం యిచ్చే విషయంలో ఆదేశాలిచ్చాం. బెనిఫిషరీస్ ని ఐడెంటిఫై చేయడంలో జరిగిన ఆలస్యమువల్ల 15 లక్షలు విడుదల చేయడంలో ఆలస్యమయినది. మహిళలకు కావలసిన కార్యక్రమాలు చాలా వున్నాయి. నేషనల్ టెక్స్టైల్ డెవలప్ మెంటు కార్పొరేషన్ద్వారా జరిగే కార్యక్రమం 2 సంవత్సరాలుగా నిలిపివేయబడింది. రు. 2 కోట్లు కేటాయించి 200 మంది మహిళలకు కుట్టు మెషీన్స్ సరఫరాచేస్తూ ఈకార్య

క్రమాన్ని పునరుద్ధరిస్తున్నాం. సీడ్ కార్పొరేషన్ నుంచి విత్తనాల సంచులు 25 లక్షలకు ఆర్డరు అందింది. 200 మందికి చిత్తూరు, రంగారెడ్డి జిల్లాల్లో కావలసిన ఆర్డర్సు పొంది, తద్వారా మహిళలకు ఈసంవత్సరం ఆఖరుకు పని కల్పించాలని కార్యక్రమం పెట్టడమే కాదు, ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీ, లిడ్‌క్యాప్ ద్వారాకాని మహిళలకు కావలసిన కార్య క్రమాలు ఈశాఖలో వున్నాయి వాటిని వుపయోగించుకొని మహిళాభ్యుదయానికి దోహదం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం రామకృష్ణారావు (ఖమ్మం) :- పౌల్ట్రీలు దివాళా తీస్తున్నాయి. ఫీడ్ ధర బాగా పెరిగింది గుడ్ల ధర తగ్గిపోయింది. వారికి ప్రభుత్వము ఏ విధముగా సహా యము చేస్తుంది ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- అది నా శాఖలో రాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పౌల్ట్రీని ఇండస్ట్రీగా డిక్లేర్ చేస్తారా ?

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి :- డెయిరీ డెవలప్‌మెంటు, పౌల్ట్రీ డెవలప్‌మెంటు యీ శాఖ క్రిందకు రావు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- దీనిని ఇండస్ట్రీగా డిక్లేర్ చేస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- దానికి వేరే శాఖ వుంది.

శ్రీ మహమ్మద్ రజబలి :- కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి అని వృత్తి పనివారిని చెప్పారు. అయితే కుమ్మరులు ఒక పరిశ్రమగా పనిచేస్తూ వుంటారు. ఈ పరిశ్రమకు ప్రభుత్వము ఎక్కడైనా భూములను కేటాయించారా ? వారి పరిశ్రమ స్వయంసమృద్ధి కావడానికి సహాయపడ్డారా ? ఇంతవరకు వారికెలాంటి సదుపాయము కలుగలేదని వారు ప్రభుత్వానికి తెలియ చేస్తున్నారు. ఈ విషయము మంత్రిగారికి తెలుసా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- కమ్మరులు, కుమ్మరులు, వడ్రంగి వీరు పనిముట్లు కొనుగోలు చేసుకొనడానికి, వారి వృత్తిని పోషించుకొనడానికి కావలసిన శిక్షణా కార్య క్రమాన్ని ఏర్పాటు చేశాము పనిముట్లు కొనుగోలుకు సహాయము చేస్తున్నాము. వడ్రం గికి భూమి అవసరము లేదు. కుమ్మరి కుండలు తయారుచేయడానికి కావలసిన మట్టి కోసము భూమిని కలెక్టరు ద్వారా పొందడానికి అవకాశము వుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబలి :- కుమ్మరులు మట్టి కావాలని ఎక్కడకు పోయినా తన్నుతున్నారు. అంతా సాగు భూమి. దీనికి భూమి లేదంటున్నారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- కుమ్మరి కుండలు చేయడానికి మట్టి కావాలి. ఈ కి మైన యిబ్బంది వున్నట్లు ప్రభుత్వ నోటీసుకు రాలేదు. మా నోటీసుకు వస్తే తప్పకుండా కుమ్మరులకు అనువైన భూమిని లీజుమీద గాని, ఎలియనేట్ చేయడము ద్వారా గాని, ఏదో విధముగా చట్ట సమ్మతముగా వారికి యిప్పించడానికి ఆక్షేపణ లేదు.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి) :- ఆర్టిజాన్స్ కోసము కొన్ని కాంప్లెక్సులు కట్టారు. వాటిని యెప్పుడు అలాట్ చేస్తారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- వారి వృత్తులకు సంబంధించినంత వరకు అప్పగించే దానికి ఆదేశాలిచ్చాము. ఆర్థిక లోపమువల్ల కొన్ని మూతపడినట్లు తెలుస్తున్నది. కలెక్టరుతో మాట్లాడి బ్యాంక్స్ ద్వారా అవసరమైన ఆర్థిక సహాయముచేసి పునరుద్ధరించడానికి చర్యలు తీసుకొంటాము.

శ్రీ డి. సత్యనారాయణ (గనులశాఖ మంత్రి) :- అధ్యక్షా, గనుల, భూగర్భ శాఖకు సంబంధించిన పద్దులపై పెక్కుమంది సభ్యులు మాట్లాడారు. గనులసంపద, ఉత్పత్తిలో మనరాష్ట్రం భారతదేశంలో ఆరవస్థానంలో వుంది. మేజర్ మినరల్స్ 3, 20 మనరాష్ట్రంలో వున్నాయి. కోల్, లైమ్, స్టోన్, మైకా, యాస్బెస్టాస్, గోల్డ్, డైమండ్స్ మేజర్ మినరల్స్ క్రింద, శ్యాండ్, క్వారి షాబాద్ స్టోన్స్ మొదలైనవి మైనర్ మినరల్స్ క్రింద వస్తాయి మనం వసూలుచేసే సెస్ పూర్తిగా పంచాయితిరాజ్ హెడ్ క్రింద జమచేయబడుతుంది. ఆ ఎమ్ ఆర్.టి. సెస్‌లో 50 పర్సెంటు గవర్నమెంటు ట్రెజరి జమ అవుతుంది. మిగిలిన 50 పర్సంటు కలెక్టరుద్వారా ఆప్రాంతం అభివృద్ధికి ఇవ్వడం జరుగుతుంది. మైనర్ మినరల్స్‌కు సంబంధించి సీనరేజ్ వసూలుచేస్తున్నాము. ఆ డబ్బు పూర్తిగా గ్రామ పంచాయితీలకు ఇవ్వడం జరుగుతుంది. ఏగ్రామ పంచాయితీలలో గనులు వుంటాయో ఆప్రాంత అభివృద్ధికి ఆగ్రామ పంచాయితికి ఇవ్వడం జరుగుతుంది. వీటిద్వారా మనరాష్ట్ర రెవెన్యూకు రెండు సంవత్సరాలనుండి రు. 16 కోట్లనుండి 52 కోట్ల వరకూ వచ్చింది. మా డిపార్టుమెంటుకు సంబంధించి 23 జిల్లాలలో కేవలం 14 జిల్లాలలోనే ఆఫీసులు వున్నాయి. అక్కడే అధికారులు వున్నారుకాని మిగిలిన జిల్లాలలో లేరు. ఆ మిగిలిన 9 జిల్లాలలో కూడా సంబంధించిన ఆఫీసులు ఏర్పాటుచేసి అక్కడిప్రజలకు సదుపాయాలు కలుగచేయటానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తూ ఈపద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. 7-30 p.m.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- బండిమీద ఇసుక తీసుకుని వెళ్ళే చిన్నవాళ్ళమీద కూడా సెస్ వేస్తున్నారు. అటువంటివారిపై సెస్ తీసివేస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ :- ప్రయత్నిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- చిన్న రైతులకు, చిన్నచిన్న వృత్తి పరిశ్రమలు పెట్టుకునేవారికి సహాయం చేస్తామని చెబుతున్న ఈ ప్రభుత్వానికి బండిమీద ఇసుక తీసుక వెళ్ళే చిన్నవారిపై సెస్ తీసివేయటానికి అభ్యంతరం ఏమిటి ?

శ్రీ డి. సత్యనారాయణ :- ఇసుక తీసుకువెళ్ళటం అనేది ఎరుకల కమ్యూనిటీకి వుంది. ఆ కమ్యూనిటివారు సొసైటి ఏర్పాటు చేసుకుని దరఖాస్తు పెట్టుకుంటే వారికి ప్రాధాన్యత ఇస్తాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- దేవుడిచ్చిన మట్టికి డబ్బులు వసూలు చేయడం ఏమి న్యాయం?

(Sri C. Narsi Reddy in the Chair)

శ్రీ డి. సత్యనారాయణ :- దేవుడిచ్చిన మట్టికి వసూలుచేసే డబ్బు, దేవుడిచ్చిన మనిషికే ఖర్చు పెడుతున్నాము

శ్రీ పి వెంకటపతి :- గ్రామాలలో, లోతట్టు ప్రాంతాలలో యీ సెస్ సరిగా వసూలుచేస్తే, తగినంత ఆదాయము వచ్చే అవకాశము వుంది. రాజకీయ పలుకుబడిగల వ్యక్తులు, నదీ ప్రాంతాలలో ఇసుకను లీజుకు తీసుకుని, వారు సబ్-లీజుకు యిచ్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. కంకర, రాళ్ళ కొట్టే ప్రాంతాలలోగాని, ఇసుక తోలుకు వెళ్ళేచోటగాని రావలసిన సెస్ సక్రమముగా వసూలుచేసి, ప్రభుత్వ సంస్థకు జమ అయ్యేటట్లు గట్టి చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. సత్యనారాయణ :- గౌరవ సభ్యుల సూచనను పరిశీలిస్తాము. ఎక్కడైనా ఇల్లీగల్‌గా ట్రాన్స్‌పోర్టు జరుగుతూవుంటే, సీజ్ చేసే పవర్ అధికారులకు యివ్వటానికి పరిశీలిస్తున్నాము. త్వరలోనే చర్యలు తీసుకుంటాము.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- గత ప్రభుత్వము చాలా విలువైన గనులను ప్రైవేటు వారికి లీజుకు యిచ్చింది. దాదాపు రు. 200 కోట్ల ఆదాయము వచ్చే గనులు వున్నాయి. ప్రైవేటు వారికి యిచ్చిన లీజును రద్దుచేసి, ప్రభుత్వమే చేపడుతుందా?

శ్రీ డి. సత్యనారాయణ :- లైసెన్స్ యిచ్చిన తరువాత రద్దుచేయడము జరగదు. రూల్స్‌కు వ్యతిరేకముగా నడిస్తే మాత్రము రద్దుచేసే అధికారము ప్రభుత్వానికి వుంది. కార్పొరేషన్‌కు అధిక ఆదాయము రావటానికి ప్రైవేటు వారికి యిచ్చిన లీజులు రద్దు చేయటానికి కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :- వెస్టు గోదావరి జిల్లాలో చిన్న చిన్నవారు ఇసుక తీసుకొనివెళ్ళి అమ్ముకుంటున్నారు. అటువంటి చిన్న కుటుంబాల వారిపై సీనరేజ్ తీసివేస్తారా?

శ్రీ డి. సత్యనారాయణ :- గ్రామ పంచాయితీలు ఖర్చు చేయడానికి అవి వసూలు చేస్తున్నాము. గ్రామ పంచాయితీలు వద్దు అని అంటే మానుకొంటాము.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :- లోగడ క్వారీ మొదలైన హాస్ట మెటల్ త్రవ్వే లేబర్ వడ్డెరలు చేస్తూవుండేవారు. ఉప్పరలు చేస్తూవుండేవారు. ఇప్పుడు ఆ సొసైటీలకు యివ్వడము రద్దు చేశారు. వాటిని పునరుద్ధరిస్తారా?

శ్రీ డి. సత్యనారాయణ :- వారికే యివ్వడము జరుగుతుంది. ఇచ్చినవి కాన్సిల్ చేయడము జరుగదు.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) :- ఇసుక ఎరుకల కమ్యూనిటీ అమ్ముకుంటూ వుంటారని మంత్రిగారు చెప్పారు. ఎరుకలవారు ఈ వృత్తిలో లేరు. ఎరుకలు తట్టలు బుట్టలు అల్లుకుంటూ వుంటారు.

శ్రీ డి. సత్యనారాయణ : సభ్యులు అడిగిన ప్రశ్న తప్పు. ఇసుక మీద సెస్ వసూలు చేయడంలేదు. సీనరేజ్ మీద వసూలు చేస్తున్నాము. ఎందుకు కమ్యూనిటీవారు ఇసుకను తోలుతారు. వారే ఆ వృత్తిని చేపడుతారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఎరుకలవారే యీ వృత్తిని చేస్తారు. కొంత సొసైటీలుగా ఏర్పాటు చేసుకొని చేస్తే అభ్యంతరం లేదు.

ఒక గౌరవ సభ్యులు :- అన్ని కులాలవారు చేస్తున్నారు.

శ్రీ డి. సత్యనారాయణ :- ఇప్పుడు అన్ని కులాలవారు చేస్తున్నారు. ఎరుకుల వారికి అయితే ఇస్తాము.

( ఇంటరప్షన్స్ )

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) :- నెల్లూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలలో ఎక్కువగా లైమ్‌స్టోన్ వుంది. దానిని దానిని ఉపయోగించుకుంటే సిమెంటు ఫ్యాక్టరీలు పెట్టుకోడానికి అవకాశం వుంది. ఒక సర్వే చేయించి ఎంత లైమ్‌స్టోన్ వుంది, ఎన్ని ఫ్యాక్టరీలు స్థాపించడానికి అవకాశం వుందో పరిశీలింపచేయండి. పోతే గ్రనైట్‌స్టోన్ క్వారీస్‌కు లైసెన్సు యిస్తూచేసే సందర్భములో దానికి సంబంధించిన మిషనరీ వుండేవారికే ఇస్తామని చెబుతున్నారు. నాకు తెలిసినంత వరకు మన రాష్ట్రములో దీనికి సంబంధించిన మిషనరీ ఎవరివద్ద లేదు. తమిళనాడు ఇతర రాష్ట్రాలవారు వచ్చి లైసెన్సులు తీసుకుంటున్నారు కాబట్టి ఆ నిబంధనలను తొలగించి మన రాష్ట్రములో కొంతమందికి అయినా లైసెన్సు విధానం ఉపయోగపడే విధంగా దానిని రూపొందిస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ :- నెల్లూరు ప్రాంతములో ఎక్కడైనా సిమెంటుకు సంబంధించిన మైన్స్ వున్నట్లు సభ్యులు దరఖాస్తుద్వారా తెలియపరిస్తే తప్పకుండా పరిశీలించి దానిమీద సరైన యాక్షను తీసుకుంటాము. గ్రనైట్ విషయం చెప్పారు గ్రనైట్ విషయం సభ్యులకు తెలియకపోవచ్చు. మిషనరీ తమిళనాడులో వుంది అంటున్నారు. చిత్తూరులో కూడ వుంది. ఇప్పుడు మంచి గ్రనైట్ ఫ్యాక్టరీలు నడుస్తున్నవి. కాబట్టి మన రాష్ట్రములో కూడ కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవచ్చును. అటువంటి మిషనరీ తీసుకురావచ్చు. దానికి అభ్యంతరం లేదు. కటింగ్ అండ్ పాలిషింగ్ యూనిట్ మన రాష్ట్రములో ఏర్పాటు చేసుకోవచ్చు.

శ్రీ సిహెచ్ జయరాంబాబు :- గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ళ, సత్తెనపల్లి ప్రాంతాలలో లైమ్ డిపాజిట్స్ వున్నవి. విశాఖపట్నము స్టీలు ప్లాంటుకోసం రిజర్వు చేశామని కొత్తగా ఎవరికి లీజుకు యివ్వడంలేదు. దానివల్ల, స్థానికంగా వున్న పరిశ్రమలకు ఇవ్వకపోవడంవల్ల ఇబ్బందిగా వుంది. మంత్రిగారు ఆ విషయము పరిశీలించి, విశాఖపట్నం స్టీలు ప్లాంటుకు ఎంత లైమ్‌స్టోన్ కావాలో సర్వేచేసి, అంత రిజర్వులో పెట్టి మిగతాది అక్కడ స్థానిక పరిశ్రమలకు కేటాయిస్తారా ? ఆ విషయం పరిశీలిస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ :- తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- బోగస్ సొసైటీలు కొన్ని వున్నవనే నెపములో సొసైటీలకు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతుందా ? బోగస్ సొసైటీలు వుంటే ప్రాపర్ చెక్ చేయవచ్చు అసలు అంటే ఆస్తిపరులు ఒకరిద్దరు పాడుకోవడం జరుగుతోంది. అందువల్ల దానిమీద పునరాలోచనచేసి తాము నిర్ణయం చేయబోతుంటే, ఇది దృష్టిలో పెట్టుకుంటారా ?

శ్రీ డి. సత్యనారాయణ :- సభ్యులు తెలియజేస్తే తప్పకుండా వాటిమీద చర్య తీసుకుంటాము.

డా॥ ఎ. బాలకృష్ణయ్య :- మహబూబ్‌నగర్ జిల్లాలో గోపాల్‌పేట గుట్టల ప్రాంతాలలో యురేనియం వున్నట్లు ఇంతవరకు సెంట్రల్ గవర్నమెంటు ఏరియల్ సర్వే చేయించి డ్రిల్లింగ్ ఆపరేషన్సు చేసింది. యురేనియం వున్నట్లు కనుక్కోవడం జరిగింది. మంత్రిగారికి యీ విషయం తెలుసా ? దానిపైన మన మైనింగు డిపార్టుమెంటు పనిచేస్తున్నదా, మనకు యురేనియం దొరికే అవకాశం వుందా ?

శ్రీ డి. సత్యనారాయణ :- అది వాస్తవమే. మా డిపార్టుమెంటువారు ఇప్పుడు పర్వేలు ప్రారంభించారు దానిని కనుగొనడానికి —

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- మైనింగు గురించి మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ప్రధానంగా రాళ్ళు, కంకర వగైరా సమస్యలు వున్నవి. ఇవి అవసరమైనప్పుడు సొసైటీలకు లభించడంలేదు. ప్రైవేటు కాంట్రాక్టర్సుకు లీజుకు ఇస్తున్నారు. కష్టం చేసేవారికి ఫలితం దక్కడంలేదు. కాంట్రాక్టర్సు లక్షలు సంపాదించుకుంటున్నారు. రోడ్సు వేయాలంటే అవసరమైన మెటల్ దొరకక అత్యధిక రేట్లు చెల్లించవలసి వస్తున్నది. దానిని ప్రభుత్వమే — పేరవ్‌చేసి — వాటిని సమన్వయపరిచి చేసినట్లయితే ప్రభుత్వము ఖర్చు తగ్గించుకోవడానికి అవకాశం వుంటుంది. దానిగురించి ఆలోచిస్తారా ? రెండవది, రాష్ట్రములో ఖనిజ సంపద చాలా వుంది వాటిగురించి సరైన అంచనా ఈ ప్రభుత్వానికి లేదు అందుచేత ఏ లైసెన్సు లేకుండా విలువ అయినటువంటి ఖనిజ సంపదను బ్లాకు మార్కెట్టులో అమ్ముకుంటున్నారు దానిమీద ప్రభుత్వం ఏమిచేయబోతోంది ?

శ్రీ డి. సత్యనారాయణ :- ఖనిజ సంపద విషయములో ప్రభుత్వంవద్ద సరైన రిపోర్టు వుంది. బాక్సయిట్ 600 మిలియన్ టన్స్ వుంది, లైమ్‌స్టోన్ 13 వేల మిలియన్ టన్స్ వుంది, బెరైట్స్ 70 మిలియన్ టన్స్ వుంది. గ్రానైట్ 40 స్క్వేర్ కిలో మీటర్లలో వుంది ఈ విధంగా ఖనిజ సంపద ఎంత వున్నదనేది పూర్తి సమాచారం వుంది. ఆ విషయములో తప్పకుండా చర్య తీసుకుంటాము

శ్రీ పి. ఇంద్రారెడ్డి (కార్మిక మరియు ఉపాధికల్పన శాఖల మంత్రి) :- అధ్యక్షా, ఉపాధి కల్పన శాఖకు సంబంధించిన డిమాండుమీద గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేశారు. ఈ రోజు రాష్ట్రములో రాష్ట్ర ప్రభుత్వ పరంగా కార్మిక శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఒక కోటి 25 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాల చట్టము క్రింద పగడ్బందీగా అమలుపరచి తీసుకువచ్చిన పరిస్థితి వుంది. అదే విధముగా పారిశ్రామిక వివాదాల

చట్టమును అమలుపరచడములో ముఖ్యముగా రాష్ట్రములోని కార్మికుల వైపు రాష్ట్ర ప్రభుత్వము, కార్మిక సిబ్బంది నిలచి వారికి న్యాయము చేస్తున్నవి. అనాదిగా యజమానుల నుండి వైఖరివల్ల, గత ప్రభుత్వాల నిర్లక్ష్యమువల్ల యేర్పడిన సమస్యలను తెలుగుదేశము ప్రభుత్వము వచ్చిన తరువాత పకడ్బందీగా వారు ప్రకటించిన లాకౌట్లను, లేఆఫ్లను నిషేధిస్తూ, ఏ యాజమాన్యానికికూడా రాష్ట్రములో ఆమోదముద్ర వేయకుండా, ఏ యాజమాన్యము కొమ్ము కాయకుండా, ఏ యాజమాన్యము యింటరెస్టు కాపాడకుండా కార్మికులను బలపరుస్తూ, వారి శ్రేయస్సు కొరకు కార్మిక శాఖ పనిచేస్తున్నది. కార్మిక శాఖలో సిబ్బంది తక్కువగా వున్నారని కొంతమంది సభ్యులు అన్నారు. వారితో ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు రాష్ట్రములో 75 మందికి పైగా ఫీల్డు ఆఫీసర్లను, లేబరు ఆఫీసర్లను మంజూరు చేయడము జరిగింది. ఉన్నటువంటి తక్కువ సిబ్బందితో క్లిష్టమైన తరుణములో కనీస వేతనాలు అమలుపరచడములోగాని, కార్మికుల బాగోగులు చూడడములో గాని భారత దేశములో రాష్ట్ర ప్రభుత్వము ముందంజ వేస్తుందని తెలియజేస్తున్నాను. కొంతమంది చెప్పారు, పెట్టుబడిదారుల యింటరెస్టును కాపాడడానికి కమీషనరుగావున్న పార్థసారథిగారిని బదిలీ చేయడము జరిగిందని. రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసు. అధికార్లు ఒక పనిముట్టులాంటివారు. ఆ పనిముట్టును యెలా ఉపయోగించుకోవాలో రాష్ట్ర ప్రభుత్వానికి బాగా తెలుసు. ఆ పార్థసారథిగారిని యీనాడు కమర్షియల్ టాక్సెస్ కమీషనరుగా నియామకము చేయడము జరిగింది. దానిని అన్యథా భావించకూడదు. ఈనాడు యిచ్చినటువంటి సూచనలను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వ పరంగా కార్మికశాఖ కర్తవ్యవంచన చేయకుండా కార్మికుల శ్రేయస్సును కాపాడడానికి తప్పకుండా ప్రయత్నిస్తుందని, వారిచ్చిన సూచనలను తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వము గమనములోకి తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఉపాధి కల్పన విషయములో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలనే విషయములో సూచనలు చేయడము జరిగింది. అలాంటి సూచనలతో వారు కట్ మోషన్సు యిచ్చారు. కార్మికశాఖ కార్మికుల కొరకు పనిచేస్తుందని, వారి శ్రేయస్సు కొరకు, వారికి న్యాయము చేకూర్చడానికి పని చేస్తుందని తెలుపుతూ, వారిచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, యీ డిమాండును పాసు చేయవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- నేను నా ఉపన్యాసములో ఒకవిషయం చెప్పాను. దానిని గురించి కార్మికశాఖ మంత్రిగారు ఎక్కడా జవాబు చెప్పలేదు. ఉపాధి కల్పనశాఖ మంత్రిగారే ఉపాధి కల్పనకోసం ఒక షాబాదు స్టోన్ పాలిషింగు యూనిట్ కోసం లోను తీసుకొనడం జరిగింది. లోను తీసుకున్న తరువాత ఆ యూనిట్‌ను అమ్మివేయడం జరిగింది. మార్జిన్ మనీ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో ఇంకా కట్టలేదు. అది వాస్తవమా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఇది వ్యక్తిగతమైన విషయం. అయినా నేను ఆ కంపెనీ యజమానిని. అప్పు తీసుకున్నమాట నిజం. అప్పు తీసుకొని దానిని నేను నడిపిస్తూనే

వున్నాను. నేను అమ్మి వేశానని సభ్యులకు తెలిసినట్లు చెబితే ఎలాగ ? నా వ్యక్తిగతమైన విషయంలో సభ్యులు ఆవిధంగా చెప్పడం భావ్యంకాదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- మంత్రిగారు ఏమైనా

**Expunged as ordered by the Chair.**

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :- అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు మాట్లాడుతూ మంత్రి

**Expunged as ordered by the Chair.**

అని చెప్పడము జరిగింది. ఆ మాటను ఎక్స్‌పంజ్ చేయవలసిన అవసరమువుంది.

ఛైర్మన్ :- అవి ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సంగీత టెక్స్‌టయిల్ అనే కంపెనీ హయత్ నగర్ తాలూకాలో నా నియోజకవర్గములో, అడవిలో వుంది. దానిలో 12, 13 సంవత్సరాలు లేనటువంటి చిన్న పిల్లలు పని చేస్తున్నారు. అది గుట్టలలోవుంది కనుక అక్కడికి ఎవరూ పోవడానికి ఆస్కారము లేదు. వారు మన నుంచి విద్యుచ్ఛక్తి తీసుకుంటూ, మన నుంచి నీరు వాడుకొంటూ, మన దగ్గర నుంచి లోన్సు ఎవైల్ చేస్తూ, మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాల నుంచి వర్కర్స్‌ను తీసుకొనివచ్చి, వారిని రూములలోవుంచి బైటకు రాకుండా చేసి, వారిచేత వెట్టిచాకిరీ చేయించుకొంటున్నారు. చిన్న చిన్న పిల్లలను తీసుకొనివచ్చి చైల్డు లేబరుచేత పని చేయించుకొంటూ, వారికి సరయిన వేతనాలు యివ్వడము లేదు. నేను యింతకుముందుకూడా మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాను. దానిమీద ఎటువంటి చర్య తీసుకున్నారు ? ఇక్కడివారిని పనిలోకి తీసుకునేదానికి సరయిన చర్యలు తీసుకుంటారా ? ఈ విషయము నేను గత అసెంబ్లీలోకూడా చెప్పాను. డిఫెన్సుకు సంబంధించినటువంటి రిజర్వుడు జాబ్సు మన రాష్ట్రానికి సంబంధించిన కోటా 75 వేల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. డిఫెన్సుకు సంబంధించిన అధికారులు యిక్కడికి పదేపదే సెలక్టు చేసుకొనడానికి వస్తున్నారు. కాని ఉపాధి కల్పన శాఖనుంచి సరయిన ప్రచారము లేక వారికి క్యాండిడేట్సు దొరకడము లేదు. నేను పోయిన బడ్జెటు సమావేశములోకూడా యీ విషయము చెప్పాను. దానిమీద ఏమి చర్యలు తీసుకున్నారు ? మన రాష్ట్రానికి రిజర్వు చేసినటువంటి ఆ 75 వేల ఉద్యోగాలను ఏ రకముగా పూర్తిచేస్తారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- సంగీత టెక్స్‌టయిల్ కంపెనీలో పనిచేసే సిబ్బంది విషయంలో ఆ యజమాని కొన్ని తప్పులు చేయడం జరిగింది. వారికి కార్మిక శాఖవారు నోటీసులు ఇవ్వడం జరిగింది. వారినుంచి జవాబు రావలసి వుంది. డిఫెన్సు సంస్థలలో స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చే విషయం చూస్తే మెదక్ జిల్లాలో ఎంప్లాయిమెంటు ఎక్చేంజీలో పేర్లు నమోదు చేయించుకున్నవారిని పిలిపించి వారికి ఉద్యోగాలు ఇచ్చేట్లు చూస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇక్కడున్నటువంటి డిఫెన్సు కంపెనీలలో ఎవరికి ఉద్యోగాలు ఇస్తున్నారని నేను అడగలేదు. ఆర్మీ, నావీ, ఎయిర్‌ఫోర్స్, బి.ఎస్.ఎఫ్. సి.ఆర్.పి. లలో రాష్ట్రాలవారీగా, పాపులేషనువారీగా రిజర్వు చేశారు. మన రాష్ట్రానికి రిజర్వు చేసినకోటా మనం యుటిలైజు చేసుకోలేదు. మన రాష్ట్రానికి 75 వేలు

ఎంప్లాయిమెంటు రిజర్వుచేస్తే క్యాండిడేట్స్ లేక ఖాళీగా వున్నాయి. అది మంత్రిగారిదృష్టికి వచ్చిందా ? నేను పోయిన అసెంబ్లీలోకూడా ఈ విషయం చర్చించాను. ముఖ్యమంత్రి గారిని పర్సనల్‌గా కలసి లెటరుకూడా ఇచ్చాను. దానిమీద ఇంతవరకు ఏమైనా యాక్షను తీసుకున్నారా లేదా ? ఆ ఎంప్లాయిమెంటు గురించి మనం ప్రచారం చేయాలి. వారు ఇంటర్వ్యూలకు పిలిచినప్పుడు విరివిగా ప్రచారంచేసి క్యాండిడేట్స్ ఆ జాబ్సుకు పోయేటట్లుగా మీరు ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా లేదా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- దీనిని గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరుగలేదు. ఇప్పుడు సభ్యులు చెబుతున్నారు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- నేను పర్సనల్‌గా కలిసాను. చీఫ్ మినిష్టరుగారికి లెటరు ఇచ్చాను, పోయిన అసెంబ్లీలో ఈ ఇష్యూ రెయిజుచేసాను. దానిమీద ఇంతవరకు ఏమి చర్యలు తీసుకున్నారు ?

ఛైర్మన్ :- వారు చెప్పింది నోటుచేసుకొని పరిశీలించండి.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :- నేను అసెంబ్లీలో చెప్పాను. రికార్డ్సులో వుంది.

ఛైర్మన్ :- మీరు చెప్పింది మంత్రిగారు విన్నారు, నాకు తెలియదని అంటున్నారు. ఇప్పుడైనా నోట్ చేసుకొని పరిశీలించండి అని చెబుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- గౌరవ సభ్యులు చేసిన సూచనను ప్రభుత్వ పరంగా పరిశీలిస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, నేను యింతకుముందు మాట్లాడుతూ ఇ.ఎస్.ఐ. హాస్పిటలు గురించి చెప్పాను. దానిని గురించి మంత్రిగారు తమ సమాధానములో ఏమీ చెప్పలేదు. 1978 లో అది మెడికల్ డిపార్టుమెంటు ఆధీనములో వుంది. 1978 లో బైఫర్‌కేట్ అయినాయి. తరువాత ఇ.ఎస్.ఐ. హాస్పిటల్సు ఏ ఏ సెంటర్సులో కావాలో అని చూడకుండా వచ్చిన ఆదాయాన్ని మిగిల్చి, వేరేవాటికి డైవర్టు చేస్తున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయలు డైవర్టు చేసారు. దానిని గురించి మంత్రిగారు ఏమి ఆలోచన చేస్తున్నారు ? ప్రభుత్వము ఏమి నిర్ణయము చేసింది. ప్రతి ఇండస్ట్రీలో పర్మనెంటు లేబరు, కాంట్రాక్టు లేబరు అని వుంటున్నారు. 2 వేల మంది పర్మనెంటువారు వుంటే, 3 వేల మంది కాంట్రాక్టు లేబరును తీసుకొని, తక్కువ జీతాలు యిస్తున్నారు. దానివల్ల పర్మనెంటువారికి దెబ్బతగులుతున్నది. జీతాలు తక్కువ, పని మాత్రం పర్మనెంటువారు చేసేది తీసుకొంటున్నారు. ఈ విషయములో మీ ఆలోచన ఏమిటి ? ట్రైనింగు పిరియడు 2, 3 సంవత్సరాలు పెడుతున్నారు. దానిని సంవత్సరానికి లిమిట్‌చేసి, వారికి కన్సోలిడేటెడ్ పే కాకుండా, రెగ్యులర్ పే యిప్పించడానికి ప్రయత్నము చేస్తారా ? లేబరు కోర్టులు ఎక్కువ చేయాలని చెప్పాము. సర్కారు జిల్లాలలో రెండు, రాయలసీమలో ఒకటి, మొత్తము తెలంగాణాకు హైదరాబాద్‌లో ఒకటి పనిచేస్తున్నాయి. వరంగల్‌లో ఒక లేబరు కోర్టు పెట్టాలనే ఆలోచన వుండేది. అది పెడుతున్నారా, లేదా ? హైదరా

ఫాస్ట్‌లో చాప పెరిగిపోయాయి, కేసులన్నీ పెండింగులో వుండిపోతున్నాయి. సంవత్సరాలు గడిచిపోతున్నాయి. అలాంటప్పుడు ఆ పెంపుకు కోర్టులను ఆశ్రయించడానికి ఏమైనా ప్రయత్నము చేస్తున్నారా ? మ్యుటేషన్ మీద ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేస్తున్నారు. 200, 300 రూపాయలు సంపాదించే వాడిమీద ఆ టాక్సు వసూలు చేస్తున్నారు. దానిని గురించి మునిసిపల్ అధికారులతో మాట్లాడి ? వెంటనే దానిని రద్దు చేయడానికి, వారి నుంచి వసూలు చేయకుండా వుండుటకు ప్రభుత్వము నిర్ణయము తీసుకొంటుందా ?

8-00 p.m.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- ఈరోజు ఇ.ఎస్.ఐ. ఆస్పత్రులకు సంబంధించిన డిమాండు పైన చెప్పడంలేదు - వేరే డిమాండుమీద వుంది. కాంట్రాక్టు లేబర్ విషయంలో ప్రభుత్వము తీవ్రమైన చర్యలు తీసుకుంటుంది. కాంట్రాక్టు లేబర్ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకనే ఆ చట్టంపైన చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నది. కాంట్రాక్టు లేబర్ కార్మికులకు పూర్తి రక్షణ కల్పించడానికి - యాజమాన్యంతో తగాదా వచ్చినప్పుడు యాజమాన్యంతో మాట్లాడి, కార్మికులకు రక్షణ కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము. పెండింగులో వున్న వివాదాలు పరిష్కరించడానికి మూడు లేబర్ కోర్టులు స్థాపించడానికి ప్రయత్నం జరుగుతున్నది. ప్రావిడెంటు ఫండ్, పోనస్ విషయంలో మునిసిపల్ మంత్రితో మాట్లాడి చర్య తీసుకుంటాము. టర్నోవర్ విషయంలో కూడా పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. రామకిషన్‌రావు (చొప్పదండి) :- ఎస్మా చట్టం విషయంలో తెలుగుదేశం వైఖరి ఏమిటి ? ఆంధ్ర, కర్నాటక ప్రభుత్వాలను సంప్రదించే ఈ చట్టం పెట్టామని పార్లమెంటులో చవన్‌గారు చెప్పారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు వాకౌట్ చేస్తే తెలుగు దేశంవారు సమర్థించారు. ఎస్మా చట్టాన్ని సమర్థిస్తే కార్మికుల పక్షం వుండడమా అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించామని చవన్ అన్న దానిని మీరు ఖండించలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- రాష్ట్ర ప్రభుత్వం బలహీనంగా వున్న కార్మిక చట్టాలను బలంగా వుండేట్లు చేయాలన్న ఉద్దేశంతో వున్నది. పార్లమెంటులో ఎస్మా చట్టం విషయంలో కార్మికులకు వ్యతిరేక వైఖరి ఏమీ లేదు.

శ్రీ మహమ్మద్ జానీ :- కార్మిక ఉపాధి కల్పన గతంలో కూడా ఎక్కువ దీర్ఘమైన చర్చకు ప్రత్యేకంగా కార్మికులు తరలించి సూచనలను, ఇచ్చినా పరిగణించి దుర్భరత్వ స్థితి ... వారికి జవాబు ఇచ్చారు. లక్షలు వున్న నిరుద్యోగులకు ఏమి చేస్తున్నది తెలపలేదు. ప్రతిపత్తి సమస్యను ఆ పద్ధతి చేస్తున్నాము అంటున్నారు - దానిని వ్యవసాయ కూలీల విషయంలో శిల్పా, ఆమలు చేస్తారో చెప్పాలేదు. గ్రామాలలోని వెళ్ళి అమలు చేసే అధికారులు ఎవరు వున్నారు ? షాపు, హోటల్స్ వాటిలో పనిచేసే వేతనాలు చట్టం ప్రకారం ఇస్తున్నారు ? లేబర్ అధికారులకు మీరు ఇచ్చే ఆదేశాలు ఏమిటి ? వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడానికి మీకు యంత్రాంగం ఏది ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- లేబర్ వెల్ఫేర్ రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము ఉమ్మడి విషయం. కేంద్ర ప్రభుత్వం ఆమోదం కావాలి. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల విషయంలో నేను అంగీకరిస్తున్నాను - సిబ్బంది కొరత వల్ల ఆలస్యం జరుగుతున్నది. 70 మంది లేబర్ ఆఫీసర్లను [illegible] వైతన్య వంతంగా 70 మంది అధికారులకు వేసిన [illegible] ఎంప్లాయిస్ విషయంలో ఒక స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ [illegible] ఎంప్లాయిస్ అమలు జరపడానికి, న్యాయమైన వేతనాలు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం [illegible] తీసుకుంటుంది.

శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :- ఒక కార్మిక నాయకుడు [illegible] యూనియన్ [illegible] నాయకుడిగా ఉండడానికి చట్టం చేస్తారా? [illegible] చేయరాదు. ఇలాంటి చట్టం తీసుకువస్తారా?

శ్రీ నాయని నరసింహారెడ్డి :- [illegible] ప్రభుత్వం లేబర్ కమీషనర్ ఆఫీసు [illegible] లేబర్ ఆఫీసు [illegible] ప్రభుత్వం [illegible] ఆఫీసు కార్యాలయ నిర్మాణానికి [illegible] రూపాయలు మంజూరు చేశారు. మంత్రి చొరవ తీసుకుని ఆ భవనం [illegible] ఏర్పాటు చేస్తారా? లేబర్ కాంట్రాక్టు విషయంలో కమిటీకి మీ [illegible] నారాయణరావు [illegible] చైర్మన్ ఆ కమిటీని ఇప్పుడు నామరూపాలు లేకుండా చేశారు. ఆ కమిటీని వేసే ఏర్పాటు చేస్తారా? 240 రోజులు పూర్తిచేసిన కాజువల్ లేబర్ను పర్మినెంట్ చేసే ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- కాంట్రాక్టు లేబరుకు [illegible] వేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. నూతనంగా కమిటీ వేయడానికి ప్రభుత్వం [illegible] 240 రోజులు పూర్తిచేసిన వారిని పర్మినెంట్ చేయడానికి [illegible] వారికి న్యాయం జరుగుతుంది. [illegible] ఆఫీసు [illegible] ఆఫీసు భవన నిర్మాణం [illegible] జరుగుతుంది. [illegible] రావుగారు చెప్పిన విషయంలో ప్రభుత్వానికి అటువంటి ఆలోచన ఏమీలేదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :- ఈ డిమాండ్స్ను ఓటింగ్కు పెడితే బాగుంటుంది. తర్వాత డిమాండ్స్కు కూడా [illegible] లేబర్ డిమాండ్స్ [illegible] వీటిని ఓటింగ్కు పెట్టండి.

(అంతరాయములు) [illegible]

చైర్మన్ :- [illegible]

శ్రీ [illegible] గోపాలకృష్ణ :- ఈనాడు కార్మిక సంక్షేమం [illegible] ఆలోచిస్తున్నది. ఇటువంటి ప్రభుత్వంలో [illegible] ఆఫీసులో [illegible] లోను వున్నాయి [illegible] అని [illegible] పనిచేస్తున్నారు. [illegible]

మాత్రమే పెన్షన్‌కన్నా తక్కువ యెప్పుడో 20 సంవత్సరముల క్రింద ఫిక్స్ చేసినది ఇస్తున్నారు. దానిని మినిమమ్ వేజస్‌లో రు. 150 కేటాయించి వీరందరినీ ఆదుకుంటారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- గౌరవ సభ్యుల సూచన పరిశీలిస్తాను.

Chairman : The question is :

To reduce the allotment of Rs. 44,24,68,000/- for Industries by Rs. 100/-

(a) For not providing adequate funds to each Sector Industries;

(b) For not establishing one industries growth centre in each District.

To reduce the allotment of Rs. 44,24,68,000/- for Industries by Rs. 100/-

(a) For not implementing Nucleus Industrial Complex in Medak district based on Dr. Vepa Committee

(b) For not starting the construction of Sugar Factory in Public Sector at Medak inspite of obtaining licence by Nizam Sugar Factory.

To reduce the allotment of Rs. 44,24,68,000/- for Industries by Rs. 100/-

మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ ఇంతవరకు పని ప్రారంభం కానందుకు నిరసనగా.

Chairman :- Cut Motions were negatived

Chairman :- The question is :

To reduce the allotment of Rs. 11,24,61,000/- for Village and Small Industries by Rs. 100/-

For not encouraging the Cottage Industries by purchasing the produce through the Government Agencies.

To reduce the allotment of Rs. 11,24,61,000/- for Village and Small Industries by Rs. 100/-

నెల్లూరుజిల్లా గూడూరు పట్టణంలోవున్న సిరామిక్ ఫ్యాక్టరీని ఆధునికం చేయకుండా 300 మందికి పైగావున్న కార్మికులను 150 మందికి తగ్గించడమేగాక, నేడు మూతవేయుటకు పూర్వరంగాన్ని సిద్ధపర్చి, నేడు పనిజేస్తున్న ఆ 150 మంది కార్మికులనుగూడ నిరుద్యోగంపాలు చేయుటను నిరోధించ లేకపోతున్న ఏ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. వారి చర్యను, చిన్నతరహా పరిశ్రమలశాఖయొక్క నిర్లిప్తతకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,24,61,000/- for Village and Small Industries by Rs. 100/-

రాష్ట్రం మొత్తంపైన చేనేత పనివారికి, పనులు కల్పించక మరియు డి.ఆర్.డి.ఏ. స్కీము ఋణాలు మంజూరు చేయించని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకై.

Chairman : Cut motions were negatived

Chairman : The question is :

Sri K. Bapiraju, Sri R. Damodhar Reddy, Sri Shivarao Shetkar

To reduce the allotment of Rs. 7,25,30,000/- for Mines and Minerals by Rs. 100/-

(a) For not protecting mineral wealth by streamlining the Government Agencies;

(b) For unsatisfactory functioning of Mining Corporation.

To reduce the allotment of Rs. 7,25,30,000/- for Mines and Minerals by Rs. 100/

ఫిరంగిపురం కొండరాయి (గుంటూరుజిల్లా) మైనింగు సెస్సు సక్రమంగా వసూలు చేయనందుకు నిరసనగా.

Chairman : Cut Motions were negatived

Chairman : The question is :

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

(a) for not constructing sufficient number of houses for worker of various factories;

(b) for not providing employment to local people.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్సులో భాగంగా పనిచేస్తున్న పోలీసు ఐ.జి.పి. ఆఫీసులోని ప్రెస్సు వర్కర్స్‌ను ట్రేడ్ యూనియన్ హక్కులు లేకుండా చేయుటకు పోలీసులకు అప్పజెప్పినదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రం మొత్తంపైన, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను కూలి రేట్లను పునర్నిర్ణయించి అమలు జరిపించిన ప్రభుత్వ ఉదాసీన వైఖరిని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

విశాఖజిల్లా, అనకాపల్లి, పురపాలకసంఘం 1981లో నియమించుకున్న 40 మంది ఎన్.ఎం.ఆర్. మునిసిపల్ వర్కర్లను, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుగారు, యింతవరకు ఆ పదవులను అనుమతిస్తూ ఉత్తర్వులు పంపనందుకు నిరసన వ్యక్తం చేయుటకు.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రములోని అన్ని నియోజకవర్గములలో ఉపాధికల్పనకు ఐ.టి.ఐ. లను ప్రభుత్వము ఇంతవరకు ఏర్పాటు చేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఆఫీసులలో జరుగుతున్న అక్రమాలను, అవినీతిని అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,76,1200/- for Labour and Employment by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఆఫీసులో హరిజన, గిరిజన, వెనుకబడిన కులాలవారి లిస్టులను పంపకుండా ఇతరులకు, పయిరవీ కార్డుపై పంపుతున్నందుకు నిరసనగా.

Chairman : Cut Motions were negatived

Chairman : The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 44,24,68,000 under Demand No. XII-- Industries".

"That the Government be granted a sum not exceeding Rs. 11,24,61,000 under Demand No. XIII-- Village and Small Industries."

"That the Government be granted a sum not exceeding Rs. 7,25,30,000 under Demand No XIIII--Mines and Minerals."

"That the Government be granted a sum not exceeding Rs. 15,76,12,000 under Demand No. XXV--Labour and Employment."

That Motions were adopted and the Demands were granted.

## ANNUAL FINANCIAL STATEMENT (Budget)
## FOR 1985 - 86
## DEMANDS FOR GRANTS

Social Welfare

Tribal Welfare

Women and Child Welfare

శె. ప్రతిభాభారతి (సాంఘిక సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి) :- అధ్యక్షా, "1985-86 సంవత్సరమునకు సాంఘిక సంక్షేమ అభ్యర్థన నెంబరు 27 క్రింద రు. 261,83,49,000 ల మేరకు ప్రభుత్వమునకు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను".

"అభ్యర్థన నెంబరు 29 స్త్రీ. శిశు సంక్షేమం నిమిత్తం రు 24,40,93,000 ల మేరకు ప్రభుత్వమునకు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను".

గౌరవ సభ్యులు చర్చించేముందు ఒక చిన్న సవరణ వుంది.

"సాంఘిక సంక్షేమశాఖ డిమాండ్ నెంబరు 27 ఉప డిమాండ్ వెనుకబడిన తరగతుల సంక్షేమంలో తెలుగు ప్రతి 9వ పేజీలో, ఇంగ్లీషు ప్రతి 10వ పేజీలో చివరి పేరా వృత్తిపరంగా వెనుకబడిన తరగతులవారి ప్రణాళికా సదుపాయాలు కోసం ఆర్థిక సహాయం అన్న అంశంలో రు. 5,000 లకు బదులుగా రు. 56,000 లుగా సరిదిద్దుకో వలసిందిగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను".

"మహిళా సంక్షేమశాఖ డిమాండు 29 లో తెలుగు ప్రతి 2వ పేజీలో, ఇంగ్లీషు ప్రతి 2వ పేజీలో మొదటిపేరా 10వ వరుసలో 45,900 మందికి బదులుగా 3,29,290 మందిగా సరిదిద్దుకోవలసిందిగా తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను".

శ్రీ జి. రామారావు (గిరిజన సంక్షేమశాఖ మంత్రి) :- అధ్యక్షా, "1985-86 గిరిజన సంక్షేమశాఖ డిమాండు నెం. 28 క్రింద రు. 56,17 19,000 లు మేరకు ప్రభుత్వము నకు మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను".

Chairman :- Demands moved.

Sri P. Ramachandra Reddy :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

(a) For not giving the scholarship to the Backward Class students on par with the S.C. and S.T.Students

(b) For not constructing Hostel buildings in all the places.

Chairman : Cut motion moved.

Sri N. Raghava Reddy :- Sir, I beg to move :
Sri A. Lakshminarayana

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

ప్రభుత్వం నడుపుతున్న హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులు మొదలగు విద్యార్థుల హాస్టల్సులో వున్న విద్యార్థులకు తగిన మొత్తాలు కేటాయించకుండా వారి చదువులపై గూడా ఏవి మైన ఆలోచాయిషి లేక తమ్ముపశాతంలో పాసవుతున్నా పట్టించుకోని దానికి నిరసనగా.

Chairman : Cut motion moved

Sri J. Venkaiah : Sir, I beg to move :

To reduce the allotment of Rs, 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా, నిడుమోలు నియోజక వర్గంలోని, వేములమడ గ్రామం పేదలకు 1977 లో యింటి పట్టాలు పంపిణీచేసినా, ఆ స్థలాల లెవెలింగుకు అవసరమైన నిధులు మంజూరు కానందున, ఆస్థలాల్లో పేదలు యిల్లు కట్టుకోలేని దుస్థితిని కల్పించిన ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా నిడుమోలు నియోజకవర్గంలోని బొల్లపూడి రజకులు, ఖాజీ పెనమద్రు హరిజనులు, బి.సి. లకు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా వున్న యిళ్ళస్థలాల సమస్యను పరిష్కరించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

కృష్ణాజిల్లా, నిడుమోలు నియోజకవర్గంలో చల్లపల్లి మండలంలోని నిమ్మగడ్డ గ్రామ హరిజనులకు 1974 నుంచి అపరిష్కృతంగా వున్న యిండ్ల స్థలాల పట్టాల సమస్యను పరిష్కరించని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

నిడుమోలు నియోజకవర్గంలో గత యిరవై సంవత్సరాలనుండి హరిజనులకుగాని, యితర బలహీనవర్గాల వారికిగాని యిండ్లస్థలాలు కేటాయించడంలోనూ, వాటిని లెవలింగు గ్రాంటు మంజూరు చేయడంలోనూ జరుగుతున్న జాప్యాన్ని నిరసనగా.

Chairman : Cut Motions moved :

Sri P. Venkatapathi :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా ఎలమంచిలి మండలం దాసిపల్లి గ్రామంలో హాస్టల్ వసతి గృహముల వార్డెను నిధులను దుర్వినియోగం చేస్తున్నందుకు, చర్య తీసుకోనందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri C. Vithal Reddy :- Sir, ! beg to move :

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

మెదక్‌జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణము చేయటానికి స్థల సేకరణ సేకరించి జిల్లా కలెక్టర్‌గారు ఎంపికచేసి రిపోర్టు పంపించుటలో జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Dr. R. Ravindranatha Reddy :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 261,89,49,000/- for Social Welfare by Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలో రాజోలి, ఉండవెల్లి, నల్లూరు, అలంపూర్‌లలో సోషల్ వెల్‌ఫేర్ హాస్టల్స్‌కు శాశ్వత భవన నిర్మాణము జరగనందుకు.

Chairman :- Cut Motion moved.

Sri D. Chinna Malliah : Sir I beg to move :

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

డి.ఆర్.డి.ఏ. పంపకములో మొదట సమితికి 1,000 మందికి ఇస్తామని ప్రభుత్వము ప్రకటించి, ఆతరువాత 200 మందికి ఇస్తామనటము పేదలకు జరిగిన, కలిగిన బాధకు నిరసనగా.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

ఇందుర్తి నియోజకవర్గంలో ఎస్.సి. మరియు బి.సి. హాస్టల్ భవనముల నిర్మాణములు చేపట్టనందుకు, క్రొత్త హాస్టల్‌లు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

కొన్ని పాఠశాలలలో విద్యార్థులకు ఉచిత వేతనాలు రానందుకు నిరసనగా.

Chairman : Cut Motions moved.

Sri B. Venkateswara Rao :- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా మధిర, వైరా గ్రామాలలోని హరిజన హాస్టల్స్ కూలిపోవడానికి సిద్ధంగావున్న అద్దె కొంపలలో నిర్వహిస్తూ విద్యార్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని గడుపుతున్నప్పటికి సరియైన భవనాలలో ప్రొవైడ్ చేయడంలో విఫలిత చెందుతున్నందుకు కనీసం ప్రజలు కోరుతున్నట్లుగా ఖాళీగావున్న ఎన్.ఎస్.సి. వారి భవనాలు రాబట్టటంలో విఫలత చెందినందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri B. Bal Reddy : Sir I beg to move :

To reduce the allotment of Rs. 261,83,49,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ వృద్ధాప్య పింఛనును సక్రమముగా జరుపక, అందరికి అందించకుండా జాప్యము చేయుచున్నందులకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri P. Ramachandra Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,17,18,000/- for Tribal Welfare by Rs. 100/-

(a) For Providing Schools in every Tribal Village.

(b) For not electrifying the Tribal Villages on priority basis.

Chairman : Cut Motion moved.

Sri N. Raghava Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,17,18000/- for Tribal Welfare by Rs. 100/-

తునికాకుతో సహా గిరిజనులు తెచ్చి అమ్మి జీవించే ఆ పని సంపాదనకు సరియైన గిట్టుబాటు రేటు నిర్ణయించకుండా మధ్య దళారీలకన్నా తక్కువరేట్లు ఇస్తున్న దానికి నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri P. Venkatapathi :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,17,18,000/- for Tribal Welfare by Rs. 100/-

దొంగ సర్టిఫికెట్లతో ట్రైబల్ వెల్ఫేర్ నిధులను సబ్సిడి రూపంలోను, మార్జిన్ మనీ రూపంలోను మింగివేసిన గుంటూరుజిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన బోగస్ సంస్థపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri D. Chinna Malliah : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 56,17,18,000/- for Tribal Welfare by Rs. 100/-

మా ప్రాంతంలో పల లంబాడీలకు విద్యుచ్ఛక్తి, రవాణా సౌకర్యములు, యిండ్ల నిర్మాణము, విద్యా, వైద్య సౌకర్యములు కలిగించలేనందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri P. Ramachandra Reddy : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 24,40,93,000/- for Women and Child Welfare by Rs. 100/-

(a) For not implementing the Schemes properly.

(b) For not opening sufficient crishis and Balwadies to the children Agricultural labourers.

Chairman : Cut Motion moved.

Sri N. Raghava Reddy :- Sir, I beg to move :

To reduce the allotment of Rs.24,40,93,000/- for Women and Child Welfare by Rs. 100/-

సమాన పనికి స్త్రీలకు సమాన వేతనము ఇవ్వాలనివున్నా దాన్ని అమలుజరిపేవారు లేరు. కనీసం బలహీనవర్గాల స్త్రీలకు ప్రసూతి వసరు, పురుగుదొడ్లు కల్పించని దానికి నిరసన.

Chairman : Cut Motion moved.

Sri P. Venkatapathi : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 24,40,93,000/- for Women and Child Welfare by Rs. 100/-

స్త్రీలకు మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు తగిన సదుపాయం చేకూర్చనందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

Sri D. Chinna Malliah :- Sir, I beg to move :

To reduce the allotment of Rs. 24,40,93,000/- for Women and Child Welfare by Rs. 100/-

సగభాగము అనాధాకల స్త్రీల సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం విఫలత చెందినందుకు నిరసనగా.

Chairman : Cut Motion moved.

The House is adjourned to meet at 8-30 A.M. on the 17 th day of September, 1985.

(The House then adjourned at 8-15 P.M. to meet again at 8-30 A.M. on Tuesday the 17th September, 1985.

## APPENDIX—I

### Calling Attention Matters

Re : Malpractices of large sized Cooperative Rural Credit Society, Chennaraopet, Warangal District.

On 13-3-1974 the Divisional Cooperative Officer, Mahaboobabad ordered a statutory enquiry under section 51 of Andhra Pradesh Cooperative Societies Act to enquire into the allegations of diversion of funds in the Large Sized Cooperative Society, Chennaraopet and appointed on Enquiry Officer. The Enquiry Officer submitted his report in 1976 and he reported that there are diversion of funds to the extent of Rs. 46,888/- from the crop loans collected from the members of the society. As the society did not respond to rectify these defects, the Divisional Cooperative Officer issued a show cause notice under section 34 of Andhra Pradesh Cooperative Societies Act on 31-3-1977. It is reported that the society was ceded to State Bank of Hyberabad during the year 1971 and therefore they remitted an amount of Rs. 25,966/- towards the diverted amount to the Cooperative Central Bank and the balance amount was got adjusted by filing on Arbitration.

On further complaints received from the members of the Society in June, 1977, alleging diversion of funds by the Society

and sanction of loans excess of credit limits, the Deputy Registrar on deputation to the State Bank of Hyderabad ordered a statutory enquiry under section 51 and this office has submitted his report in 1978. It was found that a sum of Rs. 4,18,195/- was mis-utilised by diversion into other business instead of disbursing the loans to its members without collecting share capital contribution. The reasons given by the Society for diversion of these funds was that they have provided these funds for purchase of Oil Engines and pumpsets etc. to save the standing chilly crops during dry spell in the District and to this extent there were no complaints from the members. The enquiry report also showed that the society purchased time expired pesticides worth of Rs. 3,185/-.

The Society found Sri K. Malla Reddy. Secretary of the Society responsible for this transaction and they have taken a decision to dismiss him from service. The society has also taken action to recover the suspense amounts due from the employees and office bearers and a arbitration filed against some of the office bearers. As the lapses did not relate to defalcations and misappropriations of funds but they relate to procedural irregularities, the Collector, Warangal has passed an order not to superoede the Managing Committee of the society and the society has been given an opportunity to rectify the defects and action was taken accordingly for rectification of the defects.

Sri Bikkoji Naik, President, Banjara Janata Party, Warangal District has submitted a petition dated 24-2-1984 to the Hon'ble Chief Minister alleging malfunctioning of this society. Government have therefore requested the Commissioner for Cooperation and Registrar of Cooperative Societies to order an statutory enquiry into the affairs of the society. The Commissioner for Coöperation and Registrar of Cooperative Societies has appointed a Joint Registrar as an Enquiry Officer under section 51 of the Andhra Pradesh Cooperative Societies Act in April, 1984. The Commissioner for Cooperation and Registrar of Cooperative Societies has asked the District Cooperative Officer, Warangal to take immediate action for rectification of the defects pointed out in the enquiry report.

FUNCTIONING OF 13 PRIVATE COLLEGES MANAGED BY THE BAPIRAJU CHARITABLE TRUST OF WEST GODAVARI DISTRICT

Government have issued orders on 20-9-1978 for the taking over of the 3 Oriental Colleges, 5 Junior Colleges and 5 Degree Colleges belonging to Sri Chintalapati Bapiraju Dharma Samstha without any liabilities based on the report of Sri P. Adinarayana, the then joint Director of Public Instruction which reveled that :-

(a) teachers were indiscriminately transferred contrary to the instructions issued by Government;

(b) the management was not paying salaries of the teachers in full and in time; and

(c) proper accounts were not being maintained by the educational institutions.

These instituions are under direct payment of salaries with effect from 1-4-1977.

The physical take over of these institutions has not been completed so far since there is a dispute on the quantum of compensation to be paid to the management for these institutions. The management is claiming Rs. 32,12,528-59 ps. in addition to the amount of Rs. 1,35,000/- with interest being the amount deposited on behalf of the colleges. As per the report of the Sundaresan Committee which was appointed on 3-10-1979, the compensation payable to the management for these colleges is Rs. 12,31,747-63 ps. in addition to the amount of Rs. 1,35,000/- with interest deposited on behalf of the colleges.

A Cabinet Sub-Committee was constituted to go into the claims of Sri Bapiraju Dharma Samstha with the following Ministers :-

1. Minister (Education)
2. Minister (Finance)
3. Minister (SSI)
4. Minister (SW)
5. Minister (CA)

The matter was placed before the Cabinet Sub-Committee for consideration of the following :-

1) Whether Schools and Colleges taken over from the Samstha may be treated as admitted to grant-in-aid from the date(s) of inception or not;

2) Whether the audit objections pertaining to the institutions may be waived as recommended by the Enquiry Officer and also in view of the request of Sri Murthy Raju, and

3) Whether in respect of the immovable properties, the valuation as fixed by Sri V. Sundaresan be agreed to or the claim of Sri Murthy Raju be upheld, or the valuation be got determined by an authority or agency and if so, the same may be specified.

The Cabinet Sub-Committee met on 15-5-82 and 24-5-82, but no decisions were taken in the matter.

The matter was referred to Law Department with a request to examine whether the executive orders issued by the Government taking over the schools and colleges and the claim of the management of Darma Samstha for payment of compensation for taking over the Educational Institutions could be covered under any of the enactments repealed by the Andhra Pradesh Education Act, 1982. Law Department have opined that the institutions appear to have been taken over purely by executive orders and not under the provisions of any Act. Sri M.R. Pai and Sri V. Sundaresan also appear to have worked out both the assets and liabilities on the basis of market value. It is for the Government to decide as to the amount of compensation to be paid.

The matter was referred to the Additional Advocate General for his opinion whether it is obligatory on the part of the Government to pay compensation to the Samstha in lieu of the Educational Institutions taken over from the Samstha and if so whether the payment of compensation is accordance with the sub-section (3) of Section 68 of the Andhra Pradesh Education Act, 1982 and if not whether the institutions have to be handed over to the Samstha as requested by Sri Murthy Raju. The Additional Advocate General has opined that as on date the Andhra Pradesh Education Act, 1982 is applicable to these institutions. If the Government wants to hand-over the institutions back to the Samstha, it is open for then to do so by following the procedure in Section 66. On the other hand, if the Government wants to acquire the property the procedure under Section 67 has to be followed. The Government is bound to pay compensation to the Samstha in case of acquisitionin accordance with sub-section (3) of Section 68.

Since this is a major policy decision involving huge financial commitment to Government, the matter is under examination of the Government.

Regarding payment of salaries to the staff of the Dharma Samstha colleges, out of 13 colleges run by the erstwhile Bapiraju Dharma Samstha, five Junior Colleges and three Oriental Colleges were already admitted to aid and the Director of Higher Education has reported that salaries to the staff of these colleges are being paid regularly. With regard to the staff of five Degree colleges which are un-aided, adhoc grants are being sanctioned by Government every year. The Director of Higher Education has reported that salaries to the staff of these five un-aided colleges have been paid upto 28-2-85. The Director of Higher Education has submitted proposals for according sanction of adhoc grants for the yaar 1985-86 for payment of salaries to

the staff of these five un-aided colleges and Government havé issued orders on 4-9-1985 releasing an amount of Rs. 25-00 lakhs for this purpose.

## APPENDIX - II **

Papers laid on the Table as per the Announcement made by the Hon. Speaker.

1. Copy of the State Administration Report on the working of the Libraries in the State for the year 1981-82.

2. Copy of the amedment to the Andhra Pradesh Municipalities (Tender) Rules, 1967 issued in G.O. Ms. No. 29, Municipal Administration, dated 17-1-1985 and published in the Andhra Pradesh Gazette dated 21-3-1985.